# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, జూలై 15, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- IV నంబరు --6

శక సంవత్సరము - 1926, ఆషాఢం - 24

**THURSDAY, THE 15th JULY, 2004**

**12 L.A. I (II) S. VOL-- IV No. - 6**

**24 - Ashada , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు పద్దెనిమిదవ రోజు )**

**గురువారము, జూలై 15, 2004**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**15-7-2004**

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. జీరో అవర్

4. సభా సమక్షములో ఉంచిన పత్రములు

5. హోం శాఖా మంత్రి స్టేట్‌మెంట్

తెలుగుదేశం పార్టీకి చెందిన ఎం.ఎల్.ఎ. పై జరిగిన హత్యా ప్రయత్నంపై ఈనాడు దిన పత్రికలో ప్రచురించబడిన వార్త గురించి

6. 2004-2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)పై చర్చ

7. 2004-2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . XXX(30) - సహకారం

అభ్యర్థన నెం . XXVII (27) - వ్యవసాయం

అభ్యర్థన నెం . XXXVIII(38) - పౌరసరఫరాల నిర్వహణ

అభ్యర్థన నెం . XXVIII(28) -పశుసంవర్ధన మరియు మత్స్యాగారములు

( ఆమోదించబడినవి)

----------

## సభా కార్యక్రమము

MR.SPEAKER: I have received three Adjournment Motions - first one given notice of by Sri P. Keshav and others regarding political murders in the State in general and attack on the Legislator and murder of four people in Cuddupha District in particular is disallowed, second one given notice of by Sri N.Narasimhaiah and others regarding due on non-implementation of decisions of the previous Cabinet Sub-Committee and the recommendations of the House Committee on factionalism leading to continuous inhuman killings is disallowed and the third one given notice of by Sri Ch. Venkat Reddy and others regarding scare among the people of Proddutur due to killing of four persons by opponents and the concern of the people about the post-poll law and order situation in the state is also disallowed. I request you to kindly come in a different form for my consideration.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్)ః సర్, ఒక చిన్న సబ్మిషన్, మీరు చెప్పినదానిని పాటించకూడదు అని లేదు . కమిటీ రికమండేషన్ ఉంది హౌస్‌కమిటీ వేసిన తరువాత రాష్ట్రమంతా తిరిగి రిపోర్టు ఇచ్చాము . గతంలో జరిగిందా, ఇప్పుడు జరిగిందా అని కాకుండా what is the solution.

మిస్టర్ స్పీకర్ ః గతంలో నేను చెప్పాను . I will convene a Floor Leaders' meeting soon after the House adjourns during after noon tomorrow wherein you can discuss all the issues and arrive at a solution.

శ్రీ నోముల నర్సింహయ్య ః చిన్న సబ్మిషన్ ఏమిటంటే, తమరి నోటీసులోకి రావడానికి తమకు కావలసిన వ్యక్తిని చంపడం కోసం సెల్‌ఫోన్ చేస్తే రికార్డు అయింది . అది నిన్న జరిగింది . రోజు పేపర్లో చూశాము . ఈ వైఖరి .......

మిస్టర్ స్పీకర్ ః రేపు హౌస్ ఎడ్జర్న్ అ అయే లోపల ఫ్లోర్ లీడర్లను మీటింగ్‌కు పిలిపిస్తాను . మీటింగ్ కావాలని అనుకున్నాము కాబట్టి రేపు హౌస్ ఎడ్జర్న్ అయ్యే లోపల మీటింగ్ ఏర్పాటుచేసి, ఈ ఇస్యూస్ అన్నీ చర్చ చేద్దాము .

శ్రీ పి కేశవ్ (ఉరవకొండ)ః స్పీకర్ సర్, ఈ సీట్లో మేము ఉండే పరిస్థితి లేనప్పుడు, ఫ్లోర్ లీడర్లను పిలిపించి ఏమి చర్చిస్తారు సార్ ? కాబట్టి ఈ ఫ్యాక్షనిజం గురించి ఈ హౌస్‌లో చర్చించనివ్వండి . ఈ చర్చ ప్రజలకు తెలియాలి . శాసనసభ్యుడి మీద జరిగే పరిస్థితి ఉంది . మీరు కాక మా రెస్క్యూకు ఎవరు వస్తారు సార్ ? చట్టసభలో మాకు ఇక్కడ భద్రత లేనపుడు ప్రజలకు మేమేమి చెబుతాము .

మిస్టర్ స్పీకర్ ః రేపు హౌస్ ఎడ్జర్న్ అయే లోపల ఫ్లోర్ లీడర్లను మీటింగ్‌కు పిలిపిస్తాను .

శ్రీ పి కేశవ్ ః స్పీకర్ సర్, ఈ శాసనసభలో రెండుసార్లు చర్చించారు .

మిస్టర్ స్పీకర్ ః వేరే రూల్ క్రింద నోటీసు ఇవ్వండి .

శ్రీ పి కేశవ్ ః ఈ శాసనసభలో ఎవరైతే చర్చిస్తారో వారే లేనప్పుడు ఎట్లా సార్ ?

శ్రీ సిహెచ్ వెంకట రెడ్డి (ఇందుర్తి)ః మా ఒపీనియన్ చెప్పిన తరువాత చెప్పనివ్వండి . అధ్యక్షా, ఫ్యాక్షనిజం మీద చర్చ చేశాము . 4, 5 గంటలు చర్చించాము . అయినా అట్లాగే కొనసాగుతున్నది . ఇది న్యాయం కాదు . దీనిపై ఆలోచించాలి, సుదీర్ఘంగా చర్చించాలి . దీని పరిస్థితి ఏమిటి ? లా అండ్ ఆర్డర్ రాష్ట్రంలో ఉందా లేదా ? పోలీసులు ఏమి చేస్తున్నారు ? నిఘా విభాగం, ఇంటెలిజెన్స్ ఏమి చేస్తుంది ? అనేదానిపై చర్చ జరగాలి . దీనిపై ఎడ్జర్నమెంట్ మోషన్ కు అవకాశం ఇవ్వండి .

మిస్టర్ స్పీకర్ ః మీ ఎడ్జర్నమెంట్ మోషన్‌ను చదివిన తరువాత ......

శ్రీ కె రోశయ్య ః అధ్యక్షా, నిన్న ప్రొద్దుటూరు సమీపంలో జరిగిన సంఘటన అందరిని దిగ్భ్రాంతులను చేసింది . ఇందులో రాజకీయాలు మరొకటి లేదు . ప్రభుత్వం అలసత్వంతోగానీ, మరొకటిగానీ వ్యవహరించే పరిస్థితి లేదు . కేశవ్‌గారు ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు . వారి ప్రాణం అని నా ప్రాణం అని కాదు . రాష్ట్రంలో ఇటువంటి సం ఘటన

జరగడం అవమానకరం, బాధాకరం, వీటిని ఏ విధంగా కర్బ్ చేయాలో అనేదానికి అరమరికలు లేకుండా చర్చించి సలహా తీసుకునేదానికి సిద్ధంగా వున్నాము . ఒకరిమీద ఒకరు బురద చల్లుకోవడం ఉచితం కాదు . నేను ఎవరినీ ఏమీ అనడంలేదు . అనవలసిన అవసరం లేదు . ఈ ఇస్యూ మీద తమరు చెప్పినట్లు రేపు పిలుస్తారా, ఎప్పుడు పిలుస్తారు ? ప్రభుత్వం దీనిపై సిద్ధంగా ఉంది . డిస్కస్ చేసి ఏ రకంగా ట్యాకిల్ చేయాలో తప్పకుండా ఆలోచిస్తాము . అందరినీ కలవర పరచే అంశంగా ప్రభుతం దీనిని భావిస్తున్నది .

శ్రీ పి కేశవ్ : బురదచల్లే ఆలోచన, ఉద్దేశ్యం మాకు లేవు . ప్రశాంతంగా మీ దగ్గరకు వచ్చి ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము . టిడిపి కార్యకర్తల మీద హత్యలు జరుగుతున్నాయి . 8, 10 సంవత్సరాలు శాసనసభ్యునిగా వున్నవారిపై అనుమానాస్పదంగా పత్రికలు రాశాయి . ఇక్కడ కూర్చుని ప్రస్తావించడానికి మే మే లేకుండా పోయే పరిస్థితిలో సభలో మీరు తప్ప మాకు వేరే దిక్కు ఉన్నారా ? కాబట్టి ప్రభుత్వాన్ని స్పందించమని కోరుతున్నాను . పార్టీలకు అతీతంగా మాట్లాడుతున్నాను . వివరాలు తెలియజేయండి . మాకు రక్షణ కల్పించండి .

శ్రీ నోముల నర్సింహయ్య : స్పీకర్ సర్, మంత్రివర్గ సబ్‌కమిటీకి సంబంధించి పూర్తి వివరాలు ప్రభుత్వం దగ్గర వున్నాయి . హౌస్‌కమిటీకి సంబంధించిన నివేదిక, ఫ్యాక్షన్‌కు సంబంధించిన వివరాలు ఉన్నాయి . ప్రభుత్వం కంటిన్యూయస్ ప్రాసెస్ అనేది అందరికీ తెలిసిన విషయమే . దోసకాయల మాదిరిగా నరుక్కుంటూ పోయే పరిస్థితి సరైనది కాదు . పోలీసులను పదును పెట్టాల్సిన అవసరం ఉంది . నేను స్వయాన హోంమినిస్టరుగారికి చెప్పాను . డి ఐ జి, డి జి గారికి చెప్పాను . నా దగ్గర సర్పంచ్‌ను చంపడం కోసం సెల్‌ఫోన్ సంభాషణ జరిగితే ఈ రోజు నామమాత్రం కేసు అంటారు . నేను అడిగేది లా అండ్ ఆర్డర్ విషయంలో అరమరికలు లేకుండా ఉండాల్సిన విషయం ఉంది . ఈ రకంగా ఇస్యూ రాగానే చట్టాలు ఉన్నాయి . అయినా చంపుతున్నారు అంటే ఇంత దుర్మార్గకరమైన పరిస్థితి గా తయారయింది . పోలీసు వ్యవస్థ ఎందుకు ఉంది ? నేను చెప్పి 10 రోజులు అయింది . ఇంతవరకు చర్య తీసుకోలేదు .

శ్రీ సిహెచ్ వెంకట రెడ్డి : ఈ అంశం పైన ఫ్యాక్షనిజంపైన ఇదివరకే చర్చించాము . దీనికి ఫుల్‌స్టాప్ కావడంలేదు . వేటాడి, వెంటాడి కొడవళ్లతో, గొడ్డళ్లతో నరికే అతి దారుణమైన, క్రూరమైన పరిస్థితి రాష్ట్రంలో సాగుతున్నది . దీనిని ఆపడానికి ప్రత్యేకమైన ఆలోచన చేయాలి . బ్రేక్ చేయాలి . హత్యలతో రాష్ట్రం అతలాకుతలం అయ్యే పరిస్థితిలో, ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో శాంతిభద్రతలు కాపాడేదానికి విఘాతం కలుగుతున్నది . దీనికి సంబంధించి ఫ్లోర్ లీడర్స్‌ను మీటింగ్‌కు పిలుస్తామని అంటున్నారు . అసలు పోలీసు యంత్రాంగం పనివిధానంలో మార్పు రాకుండా ప్రత్యేకమైన కార్యాచరణ లేకుండా సరైన విధానాలు నిర్ణయించే దశ రాకుండా ఈ సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం లేదు . దీనికి ప్రత్యేకమైన ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుచేసి దానిపై ఒక నిర్ణయానికి రావాలని కోరుతున్నాను .

మిస్టర్ స్పీకర్ : ఈ ఇస్యూపైన రేపు హౌస్ ఎడ్జర్ అయే లోపల ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెడుతున్నాము . The Government will make a statement on the incident took place in Cuddupha district.

శ్రీ కె రోశయ్య : అధ్యక్షా, తమరు డైరెక్షన్ ఇస్తే ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉంది .

శ్రీ పి కేశవ్ : You are kind enough to direct the Government to come forward with a statement. మా రిక్వెస్ట్ ఇంకా ఉంది . శాసనసభలో ఎవరయితే శాసనసభ్యులు ఉన్నారో ఈ శాసనసభ ద్వారా రాష్ట్రానికి ఒక సందేశం పోనివ్వండి . ఇదే శాసనసభలో రెండుసార్లు చర్చించాము . విషయం రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రిగార్లకు వినతి

పంపుకునే టైంలో ఇది జరగడం, దీనిపై చర్చకు అవకాశం ఇవ్వండి . క్వశ్చన్ అవర్ తరువాత దీనిపై అవకాశం ఇచ్చి, ప్రజలకు ఒక సందేశం వెళ్లనివ్వండి . ఈ సంఘటనపై కూడా న్యూస్ ఐటం which has appeared in the Press, let the Government come forward with a statement.

మిస్టర్ స్పీకర్ : పభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ఒప్పుకున్నారు .

శ్రీ ఎన్ కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): అధ్యక్షా, It is very clear that they have given an adjournment motion which has been disallowed by the Chair. As desired by them, the Government has comeforward to give a statement. If they want to raise any other issue, they should give a separate notice. ఇటువంటివి రెండు మూడు కలిపివేసి పేపర్లో చదివింది అంతా ఎడ్జర్నమెంట్ మోషన్ కావాలంటే ఎట్లా ?

శ్రీ టి దేవేందర్ గౌడ్ (మేడ్చల్): స్పీకర్ గారూ, జరిగిన సంఘటన పైన అన్ని పార్టీలకు ఆందోళన ఉన్న విషయం మీరు గమనించారు . మీరు గవర్నమెంట్‌ను స్టేట్‌మెంట్ ఇవ్వాలని డైరెక్ట్ చేశారు . మా రిక్వెస్ట్ ఏమిటంటే, కడప ఇన్సిడెంట్‌తో పాటు న్యూస్ ఐటం ఒక శాసనసభ్యునిపై వచ్చింది . దానిపై కలిపి చేసి చెబితే .......... క్వశ్చన్ అవర్ తరువాత ఇస్తే దానిపై డీటెయిల్డ్‌గా చర్చకు అనుమతించాలని కోరుతున్నాను .

శ్రీ కె రోశయ్య : అధ్యక్షా, ఏదన్నా ఇన్సిడెంట్ జరిగితే, గవర్నమెంట్ దానిపై సరైన సమాచారం తెలుసుకున్న తరువాత చేయడం సబబుగా ఉంటుంది . ఇది వారికి కూడా తెలియని విషయం కాదు . సంప్రదాయం కాకపోయినా సీరియస్‌గా దారుణమైన సంఘటన జరిగిందని అందరూ భావించి కలత చెందుతున్నారు కాబట్టి గవర్నమెంట్ ఈ లోపు కలక్ట్ చేసిన ఇన్ఫర్మేషన్‌తో మేము స్టేట్‌మెంట్ ఇస్తాము .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు (కుప్పం): ముఖ్యమంత్రిగారు ఇక్కడే వున్నారు . ఈ రోజు పేపర్లో ఏదైతే ఒక ఎంఎల్‌ఏ, నేను పేరు చెప్పడంలేదు గానీ చంపడానికి రు 4 కోట్లు బేరం కుదుర్చుకున్నట్లు పేపర్లో వచ్చింది . నిన్న ఈ ఇన్సిడెంట్ ఒకటి జరిగింది . నిన్న ప్రెసిడెంట్‌కు మెమొరాండం ఇచ్చాము . ఏ కాన్సెక్వెన్స్‌లో ఇది జరుగుతున్నది ? ఒక సీరియస్‌నెస్ ముఖ్యమంత్రిగారు, హోంమంత్రిగారు ఇక్కడ వున్నారు . దీనికి ఎక్కడో ఒకచోట ఫుల్‌స్టాప్ పెట్టాల్సిన అవసరం ఉంది . స్టేట్‌మెంట్ ఇవ్వడం, దీనిపై సీరియస్‌గా చర్చించడమే కాక గ్రౌండ్‌లో వుండే పోలీస్ ఆఫీసర్స్‌కు క్రింది స్థాయి నుండి మెసేజ్ ఇవ్వాలి . చాలా సీరియస్‌గా ఉంటే తప్ప ఇది ఆగదు . మిమ్ములను రిక్వెస్ట్ చేశాము . ముందే చెప్పాము . మేము హౌస్‌ను డిస్ట్రబ్ చేయడంలేదు . క్వశ్చన్ అవర్ తరువాత తీసుకోండి, డిస్కస్ చేద్దాము . దయచేసి దీనిని అంతం చేయాల్సిన అవసరం ఉంది . ఇది నిరంతరం జరగడం మంచిది కాదు .

శ్రీ ఎన్ కిరణ్‌కుమార్ రెడ్డి : స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పాక ఇంకా ఏమిటి ?

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ విషయంలో వారు ఎందుకు తొందరపడుతున్నారో నాకు అర్థం కావడంలేదు . ఒక ఎంఎల్‌ఏ పైన చంపడానికి రు 4 కోట్లకు కంట్రాక్టు కుదుర్చుకున్నట్లు వచ్చింది .

MR.SPEAKER: The issue is very clear.

శ్రీ కె రోశయ్య ః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు, ఒక ఎంఎల్ఏను హత్యచేయడానికి కుట్ర జరిగిందని న్యూస్ ఐటంలో వచ్చింది . ఇమిడియట్‌గా దీనిపై సమాచారం కనుక్కుని స్టేట్‌మెంట్ ఇవ్వలసి ఉంటుంది . దయచేసి వారి దగ్గర సమాచారం ఉంటే కాన్ఫిడెన్షియల్‌గా పంపండి . దానిపై యాక్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము . ప్రెస్ ఐటం వచ్చింది . గవర్నమెంట్ కళ్లు మూసుకుని ఇగ్నోర్ చేసే పరిస్థితి లేదు . Already we have directed the department to gather the information. We are at it. Soon after receiving the information, we will make a statement. సమాచారం వచ్చిన తరువాత మేము స్టేట్‌మెంట్ ఇస్తాము . In addition to that వారిని మేము కోరేది ఫలానా ఎంఎల్ఏను చంపడానికి కుట్ర జరిగిందని సమాచారం ఉంటే, బహిరంగంగా చెప్పకపోయినా, అందించండి అని చెబుతున్నాను తప్ప మరొకటి కాదు . ఇచ్చినా, ఇవ్వకపోయినా we are seriously viewing the situation. న్యూస్ ఐటం వచ్చిన తరువాత శాసనసభ్యుడిని హత్య చేస్తామని అంటే మెదలకుండా వూరుకుంటామని వారు భావించనవసరం లేదు . తప్పకుండా యాక్ట్ చేస్తాము .

శ్రీ టి దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా ........వారు .....

మిస్టర్ స్పీకర్ ః దేవేందర్ గారూ, కూర్చోండి . The Government has assured to make a statement. I have already told you that I will convene a meeting of Floor Leaders by tomorrow morning. స్టేట్‌మెంట్ వచ్చిన తరువాత మీరు రియాక్ట్ కండి .

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ఖాళీగా ఉన్న లైబ్రేరియన్ల పదవులు

ప్రశ్న నెం .151( 366 )

సర్వశ్రీ చాడ వెంకట రెడ్డి, పల్ల వెంకట రెడ్డి(మునుగోడు), గొడ్డేటి దేముడు(చింతపల్లి), రమావత్ రవంద్ర కుమార్(దేవరకొండ) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ. మన రాష్ట్రంలో ప్రభుత్వ గ్రంథాలయాల్లో వివిధ కేటగరీలకు చెందిన అనేక లైబ్రేరియన్ల పోస్టులు ఖాళీగా వున్న విషయం వాస్తవమేనా ?

బి అయితే, వాటి వివరాలేమిటి? ఎప్పటిలోగా ఈ ఖాళీలను భర్తీ చేస్తారు ?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి):**

ఎ. అవునండీ .

బి . వివిధ కేటగరీలలోని 327 లైబ్రేరియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి . సాధ్యమైనంత త్వరలో ఈ పదవులను భర్తీ చేయడమవుతుంది .

శ్రీ సిహెచ్ వెంకట రెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానం, నేను వారిని తప్పు పట్టడం లేదు . వారు అధికారులు రాసి ఇచ్చిన సమాచారం చదువుతున్నారు . ఇవి చాలా సమస్యల వలయంలో చిక్కుకుని గందరగోళంగా వున్న పరిస్థితి ఉంది . ఈ హౌస్‌లో చర్చకు వచ్చింది . పోస్టులు ఖాళీగా వుండడమే కాదు, గ్రాంధాలయ స్ఫూర్తి ఈ రోజు ఏ మాత్రం గత ప్రభుత్వం శ్రద్ధ తీసుకోలేదు, ఈ ప్రభుత్వమైనా దీనికి ఆలోచన చేసి తీసుకుంటుందా అని అడుగుతున్నాను . రాజా రామమోహన్ రాయ్

గ్రంధాలయ స్కీం క్రింద పుస్తకాలు కొనడానికి ఆర్డరు వచ్చింది . గత ఆగస్టులో ఆర్డరు వస్తే పోస్టులు ఖాళీ ఉన్నందున ఎక్నాలెడ్జిమెంట్ ఇచ్చే పరిస్థితి లేదు . ఆగస్టులో వచ్చిన వాటికి బిల్ ఇచ్చే పరిస్థితి లేదు . విశాలాంధ్ర మొదలైన సంస్థల నుండి ఆర్డర్లు వచ్చాయి . వాటికి ఇంకా బిల్స్ రాలేదు . ఈ గ్రంధాలయాలను కాపాడాలంటే, నిలబెట్టాలంటే స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో ఇవి ఏర్పడ్డాయాని భావించితే, ఈ సమస్య పరిష్కారం అవుతుంది . పోస్టుల భర్తీ వంటివే కాకుండా స్థానిక సంస్థల నుండి గ్రంధాలయాలకు రు 42 కోట్ల సెస్ రావలసి ఉంది . మునిసిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, నగర పాలక సంస్థల నుండి రావాలి . అది రావడంలేదు . తక్షణమే ప్రభుత్వం ఆ రు 42 కోట్లను రాబట్టడం ద్వారా గ్రంధాలయాలు నడపడానికి ఉన్న ఖాళీలు భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని తమరిద్వారా కోరుతున్నాను . ఇది కాక ఉద్యోగులకు రు 30 కోట్లు శాలరీస్ ఇవ్వాలి . జీతాలు ఎప్పటికప్పుడు రావడంలేదు . ఇలాంటి గ్రంధాలయాలపైన సమగ్రంగా మంత్రివర్యులు అధికారులతో చర్చించి ఈ గ్రంధాలయా స్ఫూర్తి, స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని నిలబెట్టడానికి , వాటిని కాపాడడానికి ఈ గ్రంధాలయాలను వూరూరా, వాడవాడలా నిలబడి ఉంచడానికి చర్యలు తీసుకోవాలని తమరిద్వారా కోరుతున్నాను .

ఉ.8.50

శ్రీ జి.దేముడు : అధ్యక్షా, గ్రంధాలయాల పరిస్థితి చాలా అస్తవ్యస్తంగా వుంది. ప్రస్తుతం నిరుద్యోగ యువకుల విజ్ఞాన సముపార్జనకు సంబంధించిన పుస్తకాలు – అవి యూనివర్సిటీలలో కావచ్చు, ఇటు జిల్లా గ్రంధాలయాలలో కావచ్చు – లైబ్రరీలలో లేని మాట వాస్తవమా కాదా ? రెండో విషయం, చాలా లైబ్రరీలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో వుండే లైబ్రరీలకు ఫర్నిచర్, సొంత భవనాలు లేని మాట వాస్తవమా కాదా ? మూడో విషయం, చాలా లైబ్రరీలను అటెండర్లతో నడిపిస్తున్న మాట వాస్తవమా, కాదా ? నాలుగో విషయం, సిబ్బందికి శాలరీస్ ఇవ్వకపోవడంవల్ల ఒక్క రోజు తెరిస్తే 4 రోజులు మూసి వేస్తున్నారు. ఇది వాస్తవమా, కాదా ? ఇక ఐదో విషయం ఏమిటంటే, గ్రామ పంచాయతీల ద్వారా వసూలు చేయవలసిన సెస్‌ను వసూలు చేసి గ్రంధాలయాల అభివృద్ధికి వాటిని వినియోగిస్తారా ?

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి : అధ్యక్షా, 23 జిల్లాలలో జిల్లా గ్రంధాలయ సంస్థలు మరియు 7 పబ్లిక్ గ్రంధాలయ సంస్థలు పనిచేస్తున్నాయి. ఇందులో లైబ్రేరియన్ పోస్ట్‌లు ఖాళీగా వున్న మాట వాస్తవం. 1975 నుంచీ ఫుల్ టైమ్ లైబ్రేరియన్ పోస్ట్‌ల డైరక్ట్ నియామకాలపై నిషేధం వుంది. 1992-94 సంవత్సరాలలో పరిమితమైన నియామకాలు చేయడం జరిగింది. 1994వ సంవత్సరంలో యాక్ట్ 2/94 అమలులోకి వచ్చిన తరువాత పార్ట్ టైమ్ ప్రాతిపదికన కాని, డెయిలీ వేజెస్ క్రింద కాని, ఉద్యోగాల నియామకంపై నిషేధం వున్నందువల్ల, నియామకాలను జరపలేదు. 362 గ్రామీణ లైబ్రేరియన్ పోస్ట్‌లను కలుపుకుని, మొత్తం మంజూరైన 3,854 పోస్ట్‌లలో 1300 పోస్ట్‌లు, అంటే 1/3వ వంతు పోస్టులు మాత్రమే ఖాళీగా వున్నాయి.

అట్లాగే రాష్ట్రంలోని 1449 శాఖా గ్రంధాలయాలలోని 967 శాఖా గ్రంధాలయాలు ఒకే ఒక వ్యక్తితో నడపబడుతున్నాయి. అవి కూడా పార్ట్ టైమ్ వర్కర్స్, పరిచారకులు లేక రికార్డ్ అసిస్టెంట్స్, గౌరవ శాసన సభ్యులు చెప్పినట్లుగా గ్రేడ్ 2, 3 క్యాటగరీ లైబ్రేరియన్‌ల చేత నడపబడుతున్నాయి. దాదాపు 9 శాఖా గ్రంధాలయాలు మరియు 97 గ్రామీణ గ్రంధాలయాలు ఉద్యోగుల కొరత వల్ల మూత పడిన మాట వాస్తవం.

ఒకే ఒక ఉద్యోగి నిర్వహిస్తున్న గ్రంధాలయాలు, ఆ వ్యక్తి ఆకస్మిక సెలవుపై గాని, లేక ఇతరత్రా సెలవుపై గాని వెళితే, గ్రంధాలయాలను నిర్వహించడానికి ఇతర సిబ్బంది లేక, మూసివేయబడుతున్న మాట వాస్తవం. అందువల్ల మూసివేయబడిన గ్రంధాలయాలను తెరవడానికి వీలుగా, పాఠకులకు సేవలు అందించడానికి జిల్లా గ్రంధాలయాలలో డైరక్ట్ నియామకాల కోసం నిర్దేశించబడిన 327 పోస్ట్‌లను భర్తీ చేయడానికి పబ్లిక్ గ్రంధాలయాల కమీషనర్ వారు పంపిన ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి.

అట్లాగే బకాయిల గురించి, జీతాల గురించీ కూడా అడగడం జరిగింది. రాష్ట్రంలో వివిధ క్యాటగిరీలకు చెందిన 1935 గ్రంధాలయాలు పనిచేస్తూ వుంటే, ఇవి కాకుండా 1396 పుస్తక డిపాజిట్ కేంద్రాలు కూడా పనిచేస్తున్నాయి. 655 గ్రంధాలయాలకు సొంత భవనాలు వుంటే, 234 గ్రంధాలయాలు అద్దె భవనాలలో వున్నాయి. 947 గ్రంధాలయాలు ఉచిత భవనాలలో నడపబడుతున్నాయి. గత 5 ఏళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రంధాలయ సంస్థలకు, నేను ఇటీవలే హౌజ్‌లో కూడా చెప్పాను, సుమారు రు.30 కోట్ల గ్రంధాలయ సెస్ వసూలు చేయాల్సి వుంది. అవి వస్తే జీతాలు ఇస్తామని అన్నాను. నేను ఈ సభ ద్వారా కూడా అపీల్ చేసాను.

స్థానిక సంస్థలు వసూలు చేసే పన్నులో రూపాయికి 8 పైసల చొప్పున గ్రంధాలయ సెస్‌ను వసూలు చేయడం జరుగుతోంది. కాని స్థానిక సంస్థలు తాము వసూలు చేస్తున్న సెస్‌ను సకాలంలో గ్రంధాలయాలకు చెల్లించకపోవడం వల్ల బకాయిలు పేరుకుపోతున్నాయి. ఈ బకాయిలను త్వరలో వసూలు చేసి గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే, గౌరవ సభ్యులు వెంకటరెడ్డిగారు చెప్పినట్లుగా గ్రంధాలయాలను నిర్లక్ష్యం చేసిన మాట వాస్తవమే కాని వాటిని ఒక్క రోజులోనే బాగు చేయలేనమనేది మీకందరికీ తెలుసు. తప్పకుండా ఈ రాష్ట్రంలో వున్న 307 లైబ్రేరియన్స్‌తోపాటు మొత్తం వివిధ క్యాటగిరీలకు చెందిన పోస్ట్‌లను అన్నిటినీ కూడా భర్తీ చేయవలసిన అవసరాన్ని గుర్తించాము, దీనిపైన ఒక మ్యాన్ పవర్ కమిటీని నియమించడం జరిగింది. ఈ విషయాలను పరిశీలించి తగు చర్యలను తప్పకుండా తీసుకుంటాము.

శ్రీ ఆర్.రవీంద్ర కుమార్ : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 3000 పైచిలుకు గ్రంధాలయాలు వున్నాయి. వాటిలో సరియైన సిబ్బంది లేక అనేక ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమని మంత్రిగారు ఒప్పుకున్నారు. కాని నేను వేసిన ప్రశ్న ఏమిటంటే, చదువుకున్న నిరుద్యోగులు చాలా మంది పట్టణాలలో వుండలేక గ్రామాలలో నివసిస్తున్నారు. వారి కోసం మండల హెడ్‌క్వార్టర్స్‌లో కొత్త గ్రంధాలయాలను ఏర్పాటు చేయడానికి వీలుందా లేదా అనేది తెలుపమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి.దేముడు : అధ్యక్షా, ఈ ప్రభుత్వమే దీనికంతా కారణమని నేను అనడం లేదు. ఇది నిరుద్యోగులకు సంబంధించింది, వారి విజ్ఞానానికి సంబంధించింది. యూనివర్సిటీలలో కాని, ఇతర గ్రంధాలయాలలో కాని, 10 సంవత్సరాల క్రితం కొన్న పుస్తకాలే వున్నాయి తప్ప లేటెస్ట్ పుస్తకాలు లేవు. ఇప్పుడంతా హైటెక్, హైటెక్ అంటున్నారు. లేటెస్ట్ పరిజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు, అవి యూనివర్సిటీలలో కావచ్చు, జిల్లా గ్రంధాలయాలలో కావచ్చు, మొత్తానికి మన రాష్ట్రంలోని గ్రంధాలయాలలో లేని మాట వాస్తవమా కాదా అని అడుగుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, నా ప్రశ్నకు సమాధానం రాలేదు. రాజా రామ్‌మోహన్ రాయ్ స్కీమ్ క్రింద పుస్తకాలను ఆగస్ట్‌లో సరఫరా చేసిన మాట వాస్తవమా ? అయినట్లయితే ఇప్పటివరకూ కనీసం ఎకనాలెడ్జ్‌మెంట్ ఇవ్వని మాట వాస్తవమేనా, ఎప్పుడు ఇస్తారు ? రాష్ట్రంలోని గ్రంధాలయాలలో సిబ్బంది నెలకు రు.785, రు.1285 వేతనం పొందుతున్న మాట వాస్తవమేనా ? అయినట్లయితే, అటువంటి వారికి స్కేల్స్‌ను వర్తింపజేస్తారా ?

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు): అధ్యక్షా, మినిస్టర్ గారు మాట్లాడుతూ, 1/3 వ వంతు స్టాఫ్ లేరు కాబట్టి క్లోజ్ చేసేసామని అన్నారు. తరువాత 967 గ్రంధాలయాలను ఒకే మనిషితో నిర్వహిస్తున్నామని అన్నారు. యాక్ట్ 2/94 మీద ఇక్కడ చర్చ జరిగింది. యాక్ట్ 2/94 వల్ల ఈ దుస్థితి ఏర్పడింది. కొత్తగా నియామకాలు చేయడానికి లేదు, పార్ట్ టైమర్లను వేసుకోవడానికి

లేదు. గ్రంథాలయాలు క్లోజ్ అయిపోయాయి. మేము చిన్నప్పుడు చదువుకునేటపుడు గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పొందాము. చాలా మంది సొంతంగా పేపర్ కొనుక్కోలేని వారు గ్రంథాలయాలకు వెళతారు. గ్రంథాలయాలను మూసివేయడ మంటే, విజ్ఞానాన్ని మూసివేయడమే.

ఇంత సీరియస్ విషయంలో మీరు యాక్ట్ 2/94ను కొంచం గ్రంథాలయాలకు సంబంధించినంతవరకూ అయినా రిలాక్స్ చేసి సరియైన చర్యలు తీసుకుని, మూసివేయబడిన గ్రంథాలయాలను తిరిగి తెరిపిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి : అధ్యక్షా, నేను ముందరే చెప్పాను. ఈ గ్రంథాలయాలను నిర్లక్ష్యం చేయడం వాస్తవమని నేను ఒప్పుకున్నాను. ఇది ఈ రోజే జరిగింది కాదు. ఒక్క రోజులో బాగు చేయలేని మాట కూడా వాస్తవం. ఇక్కడ వుండే పరిస్థితులను చూసి, అవసరాలను గుర్తించిన తరువాత తప్పనిసరిగా ఈ శాఖను ప్రక్షాళన చేయాలనే ఆలోచనతో ముందుకు పోతున్నాము. దాని కోసం రు.1.50 కోట్లతో ఇటీవలే పుస్తకాలను కొనడం కూడా జరిగింది. ఇంకా మిగతా పుస్తకాలను కూడా కొనాలనే ఆలోచనతో ప్రభుత్వం వుంది.

అలాగే, పార్ట్ టైమ్ వర్కర్లకు ఇచ్చే వేతనాన్ని రు.750 నుంచి రు.1200 కు పెంచామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గ్రంథాలయాలనేవి ఎంత అవసరమో, వాటి ప్రాముఖ్యత ఏమిటో గుర్తించాము కాబట్టే, అతి త్వరలో వీటి మీద సమగ్రమైన నివేదికను తెప్పించుకుని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాము, అన్ని పోస్ట్‌లను నింపాలనే ఆలోచనలో ప్రభుత్వం వుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, రాజా రామ్‌మోహన్ రాయ్ స్కీమ్ క్రింద ఆగస్ట్ నెలలో పుస్తకాలు సరఫరా అయ్యాయి. వాటికి ఎకనాలెడ్జ్‌మెంట్ ఇవ్వలేదు. పుస్తకాలు సరఫరా చేసారు కాని, అక్కడ ఉద్యోగులు ఎవరూ లేరు అనే కారణం మీద ఎకనాలెడ్జ్‌మెంట్ ఇచ్చేవారు లేరు కాబట్టి పుస్తకాలు సరఫరా చేసే సంస్థలు ఆర్థికంగా నష్టపోతున్నాయి.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ఈ విషయాలన్నిటి మీదా ఒక వన్ మ్యాన్ కమీషన్‌ను వేయడం జరిగింది. అన్ని సమస్యల గురించి త్వరలో చర్యలు తీసుకుని, తప్పకుండా అన్ని లోపాలనూ సరిదిద్ది, ప్రజలకు ఉపయోగపడే రీతిలో గ్రంథాలయాలను ఆధునికీకరించడం జరుగుతుంది.
ఉ.9.00

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి :- పుస్తకాలు సరఫరా చేసినందుకు అక్నాలెడ్జ్‌మెంట్ ఇచ్చారు. వారికి సొమ్ము చెల్లించలేదు.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి :- పుస్తకాల సరఫరా జరిగిన తరువాత, ఇటీవలే పేమెంట్ చేయడం జరిగింది.

MR.SPEAKER : Q.No. 533 is Postponed at the request of the Member.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య. సభలో ముఖ్యమంత్రిగారు ఉన్నారు. ఈ రోజు పేపర్‌లో ఆల్‌మట్టి నీరు, నారాయణపూర్‌కి వదిలిపెట్టాలని........

MR.SPEAKER: Chandrababu Naidu Garu, I will post it immediately I will post it tomorrow. Whenever postponed questions come I will take it up on priority. Q.No. 153 is postponed at the request of the Member.

## నెల్లూరు పట్టణంలో సిమెంటు రోడ్లను వేయడంలో అవతవకలు

ప్రశ్న నెం.154(161)

శ్రీ ఎ. వివేకానందరెడ్డి(నెల్లూరు), శ్రీ ఎ.రామనారాయణరెడ్డి (రాపూరు)– గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ) నెల్లూరు పట్టణంలో ఎం.పి.ఎల్.ఏ.డి.ఎస్. తో 2001–2002 సంవత్సరంలో సిమెంటు రోడ్లను వేయడంలో జరిగిన అవకతవకలపై ప్రభుత్వం విచారణ జరిపిన విషయం వాస్తవమేనా ?

బి) అయితే, ఇట్టి వకతవకలకు బాధ్యులైన వ్యక్తులపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

**మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు )ః**

ఎ) అవునండి.

బి) ఆంధ్ర ప్రదేశ్ సివిల్ సర్వీసుల (సి.సి.ఎ.) నియమావళి క్రింద క్రమశిక్షణా చర్యలను ప్రారంభించడమయింది.

శ్రీ ఎ. వివేకానందరెడ్డి :– అధ్యక్షా, నెల్లూరు మునిసిపాలిటీలో జరిగేటటువంటి కార్యక్రమాల గురించి ఎంతచెప్పినా తరగదు. ఈ రోడ్ల గురించి చెప్పాలంటే, పెద్ద బజారులో ఎం.పి.ఎల్.ఏ.డి.ఎస్. తో వేసిన రోడ్డు చిమ్మితేనే పోయింది. నేను సర్కాస్టిక్‌గా చెప్పడం లేదు. చిమ్మితేనే పోయింది. ఇది వాస్తవం. ప్రతి పేపర్‌లోనూ వచ్చింది. ఆ రోజు ఉన్న ముఖ్యమంత్రి సలహాదారు, ఉచిత సలహాదారు సుబ్బరామిరెడ్డి గారు పరిశీలించి, రోడ్డు వేసిన ఆరు నెలల తరువాత కూడా, తడి ఆరకపోవడం అనేది నా 40 సంవత్సరాల సర్వీసులో కని విని ఎరుగను. ఇంత గొప్ప ఘనకార్యం సాధించిన మునిసిపల్ కాంట్రాక్టర్లను, పాలకులను చూసి అబ్బుర పడుతున్నానని ఆయన చెప్పారు. ప్రతి ఒక్క రోడ్డుని ఈ విధంగానే చేశారు. నెల్లూరులో దాదాపు 50 లక్షల రూపాయల విలువ గల5 సిమెంటు రోడ్ల పరిస్థితి ఈ విధంగానే ఉంది. రోడ్డు మీద రోడ్డు వేసిన పరిస్థితులు ఉన్నాయి. కాంట్రాక్టర్లు సొంత డబ్బుతో వేస్తున్నారు. దీనిపైన చార్జ్ చేయమని అన్నారు. కానీ, బిల్స్ చెల్లించినట్లు మాకు తెలిసింది. అక్కడ వాడిన సిమెంటు కంపెనీ పేరు ' కింగ్ కోబ్రా'. ఆ కోబ్రావల్ల నెల్లూరు మునిసిపాలిటీ పొలిటికల్ కోబ్రాల్లాగా తయారయ్యాయి. ఇంతకు మించి ఇంకేమి చెప్పను. ప్రజలపై వేసిన పన్నులు వారు కట్టడంలో ఒక నెల ఆలస్యం జరిగినా ఇంట్రస్ట్ వేస్తాము. మరి ఇటువంటి పనులు అక్కడ జరిగి నాలుగు సంవత్సరాలైనా రికవరీలు చేయలేదు. సాంకేతిక సలహాదారు శ్రీ సుబ్బరామిరెడ్డి గారు ఇచ్చిన రిపోర్టు ఏమైంది. ఇవన్నీ చూస్తే, శ్రీశ్రీ గారు వ్రాసిన ఒక కవిత గుర్తుకు వస్తోంది. కాదేదీ అనర్హం అది సబ్బు బిళ్ళైనా, అగ్గిపుల్లైనా, కుక్క పిల్లైనా, అలా నెల్లూరు మునిసిపాలిటీలో ఏదీ అనర్హం కాదు. చెత్త కానీ, బ్లీచింగ్ పౌడర్‌కానీ, అంతా అవినీతి మయమైనది. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో రూ.40 కోట్ల రూపాయలు పాములు గుడ్లను మింగినట్లు మింగారు. వీరిపైన మీరు రికవరీ చేయబోతున్నారా?

డాక్టర్ బి.కృష్ణార్జున చౌదరి (ఆలమూరు):– అధ్యక్షా, వివేకానందరెడ్డి గారు నెల్లూరు గురించి చెప్పారు. దానికి ఏ విధంగానూ భిన్నం కాకుండా, భారతదేశంలో ఎక్కడా లేని విధంగా, మా మండపేట లో మునిసిపాలిటీ రోడ్లను వేశారు. గత నాలుగున్నర సంవత్సరాల్లో వేసిన రోడ్ల పరిస్థితి ఏవిధంగా ఉందో చూడండి.

( సభ్యులు ఫొటోలను గౌరవ సభాపతికి చూపించారు.)

సిమెంట్ రోడ్డు వేస్తే కనీసం 20 సంవత్సరాలైనా ఉండాలి. మూడున్నర, నాలుగు సంవత్సరాలకే ఈ దుస్థితి పట్టింది.

మిస్టర్ స్పీకర్ :- ఈ ప్రశ్న నెల్లూరుకి సంబంధించింది. మీ దగ్గర సమాచారం ఉంటే పంపించండి. నేను ప్రభుత్వానికి పంపిస్తాను.

డాక్టర్ బి.కృష్ణార్జున చౌదరి :- అధ్యక్షా, ఒక్క నిమిషం. సిమెంట్ రోడ్డు వేస్తే ఒకపద్ధతిగా ఉండాలి. ఆయన బావమరిది ఇంటి దగ్గర వాస్తుకి విరుద్ధంగా ఉందని దక్షిణం వైపు ఆయన బిల్డింగ్ ఉంటే, ఆ బిల్డింగ్ దగ్గర ఎత్తు రోడ్డు వేశారు.

మిస్టర్ స్పీకర్ :- నేను అనుమతించడం లేదు. మీరు కూర్చోండి.

డాక్టర్ బి.కృష్ణార్జున చౌదరి :- అధ్యక్షా, సామాన్య ప్రజానీకం ఇళ్ల మునిగి పోయే విధంగా రోడ్డు పెంచి వర్షం నీరు ఇంట్లోకి వచ్చే విదాంగా రోడ్లు వేస్తారు. అక్కడ వర్క్స్ చేసిన ఒకరిద్దరు కాంట్రాక్టర్లలో ఒక అతను తెలుగుదేశం నుండి పోటీ చేశాడు.

మిస్టర్ స్పీకర్ :- దీనిపైన సమాచారం ఉంటే నాకు పంపించండి. కావాలంటే మీరు వేరే ప్రశ్న వేయండి.

శ్రీ కోనేరు రంగారావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు వివరించే విషయాలు వాస్తవమే. కానీ, ప్రభుత్వ టెక్నికల్ సలహాదారు సుబ్బరామిరెడ్డి గారు ఈ రోడ్డు తనిఖీ చేసి బాగా లేదని, మళ్లీ తిరిగి కాంట్రాక్టరే ఈ రోడ్డుని పునర్నిర్మాణం చేయాలని ఆదేశించడం జరిగింది. ఆ తరువాత బాధ్యులైన ఇంజనీర్లపైన చర్య తీసుకోవాలని చెప్పడం జరిగింది. తరువాత, ఈ కాంట్రక్టర్స్ని రోడ్డు పనులు అయిన తరువాత బ్లాక్ లిస్ట్లో పెట్టడం జరిగింది. కాంట్రాక్టర్లు రోడ్లను తమ సొంత ఖర్చులతో పునర్నిర్మాణం చేయడం జరిగింది. తరువాత వారిపైన విచారణ చేయడానికి నెల్లూరు పబ్లిక్ హెల్త్ చీఫ్ ఇంజనీర్ని నియమించడం జరిగింది. ఆ నలుగురు ఇంజనీర్లపై తప్పకుండా యాక్షన్ తీసుకోవాలని వారు సంజాయిషీ నోటీసులు ఇవ్వడం జరిగింది. వారు తిరిగి పునర్నిర్మాణం చేసిన తరువాత రికవరీ చేయడం కాదు, కానీ వారు చేసింది శాటిస్పై అయిన మెజర్మెంట్స్, చెక్ మెజర్మెంట్స్ని చేయడం వల్ల, వారికి, ఈ ఎం.పి.ఎల్.ఏ.డి.ఎస్. నిధులతో చేసిన ఈ రోడ్లకు, పేమెంట్ కూడా చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను.

ఉ.9.10

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, సిమెంటు రోడ్డు మీద సిమెంటు రోడ్డును ఎలా వేయగలరు? ఏ విధం గా సాంకేతిక సలహాదారు అటువంటి సలహా ఇవ్వడం జరిగిందని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. వాస్తవానికి నెల్లూరు మునిస్పాలిటీలో ఇప్పటికే నలుగురు కమిషనర్స్ను బదిలీలు చేయడం , ఐదుగురు ఇంజినీర్స్ను ట్రాన్స్ఫర్స్ చేయడం జరిగింది. పొలిటికల్గా చేసిన అవినీతి కార్యక్రమాలకు , ఆ పాములకు అధికారులు బలౌతున్నారు, ఈ అవినీతి కోబ్రాలను ఎవరు పట్టుకోలేకపోతున్నారు. పట్టుకున్న సందర్భాలలో అధికారులు సాక్ష్యం చెప్పారు. ఆ సాక్ష్యాలను బట్టి మీరు చర్యలు తీసుకునే అవకాశం ఉందా లేదా?

శ్రీ కోనేరు రంగారావు : బాధ్యులైన ఇంజనీర్స్కి సంజాయిషీ నోటీసులు ఇచ్చాం. వారి నుండి ఆ నోటీసులకు జవాబు రాగానే దానిని పరిశీలన చేసి తప్పకుండా గౌరవ సభ్యులు అడిగిన విధంగా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

## ఆస్తి రిజిస్ట్రేషను నుండి ఆదాయం

**L.A.Q.NO. 155(433)**

Sri T. Devender Goud, Nagam Janardhan Reddy(Nagar Kurnool), Ch.Rajeshwar Rao(Siricilla) and Y.Ramakrishnudu(Tuni)- Will the Minister for Revenue be pleased to state:

a) Whether it is a fact that the Revenue accruing from the registration of sale of property has drastically come down during first quarter of the financial year 2004-05 and
b) If so, the details thereof?

**Answer given by Sri D. Prasada Rao, Hon'ble Minister for Revenue**

a) No, Sir.
b) Does not arise.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, మంత్రి గారు రెవిన్యూ పడిపోలేదు అన్నారు. ఈ స్టాంప్ డ్యూటీస్‌పై టోటల్‌గా రిఫార్మ్స్ తీసుకు వచ్చేందుకు గాను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కొన్ని సజెషన్స్ చేయడం జరిగింది. ఆ ప్రకారం స్టాంప్ డ్యూటీ తగ్గించినట్లయితే రెవిన్యూ ఇంప్రూవ్ అవుతుంది. ట్రాన్సాక్షన్స్ బాగా అవుతాయనే అభిప్రాయం ఉంది. అందువల్ల దానిపైన తగు నిర్ణయం తీసుకోవాలని గతంలో మేము అనుకున్నాము. అలాంటి నిర్ణయం ఏదైనా తీసుకోవడానికి అవకాశం ఉందా అని మంత్రి గారిని తెలుపవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా మహిళలు రిజిస్ట్రేషన్ చేసుకునే పక్షంలో వారికి స్టాంప్ డ్యూటీలో 25 శాతం కన్సెషన్ ఇవ్వడం జరుగుతుందని తమరు ఎలక్షన్ మ్యానిఫెస్టోలో పెట్టారు. దానిని ఎప్పటి లోపు చేస్తారో తెలుపవలసిందిగా కూడా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : గౌరవ సభ్యులు దేవేందర్ గౌడ్ గారు రెవిన్యూకు సంబంధించి అడిగారు. ఫస్ట్ క్వార్టర్‌లో రెవెన్యూ ఇంక్రీసెస్ చాలా బాగా వస్తున్నాయి. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి సూచనలను పరిగణనలోకి తీసుకుని మార్పులు చేస్తారాని వారడిగారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వెంటనే అసెంబ్లీకి రావడం, కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సలహాలను తీసుకుని రెవిన్యూను మరింతగా పెంచుకొనడానికి ఎలాంటి అవకాశాలున్నాయో చూసి, ఆ ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సలహాలు ఉపయోగపడితే తప్పకుండా పరిగణనలోకి తీసుకుని ఆ విధంగా చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

మ్యానిఫెస్టోలో మహిళలకు కన్సెషన్స్ ఇస్తామని చెప్పిన దాని గురించి వారడిగారు. ఇప్పటికే మేము అన్న ప్రకారం మ్యానిఫెస్టోలోని ఒక్కొక్క అంశాన్నీ తీసుకుని పూర్తి చేస్తున్న విషయం సభ్యులకు తెలుసు. ఈ సభలో అనౌన్స్‌మెంట్స్ కుడా చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచీ చేసిన ప్రకటనల నుంచి , నిన్నటి వరకు ముస్లిమ్స్‌కు ఇచ్చిన రిజర్వేషన్స్ వరకు ఈ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రకారం చేసుకుంటూ పోతున్నాం . 5 సంవత్సరాల కాలానికి ఎన్నికైన ప్రభుత్వం ఇది. తప్పకుండా ఈ ప్రభుత్వం మ్యానిఫెస్టోలోని అంశాలన్నిటినీ పరిగణనలోకి తీసుకుని చేస్తుందని తెలియజేస్తున్నాను. అయితే అన్నిటినీ పూర్తి చేయడానికి కొంత సమయం పడుతుంది. పరిశీలన చేసి చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులు

ప్రశ్న నెం. 156(257-ఎ)

శ్రీ టి. వెంకట రావు (గుంటూరు - 2) - గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, బల్లలు, బ్లాక్ బోర్డులు, మొదలయినటువంటి కనీస సౌకర్యాలు లేని విషయం ప్రభుత్వానికి తెలుసా?

బి) ప్రభుత్వ పాఠశాలల్లో స్థితిగతులను మెరుగుపరచడానికి ప్రభుత్వం వద్ద ఏదేని ప్రత్యేక ప్రణాళికలున్నాయా?

సి) అయితే, వాటి వివరాలేమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి ( శ్రీమతి ఎస్. రాజ్య లక్ష్మి ) :**

ఎ) అవునండీ.

బి) అవునండీ.

సి) ప్రభుత్వ/ జిల్లాపరిషత్తు/ మండల పరిషత్తు యాజమాన్యాలతో ప్రస్తుతం 75,734 ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు ఉన్నాయి.

1) ఇప్పటి వరకు 43.701 పాఠశాలలకు త్రాగు నీటి సౌకర్యాలను సమకూర్చడం జరిగింది. మిగిలిన పాఠశాలలకు వర్తింపచేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

2) 40,705 ఇపాఠశాలలకు మరుగుదొడ్ల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగింది. మిగిలిన పాఠశాలలకు వర్తింప చేయడానకి చర్యలను తీసుకోవడం జరుగుతున్నది.

3) ఫర్నిచరు సరఫరా కోసం ఒక్కొక్క పాఠశాలకు రూ. 17,400 చొప్పున 5,729 ఉన్నత ప్రాథమిక పాఠశాలలకు రూ. 9.97 కోట్ల మొత్తాన్ని సమకూర్చడమయింది.

శ్రీ ఉదయ బాను (జగ్గయ్యపేట) : అధ్యక్షా, అనేక పాఠశాలలో మౌలిక సదుపాయాలు చాలా తక్కువగా ఉన్నాయి. రాష్ట్రంలో అనేక చోట్ల అదనపు తరగతి గదులు కొత్తగా నిర్మించారు. వాటిలో ఎక్కడా కూడా పిల్లలు కూర్చోవడానికి బల్లలు, కనీస సౌకర్యాలు లేవు. లోపించాయి. ప్రభుత్వం తప్పనిసరిగా ఈ మౌలిక సదుపాయాల కొరకు బడ్జెట్‌లో కేటాయింపు చేసి, ప్రతీ స్కూల్‌లో కనీసావసరమైన మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలి.

అదే విధంగా ఇప్పటికే అనేక చోట్ల తరగతి గదులు లేక, ఫర్నిచర్ లేక పిల్లలను చెట్లకింద కూర్చోపెడుతున్నారు. ఈ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రాష్ట్రంలోని పాఠశాలలో పిల్లలకు తరగతులలో కూర్చునేందుకు బల్లలు, తదితర సౌకర్యాలు కల్పించాలని, పిల్లలకు అసౌకర్యాలు లేకుండా చేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఇ.దయాకర్ రావు (వర్థన్నపేట): అధ్యక్షా, గత ప్రభుత్వం చాలా వరకు స్కూల్ బిల్డింగ్స్ నిర్మాణ కార్యక్రమాలు చేపట్టింది. ఇప్పటి వరకూ ఆ బిల్స్‌కు డబ్బు పే చేయబడలేదు. బిల్స్ పెండింగ్‌లో ఉన్నాయి. మా వరంగల్ జిల్లాలో ఆ విధంగా పెండింగ్ ఉన్న బిల్స్ దాదాపు రూ. 6 కోట్ల వరకు ఉన్నాయి. ధర్మారపు యాకయ్య ఈ ' బిల్ పే మెంట్ ' జరుగని కారణంగా కలెక్టరేట్ ఆఫీసుల చుట్టూ తిరగడం జరిగింది. అక్కడ బిల్ పాస్ చేయమని అడిగితే పర్సెంటేజ్ అడుగుతున్నారు. దానితో అతను బిల్స్ పెండింగ్‌లో ఉండటం మూలంగా చాలా ఇబ్బందులు పడవలసి వచ్చింది. ఈ విషయాలను తెలుపుకునేందుకు ముఖ్యమంత్రి గారిని కలిసే ప్రయత్నం చేశాడు. అయినా వారిని కలవలేక పోవడం మూలంగా ఈ అసెంబ్లీలో గ్యాస్ పోసుకుని ఆత్మహత్యా ప్రయత్నం చేసిన విషయం తమకు తెలుసు. అతని బిల్ ఇంకా పెండింగ్‌లో ఉంది. ఈ విధంగా స్కూల్ బిల్డింగ్స్‌కు సంబంధించి పెండింగ్ బిల్స్ వరంగల్ జిల్లాలో రూ. 6 కోట్లు ఉన్నాయి. వాటిని ఎప్పటి లోగా ఇప్పిస్తారు? టైము చెప్పవలసిందిగా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కాంట్రాక్ట్‌లు అన్నీ కూడా విద్యా కమిటీలే చేశాయి. ఎస్.సి మహిళలు కట్టారు. విద్యా కమిటీ ఛైర్మన్ కంట్రాక్టర్. వారు బిల్డింగ్స్ హ్యాండోవర్ చేయడానికి వెనుకాడుతున్నారు. అందుమూలంగా పిల్లలు స్కూల్స్‌లో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పటిలోగా బిల్లులు ఇస్తారో మంత్రి గారు తెలియజేయాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

SRI N.MANOHAR(Tenali): Mr. Speaker, Sir, I would like to bring to the notice of the Government that there are no compound walls to any of these schools, there are no toilet facilities either to the boys or to the girls and wherever they are, the same are being used by the outsiders. Therefore, I request the Hon'ble Minister for School Education that necessary directions may please be given to the DEOs and MEOs to initiate necessary action to maintain cleanliness in around all the schools spread over through out the state.

శ్రీమతి వి. సునీతా లక్ష్మా రెడ్డి (నర్సపూర్): అధ్యక్షా, ప్రాథమిక పాఠశాలలో ఫర్నిచర్ లేకపోవడం మూలంగా విద్యార్థులు నేలపై కూర్చోవలసిన పరిస్థితులున్నాయి. దానితో పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా ఎడిషనల్ రూమ్స్ లేని చోట్ల విద్యార్థులను చెట్ల కింద కూర్చోపెట్టవలసిన పరిస్థితులున్నాయి. తాండాలలో అయితే పిల్లలను గుడిసెలలో కూర్చోబెట్టి చదువు చెపుతున్నారు. అందువల్ల వర్షాకాలంలో స్కూల్స్‌కు సెలవులను ప్రకటించి ఇంటికి పంపవలసివస్తోంది. కాబట్టి విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు గాను స్కూల్స్‌లో ఫర్నిచర్‌ను, ఎడిషినల్ క్లాస్ రూమ్స్‌ను ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. రంగనాయకులు (హిందూపూర్): అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య. కార్పొరేట్ స్కూల్స్‌లో, ప్రయివేట్ స్కూల్స్‌లో ఉత్తీర్ణతా శాతం ఎక్కువగా ఉంటుంది. గవర్నమెంట్ పాఠశాలలో ఉత్తీర్ణతా శాతం తగ్గిందని మనం అనుకుంటున్నాము. అయితే ఈ ఫెయిల్యూర్‌కు కారణం మన స్కూల్స్‌లో మౌలిక సదుపాయాలు లేకపోవడమే .
ఉ.9.20

నేను చూస్తున్నాను అనంతపురం జిల్లాలో అనేక పాఠశాలల్లో ఒక్కొక గదిలో 120, 150 మంది చదువుకుంటున్నారు. దానివలన ఉత్తీర్ణత శాతం తగ్గే అవకాశం వున్నది. మౌలిక సదుపాయాలు అయిన మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు లేనందువల్ల ఇబ్బందుల పాలౌతున్నారు. అనంతపురం జిల్లాలో తరగతి గదులు అదనంగా కేటాయించి విద్యార్దులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి: అధ్యక్షా, పాఠశాలల్లో మౌలిక సదుపాయలు అయిన అడిషనల్ రూమ్స్, టాయిలెట్సు, ఫర్నీచర్, పెండింగ్ బిల్సు వీటి మీదనే సభ్యులందరు ప్రశ్న వేయడం జరిగింది. రాష్ట్రంలో 91,121 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 75,734 పాఠశాలలు ప్రభుత్వ యాజమాన్యం క్రింద ఉన్నాత. ఇందులో 56,894 ప్రయిమరీ పాఠశాలలు, 10,788 అప్పర్ ప్రయిమరీ పాఠశాలలు, 8,052 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 53,674 పాఠశాలలు సొంత భవనాలల్లో ఉండగా 1954 పాఠశాలలు అద్దె భవనాలల్లో నడుస్తున్నాయి, 2,813 పాఠశాలలు ఉచిత వసతి క్రింద నడుస్తు న్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటివరకు 1,89,118 తరగతి గదులు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న ప్రమాణాలను విద్యార్థుల సంఖ్య ఆధారంగా అదనంగా 40 వేల తరగతి గదులు అవసరం ఉన్నది. ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కొక తరగతి గది నిర్మాణానికి సుమారు లక్షా 60 వేల రూపాయలు మరియు ఉన్నత పాఠశాలలకు రెండు లక్షల 40 వేల రూపాయలు అవుతుంది. మొత్తం 40 వేల తరగతి గదుల నిర్మాణానికి 800 కోట్ల రూపాయలు అవసరం అవుతుంది. ఈ విషయం గౌరవనీయులు ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఇప్పటివరకు 43,701పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం కల్పించబడింది. మిగిలిన 32,033 పాఠశాలలో ఈ సౌకర్యం కల్పించడానికి 170 కోట్లరూపాయలు ఖర్చు అవుతుందని అంచనా. దీని కోసం డిపెప్, సర్వశిక్షా అభియాన్‌పథకం క్రింద భారత ప్రభుత్వా నికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. 40,705 స్కూల్సులో మరుగుదొడ్ల సౌకర్యం కల్పించబడింది. ఇంకా 35,029 స్కూల్సులో ఈ సౌకర్యం కల్పించవలసిన అవసరం వున్నది. గ్రామీణ అభివృద్ధి సంస్థ విద్యా విభాగం మరియు సమాజ భాగస్వామ్యంతో పూర్తి పారిశుద్ధ్యం కార్యక్రమం క్రింద వీటి నిర్మాణం చేపట్టడం జరిగింది. పై వాటిలో 21,440 నిర్మాణం జరిగింది ఇంకా 39,886 మిగిలి ఉన్నాయి. పూర్తి పారిశుద్ధ్యం కార్యక్రమం క్రింద వీటి నిర్మాణం కొరకు 159.714 కోట్ల రూపాయలు అవసరం వున్నది. ఈ రోజు స్కూల్సులో మధ్యాహ్న భోజనం పథకం 71,098 పాఠశాలల్లో అమలులో వున్నది. 11వ ఆర్థిక కమీషన్ ఎస్ఇఆర్‌పై క్రింద ఇప్పటివరకు 8,867 కిచెన్ షెడ్సు నిర్మాణం జరిగింది. ఇంకా 62,231 పాఠశాలలో కిచన్ షెడ్డుకు 25 వేల రూపాయల చొప్పున మొత్తం 155.6 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అంచనా. ఫర్నీచర్ ఉన్నత పాఠశాలల విషయానికి వస్తే 1998 నుంచి 2003 వరకు ఫర్నీచర్ సరఫరా కొరకు ఎంపిక చేయబడిన 1025 పాఠశాలల్లో 339 ఉన్నత పాఠశాలలకు ఫర్నీచర్ సమకూర్చడం జరిగింది. 2004-05 సంవత్సరంలో 22 జిల్లాలో దీంట్లో హైద్రాబాదు జిల్లా లేదు,ఉన్నత పాఠశాలల్లో పర్నీచర్ సరఫరాకు 29.97 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. త్వరలోనే కార్యరూపం దాల్చి అన్ని స్కూల్సుకు ఫర్నీచర్ సరఫరా జరుగుతుంది. హైద్రాబాదు, సికింద్రాబాదులలో ప్రభుత్వ పాఠశాలల్లో ఫర్నీచర్ కొనుగోలు నిమిత్తమై హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ 5 కోట్ల రూపాయలు విడుదల చేసింది, వచ్చే 3 నెలల్లో ఫర్నీచర్ సరఫరా చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ప్రయివేటు పాఠశాలలు కంటే ప్రభుత్వ పాఠశాలలో ఫలితాల శాతం తక్కువ అన్నారు. నేను దానిని మొన్న కూడా ఒప్పుకున్నాను. చాలా కాదు మొత్తం ఫలితాల శాతం 82 వుంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాల శాతం 68 ఉన్నది. రెసిడెన్షియల్ స్కూల్సులో చూస్తే అవి కూడా ప్రభుత్వం క్రిందకు వస్తాయి ఫలితాల శాతం చాలా ఎక్కువగా వున్నది. స్కూలు కాంప్లెక్సుల ఏర్పాటు, స్కూల్సులో స్పెషల్ క్లాస్‌లు నిర్వహించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలను మెరుగుపర్చాలనే ఆలోచన తీసుకొని వీటి కొరకు ప్రయత్నం చేస్తున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారి(చంద్రగిరి): అధ్యక్షా, స్కూల్సులో కాంపౌండ్ వాల్స్ లేవు వాచ్‌మెన్ కూడా లేరు, ముఖ్యంగా చంద్రగిరిలోని జూనియర్ కాలేజిలో వాచ్‌మెన్ లేకుంటే అక్కడ ఫర్నీచర్ టేక్‌వుడ్ అంటే కాంట్రాక్టరు తీసుకొనివెళ్లిపోవడం జరిగింది. పోలీస్ కంప్లైంట్ ఇచ్చినా వాళ్లని ఏమి చేయలేకపోయారు. వాచ్‌మెన్ లేని స్కూల్సులో రాత్రిపూట గ్యాంబ్లిగ్సు, చాలా ధ్వంశం చేయడం, ప్రొద్దునే లేచేటప్పటికి సీసం పెంకులు, కంప్యూటర్ దొంగతనాలు జరుగుతున్నాయి. స్కూల్సులో వాచ్‌మెన్‌ను కంపల్‌సరిగా పెట్టాలని మరుగుదొడ్లు బాలికలకు సరేట్‌గా పెట్టాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. గోవిందనాయక్(ఖానాపూర్): అధ్యక్షా, త్రాగునీటి సౌకర్యం లేని ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీరు కల్పించడం కొరకు బోర్‌వెల్సు శాంక్షన్ చేయడం జరిగింది. అయితే బోర్‌వెల్సు 10 శాతం విద్యా కమిటి వాళ్లు భరించాలని ఒక నిబంధన పెట్టారు. విద్యా కమిటీలు రద్దు చేయబడ్డాయి. ఆ పరిస్థితుల్లో ఆ 10 శాతం ప్రభుత్వమే భరించి బోర్‌వెల్సు స్కూల్సులో ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి(మిర్యాలగుడ): అధ్యక్షా, స్కూల్సులో కాంపౌండ్ వాల్సు లేక వాటికి రక్షణ లేని పరిస్థితి వున్నది. దీంట్లో చెట్లు పెట్టినా బ్రతికేటటువంటి పరిస్థితి లేదు. పశువులు స్కూల్సులో తిరిగే పరిస్థితి వున్నది. దయచేసి ప్రభుత్వం ఒక ప్రణాళిక తయారుచేసి స్కూల్సు అన్నిటికి కాంపౌండ్ వాల్సు, మంచినీరు సౌకర్యం, మరుగుదొడ్లు, ఆదనపు తరగతి గదులకు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి:అధ్యక్షా, స్కూల్సులో ఉండేటటువంటి సదుపాయల గురించి ప్రతిఒక్కరు చెప్పడం జరిగింది. ప్రతి జిల్లాలో ప్రతి స్కూల్లో ఉన్నటువంటి సదుపాయల విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. వాచ్‌మెన్ పోస్టులు అవసరం కాని అవి మంజూరు కాలేదు. అందువల్ల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయదల్చుకున్నాము. మరుగు దొడ్లు చాలా ముఖ్యం, అవి డిపెప్, సర్వశిక్షఅభియాన్ ద్వారా బాలికలకు, బాలురకు కట్టించే ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పటికే బోర్‌వెల్సు బాగాలేని విషయం మా దృష్టికి వచ్చింది తప్పకుండా బాగుచేయించే ప్రయత్నం చేస్తున్నాము.
ఉ.9.30

ఇకపై క్రొత్త పాఠశాలలు ప్రారంభించేవారికి అన్ని వసతులు కల్పించితేనే అనుమతి ఇవ్వబోతున్నాము. మొట్టమొదట ఊరికనే పర్మిషన్ కోసం పెట్టుకుని ఎటువంటి వసతులు చూపించకుండా ఒక చిన్న గదిలో స్కూలు ప్రారంభించటం, అప్పటినుండి మాకు ఈ సౌకర్యం లేదు, ఆ సౌకర్యం లేదని అడుగుతూండటం పరిపాటి అయినది. ఈ అలవాటుకు ఫుల్‌స్టాప్ పెట్టాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వైపునుండి చర్యలు తీసుకుంటున్నాము. అన్ని వసతులు ఉంటేనే ప్రభుత్వం గమనిస్తుంది, గుర్తిస్తుంది. సభ్యులు అడిగిన కాంపౌండ్ వాల్స్, మరొగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలు ప్రతి స్కూల్‌కు త్వరలోనే ఏర్పాటుచేసే ప్రయత్నం చేస్తామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## సచివాలయంలోకి ఉద్యోగుల డిప్యుటేషన్

ప్రశ్న నెం.157 (85-ఆర్)

డా. కె. నగేష్(ఆలేర్)- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రాష్ట్ర సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎం.ఆర్.ఓ.లు, ఆర్.ఐ.లు, ఎం.డి.ఓ.లు, పి.ఎ.లు, పి.ఎస్.లుగా ఇతర పెదవులలోకి వివిధ శాఖలకు డెప్యుటేషన్‌పైన వెళుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, జిల్లాలలో పనిచేస్తున్న ఉద్యోగులను ఎ.ఎస్.ఓ.లుగా, ఎస్.ఓ.లుగా ఇతర క్యాటగిరీలకు సచివాలయంలో డెప్యుటేషన్‌పై పనిచేయడానికి అవకాశం ఇస్తున్నారా?

**ముఖ్యమంత్రి తరపున రెవెన్యూశాఖామంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):**

అ) లేదండీ (రాష్ట్రవ్యాప్త పదవులు, శిక్షణా ప్రయోజనం నిమిత్తం మినహా).

ఆ) లేదండీ.

డా. కె. నగేష్ : అధ్యక్షా, ఈ సమాధానం చాలా అన్యాయం. సెక్రటేరియట్‌లో దాదాపు అయిదారు వేలమంది ఉద్యోగస్తులు ఉన్నారు. గత 10 సంవత్సరాలనుండి అందులో ఇప్పటివరకు 660 మంది సభ్యులు ఎస్.ఓ.లుగా ప్రమోషన్స్ పొందారు. అదేవిధంగా ఎ.ఎస్.ఓ.లు కూడా ప్రమోషన్స్ పొందారు. ఇప్పటివరకు ఆ ఖాళీలలో ఎవరినీ నియమించలేదు. ఉద్యోగ నియామకాల్లో నిబంధనలకు అనుగుణంగా $12^{1/2}$% మంది ఉద్యోగులు బదిలీల ద్వారా జిల్లాస్థాయినుండి రాష్ట్ర స్థాయి కమీషనరేట్‌కుగాని, డైరెక్టరేట్‌కుగాని, అక్కడనుండి సెక్రటేరియట్‌కుగాని, సెక్రటేరియట్‌నుండి వివిధ స్థాయిలకుగాని పోవటానికి అవకాశం ఉన్నది. 1994 నుండి 2004 వరకు దాదాపు 660 మంది సెక్షన్ ఆఫీసర్‌లుగా పోయారు. ఇప్పటివరకు 6 లిమిటెడ్ రిక్రూట్‌మెంట్స్ తప్ప ఎటువంటి రిక్రూట్‌మెంట్స్ టేకప్ చేయలేదు.

2001వ సంవత్సరం ఎంప్లాయీస్ లెక్కల ప్రకారం స్థానిక ప్రాంతానికి సంబంధించిన ఉద్యోగస్తులు అనగా తెలంగాణా ఉద్యోగస్తులు 9% మంది మాత్రమే సెక్రటేరియట్‌లో ఉన్నారు. ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్, డ్రైవర్స్, ఎ.ఎస్.ఓ.లుగా తప్ప మిగిలిన పోస్ట్‌లలో వారు లేరు. ఇతరులు 91% మంది సెక్రటేరియట్‌లో ఉన్నారు. డైరెక్టరేట్, కమీషనరేట్‌లలో కూడా చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు. మా తెలంగాణాకు 40% ఉద్యోగాలు జనాభా ప్రాతిపదికన రావాలి. మంత్రిగారు వారి సమాధానంలో పి.ఎస్.లుగా తెలంగాణావారు ఎవరూ లేరని చెప్పారు. జూనియర్ సభ్యుడినైన నాకే దీనిపై నవ్వాలో, ఏడవాలో అర్థంకావటంలేదు. మంత్రులవద్ద పి.ఎస్.లుగా తెలంగాణా ప్రాంతానికి చెందినవారు ఉన్నారు. కావాలంటే వెరిఫై చేసుకోండి. ఇప్పటివరకు చాలా రాంగ్ సిగ్నల్స్ పోతున్నాయి. జి.ఓ.నెం.30, జి.ఓ.నెం.610, గిర్‌గ్లాని కమిషన్ రిపోర్ట్‌లు నిర్లక్ష్యం చేయటంవల్ల, తెలంగాణా ప్రాంతంలోని స్థానికులకు చట్టాలు ఏర్పాటుచేయటంలోగాని, జి.ఓ.లు తయారుచేయటంలోగాని, జి.ఓ.లు అమలుచేయటంలోగాని చాలా అన్యాయం జరుగుతోంది. మేము ప్రభుత్వంలో ఉన్నప్పటికీ వాస్తవాలు ప్రజలకు తెలియచేయాలి. జిల్లా కార్యాలయాలనుండి సెక్రటేరియట్‌కు, సెక్రటేరియట్‌నుండి జిల్లా కార్యాలయాలకు $12^{1/2}$% క్వోటా పద్ధతిలో అమలులో ఉన్న మాట వాస్తవమేనా? అయితే, గత 10 సంవత్సరాలుగా సెక్రటేరియట్ సర్వీసెస్‌లో రాష్ట్ర కార్యాలయాలనుండి $12^{1/2}$% క్వోటా ద్వారా ఎందుకు భర్తీకావటంలేదు? అందుకు బాధ్యులు ఎవరు? సెక్రటేరియట్‌నుండి జిల్లా కార్యాలయాలకు యథేచ్ఛగా భర్తీ కార్యక్రమాలు కొనసాగించబడుతున్న మాట నిజమా, కాదా? అయితే, ఈ పరస్పర విరుద్ధ ప్రభుత్వ వైఖరికి కారణాలు ఏమిటి? తెలంగాణా ఉద్యోగులు నష్టపోతోన్న శాతం ఎంత? తెలంగాణాగురించి కొత్తపల్లి జయశంకర్‌గారు ఒక మాట చెప్పారు. 1911లో గుంటూరు జిల్లా జడ్జ్ కార్యాలయంలో ఒక బంట్రోతు ఖాళీ ఏర్పడితే దానికి కొంతమంది స్థానిక తెలుగువారు దరఖాస్తు పెట్టుకున్నారు. కాని ఆనాటి జడ్జ్ తమిళుడు కావటంతో తెలుగువారిని కాదని తమిళునికి ఉద్యోగం ఇచ్చారు. అది ఆంధ్ర ఉద్యమానికి బీజం నాటిందని కొండా వెంకటప్పయ్యగారు 1912లో ఆంధ్రదేశ పత్రికకు వ్రాశారు. ఒక బంట్రోతు ఉద్యోగం స్థానికేతరునికి ఇస్తేనే ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆనాటి ఆంధ్రులు కోరటం సమర్థనీయమైనప్పుడు ఈరోజు తమకు కావలసిన, రావలసిన లక్షలాది ఉద్యోగ అవకాశాలను స్థానికేతరులు కొట్టుకుపోతుంటే తెలంగాణా ప్రజలు తమకు న్యాయం జరగటానికి ప్రత్యేక రాష్ట్రం కావాలని అడిగితే ఎందుకు అబ్జక్షన్స్ పెడుతున్నారో ప్రజలందరికీ తెలియచేయాలి. మన ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ఎంతో తపనతో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నారు. సెక్రటేరియట్‌నుండి స్థానిక జోన్‌లకు పోవటానికి వారు ఆదేశాలు ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అదేవిధంగా మిగిలిన విషయాల్లో కూడా మాకు న్యాయంచేయాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు ఏదైతే ఆవేదనను వ్యక్తంచేశారో దానిపై ఒక వ్యాజ్యం సుప్రీంకోర్టులో చాలా కాలంగా నడిచి ఫిబ్రవరి, 2003 నాడు జడ్జిమెంట్ డెలివర్ చేస్తూ ఒక డైరెక్షన్ ప్రభుత్వానికి ఇవ్వటం జరిగింది. దాని సారాంశం ఏమంటే లోకల్ కేడర్ ఉద్యోగులు సెక్రటేరియట్‌కు రాకుండా చేయటంద్వారా సిక్స్ పాయింట్ ఫార్ములా స్పిరిట్‌ను దెబ్బతీయకుండా ఉండాలనేది కోర్టు జడ్జిమెంట్‌లో సమర్థించింది. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం 3-7-04 నాడు కేబినెట్ సమావేశం జరిపింది. అందులో ఒక డెసిషన్ తీసుకోవటం జరిగింది. సుప్రీంకోర్టు డైరెక్షన్‌ను అమలుచేయటానికి అవసరమైనటువంటి చట్టం

తీసుకురావటానికి కేబినెట్ డెసిషన్ తీసుకోవటం జరిగింది. తెలంగాణా ప్రాంతానికిగాని, ఇతర ప్రాంతాలకుగాని సంబంధించినంత వరకు మన చట్టాల్లో మనం విధించుకున్న నిబంధలను ఎక్కడా డీవియేట్ కాకుండా ఉండాలనే లక్ష్యం పకడ్బందీగా నెరవేర్చాలనేదే ఈ ప్రభుత్వ ఉద్దేశ్యం.

రెండు మాసాల కాలంలోనే, రెండవ కేబినెట్ సమావేశంలోనే ఒక డెసిషన్ తీసకున్నాము. ఇంతకుముందు ఇటువంటి చిన్నచిన్నవి జరిగినప్పుడు కోర్టుకు వెళ్లటం జరిగింది. కోర్టు డెరెక్షన్ ఇచ్చింది. దాని ప్రకారం కేబినెట్ డెసిషన్ తీసుకోవటం జరిగింది. అవసరమైనటువంటి చట్టం తీసుకురావటం జరుగుతుంది. అన్నీ నిరోధించటం జరుగుతుంది. గతంలో ఇక్కడనుండి డిఫరెంట్ రీజియన్స్‌కు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. క్రొత్తగా తీసుకువస్తున్న డెసిషన్ ప్రకారం కూడా సెక్రటేరియట్‌నుండి వివిధ రీజియన్‌లకు వెళ్లే ప్రొవిజన్ ఉంటుంది. కాని ఆ రీజియన్‌కు చెందినవారు సెక్రటేరియట్‌లో ఉన్నప్పుడు మాత్రమే వారిని సొంత రీజియన్‌లకు ఎలౌ చేయటం జరుగుతుంది. సిక్స్ పాయింట్ ఫార్ములా స్పిరిట్‌ను దెబ్బతీసే విధంగా ఇక ముందు అనుమతించే అవకాశం ఈ ప్రభుత్వంలో రాదు. ఏ ప్రాంత ప్రజలైనా ఆవేదన చెందవలసిన అవసరం లేదు. ఎటువంటి తారతమ్యాలకు, పక్షపాత ధోరణి కీ ఈ ప్రభుత్వం అవకాశం ఇవ్వదు. వారు చెప్పిన విషయాలన్నీ అర్థంచేసుకున్నాము. ముమ్ముందు ఇంకా తీసుకోవలసిన చర్యలు తీసుకుంటాము. హెచ్.ఓ.డి.లనుండి, కమీషనరేట్‌లనుండి $12^{1/2}$% సెక్రటేరియట్‌కు వచ్చే ప్రొవిజన్ ఉంది. సెక్రటేరియట్‌లో ఉండే ఉద్యోగసంఘాలు ఇవన్నీ నిలిపివేయమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దానిమేరకే వాటిపై బ్యాన్ విధించాము. అన్ని విషయాలను ఆలోచిస్తాము. ఈ ప్రభుత్వ హయాంలో ఎవరికీ అన్యాయం జరగదని మనవిచేస్తున్నాను.
ఉ.9.40

## 400 కె.వి.లైన్లను వేయడంలో నిధుల దుర్వినియోగం

ప్రశ్న నెం .158(279)

సర్వశ్రీ జి. చిన్నారెడ్డి(వనపర్తి), ఇ.ప్రతాప్ రెడ్డి(ఆత్మకూరు), మల్‌రెడ్డి రంగా రెడ్డి (మలక్‌పేట)– గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. హైదరాబాదు, కర్నూలు మెయిన్ లోడ్ కేంద్రాల నుండి శ్రీశైలం ఎడమ గట్టు పవర్ హౌస్ వరకు 400 కె.వి.ట్రాన్స్‌మిషన్ లైన్లను వేయడంలో కోట్లాది రూపాయలు దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**ముఖ్యమంత్రి గారి తరపున ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి(శ్రీ కె.రోశయ్య):**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. జి.చిన్నారెడ్డిః అధ్యక్షా, మొట్ట మొదటగా తమరికొక విన్నపం . మీ అసెంబ్లీ సెక్రటేరియట్‌లో ఎవరైతే ట్రాన్స్‌లేషన్ చేస్తున్నారో వారిని కాస్త సరిచేయాల్సిన అవసరముందని మనవి చేస్తున్నాను. మేము ఇచ్చిన ప్రశ్న ఒక సారి చూసినట్లయితే అది ఇంగ్లీష్‌లో ఇలా వుంది. "Whether it is a fact that crores of rupees have been misappropriated in laying 400 KV transmission lines from Srisailam Left Bank Power House to Hyderabad and Kurnool Main Load Centres."

కాని తెలుగులో తర్జుమా చేసిన ప్రశ్నను చూసినట్లయితే హైదరాబాదు, కర్నూలు మెయిన్ లోడ్ కేంద్రాల నుండి శ్రీశైలం ఎడమ గట్టు పవర్ హౌస్ వరకు 400 కె.వి.ట్రాన్స్‌మిషన్ లైన్లను వేయడంలో కోట్లాది రూపాయలు దుర్వినియోగం జరిగిన

విషయం వాస్తవమేనా? అని వుంది. అంటే మా ప్రశ్న వేసిన ఉద్దేశ మేమంటే సాధారణంగా జనరేటింగ్ పాయింట్ నుండి డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వరకు లైన్లు వేస్తారు. మేము ఇంగీషు వర్షన్‌లో వేసిన ప్రశ్న ఆ విధంగా కరెక్ట్‌గా వుంది. కాని తెలుగు తర్జుమాలో హైదరాబాదు, కర్నూలు మెయిన్ లోడ్ కేంద్రాల నుండి శ్రీశైలం ఎడమ గట్టు పవర్ హౌస్ అని రివర్స్ గా ట్రాన్స్‌లేట్ చేయడం జరిగింది. అధ్యక్షా, ఇది మొదటి సారి కాదు. ఈ విధంగా మూడు నాలుగు సార్లు తెలుగు ట్రాన్స్‌లేషన్‌లో పొరపాట్లు జరగడం చూస్తున్నాము.

ఇక ఈ ప్రశ్న విషయానికి వస్తే గౌరవనీయులైన రోశయ్య గారి నుండి ఇటువంటి సమాధానం వస్తుందని ఎక్స్‌పెక్ట్ చేయలేదు సార్. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల ఇటు ట్రాన్స్‌కో కానీ, అటు జెన్‌కో కాని పెద్దయెత్తున అవినీతి మయమై పోయాయి. దానవల్ల రు.3600 కోట్ల భారం వాటి మీద పడడంవల్ల ఆ భారం కన్స్యూమర్స్‌పైన పడిందని కాగ్ రిపోర్టు తప్పు పట్టింది. అధ్యక్షా, ఇది నేను చెప్పడం కాదు. సాక్షాత్తూ కాగ్ రిపోర్టులోనే పేర్కొనడం జరిగింది.ఇది గత ప్రభుత్వంలో జరిగిన అవినీతికి ఒక ఉదాహరణ అని మనవి చేస్తున్నాను. అధ్యక్షా కాగ్ రిపోర్టులో తప్పు పట్టిన విషయానికి సంబంధించి నేను మనవి చేసేదేమంటే శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ పవర్ హౌస్ నుండి హైదరాబాదు, కర్నూలు మెయిన్ లోడ్ కేంద్రాలకు వేసిన లైన్లు పెద్దయెత్తున అవినీతి చోటు చేసుకున్నది. ఈపనులకు సంబంధించిన కాంట్రాక్ట్స్ విషయంలో నాలుగు కంపెనీలతో కాంట్రాక్ట్స్‌కు ఎంటర్ అయ్యేటప్పుడు నిబంధనలు సక్రమంగా రాసుకోకపోవడం వల్ల దాదాపు నాలుగు కోట్ల 60 లక్షల రూపాయల భారం అదనంగా ఈ ఎలక్ట్రిసిటీ బోర్డుపైన పడ్డది. దీనికి సంబంధించి ఎలక్ట్రిసిటీ బోర్డులో బాధ్యులైన అధికారులు ఎవ్వరు? వారి పేర్లేమిటో చెప్పాలని, వారి మీద ఏమి చర్య తీసుకున్నారో చెప్పాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.అదేవిధంగా ఈ పనులు చేసిన నాలుగు కంపేనీల పేర్లు కూడా చెప్పాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఆ కంపెనీలు చేపట్టిన ఈ పనులలో ఎనిమిది టవర్లు గాలి వస్తే కొట్టుకుపోవడం జరిగిందంటే పనులు ఎంత నాసిరకంగా జరిగాయో అర్థమవుతుంది. ఇందులో హార్డ్‌టెర్రైన్, సెమి సబ్ మెర్జ్‌డ్ టెర్రైన్ మరియు ఫుల్లీ సబ్‌మెర్జ్‌డ్ టెర్రైన్ అని మూడు రకాలుగా జరిగిన పనులకు సంబంధించి చెల్లింపుల విషయంలో హార్డ్‌టర్రైన్ పనులకు గాను ఫుల్లీ సబ్ మెర్జ్‌డ్ టెర్రైన్‌గా చేసినట్లు చెల్లింపులు చేయడం జరిగింది. ఈ విధంగా నాసిరకమైన పనులు చేసినప్పటికీ చెల్లింపులు మాత్రం ఎక్కువగా చేడం జరిగింది. ఇటువంటి నాసిరకపు పనులు చేసిన వారికి హెచ్చు చెల్లింపులు చేసిన సంబంధిత అధికారులపై ఎటువంటి చర్య తీసుకోకుండా కేవలం వాళ్లను ట్రాన్స్‌ఫర్ మాత్రమే చేసిన ఘనత అప్పటి ప్రభుత్వానికే దక్కిందని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ రు. 4.60 కోట్ల మొత్తాన్ని నిబంధనలకు విరుద్ధంగా చెల్లించిన అంశానికి సంబంధించి సమగ్రమైన దర్యాప్తు చేసి ఇలాంటివి భవిష్యత్తులో మళ్లీ జరగకుండాచూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుందని తెలియజేస్తూ అందుకు బాధ్యులైన అధికారులపై తగిన చర్య తీసుకోవలసిందిగా నేను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇందులో ప్రశ్న శ్రీశైలం నుండి హైదరాబాదు, కర్నూలు మెయిన్‌లోడ్ కేంద్రాలకు వేసిన 400 కె.వి.లైన్లకు సంబంధించింది. హైదరాబాదుకు వేసిన లైన్లు 400 కె.వి. సబ్‌స్టేషన్ దగ్గర నుండి వేశారు.ఇది డబుల్ సర్క్యూట్ లైన్. దీనిని అవార్డ్ చేసింది మెస్సర్స్ కల్పతరు పవర్ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్, గాంధీనగర్. ఇక రెండవది శ్రీశెలం నుండి కర్నూలు వరకు వేసిన లోడ్‌లైన్ సింగిల్ సర్క్యూట్ లైన్. దీనిని బాంబేలోని కే.ఇ.సి. ఇంటర్నేషనల్ లిమిటెండ్, బాంబే వారికి 1997-98లో అవార్డ్ చేయడం జరిగింది. ఈ టవర్స్ పడిపోయిన సమాచారం ఎక్కడా లేదు. ప్రభుత్వం అందించిన సమాచారంలో వాల్యూ ఆఫ్ ది ఎరెక్షన్ కాంట్రాక్ట్ 400 కె.వి. డబుల్ సర్క్యూట్ లైన్ హైదరాబాదు నుండి శ్రీశైలం వరకు రు.19.74 కోట్లు అయింది. ఇందులో యాక్చువల్‌గా అయిన దానికంటే రు.4.35 కోట్లు అదనంగా చెల్లించడం జరిగింది. ఇక శ్రీశైలం కర్నూలు సింగిల్ సర్క్యూట్ లైన్‌కు సంబంధించి ఒరిజనల్ అవార్డ్ రు.8.925 కోట్లు అయితే యాక్చువల్‌గా చెల్లించింది రు. 11.14 కోట్లకు పెరిగింది. అంటే రు.2.22 కోట్లు అదనంగా అయ్యింది. ఇక ఈ లోడ్ లెంగ్త్ చూసినట్లయితే శ్రీశైలం నుండి హైదరాబాదు వరకు 147 కిలోమీటర్లు. అయితే ఇందులో 146.75 కిలోమీటర్లు మాత్రమే వేశారు. ఇక శ్రీశెలం కర్నూలుకు సంబంధించి 104కిలో మీటర్లు అయితే ఇందులో 102.974 కిలోమీటర్లు వేయడం జరిగింది. వీటికి సంబంధించి హౌస్ కమిటీని వేయడం జరిగింది. హౌస్ కమిటీ

రిపోర్టును శాసనసభకు సమర్పించడం జరిగింది. కాని ఇందులో టవర్స్ పడిపోయిన సమాచారం లేదు. ఇందులో ఎక్సెస్ పేమెంట్ జరగడానికి కారణాలేమిటి అనేది నేను తరువాత గౌరవ సభ్యులకు మనవి చేస్తాను. అయితే వీటిలో జరిగిన అవకతవకతలకు సంబంధించి నా దగ్గర సమాచారం లేదు. అదేవిధంగా శ్రీశైలం హైదరాబాదు కాని, శ్రీశైలం, కర్నూలు కాని సంబంధించిన సి.ఏ.జి. కామెంట్స్ వున్నాయన్నారు. వాటిని వెరిఫై చేసి గౌరవ సభ్యులకు తెలియపరచడం జరుగుతుంది. వైజాగ్–ఖమ్మం 400 కెవి లైన్లలో కొన్ని టవర్స్ పడిపోయినట్లు తెలిసింది. దాని మీద విచారణ జరిగింది. అదే విధంగా కొన్ని పేమెంట్ల విషయంలో కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే Erection of Vizag-Khammam 400 K.V. లైన్లకు సంబంధించిన పనులును నాలుగు ప్యాకేజీలుగా చేసి నాలుగు కంపెనీలకు ఇవ్వడం జరిగింది. ఈ పనులలో పొరపాట్లు, ల్యాప్సెస్ జరిగాయని విజిలెన్స్ వారు 25.10.2002 న ఇచ్చిన రిపోర్టు ఆధారంగా ఆతర్వాత వేసిన హౌస్ కమిటీ వారు కూడా వెళ్లి వాటిని చూడడం జరిగింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు ఇందులో జరిగిన తప్పిదాల గురించి 13.3.3003 న నివేదిక ఇవ్వడం జరిగింది. ఈ పనులలో వాడవలసిన సిమెంట్ కంటే అదేవిధంగా వాడవలసిన మెటల్ కంటే తక్కువ స్థాయిలో వాడడం జరిగిందని వారు రిపోర్టు ఇవ్వడంతో దానిపై ఆ తదుపరి హౌస్ కమిటి వేయడం జరిగింది. నాదగ్గర వున్న సమాచారం ప్రకారం శాసనసభకు హౌస్ కమిటి రిపోర్టును సమర్పించారు. అయితే దాన్ని ప్రభుత్వానికి ఇంకా అందించలేదు.

శ్రీ జి. చిన్నారెడ్డిః అధ్యక్షా, ఈ కె.ఇ.సి. ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీకి ఇచ్చిన ఆర్డర్‌లో సరఫరాల విషయంలో గాని, నిర్మాణాల విషయంలో గాని 20 శాతం ఎక్సెస్ వుండవచ్చనే నిబంధన పెట్టడం జరిగింది. అదే విధంగా కల్పతరు కంపెనీకి సంబంధించి సరఫరాల విషయంలో 20 శాతం మించవచ్చని నిబంధన విధించడం జరిగింది. అయితే నిర్మాణాల విషయంలో 20 శాతం మించరాదని రాసుకోక పోవడం వల్ల దీనికి 20 శాతం అదనంగా చెల్లింపులు చేయడం జరిగింది. దీని వల్ల రూ. 1.19 కోట్లు ఈ కంపెనీకి అదనంగా చెల్లించడం జరిగింది. అదే విధంగా హైదరాబాదు–ఘన్‌పూర్ లైన్‌కు సంబంధించి దాదాపు రూ. 65 లక్షలు పేమెంట్ అదనంగా చెల్లించడం జరిగింది. దీనికి బాధ్యులైన అధికారులపై ఎటువంటి చర్య తీసుకోలేదు.

శ్రీ ఇ . ప్రతాపరెడ్డిః అధ్యక్షా, ఈ ఎపిఎస్ఇబి బోర్డుకు సంబంధించి నాబార్డు నుంచి, వరల్డ్ బ్యాంకు నుంచి లోన్లు తీసుకరావడం జరిగింది. కాని అందులో జరిగిననాసిరకమైన పనుల వల్ల మరియు అధిక చెల్లింపుల వల్ల కోట్లాది రూపాయలు దుర్వినియోగమయ్యాయి.

ఉ.9.50

సార్ , my point is very clear. ఇదే పథకం క్రింద అవసరమున్నా లేకపోయినా రూ. 4కోట్లతో 72 క్వార్టర్స్ కట్టారు, అవి ఈరోజు వేస్ట్‌గా అక్కడ వున్నాయి. అవి నేడు శిథిలావస్థకు చేరుకున్నాయి. అవసరమున్నా లేకపోయినా రూ. 4కోట్లు పెట్టి డెడ్ ఇన్వెస్ట్‌మెంట్ చేశారని ' కాగ్ ' కూడా చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. అదే రకంగా 90 నుంచి 100 శాతం తేడాతో ఒక చోట రవాణా ఛార్జీలు రూ. 2000 ఇస్తే, కర్నూల్‌కు ట్రాన్స్‌పోర్ట్ చేసేసరికి రూ. 5500 ఇచ్చారు. ఈవిధంగా జరుగు తుంటే గత ప్రభుత్వం కళ్లు మూసుకుని వుందా? ఎపిఎస్ఇబి ఏమి చేస్తోంది? మళ్లీ దీన్ని ట్రాన్స్‌కో, డిస్కో, జెన్‌కో అని మూడు విభాగాలుగా చేశారు, ఇన్ని చేసిన తర్వాత కూడా ఇన్ని రకాలుగా అవకతవకలు జరుగుతున్నాయి. కట్టిన క్వార్టర్స్ నిరుపయోగంగా వున్నాయి .రూ. 4కోట్లు డెడ్ ఇన్వెస్ట్‌మెంట్ అయిందని కాగ్ క్లియర్‌గా చెప్పడం జరిగింది. కాబట్టి మేము దీని మీద ఒక ఎంక్వైరీ వేయమని కోరుతున్నాం .

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇచ్చిన సమాచారంపై మరలా విచారింపజేసి ఈ శాసనసభా సమావేశాలు ముగిసే లోపల వారి సందేహాలకు స్పెసిఫిక్‌గా సమాధానం చెబుతాను.

మిష్టర్ స్పీకర్ : చిన్నారెడ్డిగారూ, మీరు ఏదైతే ప్రశ్నకు సంబంధించి అది ఇంగ్లీష్‌లో ఒక రకంగా, తెలుగులో ఒక రకంగా వుందని చెప్పారో , normally, the answers come from the Department. I request the Hon'ble Minister for Legislative Affairs to ensure that they come in proper manner.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, క్వార్టర్స్‌కు సంబంధించి మామిడిపల్లి దగ్గర 400 కె.వి. సబ్‌స్టేషన్ ఒకటి వుంది, అక్కడ వున్న అన్ని క్వార్టర్స్ కూడా ఆక్యుపేషన్‌లో వున్నాయనే సమాచారం నాకు ప్రభుత్వ వర్గాల నుంచి వచ్చింది. ఏదేమైనప్పటికీ వారు చెప్పిన విషయాలు పునర్విచారణ చేయించి ఈ శాసనసభా సమావేశాలు ముగిసే లోపల సమాధానం చెబుతాను.

## ప్రయివేటు రంగ ఉద్యోగాలలో సామాజిక రిజర్వేషన్లు

**Question No.159( 328)**

sri P. Ramaiah(giddaluru), Sunnam Rajaiah(Bhadrachalam), Masku Narasimha(Ibrahpatnam), Kolaka Lakshmana Murthy(Naguru), Nomula Narasimhaiah, Tammineni Veera Bhadram(Khammam),M. Abdul Gafoor(Kurnool), Julakanti Rangareddy and Katta venkata Narasaiah (Madhira)- Will the Minister for Labour and Employment be pleased to state:

a) Whether there is any proposal to provide social reservation in Employment in Private Sector; and
b) If not, whether the same will be considered at least now?

**MINISTER FOR LABOUR, EMPLOYMENT AND FACTORIES ( SRI G. VINOD ) :**

Sir answer to
a) No Sir.
b) The State Government feels that this matter is not only a policy matter which is to be considered in the wake of economic reforms, including labour reforms, being carried out in the country but also a statutory matter which is best dealt with by the Government of India only on following grounds :

i) "Employment" is a subject in the concurrent list (List-III) of the Seventh Schedule of Indian Constitution, and the related subject "Reservation in Employment" has already been dealt in the Article 16 of the Constitution, viz :-

ii) "Equality of opportunity in matters of Public Employment"

Under it's saving clause 16 (4) as follows: -

Noting in this Article shall prevent the State from making any provisions for the reservation of appointments of posts in favour of any backward class of citizens, which, in the opinion of the State is not adequately represented in the services under the State. The Article 16 reads as follows: -

" There shall be equality of opportunity for all citizens in matters relating to employment or appointment to any office under the State. This employment or appointment to any office under the State is to be differentiated from the office under the private sector.

iii) If any appointment to any office under the Private Sector has to be covered by rule of reservation, then necessary amendment has to be made in the Constitution.

Since the field of "Employment" has already been occupied by the Union Government, and since Constitution has to be amended for introduction of any social reservation in employment in Private Sector, it is felt that this matter be left to the Government of India.

శ్రీ పాటూరి రామయ్య: అధ్యక్షా, ఇది సామాజిక న్యాయానికి సంబంధించిన విషయం . రాజ్యాంగానికి సవరణ చేయాలని మంత్రిగారు చెబుతున్నారు. నిజానికి కొన్ని కారణాలు మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకరాదలిచాను. సార్, ప్రస్తుతం జరుగుతున్నది L.P.G., అంటే Liberalisation, Privatisation and Globalisation . ఈ మూడు చాలా ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంలో ప్రభుత్వ ఉద్యోగాలు కరువవుతున్నాయి. State Economic Restructuring Programme క్రింద గత ప్రభుత్వం ఏటా 1.9 శాతం ఉద్యోగాలు తగ్గిస్తామని ప్రపంచ బ్యాంకుతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. అప్పటి నుంచి ఖాళీ అయ్యే ఉద్యోగాలు భర్తీ చేయలేదు. కొత్త ఉద్యోగాలు సృష్టించలేదు. దాని వల్ల వేలాది మంది ఎస్.సి, ఎస్.టి, బి.సి. విద్యార్థులు, నిరుద్యోగ యువత చాలా ఇబ్బందుల్లో వుంది. ఇటువంటి పరిస్థితుల్లో ఎస్.సి, ఎస్.టి, బి.సి.లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ కల్పించాలనే విషయంపై ప్రభుత్వ వైఖరేమిటో తెలుసుకోవాలని యువతంతా ఎదురు చూస్తోంది. ప్రభుత్వ ఉద్యోగాలు లేవు, ప్రభుత్వ రంగ సంస్థలు మూత పడ్డాయి. పరిస్థితి ఈవిధంగా వుంటే రాజ్యాంగంలో రిజర్వేషన్ కల్పించినా ఇక ఎస్సీ, ఎస్టీ, బిసి లకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే అవకాశం ఎక్కడ వుంటుంది? అందువల్ల ఈరోజు ప్రైవేటు రంగంలో వీరికి రిజర్వేషన్ కల్పించాలని కోరుతున్నాం . ఈరోజు ప్రైవేటు రంగానికి ప్రభుత్వం అనేక రాయితీలు ఇస్తోంది, అనేక సహాయసహకారాలు అందిస్తోంది. ఇప్పుడు ముమ్మరంగా ప్రైవేటీకరణ జరుగుతోంది . ప్రభుత్వ రంగ సంస్థలన్నీ మూతపడ్డాయి. కనుక ప్రైవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ, బిసి లకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని సామాజికి న్యాయం కోరుకునే వాళ్లంతా వివిధ వేదికలలో, వివిధ స్థాయిల్లో పెద్ద ఎత్తున చర్చ చేస్తున్నారు. దాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారు. డా. వై.ఎస్ . రాజశేఖర్‌రెడ్డిగారు గౌరవ ముఖ్యమంత్రి కాకముందు చాలా సందర్భాలలో వారు కూడా ఈ సామాజిక న్యాయం గురించి ఆలోచించాలని ఒప్పుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ కల్పించాలంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయవలసి వుంటుంది. ముందు రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని అంగీకరిస్తోందా లేదా? నిజానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ, బిసి లకు రిజర్వేషన్ కల్పించాలనే సామాజిక న్యాయానికి సంబంధించిన విధానాన్ని అంగీకరిస్తోందా? లేదా? అంగీకరిస్తే వెంటనే దీన్ని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయవలసి వుంటుంది. దానికి ప్రభుత్వం సిద్ధమవుతోందా? ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు తమ విధానమేమిటో చెప్పవలసిన అవసరం వుంది. నేను చాలా స్పష్టంగా, స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను కాబట్టి ప్రభుత్వం కూడా ఈ విషయంపై స్పెసిఫిక్‌గా ఆన్సర్ చేయవలసిన అవసరం వుంది. ఎవరూ కూడా ఈ విషయాన్ని వ్యతిరేకించడం లేదు, మెజారిటీ పీపుల్ దీనికి ఈరోజు అంగీకరిస్తున్నారు. ఈ విషయానికి సంబంధించి రాజ్యాంగ సవరణ చేయాల్సింది కేంద్ర ప్రభుత్వం కదా అని దాన్ని వారికే వదలేయకుండా, రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి సిఫారసు చేస్తుందా, లేదా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

SRI G. VINOD : Sir, I too agree this is a very important issue. As far as employment in private sector is concerned it has attracted the utmost concern of our Government. ఇది చాలా ముఖ్యమైన విషయం . మేము దీనికి సంబంధించి ఉద్భవనం, వారధి అనే రెండు మేజర్ స్కీములను ఎవాల్వ్ చేయడం జరిగింది. ప్రైవేటు రంగంపై ప్రాక్టికల్‌గా ప్రభుత్వానికి ఎక్కువగా కంట్రోల్ వుండదు. అందుకే we are trying to get it. యాక్ట్ చేస్తే how the Private Sector is going to take it అన్న దాన్ని స్టడీ చేస్తున్నాం . బేసిక్‌గా ప్రైవేటు రంగంలో ఎంప్లాయిమెంట్ తీసుకున్నపుడు వాళ్ల ప్రయారిటీస్ వాళ్లకుంటాయి. గవర్నమెంట్ కంట్రోల్ తక్కువగా వుంటుంది, దీని కోసం ఒక యాక్ట్ తీసుకరావడానికి ప్రయత్నిస్తున్నాం . It is under consideration. We would certainly make a recommendation to the Central Government to consider our request for prescribing some reservation in the private sector also.

మిష్టర్ స్పీకర్ ః మంత్రిగారు తన జవాబులో చాలా క్లియర్‌గా చెప్పారు, కేంద్ర ప్రభుత్వంతో పరిశీలన చేస్తామని, అలాగే యాక్ట్ గురించి కూడా చెప్పారు. మీకు ఇంతకన్నా ఏమి కావాలి?

శ్రీ పాటూరి రామయ్య ః అధ్యక్షా, స్పెసిఫిక్‌గా నేను రెండు విషయాలు మంత్రిగారిని అడిగాను . మొదటిది – ప్రైవేటు రంగంలో ఎస్.సి, ఎస్.టి., బి.సి. లకు రిజర్వేషన్ కల్పించే విషయాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తోందా? లేదా? అంగీకరిస్తున్నట్లయితే ఈ విషయంపై కేంద్రానికి సిఫారసు చేయవలసి వుంటుంది. రాజ్యాంగ సవరణ తీసుకరావాలని వారు చెబుతున్నారు. ఆ రాజ్యాంగ సవరణ తీసుకరావడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫారసు చేస్తుందా? లేదా? ఈ రెండు ప్రశ్నలు చాలా కేటగారికల్‌గా అడిగాం, ప్రభుత్వం కూడా కేటగారికల్‌గా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

SRI G. VINOD : I have already told that reservation in private sector is the utmost concern of our Government. State Government is only a recommending authority and we are going to make a recommendation to the Central Government on this point. It is for the Central government to make the decision on this point.

ఉ.10.00

మిస్టర్ స్పీకర్ః రామయ్యగారూ క్లియర్‌గా చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి సిపారసు చేయాలని, అడిగిన దానిని కన్సిడర్ చేస్తున్నామని, ఇది సెంట్రల్ సబ్జక్ట్ అని మినిస్టర్‌గారు చెప్పారు.

శ్రీ పి.రామయ్యః హానరబుల్ చీఫ్ మినిస్టరుగారు మన శాసనసభ ద్వారా ఒక తీర్మానం చేసి పంపిస్తే మంచిది. అలా పంపితే ఆ గౌరవం చీఫ్ మినిస్టరుగారికే దక్కుతుంది. ఇది అడిగేది నేను ఒక్కడినే కాదు. వేలాది మంది ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు ప్రభుత్వంలో, ప్రభుత్వ రంగంలో, ప్రయివేటు రంగంలో ఉద్యోగాలు లేక చాలా బాధపడుతున్నారు. మన శాసనసభ ద్వారా ఒక తీర్మానం పంపుదాము.

స్పీకర్ః ప్రభుత్వ కన్సిడరేషన్‌లో ఉందన్నారు. The Government have come forward. They will take up the matter at appropriate time.

SRI G. VINOD : Sir, we do appreciate the concern Hon'ble Members. Sir, I am time and again insisting that employment is becoming a big problem in the State. Therefore, reservation in private sector is essential. Certainly we will try to impress upon the Central Government to consider this point.

## డిపాజిటర్లకు నాగార్జున ఫైనాన్స్ లిమిటెడ్ వారు మొత్తాలను చెల్లించకపోవుట

ప్రశ్న నెం . 160(97)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి – గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. నాగార్జున ఫైనాన్స్ లిమిటెడ్ డిపాజిటర్లకు మెచ్యూరిటీ తేది తరువాత కూడా మొత్తాలను తిరిగి చెల్లించడం లేదనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**హోం శాఖామాత్యులు (శ్రీ కె.జానారెడ్డి)ః**

అ. అవునండీ .

ఆ. వ్యక్తిగత డిపాజిటుదార్లు పోలీసు అధికారులకు ఇచ్చిన పిర్యాదులపై అంతేగాక హైదరాబాదు నగరంలోని గౌరవ 23వ మెట్రోపొలిటన్ కోర్టు సెషన్స్ జడ్జి ఉత్తరువుల ప్రకారం, నాగార్జున ఫైనాన్స్ లిమిటెడ్‌పై మొత్తం 96 కేసులను రిజిష్టరు చేయడమైంది. సదరు కేసులు దర్యాప్తులో ఉన్నాయి. కేసులన్నింటిలోను నిందిత వ్యక్తులను అరెస్టు చేయరాదని గౌరవ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు స్టే ఉత్తరువులను మంజూరు చేసింది. కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేయడమయింది. పై ఉత్తరువులను తొలగింప చేయడానికి ప్రయత్నించడమవుతున్నది. అయితే దర్యాప్తు జరుగుతున్నది. 1999, ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల పరిరక్షణ చట్టం పరిధిలోకి 1956, కంపెనీల చట్టం క్రింద రిజిస్టరైన కంపెనీలను తీసుకొస్తూ 2003లో 12వ చట్టం ద్వారా సవరించినట్టి ఈ చట్టం 6-11-2003 తేది నుండి అంటే ఈ కేసులు రిజిస్టరయిన తరువాత మాత్రమే అమల్లోకి వచ్చినందున 1999, ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల పరిరక్షణ చట్టం ఈ కేసులకు వర్తించదు. ఆరు నెలల్లోపల విచారణను పూర్తి చేసి ఛార్జిషీట్లను దాఖలు చేయవలసిందిగా హైదరాబాదు పోలీసు కమీషనరును ఆదేశించడమయింది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, ఈ నాగార్జున ఫైనాన్సు కంపెనీ 1999 సంవత్సరంలో బాగా లాభాలు ఆర్జించినట్లుగా చాలా సంధర్భాలలో పత్రికలలో, అడ్వర్టయిజ్‌మెంట్లలో చాలా బ్రహ్మాండంగా వేశారు. అకస్మాత్తుగా 2000 సంవత్సరం వచ్చేసరికి నష్టాలు చూపించారు. మధ్య తరగతి కుటుంబాలు, ఉద్యోగస్తులు, పేద వారు వారి పిల్లల చదువుల కోసం, పిల్లల పెళ్ళిళ్ల కోసం వారి డబ్బును నాగార్జున ఫైనాన్స్ కంపెనీలో న్యాయం జరుగుతుందని డిపాజిట్ చేయడం జరిగింది. 2000 సంవత్సరం వచ్చే సరికి డబ్బులు డిపాజిట్సు బాగా పెరిగిన తరువాత నష్టాలు చూపించడం ప్రారంభించారు. అందువల్ల వేలాదిమంది డిపాజిటర్సు నష్టపోయారు. వారిని చివరకు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి ఈ సంస్థ తీసుకువచ్చింది. వారిని వినియోగదారుల సంఘం కూడా మందలించింది. శృంగవరపుకోట నివాసి జగదాంబ అనే మహిళ 48 నెలల కాల పరిమితి కోసం డిపాజిట్ చేసింది. కాని ఆమెకు కాలపరిమితి ముగిసిన ఆరు నెలల తరువాత ఫోరమ్ మందలిస్తే రాజకీయంగా పలుకుబడి ఉపయోగించి వారిని అన్యాయం చేస్తున్నారు. వారికి న్యాయం జరగడం లేదు. ఇలాంటి సంస్థలు ఆంధ్ర రాష్ట్రంలో గతంలో వెలిశాయి. గతంలో కృషీ బ్యాంకు కూడా వేలాది మందిని మోసం చేసింది. అదేవిధంగా నాగార్జున ఫైనాన్సు వారుకూడా మోసం చేయడం వల్ల రాష్ట్రంలో వేలాది మంది డిపాజిటర్సు నష్టపోయారు. ఈ ఫైనాన్సు కంపెనీ ఎంతమందికి డబ్బులు ఇవ్వవలసి ఉంది? ఎప్పటిలోగా ఇస్తారు? మిడిల్ క్లాస్ ఫ్యామిలీస్‌ను అన్యాయం చేస్తున్న వారి మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకోబోతుంది? వారికి డబ్బులు ఎప్పటిలోగా ఇప్పిస్తారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె.జానారెడ్డి: మా దగ్గర రిజిస్టర్ అయిన 91 కేసుల గురించి విచారణలో ఉన్నాయి. ఇవి ఏ యాక్ట్ క్రింద ప్రొవిజన్స్ ఉన్నాయో వాటి మీద దర్యాప్తు జరుగుతుంది. కొన్ని కేసులకు సంబంధించి కోర్టులో స్టే వచ్చింది. కౌంటర్ ఫైల్ చేశాము. కోర్టు పరిధిలోకి రాని సెక్షన్సు క్రింద ఉన్న కేసులను దర్యాప్తు చేసి అరెస్టు చేయడానికి ఏర్పాటు జరుగుతుంది.

## ఫార్ములా - 1 కార్ రేసింగ్‌కు భూమి కేటయింపు

ప్రశ్న నెం.107(267)

Sri P. Janardhana Reddy(Khairthabad) - Will the Minister for Revenue be pleased to state :

a) Whether it is a fact that the Government has decided to provide hundreds of acres land for Formula 1 Car Racing Course in Serilingampally Mandal, Ranga Reddy District ;

b) Whether it is also a fact that in addition to allotting Government land, private lands worth crores of rupees are also being acquired for this purpose ; and

c) If so, the details thereof?

MINISTER FOR REVENUE (SRI D. PRASADA RAO ) :

Sir, answer to
a) No, Sir.
b) No, Sir.
c) Does not arise

శ్రీ పి.జనార్థన్ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు రెండు ప్రశ్నలకు లేదండీ అని సమాధానం చెప్పడం జరిగింది. రంగారెడ్డి జిల్లా శేర్‌లింగంపల్లి మండలంలో ఫార్ములా – 1 కార్ రేసింగ్ కోర్సు కోసం వందలాది ఎకరాల భూమిని సమకూర్చాలని ప్రభుత్వం నిర్ణయించిన మాట వాస్తవమేనా? అంటే లేదన్నారు. గోపన్నపల్లి ఏరియాలో సుమారు 783 ఎకరాల 20 కుంటల స్థల సేకరణ గురించి అప్పుడున్న ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందులో ప్రయివేటు వారి ల్యాండ్ ఉందంటే లేదంటున్నారు. అందులో అసైన్డ్ ల్యాండ్, ప్రయివేటు ల్యాండ్, గవర్నమెంట్ ల్యాండ్ ఉంది. దానిలో ప్రయివేటు ల్యాండ్ 494 ఎకరాల 27 కుంటలు, గవర్నమెంట్ ల్యాండ్ 525 ఎకరాలు, టోటల్‌గా 783 ఎకరాల 20 కుంటల స్థలం ఉంది. ఎకరానికి రు.3.26 లక్షల రేటు ఫిక్స్ చేయడం జరిగింది.

ఉ. 10.10

దానిలో 30 శాతం డెవలప్‌మెంట్ కొరకు, 12 శాతం అడిషనల్ మార్కెట్ వాల్యూ, 9 శాతం ఇంట్రెస్ట్ అని సుమారు 36 కోట్ల రూపాయలను స్థల సేకరణకొరకు ఫిక్స్ చేయడం జరిగింది. దాని తరువాత చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గము, రాజేంద్రనగర్ మండలంలోని వట్టినాగులపల్లెలో కూడా సుమారు 584 ఎకరాలు స్థల సేకరణ చేయాలని అనుకున్నారు. అక్కడ మొత్తం ప్రైవేటు ల్యాండ్ 311 ఎకరాలు వున్నది. నేను మనవి చేసేదేమిటంటే పదే పదే మంత్రిగారు లేదు లేదు అని ఎందుకంటున్నారు. ఏ గవర్నమెంటు అయినా అది కంటిన్యూస్ ప్రాసెస్ కాబట్టి గత ప్రభుత్వంలో క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం జరిగింది. 55 కోట్ల 65 లక్షల రూపాయలు వున్న 1367 ఎకరాలను యుద్ధ ప్రాతిపదికన తీసుకోవాలని 117 కోట్ల రూపాయలుగా దానికి విలువ ఫిక్స్ చేయడం జరిగింది. ఈ స్థల సేకరణ లేటు అవుతుందేమో, వారు ఎవరైనా కోర్టుకు వెళతారేమో అని అప్పుడు వున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, రంగారెడ్డి జిల్లా సీనియర్ మంత్రి దేవేందర్ గౌడ్ గారిని అడిగి జిల్లా కలెక్టరు గారి డైరెక్షన్ ప్రకారం ఆ స్థలాన్ని సేకరించి ప్రైవేటు పార్టీతో నెగోషియేషన్స్ చేయాలని కూడా నిర్ణయించడం జరిగింది. ఈ నిర్ణయం క్యాబినెట్ సబ్ కమిటీలో 28.7.2003 నాడు జరిగింది. అది జరిగిందా, లేదా అనేది మంత్రిగారు చెప్పాలి. నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే ఈ కార్ రేసింగ్ సంవత్సరంలో మూడు రోజుల మాత్రమే జరుగుతుంది. మూడు రోజుల కొరకు ఏడు సంవత్సరముల గ్యారంటీ ఇవ్వాలని ఫార్ములా–1 మోటారు కార్ రేస్ మేనేజ్‌మెంట్ అన్నారు. అతని పేరు బర్నీ ఇక్లోస్టన్. అతను చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా వున్నప్పుడు కార్ రేసెస్ అనేవి సంవత్సరంలో మూడు రోజులు జరుగుతుందని చెప్పడం జరిగింది. దానికి 1397 కోట్ల రూపాయల ఖర్చు అవుతుంది. అందు కోసం 1000 రూపాయలు, 2000 రూపాయలు చొప్పున టిక్కెట్లు విక్రయించడం జరుగుతుంది. ఈ టిక్కెట్స్ వసూలుతో ఈ 1397 కోట్ల రూపాయలు రానట్లయితే మిగతాది గవర్నమెంట్ భరించాలి లేదా గవర్నమెంట్ రీ పే చెయ్యాలని అంటే కూడా ఒప్పుకోవడం జరిగింది. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి యాక్టింగ్ యాజ్ సి.ఈ.ఓ., ఇటలీకి రావాలని ఆహ్వానించడం జరిగింది. బహుశా ఇది 2003 సంవత్సరంలో జరిగింది. నవంబరు 18వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి గారు లండన్‌కు వెళ్లివచ్చారు. వారు లండన్‌కు వెళ్లి వచ్చారా, లేదా అనేది కూడా చెప్పమని కోరుతున్నాను. వారు లండన్‌కి వెళ్లివచ్చారా, అక్కడ చర్చ జరిగిందా, దాని పైన ఏమైనా అగ్రిమెంట్ అయినదా? ఈ వివరములు చెప్పవలసిందిగా కోరుతున్నాను. చిన్న చిన్న రైతుల దగ్గర మాత్రమే ఈ స్థల సేకరణ చేస్తున్నారు కాని పెద్ద పెద్ద వాళ్లను వదిలి పెడుతున్నారు. దీనిపైన వాళ్లను చెప్పమనండి, తరువాత నేను మాట్లాడుతాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఈ ఫార్ములా –1 కార్ రేసింగ్ కొరకు గత ప్రభుత్వంలో చాలా వివరంగా చర్చ జరిగింది. ఇప్పుడు వున్న ప్రతిపక్ష నాయకులు కూడా దానికి సంబంధించి సమాధానం ఇవ్వడం జరిగింది. గౌరవసభ్యులు అడిగిన ప్రశ్నకు చాలా క్లియర్‌గా చెప్పాను. ఈనాటి ప్రభుత్వం దగ్గర అట్లాంటి ప్రపోజల్స్ ఏమీ లేవు. కార్ల పందాలు ఈ ప్రభుత్వానికి ప్రయారిటీ కాదు. ఈనాడు వున్న తక్షణ సమస్యల పైన ఈ ప్రభుత్వం క్లియర్‌గా దృష్టి పెట్టింది. ఈ కార్ల రేసుల కొరకు అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు కావలసిన 1000 కోట్లు, 1100 కోట్ల రూపాయలు పెట్టేదానికి సాహసం చేయదు. ఇటువంటి కార్యక్రమాల పైన పెట్టుబడి పెట్టదు. గత ప్రభుత్వంలో కొన్ని చర్చలు దాని కోసం జరిగి వుండవచ్చు, క్యాబినెట్ మీటింగ్ జరగొచ్చు, చర్చలు జరిగి వారితో నెగోషియేషన్ జరగవచ్చు. భూమి ఎక్వైర్ చేయమని ఆనాటి ప్రభుత్వం కూడా డిస్ట్రిక్ట్ అథారిటీస్‌కి ఎక్కడా రిక్విజిషన్ ఇవ్వలేదు. చర్చల వరకే ఆగింది. వారు కొన్ని గ్రామాలను పరిశీలించారు. ఇదంతా ఆనాటి ప్రభుత్వంలో జరిగింది. తదుపరి ఈనాటి ప్రభుత్వానికి అది ప్రయారిటీ కానే కాదు. ఈ ప్రపోజల్ పైన ఇప్పటి ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదు. ఒకవేళ ఈ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి ఇచ్చి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని క్రియేట్ చేయమనే ప్రపోజల్ వచ్చి ప్రభుత్వానికి బర్డెన్ లేకుండా, రైతాంగానికి, ఇతర గ్రామాలకు నష్టం కాకుండా వుండి, రాష్ట్రానికి ప్రయోజనం జరిగేటట్లయితే ఈ ప్రతిపాదన గురించి ఆలోచించడం జరుగుతుంది. యథాతథంగా ఈ ప్రతిపాదన మీద అట్లాంటి స్టెప్స్ తీసుకోడానికి ఈ ప్రభుత్వం సిద్ధముగా లేదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు మినిష్టరు గారు చాలా క్లియర్‌గా చెప్పారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, నేను మనవి చేసేదేమిటంటే ప్రభుత్వం తరఫున ప్రభుత్వం డబ్బు అయినా, గత ప్రభుత్వం డబ్బు అయినా మంత్రిగారు తెలియదు అని అంటున్నారు. మంత్రిగారికి ఏ ప్రశ్న వేసినా ఈ ప్రభుత్వం అనాలా, లేక గత ప్రభుత్వం అనాలా అనేది కొంచెము చెప్పాలి. ఎందుకంటే ఏ ప్రభుత్వమైనా మీరు చెప్పాలి. గత ప్రభుత్వం వున్నప్పుడు తీసుకుంది, ఈ ప్రభుత్వం వున్నప్పుడు తీసుకోదని చెప్పాలి. గత ప్రభుత్వం ఆ విధంగా చేసింది, ఈ ప్రభుత్వం ఇట్లా చేస్తుందనైనా చెప్పాలి. ఈ ప్రభుత్వం అని, ఆ ప్రభుత్వం అని నా ప్రశ్నలో లేదు. మంత్రిగారి జవాబులోనైనా చెప్పాలి. ఆ ప్రభుత్వం వున్నప్పుడు ఆ నిర్ణయం తీసుకుంది, ఈ ప్రభుత్వం వున్నప్పుడు ఈ నిర్ణయం తీసుకుందని చెప్పాలి కాని లేదండి, లేదండి అని మంత్రిగారు అంటే ఎలా అధ్యక్షా? దానిలో బి.వి. రావు అనే వ్యక్తిని ఛైర్మన్‌గా పెట్టారు. అతను 10 సార్లు ఇటలీ, లండన్ వెళ్లి వచ్చారు. నేను మనవి చేసేదేమిటంటే ప్రభుత్వం తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి వెళ్లారు, మంత్రులు వెళ్లారు. కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చు పెట్టారు. ఇప్పుడు అదృష్టవశాత్తూ వాళ్ల గవర్నమెంటు రాలేదు. ఈ సంస్థలన్నీ గత ప్రభుత్వంలో ఎప్పుడు వచ్చాయో తెలియజేయాలి. వాళ్లు మొదట అనౌన్స్‌మెంట్ చేయకముందు వాళ్లకు కావలసిన వారిని అక్కడి స్థలాలు కొనుగోలు చేయమని చెప్పి, వారు స్థలాలు కొన్న తరువాత అనౌన్స్‌మెంట్ చేస్తున్నారు. వారు అనౌన్స్‌మెంట్ చేసిన తరువాత అక్కడి స్థలాల రేట్లు బాగా పెరిగి, వారు ప్రజల దగ్గర దోచుకోవడం జరుగుతుంది. ఒక సినిమా హీరో కూడా ముఖ్య మంత్రి గారి వెంట డెలిగేషన్‌లో లండన్‌కి వెళ్లడం జరిగింది. వారు వెళ్లారో, లేదో చెప్పమనండి. ఎంత మందితో డెలిగేషన్ వెళ్లిందో దాని గురించి అయినా చెప్పమనండి.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మినిష్టరు గారు జవాబు చెప్పారు, మీరు కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : అప్పుడు వున్న రాష్ట్ర ముఖ్యమంత్రి యుద్ధ ప్రాతిపదికన లండన్‌కు వెళ్లడం జరిగింది. వారి వెంట క్యాబినెట్ మంత్రులు, అధికారులు, ప్రైవేటు వ్యక్తులైన సినిమా యాక్టర్స్ కూడా వెళ్లడం జరిగింది. వాళ్లకు వేలాది ఎకరాల స్థలం

అక్కడ వున్నది. ఎలా అయినా దానిని అమ్ముకోవాలని వారి ఉద్దేశ్యం. ఇట్లాంటివన్నీ ప్రజల కొరకు కాదు, వారికి కావలసిన వారికి సహాయం చేయడం కోసం, ఆ స్థలాల రేట్లు పెరిగేందుకు ఈ కార్యక్రమాలన్నీ జరిగాయా లేదా అనేది తెలియజేయాలి.

( అంతరాయం )

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, గౌరవసభ్యులకు నేను చెప్పినటువంటి మాట చిన్న అపోహకు దారి తీసింది. ప్రభుత్వం అనేది కంటిన్యూస్ ప్రాసెస్. దీనిపై నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. అయితే ప్రభుత్వం నడిపే పార్టీలు మారినప్పుడు, వ్యక్తులు మారినప్పుడు వారి ప్రయారిటీస్ మారుతూ వుంటాయి. ఈ ప్రభుత్వానికి ప్రయారిటీలు అవి కాదు అనే మాట చెప్పడానికి నేను ఆ విధంగా చెప్పడం జరిగింది. గత ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకున్న మాట వాస్తవం. వాటి గురించి నేను చెప్పడం జరిగింది. ల్యాండ్ ఎక్విజిషన్ కొరకు రిక్విజిషన్ ఇవ్వడమంటూ ఇంత వరకూ జరగలేదు. రిక్విజిషన్ కొరకు ఈ ప్రభుత్వానికి వెంటనే వెళ్లే అవకాశం లేదు. ఇక ముందు కూడా ల్యాండ్ ఎక్విజిషన్ కొరకు వెళ్లే అవకాశం లేదు. మాకు వున్న ప్రయారిటీస్ గురించి చెప్పాము. ఈ ప్రభుత్వానికి కూడా కొన్ని ప్రయారిటీస్ వున్నాయి. ఇర్రిగేషన్ పైన, రైతుల సమస్య గురించి, చేనేత కార్మికుల సమస్యల పైన ప్రయారిటీ వుంది, కాని కారు రేసుల పైన ప్రయారిటీ లేదని చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాము. దీనికి సంబంధించి ఇతరత్రా డీటేయిల్స్ అనగా ఎప్పుడెప్పుడు సమావేశం జరిగింది మొదలగు వాటికి సంబంధించిన వివరాలు గౌరవసభ్యులకు తప్పకుండా పంపిస్తామని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : జనార్ధన రెడ్డి గారూ, మీరు వేసిన ప్రశ్నకు సంబంధించి మినిస్టర్‌గారు క్లారిఫై చేశారు. ఇది సరిపోతుంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, ఇప్పుడు జనార్ధనరెడ్డి గారు మాట్లాడుతూ అక్కడ వున్నటువంటి ల్యాండ్ ఎక్విజిషన్ కోసం క్యాబినెట్ సబ్ కమిటీ వేశారు, నేను దానిలో అధ్యక్షుడిగా వున్నానని చెప్పారు. ఎక్కడా కూడా అలాంటి క్యాబినెట్ సబ్ కమిటీ వేయలేదు.

ఉ.10.20

I was not having any knowledge about that one. ఒకటి క్లియర్‌గా చెబుతున్నాను. ఎయిర్‌పోర్ట్ ల్యాండ్స్ గురించి ఇనీషియేట్ చేసాము. టోటల్‌గా ఎయిర్‌పోర్ట్ ల్యాండ్స్‌ని ఇనషియేట్ చేసిన విషయం గౌరవసభ్యులందరికీ తెలుసు. ఎఫ్.1 కార్ రేసింగ్ ల్యాండ్స్ దాంట్లో మాత్రం ఎలాంటి క్యాబినెట్ సబ్ కమిటీ వేయ లేదు. ఆ క్యాబినెట్ సబ్ కమిటీలో నేను ఉన్నాను అన్న మాట అవాస్తవం. ఇన్‌ఫర్మేషన్ లేకుండా ఈ విధంగా చెప్పడం సబబు కాదు. ల్యాండ్ అక్విజిషన్ యొక్క ప్రపోజల్స్ కూడా మీకు రాలేదు. ఒక ప్రాజెక్టు కన్సీల్‌లో ఉంది. దానిపైన కొంత యాక్టీవిటీ జరిగింది తప్ప, ల్యాండ్ అక్విజిషన్ కోసం క్యాబినెట్ సబ్ కమిటీ వేసిన మాట వాస్తవం కాదు. ఇన్‌ఫర్మేషన్ లేకుండా ఈ విధంగా మాట్లాడడం భావ్యం కాదని చెబుతున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారిని నేను ఎవరెవరు లండన్ వెళ్లారన్న మాట చెప్పమన్నాను. వారేమో నేను లెటర్ రాసి ఇస్తే ఇన్‌ఫర్మేషన్ ఇస్తాను అంటున్నారు. దేవేందర్ గౌడ్ గారు క్యాబినెట్ సబ్ కమిటీ లేదని అంటున్నారు. నా దగ్గర వాటి ప్రొసీడింగ్స్ ఉన్నాయి. కావాలంటే మీకు కాపీ ఇస్తాను. అందులో క్లియర్‌కట్‌గా రాసి ఉంది. "The Cabinet Sub Committee in its meeting held on 28-07-2003 observed that land acquisition process is likely to be cumbersome since there is a possibility of litigation, thus it was agreed that land will be acquired through negotiations as provided in the land acquisition rules. In this regard action would be taken by the District Collector under the supervision of a senior minister from the district to be decided by the government." ఆ డిస్ట్రిక్ట్‌కి వారొక్కరే మినిస్టర్. సి.యం గారి ఇంట్లో క్యాబినెట్ సబ్ కమిటీ జరిగింది.

మిస్టర్ స్పీకర్: ప్రొసీడింగ్స్ పంపించండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, మీరు డేట్ కూడా చూడండి.

మిస్టర్ స్పీకర్: పూర్తి చేయండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, నేను చెప్పింది కరెక్టా, దేవేందర్ గౌడ్ గారు చెప్పింది కరెక్టా? ప్రొసీడింగ్స్ గవర్నమెంట్ దగ్గర ఉన్నాయి. దేవేందర్ గౌడ్ గారికి అప్పుడు ముఖ్యమంత్రి గారు క్యాబినెట్ సబ్ కమిటీని అప్పజెప్పింది.

మిస్టర్ స్పీకర్: నాకు పాస్ ఆన్ చేయండి. We have to close this issue. Already it is 10.25 a.m.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా, గౌరవసభ్యులని ఆ పేపర్ పంపించమనండి, అది నేను చూస్తాను. మిగతా ఇన్‌ఫర్మేషన్ ఏమైనా ఉంటే నేను వారికి అందజేస్తాను.

మిస్టర్ స్పీకర్: జనర్ధాన రెడ్డి గారు మీరు చెప్పారు కదా, ఇన్‌ఫర్మేషన్ పంపించండి. I will pass on those proceedings to the Government. ఇన్‌ఫర్మేషన్ వచ్చాక, I will get back to you.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, క్యాబినెట్ సబ్‌కమిటీ లేదని అన్నారు. మంత్రి గారు ఉన్నారు కాబట్టి వారిని ప్రొసీడింగ్స్ చూసి చెప్పమనొచ్చు కదా. మీరు డైరక్షన్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: మీరు సమాచారం పంపిస్తే అది గవర్నమెంట్‌కి పాస్ చేస్తాను. ఇన్‌ఫర్మేషన్ వచ్చాక మీకు పంపిస్తాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, నేను పంపించడం కరెక్టా?

మిస్టర్ స్పీకర్: మీరు ఇన్‌ఫర్మేషన్ పంపించండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, నేను పంపిస్తే వారు కాదంటారు. ఎంత మంది ఫారిన్ వెళ్లారు, ఎక్కడెక్కడి వెళ్లారు? ప్రజాధనం అంతా దుర్వినియోగం అయ్యింది సార్.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు, వారు ఇన్‌ఫర్మేషన్ పంపిస్తారు. కొన్ని అనుబంధ ప్రశ్నలు అడిగారు. దానికి సంబంధించిన ఇన్‌ఫర్మేషన్ వారికి పంపించండి.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: తప్పకుండా పంపిస్తాను సార్.

## ప్రాథమిక సహకార సంస్థలను పటిష్ఠ పరచుట

ప్రశ్న నెం. 79( 80 హెచ్)

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)– గౌరవనీయులైన సహకార శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. ప్రాథమిక పరపతి సంఘాలను, సహకార బ్యాంకులను పటిష్ఠ పరిచేందుకు ప్రభుత్వం ఏదేని కార్యాచరణ ప్రణాళికను తయారు చేయడం జరిగిందా?

ఆ. అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

ఇ. వాసవి, ప్రుడెన్షియల్ బ్యాంకులను స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియాలో విలీనం చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**సహకార శాఖామంత్రి(శ్రీ కన్నాల లక్ష్మీనారాయణ):**

అ & ఆ. ఇది వరకటి నాబార్డు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ పి.వి.ఏ. రామారావు అధ్యక్షతన గల నిపుణుల కమిటీ సహకార పరపతి వ్యవస్థపై ఇచ్చిన నివేదిక దృష్ట్యా ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

ఇ. అవునండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ప్రాథమిక సహకార సంఘాలు, సహకార బ్యాంకులు ఈనాడు దిష్టి బొమ్మలుగా తయారయ్యాయి. ఖాతాదారులకు ఏ రకమైన సర్వీసులు అందజేయలేకపోతున్నారు. పొలిటికల్ లీడర్స్‌కి, ఎంప్లాయిమెంట్ జనరేషన్‌కి కోపరేటివ్ సెక్టార్ పనిచేస్తుంది. నిజంగా రైతులకు, గ్రామీణ ప్రాంతాల పేదలకు మౌలిక సదుపాయాలు అందజేయలేకపోతున్నాయి. ఉదాహరణకు మహారాష్ట్ర, గుజరాత్, కేరళ రాష్ట్రాలలో కోపరేటివ్ సెక్టార్ ప్రజలలో కాన్ఫిడెన్స్‌ని పెంచుతుంది. అక్కడ అవి చాలా బాగా పనిచేస్తున్నాయి. మన రాష్ట్రంలో మాత్రం మన పొరపాట్లో లేక వ్యవస్థ పొరపాట్లో కాని అవి నష్టాలలో నడుస్తున్నాయి, బాగా నిర్వీర్యం అవుతున్నాయి. ప్రజలలో కాన్ఫిడెన్స్ లేకుండా పోతుంది. చాలా నిస్సహాయంగా ఇవి పనిచేస్తున్నాయి. సహకార బ్యాంకులకు చేయూతనివ్వడానికి నాబార్డ్ ఏదైనా ప్యాకేజ్ ప్రకటించిందా! ప్రకటిస్తే, ఆ ప్యాకేజ్ వివరాలు సభ ముందు ఉంచాలి. మంత్రి గారు చెప్పినట్లు శ్రీ పి.ఏ.వి. రామారావు, ఫార్మర్ యం.డి నాయకత్వంలో ఏర్పాటు చేసిన ఎక్స్‌పర్ట్ కమిటీ నివేదిక సభ ముందు పెడతారా? ఆ రిపోర్ట్ ప్రకారం 2500 సహకార సంస్థలను మూసివేయడానికి కమిటీ ఏమైనా చేసిందా? కమిటీ ఏవైనా సిఫార్సులు చేస్తే వాటిని ఎప్పటి లోగా అమలు చేస్తారు? అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నకిలీ విత్తనాలు వస్తున్నాయి, మధ్యదళారి వ్యవస్థలు ఈ సెక్టార్‌లో పనిచేస్తున్నాయి. దీనిని నిర్మూలించడానికి ఏమి చర్యలు తీసుకుంటారు? అక్కడ ఎలక్షన్స్ చాలా రోజుల నుండి జరగడం లేదు. ఎప్పుడు జరుపుతారు? నాబార్డ్ 9 డి.సి.సి.బి బ్యాంకులకు రీఫైనాన్స్ చేయమన్న విషయంలో ప్రభుత్వం ఏమి చేబుతుంది. ఇక అర్బన్ బ్యాంకులకి సంబంధించి చాలా పెద్ద ఇశ్యూ. అది తరువాత అడుగుతాను.

మిస్టర్ స్పీకర్: అడగండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: సహకార బ్యాంకుల్లో, అర్బన్ బ్యాంకుల్లో ప్రజలు కోట్లాది రూపాయలు పెట్టారు. వారు ఇప్పుడు బోర్డు తిప్పేస్తున్నారు. వాసవి, ప్రూడెన్షియల్ బ్యాంకులు ఈరోజు మూతపడిపోతున్నాయి. అదే విధంగా కృషి బ్యాంకు, చార్మినార్ బ్యాంకు కూడా మూత పడ్డాయి. ఈ విషయంలో సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని చర్చ కూడా జరిగింది. ప్రుడెన్షియల్ బ్యాంకు 165 కోట్లు వసూలు చేసింది, ఒక్క డిపాజిటర్‌కి కూడా డబ్బు ఇవ్వలేదు. ఈ బ్యాంకుల మీద ఆధారపడిన వారు ఇబ్బందులు పడుతున్నారు. లక్షా ఎనభై వేల యాభై ఆరు మంది డిపాజిటర్లు ప్రుడెన్షియల్ బ్యాంకులో ఖాతా తెరుచుకొని నష్టాలలో ఉన్నారు. ఆ బ్యాంకు నుండి 165 లక్షలు వసూలు అయ్యాయి, ఇంకా 431 లక్షలు ఇవ్వవలసి ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం ఏ

రకమైన చర్య తీసుకుంటుంది? ముఖ్యమంత్రి గారు ఢిల్లీ వెళ్లినప్పుడు ప్రుడెన్షియల్ బ్యాంకులను విలీనియం చేయడం కోసం రిక్వస్ట్ చేసినటువంటి విషయంలో ప్రభుత్వం ఏమి ఆలోచిస్తుంది? కేంద్రప్రభుత్వం గతంలో 18 డిఫాల్ట్ అయినటువంటి బ్యాంకులను, ఆ బ్యాంకులలో ఎసెట్స్ ఉన్నటువంటి బ్యాంకులను రీ ఆర్గనైజ్ చేయడానికి ప్రభుత్వ సహకారంతో రిజర్వ్ బ్యాంక్ నేషనలైజ్డ్ బ్యాంకుల్లో కలపడానికి నియమించింది.
ఉ. 10.30

మన ప్రభుత్వం ఆ దిశలో ప్రయత్నం చేస్తుందా? అదే విధంగా గుజరాత్‌లో ఈ విధంగా అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులు దెబ్బతింటే రు. 800 కోట్లతో ప్యాకేజీ ఇచ్చి, బ్యాంకులను ఆ ప్రభుత్వం ఆదుకుంది. చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నాము. మన ప్రభుత్వం కూడా ఆ విధంగా ప్యాకేజి ఇచ్చి, బ్యాంకులను ఆదుకోడానికి చర్యలు తీసుకోవాలి. ప్రుడెన్షియల్ బ్యాంకులో రిటైర్ అయిన ఎంప్లాయిస్, ఏ విధంగాను పెన్షన్ సౌకర్యం లేని వారు డబ్బు డిపాజిట్ చేసి, అది అందక, బ్యాంకులు మూత పడిన తరువాత ఆత్మహత్యలు చేసుకున్నారు. అవి మూతపడి 16 నెలలు అయింది. ఇప్పటి వరకూ రు. 16 కోట్లు నిర్వహణ కోసం ఖర్చు చేశారు కానీ ఒక్క పైసా కూడా డిపాజిట్ దారులకు ఇవ్వలేదు. అర్బన్ మరియు సహకార బ్యాంకుల విషయాలలో క్లారిటీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, కిషన్ రెడ్డిగారు చెప్పినట్లు నిర్లక్ష్యానికి గురి అయి, తొమ్మిదిన్నర సంవత్సరాలుగా నిర్వీర్యం అయి, నిర్లిప్తం అయిన మాట వాస్తవమే. నాబార్డ్ ప్యాకేజి ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం ఏర్పాటయిన తరువాత, రాజశేఖర రెడ్డిగారి నాయకత్వంలో, మొదటిసారిగా మంత్రుల కమిటీ, వారి నాయకత్వంలో ఢిల్లీకి వెళ్లినప్పుడు, ఈ అర్బన్ బ్యాంకుల విషయం కానీ సెక్షన్-11 క్రింద గల 9 బ్యాంకుల రివైవల్ విషయంలో కానీ కేంద్ర ఆర్థిక శాఖా మంత్రిగారినీ, ప్రధాన మంత్రిగారినీ, ఇన్సిడెంటల్‌గా ప్రధాన మంత్రిగారి రెసిడెన్స్‌లో రిజర్వ్ బ్యాంకు గవర్నర్ కలిస్తే, వారినీ రిక్వెస్ట్ చేశాము. అయిదారు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్‌లో గల కరవును దృష్టిలో పెట్టుకుని, ఆంధ్రప్రదేశ్‌ను తతిమా రాష్ట్రాలతో చూడకండి, స్పెషల్ సర్కమ్‌స్టాన్సెస్ క్రింద ఒక ప్యాకేజిని, కోఆపరేటివ్ సెక్టార్ రివైవల్, స్ట్రెంగ్తెనింగ్ చూసి ఇవ్వవలసినదిగా వారిని కోరడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకుని ఆర్థిక శాఖ మంత్రిగారు పాజిటివ్‌గా రియాక్ట్ అయ్యారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గారితో మాట్లాడతాను అన్నారు. ఇవి దృష్టిలో పెట్టుకుని సహకార వ్యవస్థ చాలా కట్టుదిట్టంగా రీస్ట్రక్చర్, రివైవల్ ఫర్ స్ట్రెంగ్తెనింగ్ కోసం, పది కాలాల పాటు సహకార రంగం చక్కగా ఉండాలని చర్యలు గట్టిగా చేపట్టాలని నిర్ణయం, ఆలోచన ప్రభుత్వానికి ఉంది. ఇవన్నీ చాలా త్వరగా పూర్తి చేసుకుని, త్వరలో సహకార వ్యవస్థకు ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రుడెన్షియల్, వాసవీ బ్యాంకుల విషయం చెప్పారు. అన్ని అర్బన్ బ్యాంకుల కన్నా ప్రుడెన్షియల్, వాసవి బ్యాంకులలో ప్రస్తుతానికి కలెక్షన్స్ బాగా ఉన్నాయి. ఎసెట్స్, లయబిలిటీస్ చూస్తే లయబిలిటీస్ కంటే ఎసెట్స్ ఎక్కువగా ఉన్న పరిస్థితి ఉంది. ఎస్టాబ్లిష్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ మీట్ కావడానికి, బ్యాంకింగ్ యాక్టివిటీస్‌ను రెగ్యులరైజ్ చెయ్యడానికి పర్మిషన్ కావాలని రిజర్ బ్యాంక్‌ను అడిగాము. పర్మిషన్ కోసం ఎదురు చూస్తున్నాము. అది రాగానే చర్యలు తీసుకుంటాము. ఈ మధ్యనే ఆర్థిక శాఖ మంత్రి రోశయ్య గారి నాయకత్వంలో ప్రుడెన్షియల్, వాసవి బ్యాంకుల రివైవల్ కోసం చర్యల కోసం మీటింగ్ పెట్టాము. స్మాల్ డిపాజిటర్స్‌ను దృషిలో పెట్టుకుని ఈ మధ్యన చార్మినార్ బ్యాంకులో రు. 1 లక్ష లోపు డిపాజిట్ గల వారికి సెటిల్ చెయ్యాలని ముఖ్యమంత్రిగారు సుమారుగా రు. 33 కోట్లు బ్యాంకింగ్ ఫండ్స్ ఇవ్వడానికి గవర్నమెంట్ నుంచి పర్మిషన్ ఇవ్వాలంటే, ఇన్స్యూరెన్స్ కంపెనీల నుంచి వస్తుందనే ఎదురు చూపుతో, గవర్నమెంట్ నుంచి పర్మిషన్ ఇచ్చాము. రు. 1 లక్ష లోపు డిపాజిట్‌దారులకు రు. 33 కోట్లు చెల్లించడం జరిగింది చార్మినార్ బ్యాంకుకు సంబంధించి. ఒక విషయం కిషన్ రెడ్డిగారు తెలుసుకోవాలి. అన్ని బ్యాంకులు ఎక్కువగా మాజీ కేంద్ర మంత్రి దత్తాత్రేయ గారి నియోజక వర్గంలో ఉన్నాయి. చాలా కాలం ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నారు. వీటికి కేంద్ర ప్రభుత్వం సహకారం, సహాయం చాలా అవసరం. ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారు చాలా సీరియెస్‌గా ప్రయత్నం చేస్తున్నారు. రివైవ్ చేసి, డిపాజిట్‌దారుల ఆందోళన

తొలగించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థ రెగ్యులరైజ్ చేసి, ఫంక్షనింగ్ చెయ్యడానికి, ఇప్పుడు గల ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. పర్మిషన్స్ అడిగి ఉన్నాము. పర్మిషన్స్ రాగానే వీటన్నిటి విషయంలోను చర్యలు చేపట్టడం జరుగుతుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, చాలా క్లియర్‌గా కొన్ని విషయాలు అడిగాను. రామారావు కమిటీ నివేదికను ప్రభుత్వం అంగీకరించిందా? ఎప్పటిలోగా నివేదికను అమలు చేస్తారు? నాబార్డ్ 9 డి.సి.సి.బి లకు రీఫైనాన్స్‌కు నిరాకరించిన మాట వాస్తవమేనా? మిగతా బ్యాంకులకు ఏ విధంగా ప్యాకేజ్ ఇస్తారు? రామారావు కమిటీ నివేదికలో సహకార పరపతి సంఘాలను మెర్జ్ చెయ్యాలని ప్రతిపాదన ఉంది. ఆ విధంగా రికమెండ్ చేస్తారా? ప్రుడెన్షియల్ బ్యాంకులో రాజకీయాలకు సంబంధించినవారు, అనేక మంది వ్యాపారస్థులు రు. 130 కోట్లు ఇవ్వవలసి ఉంది.. ఎందుకు వారి మెడలు వంచి, డబ్బు వసూలు చెయ్యలేకపోతున్నారు? రు. 164 కోట్లు వసూలయింది. ఎప్పటి లోగా డిపాజిట్‌దారులకు చెల్లిస్తారు? 1,85,000 మంది డిపాజిట్‌దారులున్నారు. ఒక్క ప్రుడెన్షియల్ బ్యాంకులోనే ఉన్నారు. ఏ విధంగా వారిని ఆదుకుంటారు? గత ప్రభుత్వమా, ఈ ప్రభుత్వమా అని కాదు. ఈ ప్రభుత్వం చేసిందని కాదు. ప్రుడెన్షియల్ బ్యాంకు డిపాజిట్‌దారుల తరపున అడుగుతున్నాను. మీ ప్రభుత్వం అని కాదు. ఏ విధంగా వారికి సహాయం చెయ్యగలమనే ఆలోచనతో అడుగుతున్నాను. క్లారిటీ ఇవ్వాలి. ఒక్క ప్రశ్నకు కూడా జవాబు ఇవ్వలేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, కిషన్‌రెడ్డిగారు ఈ ప్రభుత్వం పొరపాటు చెయ్యలేదు కానీ దీని గురించి ఏం చేస్తున్నారని అడిగారు. రాజశేఖర రెడ్డిగారి నాయకత్వంలో ఏర్పాటయిన ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చాలా చర్యలు తీసుకోవాలని ఆలోచిస్తోంది. కోఆపరేటివ్ సెక్టార్‌కి ఏమేం చెయ్యాలనేదానికి రామారావు కమిటీ నివేదిక ఇచ్చారు. గత ప్రభుత్వం దాని మీద మానిటరింగ్ కమిటీ కూడా వేసింది. ప్రస్తుతానికి యాజ్ ఇటీజ్‌గా వాటి మీద ఏం చెయ్యాలనే ఆలోచనలో ఉన్నాము. రీస్ట్రక్చర్, రీస్ట్రెంగ్తెనింగ్, రివైవల్ విషయాలు, ఎలక్షన్స్ విషయాలలో చాలా సీరియెస్‌గా ఎక్సర్‌సైజ్ చేస్తున్నాము. చాలా ఎర్లీగా చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ఈ మధ్యన మాట్లాడుతూ కోఆపరేటివ్ సెక్టార్‌కు ఎన్నికలు చాలా త్వరగా తేవాలని, అందుకు రెడీ కావాలని అన్నారు. దానిపై ఎన్నికలకు పోయే ముందు ఇవన్నీ పూర్తి చేసుకోవాలి. రామారావుగారి కమిటీ ఒక అభిప్రాయం ఇచ్చింది. దాని తరువాత నేను రెండు, మూడు సార్లు కోఆపరేటివ్ సెక్టార్‌లో గల నిపుణులను పిలిచి, మీటింగ్ పెట్టాను. ఎక్స్ ఎంప్లాయిస్, సీనియర్స్, చాలా కాలం క్రితం రిటైర్ అయిన వారి నుండి కొన్ని ఒపీనియన్స్ తీసుకున్నాము. దీని ప్రాముఖ్యతను దృ ష్టిలో పెట్టుకుని, ఫర్దర్‌గా సీనియర్ శాసన సభ్యుల నుంచి కూడా అభిప్రాయాలు తీసుకోవాలని అనుకున్నాను. మిత్రపక్షాల నాయకులతో కూడా మాట్లాడాలని ఉంది. చాలా సీరియస్‌గా ఎక్సర్‌సైజ్ చేస్తున్నాము. సాధ్యమయినంత త్వరగా పూర్తి చేసుకుని, ఎన్నికలకు వెడతాము. ఎంత త్వరగా అవకాశముంటే అంత త్వరగా ఎన్నికలు నిర్వహిస్తాము అని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః ప్రుడెన్షియల్, వాసవీ బ్యాంకుల గురించి చెప్పలేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః చాలా క్లియర్‌గా చెప్పాను. ప్రుడెన్షియల్, వాసవీ బ్యాంకులకు సంబంధించి, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, ప్రధాన మంత్రిగారిని కలిసాము. అక్కడి ఫైనాన్స్ మినిస్టర్‌గారినీ, రిజర్ బ్యాంక్ గవర్నర్‌గారినీ కలిశాము. ఇండస్ట్రియల్ మీటింగ్ బాంబేలో జరిగితే, నాబార్డ్ ఛైర్మన్, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గారినీ వీటి రివైవల్ కోసం పర్మిషన్ అడిగాము. చాలా సీరియెస్‌గా పని చేస్తున్నాము. డిపాజిటర్స్ మీద కన్సర్న్ ఉంది.

ఉ 10.40

డిపాజిటర్స్‌ను దృష్టిలో పెట్టుకుని ఉన్నటువంటి లోన్ కలక్షన్స్ విషయంలో కాని మిగతా వాటిలో కాని ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. మేము పర్మిషన్స్ అడిగాము. పర్మిషన్స్ రాగనే తగిన చర్యలు తీసుకుంటాము.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

### సూర్యాపేట – అశ్వారావుపేట రహదారిపై మామిళ్లగూడెం వద్ద హైలెవెల్ వంతెన నిర్మాణం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.160(87–ఇ)

శ్రీ జలగం వెంకటరావు, శ్రీ ఆర్. వెంకటరెడ్డి, శ్రీ వి.వెంకయ్య – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) సూర్యాపేట, అశ్వారావు పేట రోడ్డుపై మామిళ్లగూడెం వద్ద హై లెవల్ బ్రిడ్జిని నిర్మాణం, నిర్వహణ, బదిలీ ప్రాతిపదికపై నిర్మాణం కోసం ఇచ్చిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే ఏ నిబంధనలు, షరతుల క్రింద ఇవ్వడం జరిగింది? అందుకుగల కారణాలేమిటి?

**రోడ్లు, భవనాల శాఖమంత్రి ( శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు)ః**

అ) అవునండీ.

ఆ) ప్రైవేటు పెట్టుబడిదారులకు వీలుగా ఉన్న చోట్ల ప్రాజెక్టులు, వంతెనలు, బైపాస్‌లు, రోడ్లను నిర్మాణం, నిర్వహణ, బదిలీ (బిఓటి) ప్రాతిపదికపై ఇవ్వడం ప్రభుత్వ విధానం. ముఖ్యమైన నిబంధనలు, షరతులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. నిర్మాణ కాలం – 1 1/2 సంవత్సరాలు
2. రాయితీ కాలం – సంవత్సరాలు.

శ్రీ జలగం వెంకట్రావు(సత్తుపల్లి):– అధ్యక్షా, ఈ బ్రిడ్జి సూర్యాపేట నుంచి అశ్వారావు పేట పోయే స్టేట్ హైవే మీద ఉంది. దీని మీద ఉన్న ట్రాఫిక్‌ను గమనించి దీనిని ఆల్టర్నేటివ్ హైవే క్రింద వాడుతున్నారు. విశాఖపట్నం వెళ్లడానికి ఏలూరు, విజయవాడ రోడ్డు కాకుండా దీనిని వాడుతున్నారు. ఈ రోడ్డు మీద నుంచి వెళ్లడం వల్ల కొన్ని కిలోమీటర్లు దగ్గర అవుతుంది. అందువల్ల చాలా ట్రాఫిక్ ఉంటున్నది. ఈ రోడ్ పైన చాలా యాక్సిడెంట్ అవుతున్నాయి. నిన్ననే ఒక సినిమా డైరెక్టర్ యాక్సిడెంట్‌లో ఇక్కడ చనిపోయారు. ఈ హై లెవల్ బ్రిడ్జి ఏదైతే కంట్రాక్టర్‌కు ఇచ్చారో టెండర్స్ రు.2.10 కోట్లకు పిలవడం జరిగింది. దానికి అనుకూలంగా టెండర్స్ వేశారు. బి.ఓ.టి డీల్ అన్న ఆలోచన దీనిలో ఉన్న పెద్ద కుట్ర చాలా స్పష్టంగా కనపడుతోంది. వారు చెప్పిన ట్రాఫిక్ స్టాటిస్టిక్స్ ప్రకారం ప్రతి రోజు 1434 కార్లు, 406 బస్సులు , 1724 లారీలు పోతున్నాయి. దానికి కట్టే టోల్ ఛార్జెస్ ద్వారా రు.1,8660 లు కంట్రాక్టర్‌కు లభిస్తున్నది. ఈ డాక్యుమెంటేషన్‌లో వారు చెప్పిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం ట్రాఫిక్ తక్కువ ఉంది, టొల్ ఫీజు ఎక్కువ ఉంది అంటున్నారు. మీరు ఇచ్చిన దాని ప్రకారం రు.1.08 లక్షలలో 50 శాతం తీసుకున్నా సంవత్సరానికి

వారికి వచ్చే డబ్బు రు.1.82 కోట్లు. వారు చెప్పిన దాని ప్రకారం రు.2.10 కోట్లు అవుతుంది. ఇంత కన్నా పెద్ద బ్రిడ్జి ఏదైతే మున్నేరు కట్టారో రు.2.90 కోట్లతో 300 మీటర్లు కట్టారు. ఇది 100 మీటర్ల బ్రిడ్జి. రు.2.10 కోట్లు అని చెప్పడం పెద్ద కుట్ర. ఈ బ్రిడ్జి కట్టడానికి ఆర్ అండ్ బి వారు ఎస్టిమేట్ తీసుకుంటే రు.1.10 కోట్లు కన్నా ఎక్కువ కాదు. ఆల్‌రెడీ మేము ఈ ఎస్టిమేట్స్ తీసుకున్నాము. ఈ టెండర్స్ పెట్టేవారు ఎక్కడో కుట్ర పన్ని కంట్రాక్టర్స్‌ను లాభపరచడానికి ఆలోచించి ఆ విధంగా చేయడం జరిగింది. దీనిలో ఉన్న పెద్ద సమస్య ఇది. మా జిల్లా నుంచి హైదరాబాదుకు రావాలంటే మెయిన్ రూట్. వరంగల్ నుంచి చాలా తక్కువ మంది వస్తారు. ఈ రూటులో చాలా ఎక్కువ మంది వస్తారు. సూర్యాపేట నుంచి ఖమ్మం వరకు ఈ రోడ్డు ఏదైతే ఉన్నదో దానికి గవర్నమెంట్ రు.25.00 కోట్లు ఖర్చు పెట్టి బాగు చేసింది. ఇది చిన్న బ్రిడ్జి. దీనికి కోటి రూపాయలు పెట్టి గవర్నమెంట్ ఎందుకు చేయలేదు? ప్రైవేటు వారికి ఎందుకు ఇవ్వడం? ప్రైవేట్ వారు ఎవరైనా రిటర్న్స్ ఆన్ ఇన్‌వెస్ట్‌మెంట్ ఆలోచిస్తారు. కోటి రూపాయలు ఇన్వెస్ట్‌మెంట్ పెడితే, ఇంటరెస్టు చూసుకున్నా రిటర్న్స్ చూసుకున్నా ఈ నెంబరు చాలా ఔటాఫ్ రేంజ్ ఉన్నాయి. అనవసరంగా ప్రజల డబ్బు గవర్నమెంటు నుంచి దోచుకు తింటున్నారు. ఇది చాలా అన్యాయం. కంట్రాక్టర్‌కి బిఒటి అగ్రిమెంట్‌లో ఉన్న టరమ్స్ ప్రకారం వారికి డబ్బులు ఇచ్చేసి గవర్నమెంట్ ఎందుకు వెనుకకు తీసుకోకూడదు? బి.ఒ.టి అగ్రిమెంట్ క్యాన్సిల్ చేయండి. సంవత్సరానికి రు.1.80 కోట్లు 50 శాతంలో వస్తుంది. ఫుల్ అంటే 100 శాతం వారు చెప్పిన స్టాటిస్టిక్స్ ప్రకారం రు.3.60 కోట్లు వస్తుంది. ఇది అనవసరం. వారు అడిగింది 10 సంవత్సరాలు. మీరు 9 సంవత్సరాలకు ఇస్తున్నారు. ఇది చాలా అన్యాయంగా ఉంది. కనుక తప్పని సరిగా వారు క్యాన్సిల్ చేయవలసిన అవసరం ఉంది.

శ్రీ జె.రామ్మోహన రావు:- ట్రాఫిక్‌ను బట్టి రేట్స్ ఫిక్స్ చేస్తారు. మొదటి సర్వే 1.5.2003 న అంచనా వేస్తే రు.88.60 లక్షలు వచ్చింది. తరువాత రెండవ సర్వే 1.9.2003 న అంచనా వేస్తే రు.98.20 లక్షలు వచ్చింది. సర్వేస్ ప్రకారం కాలిక్యులేట్ చేసి ముగ్గురు బిడ్డర్స్ అందులో పాల్గొనడం జరిగింది. లీస్ట్ ఎవరైతే వేసారో వారిని మరలా పిలిచి నెగోషియేట్ చేసి ఈ రేట్స్ ఫిక్స్ చేశారు. గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ కూర్చుని ఓపెన్ నెగోషియేషన్ చేసి మొదట 10 సంవత్సరాలు అనుకున్నారు. దానిని 9 సంవత్సరాలకు తగ్గించి, ఒప్పించి అప్పుడు ఆర్డర్స్ ఇచ్చి కన్‌స్ట్రక్ట్ చేయడం జరిగింది.

శ్రీ ఆర్. వెంకటరెడ్డి(సుజాతానగర్):- ఇది సూర్యాపేట-అశ్వారావు పేట రోడ్డు పై మామిళ్లగూడెం వద్ద హైలెవల్ బ్రిడ్జ్. అది గత ప్రభుత్వంలో మంజూరు అయింది. కొద్ది రోజుల క్రితం కంప్లీట్ చేయడం జరిగింది. దీని శాంక్షన్ ఎమౌంట్ ఎంత? మంత్రి గారు సమాధానంలో శాంక్షన్ ఎమౌంట్ చెప్పలేదు. అయితే ప్రభుత్వ పరంగా ప్రైవేట్ యాజమాన్యానికి ఇవ్వాలని చెప్పడం జరిగింది. ఆ ప్రైవేటు యాజమాన్యం ఎవరు? ఖమ్మం, నల్గొండ జిల్లాలు కాకుండా ఇలా ఇంకా ఎక్కడైనా ఉందా? మంత్రి గారు తమ సమాధానంలో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జలగం వెంకట్రావు:- సర్. ఇక్కడున్న ఇబ్బంది మంత్రివర్యులు చెబుతున్నారు. ముగ్గురు బిడ్డర్స్ వచ్చారు, ఇచ్చాము అన్నారు. దీనిలో గవర్నమెంట్ ఆస్థి జాగ్రత్తగా చూసుకోవడానికి ఆలోచన ఉన్నప్పుడు మనకు వచ్చే రిటర్న్స్ టోల్ మీద రు.3.60 కోట్లు వస్తాయి. వారు చెప్పిన ట్రాఫిక్ ఇన్వెస్టిగేషన్ ప్రకారం సంవత్సరానికి, వారు చెప్పిన ఎస్టిమేట్స్ ప్రకారం రు.2.10 కోట్లు. అవన్నీ నమ్మకుండా మేనేజ్‌మెంట్ ప్రకారం ఏవైతే ఉన్నాయో అవి మేము ఇస్తాము. మాకు ఇవ్వండి. మేము చేస్తాము. గవర్నమెంట్ సొమ్మును దోచుకు తింటున్నారు. అది అన్యాయం. తప్పనిసరిగా దానిని తగ్గించవలసిన అవసరం ఉంది.

శ్రీ వి. వెంకయ్య:- మామిళ్ల గూడెం హై లెవల్ బ్రిడ్జి నా నియోజక వర్గం సూర్యాపేటలో ఉంది. ముఖ్యంగా అగ్రిమెంట్‌లో కంట్రాక్ట్ మొదట 4 సంవత్సరాల 11 నెలలకు వచ్చింది. తరువాత 9 సంవత్సరాలకు పెంచడం జరిగింది. ఈ విధంగా పెంచడానికి కారణం ఏమిటి? ఎందుకు పెంచారు? దీని టోల్ ఫీజు రు.1.82 కోట్లు ఇచ్చారు. దానికి అంచనా సుమారు రు.16 కోట్లు అవుతుంది. అయితే వారు ఇచ్చిన కాలిక్యులేషన్స్ ప్రకారం గా 1434 కార్లు, 406 బస్సులు, 1400 లారీలు రోజూ

వెళతాయి అన్నారు. రు.1.80 లక్షలు దాదాపు 50 శాతం తీసుకున్నా కాని 365 రోజుల్లో రు.1.80 కోట్లు అవుతుంది. కాని 9 సంవత్సరాలకు వారికి ఇచ్చింది రు.1.82 కోట్లు. వారు ఇచ్చిన అగ్రిమెంట్ ప్రకారం 9 సంవత్సరాలకు రు.16 కోట్లు అవుతుంది. ఉ.10.50

దానికి సంబంధించి ప్రభుత్వం నష్టపోకుండా వుండడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారు? ప్రజల మీద ఎక్కువ పన్నుభారం పడుతుంది కాబట్టి , రెవిన్యూ సబ్జెక్ట్‌లో నిపుణత వున్న వారిని వేసి రెవ్యూ చేస్తే బాగుంటుంది.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు: ఎపిఆర్‌డిసి టెక్నికల్ కమిటీ వారు సీజనల్, నాన్ సీజనల్ సర్వే రెండు సార్లు చేశారు. సర్వే చేయించిన తరువాత యావరేజ్ చేసి , ముందు పది సంవత్సరాల ఆరు నెలలకు అయిన ఎగ్రిమెంట్‌ను కూడా ఆపుచేసి మరలా నెగోషియేషన్స్ చేసి, పత్రికల్లో వస్తున్న వార్తలను కొంతమంది ప్రభుత్వ దృష్టికి తెచ్చిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తొమ్మిది సంవత్సరాలకు తగ్గించారు. 4 సంవరత్సరాల 6 నెలల కొరకు ఒప్పందం చేసుకున్న విషయం అవాస్తవం . ఎస్టిమేట్ చేసిన మాట వాస్తవం . అయితే ముగ్గురు బిడ్డర్స్, జి. వెంకటేశ్వరరావు, కాన్‌టెస్ట్ సిండికేట్ లిమిటెడ్, కె. రామకృష్ణ, వీరిలో జి. వెంకటేశ్వరరావు లోయెస్ట్ బిడ్డర్ అయినందున అతనితో నెగోషియేట్ చేసి తొమ్మిది సంవత్సరాలకు తగ్గించి ఎగ్రిమెంట్ కమిట్ కావడం జరిగింది.

శ్రీ జలగం వెంకటరావు: అధ్యక్షా, ఇప్పుడున్న ట్రాఫిక్ ప్రకారం , డేటా ప్రకారం చూస్తే గవర్నమెంట్‌కు డబ్బు వన్ యియర్‌లోనే వస్తూ వుంటే ఎందుకు యిస్తున్నారు? దాన్ని తగ్గించాలి కదా. అనేక లక్షల రూపాయలు పెట్టి రోడ్స్ వేయించడం జరుగుతోంది.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు: గౌరవసభ్యులు వెంకటరావుగారు అడిగేది గవర్నమెంట్ పెట్టుబడి పెట్టి బ్రిడ్జ్‌నిర్మించి వుండవచ్చు కదా అని. రు. 2 కోట్ల 10 లక్షలకు బిఓటి వేయవలసిన అవసరం ఏమిటి అని అన్నారు. అప్పుడున్న ఎవైలబిలిటీ ఆఫ్ ఫండ్స్‌ను బట్టి నిర్ణయం తీసుకున్నారు. బిఓటి తప్ప మరొక మార్గం లేక రు. 2 కోట్ల 10 లక్షల ఎవైలబిలిటీ లేక ఈ రకంగా నిర్మాణం చేసినట్లుగా రికార్డును బట్టి తెలుస్తోంది. అప్పుడు వచ్చిన టెండర్స్‌ను బట్టి, మీ రిప్రజెంటేషన్స్‌ను, వార్తా కథనాలను బట్టి నెగోషియేషన్స్ చేసి 10 సంవత్సరాల 6 నెలలకు నిర్ణయించిన దాన్ని 9 సంవత్సరాలకు తగ్గించి ఎగ్రిమెంట్ చేయడం జరిగింది. ఇందులో మనం కమిట్ అయి వున్నాము కాబట్టి ఇప్పటికిప్పుడు రద్దు చేసే అవకాశం లేదు. వేరే సమస్యలు, కోర్టు సమస్యలు వస్తాయి. దీనిమీద ప్రైవేట్ కాంట్రాక్టర్లకు గవర్నమెంట్‌కు మధ్య ఎగ్రిమెంట్ జరిగింది.

మిస్టర్ స్పీకర్: ప్రశ్న నంబర్ 160(బి) (80) సభ్యుని రెక్వెస్ట్ మేరకు వాయిదావేస్తున్నాను.
( ప్రశ్న నంబర్ (160 బి ) వాయిదావేయడం జరిగింది )

## <u>జీరో అవర్</u>

శ్రీ ఎం . ఎ. గఫూర్: అధ్యక్షా, ఇది హోం శాఖ మంత్రిగారికి సంబంధించిన అంశం . సమాజంలో వైట్ కాలర్ అఫెన్సెస్ చాలా జరుగుతూ వస్తున్నాయి. అందులో భాగంగానే సదరన్ ఉద్యోగ్ లిమిటెడ్ అనే కంపెనీని 1996లో మొదలుపెట్టారు. మూడున్నర సంవత్సరాల్లో డబ్బు రెట్టింపు అవుతుందని ఆశ చూపించి ప్రజల నుండి వారు రు. 20 కోట్ల వరకు డిపాజిట్స్ సేకరించారు. రెడ్డిశేఖర్ అనే వ్యక్తి ఈ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్. చాలా కాస్ట్లీ బ్రోచర్స్‌ను ప్రింట్ చేయించారు. 20 వేల మంది నుండి రు. 20 కోట్ల పైచిలుకు డబ్బు వసూలు చేశారు. మెచ్యూరిటీ సమయానికి సంస్థను దివాలా తీయించి లిక్విడేషన్ పెట్టి వారు పరారీ అయినారు. ఇదే అసెంబ్లీలో చర్చ కూడా జరిగింది. దానిపైన కంప్లయింట్ కూడా యివ్వడం జరిగింది. ఈ కేసును

సిబిసిఐడికి రిఫర్ చేశారు. రెడ్డి శేఖర్ ను అరెస్ట్ చేసి బెయిల్‌పై వొదిలివేశారు. మిగతా డైరెక్టర్స్‌ను అరెస్ట్ చేయలేదు. కొత్తగా మరొక విషయం తెలిసింది. సిబిసిఐడి ఎంక్వయిరీ తరువాత డైరెక్టర్ల జోలికి పోకుండా , వారి ఆస్థులు స్వాధీనం చేసుకోకుండా, డిపాజిటర్స్ నుండి డబ్బు కలెక్ట్ చేసిన ఏజెంట్స్‌ను వేధిస్తూ వారిని అరెస్టు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఏజెంట్స్ పొట్టకూటికోసం, కమిషన్ కోసం పనిచేస్తారు. రెడ్డిశేఖర్ ఆస్థులు, రత్నపాల్ ఆస్థులు స్వాధీనం చేసుకొని, వారిని అరెస్ట్ చేయవలసిందిగా కోరుతున్నాను. డిపాజిటర్స్‌కు డబ్బు పే చేయండి. నిరుద్యోగ యువతీయువకులు ఏజెంట్స్‌గా వుంటే వారిని వేధిస్తూ కేసులు పెడుతున్నారు. సిబిసిఐడి ఎంక్వయిరీ తరువాత కంపెనీ తరఫున టాటా సుమో యిచ్చారు. అందువల్ల రత్నపాల్ మొదలైన డైరెక్టర్ల జోలికి పోకుండా వారిచ్చే ఫెసిలిటీస్ తీసుకుంటూ ఏజెంట్స్ యిళ్లకు వెళ్లి వేధిస్తుంటే వారు సామూహిక ఆత్మ హత్యలు చేసుకుంటామని కర్నూల్ కలెక్టరేట్ దగ్గర కూర్చున్నారు. కర్నూలు జిల్లాలో 200 మంది ఏజెంట్స్ రు. 5 కోట్లు కలెక్ట్ చేశారు డిపాజిట్స్‌గా. అధికారులు ఏజెంట్స్ యొక్క ఇళ్లకు వెళ్లి స్త్రీలను, పిల్లలను కూడా వేధిస్తున్నారు. సిబిసిఐడి స్వాధీనం చేసుకున్న ఆస్థుల మేరకైనా అమ్మి డిపాజిటర్స్‌కు డబ్బు యివ్వండి. షాద్ నగర్ దగ్గర వున్న ఆస్థులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. యండీని, డైరెక్టర్స్‌ను జైలుకు పంపండి, ఉరితీయండి. పేదయువతీ యువకులు కమిషన్ కోసం ఆశపడి డిపాజిట్స్ కలెక్ట్ చేశారు. వారిని వేధించే పరిస్థితి తక్షణమే ఆపకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. ఏజెంట్స్‌కు ప్రభుత్వ జోక్యంతో జెసి రక్షణ కల్పించాలి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: వారు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. గత అసెంబ్లీలో ప్రతిపక్షంలో వుండి రెయిజ్ చేశాను. వారు చెప్పింది వాస్తవమే. తప్పకుండా మా ప్రభుత్వం యాక్షన్ తీసుకుంటుంది. వెంటనే యాక్షన్ తీసుకునే ఏర్పాటు చేస్తాము. ఆస్థులు స్వాధీనం చేసుకున్న మాట వాస్తవం . కోర్టులో వున్నందువల్ల వెంటనే డిపాజిటర్లకు డబ్బు యివ్వలేకపోతారేమో. నాకు పర్సనల్‌గా తెలిసిన యిన్‌ఫర్మేషన్. తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఇది ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలలో పనిచేసే పార్ట్‌టైమ్ , ఫుల్‌టైమ్ స్వీపర్స్‌కు సంబంధించిన అంశం . వీరు సంవత్సరాల తరబడి అక్కడ పనిచేస్తున్నారు. వారిలో 55 సంవత్సరాలు నిండిన వారు కూడా వున్నారు. ఇప్పటికీ పార్ట్‌టైమ్ స్వీపర్స్‌కు మండల్ పరిషత్ ద్వారా వచ్చే కంటింజెన్సీ ఫండ్స్ ద్వారా జీతాలు యిస్తున్న పరిస్థితి వుంది. రు. 550, రు. 750 తో వీరు పనిచేస్తున్నారు. పార్ట్‌టైమ్, ఫుల్‌టైమ్ స్వీపర్స్‌కు సంబంధించిన పరిస్థితి దయనీయంగా వుంది. ప్రభుత్వం వీరిని పర్మనెంట్ చేయడానికి పూనుకొంటే వీరు కొన్ని సంవత్సరాలయినా పనిచేసే అవకాశం వుంటుంది. కంటింజెన్సీ నిధులు కూడా సరిగా రావడం లేదు. వారికి స్కేల్ యిచ్చి పర్మనెంట్ చేసేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె.సి . దివాకరరెడ్డి: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. ఫర్‌దర్ యిన్‌ఫర్మేషన్ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, మన రాష్ట్రంలో నేడు పదికి పైగా తెలుగు, ఇంగ్లీష్ దినపత్రికలు వున్నాయి. వార్తాపత్రికలు అనేవి ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వుండవలసినవి. ఈనాడు ప్రభుత్వం ఒక పత్రికను ప్రోత్సహించే విధంగా తనకున్న అధికారాన్ని ఏరకంగా దుర్వినియోగం చేస్తున్నదనే అంశం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. వార్త దినపత్రికకు సంబంధించిన నల్గొండ జిల్లా మేనేజర్ జిల్లా కలెక్టర్‌కు ఒక లెటర్ వ్రాస్తే దానిమీద నల్గొండ జిల్లా కలెక్టర్ ఎండార్స్ చేశారు అధ్యక్షా. Please permit CECs to purchase Vaartha. సిఇసీస్ అంటే ఏమిటి? ప్రజలు రు.5000 నుండి రు. 10,000 వరకు విరాళం యిస్తే ఎడ్యుకేషన్ సెంటర్స్ ద్వారా నిరక్షరాశ్యులను అక్షరాశ్యులుగా చేయడం కోసం ప్రభుత్వం మరొక రు. 10 వేలు యిస్తుంది. ఆవిధంగా వచ్చే విరాళంతో సిఇసీ సెంటర్స్ ఏర్పాటు చేసి , ప్రజలను అక్షర జ్ఞానంతో ముందుకు తీసుకువెళ్లాలనే వుద్దేశంతో ప్రజల విరాళాలతో వారు ఏర్పాటు చేస్తే , జిల్లా కలెక్టర్ ఆరకంగా ఎండార్స్‌మెంట్ యివ్వడం న్యాయం కాదు. నల్గొండ జిల్లాలో మునిసిపల్ కమిషనర్ యంయల్‌వోస్‌కు, యంపిడివోస్‌కు జిల్లా వ్యాప్తంగా ఈ పత్రికను కొనాలని డైరెక్షన్స్ యివ్వడం జరిగింది.

ఉ.11.00

మార్నింగ్ క్వశ్చన్ అవర్‌లో కూడా చర్చ జరిగింది. ప్రాథమిక పాఠశాల వసతుల గురించి చాలా మంది గౌరవ సభ్యులు చెప్పారు. అనేక పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేవన్నారు. చాలా స్కూల్స్‌కు వాటికి కావలసిన మినిమమ్ ఫెసిలిటీస్ కొరకు డబ్బులు లేక విద్యార్థుల నుండి వసూళ్లు చేసిన డబ్బులతో వైట్‌పేపర్స్ తదితర వస్తువులు కొనుక్కుంటున్నారు. అటువంటి పరిస్థితుల్లో కర్నూలు జిల్లా విద్యా శాఖాధికారి ఒక డైరక్షన్ ఇచ్చారు.
All Mandal Education Officers are requested to issue instructions to the primary and upper primary schools Head Masters of the concerned Mandal to subscribe Vaartha daily news and meet the expenditure from the school grant released by DPP and SSC. అని. అధ్యక్షా, నేను అడుగుతున్నాను--ఈనాడు రాష్ట్రంలో గ్రామీణ పాఠశాలలు కానివ్వండి, సి.ఇ.సి.లు కానివ్వండి ఆయా జిల్లాలు, ఆయా గ్రామాల్లో ఉన్న వారి యొక్క అవసరాలకు, ఆలోచనలకు అనుగుణంగా వార్తా పత్రికలు కొనుక్కోవాలి. కాని ఈనాడు అధికార పార్టీకి అనుకూలమైన, వారి పార్టీకి సంబంధించిన ఎం.పి. గారి వార్తా పత్రికనే కొనుగోలు చేయాలంటూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మొన్ననే మనం అదే వార్తా పత్రికకు చెందిన సంఘీ ఇండస్ట్రీస్‌లో బాల కార్మికుల గురించి చర్చించుకున్నాము. అటువంటి వ్యక్తులకు సంబంధించిన వార్తా పత్రికను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం ఎందుకు పనిచేస్తున్నది? 23 జిల్లాల్లో ఎవరైనా తాము పేపర్లు కొనుక్కోవాలంటే అది వారే నిర్ణయించుకోవాలి. కాని ఇక్కడ ప్రభుత్వ స్థాయిలో నిర్ణయాలు తీసుకొని జిల్లా కలెక్టర్ల ద్వారా ఆ పత్రిక యొక్క సర్క్యులేషన్ పెంచే విధంగా ఆదేశాలు జారీ చేయడం చాలా దురదృష్టకరం . ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహన్‌రావు : నేను నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి పంపిస్తాను.
MR. AKBERUDDIN OWAISI

جناب اکبرالدین اویسی-شہر حیدرآباد بالخصوص پرانے شہر میں جوا ' سٹہ اور کیارم بورڈ چل رہا ہے - اس تعلق سے کافی مرتبہ پولیس عہدیداروں سے نمائندگی کی گئی لیکن اس کے باوجود کوئی قانونی کاروائی نہیں ہورہی ہے -سٹہ چلانے والے جوا چلانے والے اور کیارم بورڈ چلانے والوں کے خلاف کوئی کاروائی نہیں کی گئی - یہ کاروبار بھوانی نگر، تالاب کٹہ، مغل پورہ اور چنچلگوڑہ علاقوں کے اندر چلائے جارہے ہیں جس کی وجہہ سے چھوٹے چھوٹے بچے مدارس نہیں جاکر سٹہ ، جواء اور کیارم بورڈ کھیل رہے ہیں ان لڑکوں کی تعلیم خراب ہورہی ہے اور انکی کی زندگیاں برباد ہورہی ہیں - بڑی افسوس کی بات ہے کہ سٹہ چلانے والے، جوا چلانے والے اور کیارم بورڈ کھلانے والے متعلقہ پولیس اسٹیشن جیسے بھوانی نگر پولیس اسٹیشن، مغل پورہ پولیس اسٹیشن اور ڈبیر پورہ پولیس اسٹیشن کو کافی معمول دے رہے ہیں جسکی وجہہ سے یہ پولیس آفیسرس ان لوگوں کو ناجائز کاروبار کرنے کی اجازت دے رہے ہیں- سب سے اہم بات یہ ہے کہ....

---

Recently four days back, there was a Bonalu festival in Aslam Function Hall, in Aghapura. A lunch was organised for all police officers and that lunch was sponsored by these satta and gambling people. It is so unfortunate that all the police officers were having lunch sitting there.

آپ بتائے لا ٹمینسٹریشن کیسا ہوگا- میری حکومت سے مطالبہ ہے کہ بھوانی نگر پولیس اسٹیشن،ڈبیر پورہ پولیس اسٹیشن اور مغل پورہ پولیس اسٹیشن کے علاقوں کے اندر جو سٹہ چل رہاہے فوری اس کو بند کرنے کی ضرورت ہے -
جناب محمد علی شبیر - ابھی اکبرالدین اویسی صاحب نے جو بتائے ہیں میں اس کو نوٹ کرلیاہوں یہ ہوم منسٹر صاحب کو دے دونگا اور وہ آپ کو اس کا جواب بھیج دینگے-

---

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్): సార్, ఇది హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌కు సంబంధించినది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించిన విషయం . కాలేజీల్లో అడ్మిషన్ల కొరకు ఇప్పటికే సెకండ్ లిస్ట్ వేశారు. అయితే ప్రస్తుతం ఉన్న సీట్లు విద్యార్థుల అవసరాలను ఏ మాత్రం తీర్చేవిగా లేవు. కాబట్టి డిగ్రీ కళాశాలల్లోని ప్రతి విభాగంలోనూ అంటే బిఎ, బికామ్, బిఎస్‌సిలోని ఎం .పి.సి., బై.పి.సి. విభాగాల్లో కనీసం 50 సీట్లు చొప్పున పెంచాలని మీ ద్వారా డిమాండ్ చేస్తున్నాను. ఎందుకంటే పేద విద్యార్థులు పెద్ద మొత్తాల్లో ఫీజులు కట్టి ప్రయివేట్ కళాశాలల్లో చదువుకునే పరిస్థితిలో లేరు. అందుకొరకు డిగ్రీ కళాశాలల్లో కనీసం 50 సీట్లు అదనంగా పెంచాలని కోరుతున్నాను.

శ్రీ పి. వేంకటేశ్వరరావు : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. దానిని వెరిఫై చేయిస్తాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, హైదరాబాద్ నగరంలోని గవర్నమెంట్ ల్యాండ్స్‌ను భూకబ్జాదారులు ఆక్రమించుకుంటున్నారు. పుండు మీద కారం చల్లినట్లుగా నారాయణగూడాలోని వై.ఎం .సి.ఏ. దగ్గర ఉన్న 9 ఎకరాల ప్రైమ్ ల్యాండ్‌ను ప్లాట్లు చేసి వేలం ద్వారా అమ్మాలని హుడా నిర్ణయించింది. ఆ చుట్టు ప్రక్కల సుమారు 15 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారు. అక్కడ గజం కూడా ప్రభుత్వ భూమి లేదు. ఈ రోజున అక్కడ విపరీతంగా అపార్టుమెంట్లు వెలిశాయి. అటువంటి సమయంలో ఇట్టి ఓపెన్ ల్యాండ్‌ను కనుక అమ్మేసినట్లయితే కనీసం సీనియర్ సిటిజన్లు వాకింగ్ చేసుకోవడానికి అవకాశం కూడా ఉండదు. ఈ విషయమై స్థానిక ప్రజలు కోర్టులో Public Interest Litigation వేశారు ప్లాట్లు చేసి అమ్మవద్దని. కాబట్టి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను సదరు 9 ఎకరాల భూమిని హుడా వారు వేలం వేయకుండా ఆ ఓపెన్ ల్యాండ్‌ను ప్రొటెక్టు చేసి, ముందు తరాల వారికి అది ఉపయోగపడేటట్లు చూడవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వ స్కూల్స్‌కు గవర్నమెంట్ ల్యాండ్ ఇవ్వమని కలెక్టరును నేను కోరితే, గవర్నమెంట్ ల్యాండ్ ఎక్కడ ఉందో చూపించమని నన్నే అడిగారు. నేను ఎట్లా చూపించగలను? ఈనాడు అనేక ప్రభుత్వ పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. అటువంటి వాటికి భూమిని కేటాయించకుండా, ఇటువంటి ఓపెన్ ల్యాండ్స్‌ను వేలం వేయడం శోచనీయము.

రెండవ అంశం, నా నియోజకవర్గంలోనే ఉన్న బతుకమ్మ కుంటను 1975 నుండి ప్రొటెక్టు చేసుకుంటూ వస్తున్నాము. అయితే ఈనాడు వందల కొద్దీ లారీలతో మట్టిని తోలి, ఆ చెరువును పూడ్చేస్తున్నారు. ఆ కారణంగా చెరువులో నీరు రాకుండా మొత్తం ఆగిపోయింది. దాంతో నీళ్లు వెనక్కి వస్తున్నాయి. దాంతో చుట్టు ప్రక్కల ఇళ్లల్లోకి నీరు వస్తున్నది. చాలా ఇబ్బంది అవుతున్నది. చెరువును పూడ్చడం వల్ల నీరు ఎక్కడకి పోవాలో తెలియడం లేదు. ఈ విషయాల గురించి నేను ఇప్పటికే రెవిన్యూ మినిస్టర్ దృష్టికి తీసుకొని వెళ్లాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : గౌరవ సభ్యులు చెప్పిన విషయం ఇప్పటికే నా దృష్టికి తీసుకొని రాబడింది. తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి డి.కె.అరుణ : అధ్యక్షా, ఇది ట్రాన్స్‌కోకు సంబంధించిన విషయము. లార్డ్ వేంకటేశ్వరస్వామి పవర్ లిమిటెడ్ అనే ప్రయివేట్ విద్యుత్ ప్రాజెక్టుకు ట్రాన్స్‌కో నుండి ఏటా రూ. 37 కోట్లు అప్పన్నంగా చెల్లిస్తున్న మాట వాస్తవమేనా తెలియచేయాలని కోరుతున్నాను. అదే విధంగా 37.8 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడానికి 2001 సం .లో ఈ ప్రాజెక్టు ఏర్పడినప్పటికీ, ఇంతవరకు ఒక్క యూనిట్‌ను కూడా ట్రాన్స్‌కోకు ఇవ్వలేదన్న మాట వాస్తవమేనా? ట్రాన్స్‌కో ఫిక్స్‌డ్ కాస్ట్ పేరు మీద

సంవత్సరానికి 37 కోట్ల రూ.లు ఈ ప్రాజెక్టుకు చెల్లిస్తున్న మాట వాస్తవమేనా? ఈ లార్డ్ వేంకటేశ్వరస్వామి ప్రాజెక్టు ఎవరి పేరు మీద ఉంది, దాని వెనుక ఉన్న పెద్ద మనుష్యులు ఎవరు తెలియచేయాలి. దీంట్లో జరిగిన అవకతవకలను వెలికి తీయవలసిందిగా కోరుతున్నాను.

ఉ. 11.10

శ్రీ జక్కంపూడి రామమోహన రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, సమాధానం పంపిస్తాము.

శ్రీ కె. నాగేష్ : అధ్యక్షా, రాబోయే 2 రోజులలో రాష్ట్రంలో మెడికల్ విద్యార్థుల అడ్మిషన్సు జరగబోతున్నాయి. 1,020 సీట్లు మన రాష్ట్రంలో ప్రైవేటు, ప్రభుత్వ డెంటల్ కాలేజీలలో మెడికల్ కౌన్సిల్ రికగ్నిషను లేనందున రద్దు చేశారు. ఇప్పుడున్న సీట్సు కోసం 8,600 విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు. దీనికి ప్రభుత్వం అనుమతి తీసుకువచ్చి ఫిలప్ చేస్తుందా? లేక వేరే ప్రయత్నం ఏదైనా చేస్తుందా? ఎం.సి.ఐ. రికగ్నిషను లేకుండా చాలామంది డాక్టర్లు, ప్రొఫెసర్లు రిటైరు అయ్యారు. హైదరాబాదులో ఎంఎస్, ఎండి, డిఎం, స్పెషలిస్టులు మెజారిటీ సభ్యులకు రికగ్నిషను లేదు. అయినా ప్రొఫెషన్ నడుపుతున్నారు. ఇంటరేషనల్ సొసైటీలో హైదరాబాదును ఒక మంచి మెడికల్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దుతున్నాము కాబట్టి, దీనికి అవమాన పరిస్థితులు ఎదురవుతాయి కాబట్టి ఎం.సి.ఐ.తో మాట్లాడాలి. ఎందుకంటే, రాజశేఖరరెడ్డి గారు 20 సంవత్సరాల నుంచి డాక్టరుగా ఉన్నారు. కాబట్టి వారి నుంచి విద్యార్థులు ఆశిస్తున్నారు. ఎం.సి.ఐ. ద్వారా ఈ సీట్సును భర్తీ చేయాలని కోరుతున్నాము. ఆ కౌన్సిల్‌లో పాల్గొనే ప్రిన్సిపల్, సూపరింటెండెంట్సు అందరూ దాదాపు 23 మంది అడిషనల్ డైరెక్టరు కేటగిరీలో ఉన్నారు. వారందరూ ఇన్‌ఛార్జీలుగా పని చేస్తున్నారు. ఇన్‌ఛార్జీలతో కరెక్టు రిపోర్టులు అందవు. కాబట్టి వీటిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు : నోట్ చేసుకున్నాము. 3 రోజులలో సమాధానం పంపిస్తాము.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, ఇది గృహ నిర్మాణానికి సంబంధించిన సమస్య. ప్రతి ఒక్కరికి పక్కాగృహం ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకాన్ని చేపడుతోంది. ఆ విధంగా ఒక్కొక్క ఇంటికి రూ.22,500 చొప్పున ఇస్తున్నారు. కాని ఇల్లు కట్టుకోవాలంటే దాదాపు రూ.60 వేల ఖర్చు అవుతోంది. అంటే ఒక్కొక్క ఇంటికి దాదాపు మరో రూ.38,000 వేసుకుని కట్టుకుంటే కాని ఇంటి నిర్మాణం పూర్తి కావడం లేదు. ఇంటి శ్లాబు పూర్తి అయితేనే బిల్లు ఇస్తామని నియమ నిబంధనలు పెడుతూ ఇల్లు కట్టుకున్న వారికి బిల్సు పే చేయడం లేదు. ముఖ్యంగా ఇప్పుడు వర్షాభావంతో బాధ పడుతున్నారు. ఇటీవల సిమెంటు, స్టీలు ధరలు పెరిగాయి. సిమెంటు బ్యాగు రూ.120 నుంచి రూ.145కి పెరిగింది. స్టీలు ధర రూ.1800 నుంచి రూ.2600కు పెరిగి, రెట్టింపు అయింది. దీనితో శ్లాబు వేసుకునే పరిస్థితి లేక పొలాలలో అందుబాటులో ఉన్న కలపతో పెంకుటిల్లు, రేకులు వేసుకుంటున్నారు. మెదక్ జిల్లా మెదక్ డివిజనులో దాదాపు వెయ్యి మందికి పైగా ఇలా పెంకుటిళ్లు, రేకులు వేసుకున్నారు. వీరికి బిల్లు ఇవ్వకుండా రోజూ ఆఫీసుల చుట్టూ తిప్పుతునారు. అసలే వారికి అదనపు భారం పడుతోంది . ఆ అదనంగా పడినది అప్పులుగా తెచ్చుకుని ఇళ్లు కట్టుకున్నారు. అప్పుల వాళ్లు వత్తిడి తెస్తున్నారు. కాబట్టి వీరి బిల్సు ఇవ్వడంలో నియమ నిబంధనలని, ఆంక్షలు పెట్టకుండా వర్షాభావాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే బిల్సు ఇవ్వాలని, మంత్రి గారిని కోరుతున్నాను. ఈ ఇష్యూను పత్రికలలో ప్రకటించడం జరిగింది. దాదాపు రూ.50 లక్షలు పేమెంటు ఇవ్వాల్సి ఉంది, దానిని ఆపుతున్నారు. కాబట్టి వెంటనే దానిని ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : నోట్ చేసుకున్నాను. వారికి సమాధానం పంపిస్తాము.

శ్రీ డి. సాంబయ్య (సంతనూతలపాడు): అధ్యక్షా, ఇది మేజర్, మైనర్ ఇరిగేషను శాఖలకు సంబంధించింది. ప్రభుత్వం తలపెట్టిన 26 నీటి పారుదల ప్రాజెక్టులలో ఈ 2 ప్రాజెక్టులు నా నియోజకవర్గంలో ఉన్నాయి. ఒకటి, మల్లాపురం రిజర్వాయరు, రెండవది రామతీర్థాలు. గత ఆదివారం ఆర్థిక శాఖా మంత్రి గారు, భారీ నీటిపారుదల శాఖా మంత్రి గారు ఇద్దరూ వచ్చి, మల్లాపురం ప్రాజెక్టు భూమి పూజ చేసి, పనులు ప్రారంభించారు. ఆక్కడ పనులు చురుకుగా సాగుతున్నాయి. ఈ రెండు ప్రాజెక్టులూ రావడం వల్ల ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారు. అయితే ఒక్క విషయం. మైనరు ఇరిగేషనుకి సంబంధించి నా నియోజకవర్గంలో ఆలకూరపాడు చెక్ డ్యాము ఒకటి ప్రపోజ్ చేయడం జరిగింది. వెలుగొండ కొండలలో మూసీ నది ప్రవహించి, పడమటగా వచ్చి, టంగుటూరు మండలం వద్ద అనంతవరం వద్ద సముద్రంలో కలుస్తోంది. అనంతవరం ఆలకూరపాడుల మధ్య ఒక చెక్ డ్యాముకు సంబంధించి రిపోర్టు తయారు చేసి, ప్రభుత్వానికి పంపించడం జరిగింది. దాని విలువ రూ.7.15 కోట్లు మాత్రమే. అన్ని రకాలైన ఇన్స్పెక్షన్సు అయిపోయి, ప్రభుత్వ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షనుకు నోచుకోకుండా గత 4 నెలల నుంచి పెండింగులో ఉంది. ఈ ఆలకూరపాడు చెక్ డ్యాము విషయంలో ఇరిగేషను మంత్రి గారు స్పందించి, వెంటనే అడ్మినిస్ట్రేటివ్ శాంక్షను ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు : నోట్ చేసుకున్నాను. త్వరలో ఆన్సరు పంపిస్తాను.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. A copy of the Annual Report of the Andhra Pradesh State Minorities Commission for the year 2002-2003, as required under Section 13 of the Andhra Pradesh State Minorities Commission Act, 1998.

2. A Copy of the Notification issued in G.O.Ms.No.93, Youth Advancement, Tourism and Culture (PMU) Department, dated 1.7.2003, as required under Section 29(2) of the Andhra Pradesh Industrial Single Window Act, 2002.

1. Dr.Y.S.Rajasekhara Reddy: Speaker Sir, I beg to move:

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 226 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members among its Members to be Members of the Committee on Public Accounts for the year 2004-2005.

2. Dr.Y.S.Rajasekhara Reddy: Speaker Sir, I beg to move:

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 228 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its Members to be Members of the Committee on Estimates for the year 2004-2005".

3. Dr.Y.S.Rajasekhara Reddy: Speaker Sir, I beg to move:

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 231 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its Members to be Members of the Committee on Public Undertakings for the year 2004-2005".

MR.SPEAKER: Motions moved.

In accordance with the Regulations made by me for the conduct of elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix the following programme of dates for elections to the Committee on Public Accounts, Committee on Estimates and the Committee on Public Undertakings for the year 2004-2005.

| | | |
|---|---|---|
| 1. | Last date for filing of nominations | 3.00 p.m. on 22-7-2004 (Thursday) |
| 2. | Date for scrutiny of nominations | 11.00 a.m. on 23-7-2004 (Friday) |
| 3. | Last date for withdrawal of candidatures | 3.00 p.m. on 26-7-2004 (Monday) |
| 4. | Last date on which a poll shall, if necessary, be held | 9.00 a.m. - 4.00 p.m. on 27-7-2004 (Tuesday) |

Now, tea break for fifteen minutes.

(Then, the House adjourned at 11.17 a.m. for a tea break.)

( టీ విరామానంతరం శాసనసభ ఉ . 11 47 లకు ప్రారంభమయింది )
( గౌరవ శాసనసభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు )

మిస్టర్ స్పీకర్ : మనం ఉదయం అనుకున్నట్లు హోంమంత్రిగారు స్టేట్మెంట్ ఇస్తారు . మినిస్టరుగారూ, స్టేట్మెంట్ ఇవ్వండి .

శ్రీ కె జానా రెడ్డి : అధ్యక్షా, ఉదయం మీరు ఆదేశించినట్లుగా కడపలో జరిగిన నాలుగు హత్యల గురించి, తరువాత పేపర్లో వచ్చిన ఎంఎల్ఏ అనే ఉదంతం గురించి ఈ రెండు కూడా స్టేట్మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము . కానీ అధ్యక్షా, మీద్వారా గౌరవ సభ్యులకు ఇది ఉదయం 9 .00 గంటలకు తెలియజేసింది కాబట్టి .......

శ్రీ ఎన్ జనార్థన రెడ్డి : సిఎం గారు ఉంటే బాగుంటుంది సార్ .

శ్రీ కె జానా రెడ్డి : ఇక్కడ రెస్పాన్సిబుల్ మేము ఉన్నాము . సిఎం గారు వచ్చి చేసేది లేదు . మేము చెప్పిందే వారు కూడా చెపుతారు, తరువాత వస్తారు . స్టేట్మెంట్ కాపీలు ఇంగ్లీషులో తయారై, జెరాక్స్ తీయడానికి లేట్ అయింది . కడప ఇన్సిడెంట్ ఇంగ్లీషులో ఇస్తున్నాము . తెలుగుతో కూడా తయవాత తయారుచేసి ఇస్తాము . ఇక్కడ వెంటనే ఒక స్టేట్మెంట్, పేపర్లో వచ్చిన దాని గురించి తెలుగులో రాసుకుని వచ్చాము . ఇది కూడా కొన్ని గంటలలో సెక్లోస్టైల్ తీసుకుని వచ్చి, తదుపరి సభకు అందించడం జరుగుతుంది . ఇప్పుడు రెండు స్టేట్మెంట్లు చదువుతాను . ముందు కడప ఇస్యూ . '"On 14-07-2004, at about 1215 hours, Pandilapalli Muni Reddy and 8 others of Lingamanenipalli (v) of Kondaput (M) stopped a RTC bus bearing No. AP 04 T 9339, which was proceeding from Proddutur to Kadapa and boarded the bus concealing hunting sickles, attacked 6 persons with hunting sickles and hacked them resulting in the instantaneous death of 4 persons viz., Sana Venkata Sesha Reddy, Sana Veera Narayana Reddy, Putluru Narayana Reddy and Putluru Jaya Ramakrishna Reddy and severe bleeding injuries to Sana Venkata Narayana Reddy and Putluru Siva Narayana Reddy, all r/o. Lingamanenipalli (v). Putluru Nageswara Reddy did not attend the Court. The motive behind the murder is retaliation to the killing of 2 persons viz., Pandillapalli Obul Reddy, 63 years and Pandilapalli Pedda Muni Reddy, 52 years on 17-5-2002 at 11.30 a.m. in the fields between Lavanur and Lingamanenipalli vide Cr.No.26/2002 u/s. 147, 148 302 r/w 149 IPC of Kondapur PS. The case is pending trial in the Court of 2nd ADJ., Proddatur vide SC.No.294/2002. Sana Venkata Reddy and 6 others in this case attended the 2nd ADJ Court at Proddatur in the double murder case and left Proddatur in a RTC bus bound for Kadapa to consult the advocates. The present attack occurred at this juncture. Police immediately rushed to the scene of offence and shifted the injured to Government Hospital, Proddatur and later shifted to Kurnool General Hospital, where they are undergoing treatment. Their condition is said to be stable and out of danger. Police registered a case in Cr.No.88/2004 u/s 147, 148, 324, 307, 302 r/w 149 IPC of Proddatur PS and investigation taken up. SP and Addl.SP Kadapa rushed to the scene of offence immediately and supervising the investigation personally. This murder took place as the deceased and injured are involved in the double murder case of Pandillapalli Obul Reddy and Pandillapalli Pedda Muni Reddy that took place due to a dispute regarding purchase of a house site and also a quarrel during Ugadi festival in 2002. Five teams have been formed to apprehend the absconding accused. The case is under investigation. DIG., K/R., Kurnool rushed to Proddatur and is supervising the Law and Order situation and investigation of the case.

మ.12.00

## హోం శాఖా మంత్రి స్టేట్‌మెంట్
## తెలుగుదేశం పార్టీకి చెందిన ఎం.ఎల్.ఎ. పై జరిగిన హత్యా ప్రయత్నంపై
## ఈనాడు దిన పత్రికలో ప్రచురించిన వార్త గురించి

అధ్యక్షా, ఈ రోజు ఉదయం ఈనాడు పేపర్‌లో వచ్చిన వార్తపై నేను వివరణను ఇస్తున్నాను.

ఉత్తర తెలంగాణా ప్రాంతం నుంచి తెలుగుదేశం తరపున ఎన్నికైన ఎం.ఎల్.ఎ. పై ఆయన రాజకీయ ప్రత్యర్థులు, ఇటీవల హైదరాబాదు టాస్క్‌ఫోర్స్ వారిచే అరెస్ట్ చేయబడిన అజీజ్ రెడ్డి ముఠాను ఉపయోగించి ఆ ఎం.ఎల్.ఎ.ను హత్య చేయడానికి ప్రయత్నించారని ఈనాడు పత్రికలో 15-7-204 న వచ్చిన వార్త పూర్తిగా నిరాధారమైనది. ఈనాడు పత్రికలో పేర్లు పేర్కొనకపోయినప్పటికీ మిగతా వివరాలను బట్టి ఆ ఎం.ఎల్.ఎ. శ్రీ దయాకర రావు గారని తెలుస్తున్నది. అజీజ్ రెడ్డి ముఠాలో 3 మంది వ్యక్తులను 18-6-2004 న హైదరాబాదులోని బంజారా హిల్స్ ప్రాంతంలోను, నలుగుర్ని బోయిన పల్లి ప్రాంతంలోని మచ్చ బొల్లారం వద్ద అరెస్ట్ చేయడం జరిగింది. మరో వ్యక్తిని గుడివాడలో 29-6-204 నాడు అరెస్ట్ చేసారు.

అరెస్ట్ చేసిన వ్యక్తులపై సి.ఆర్.నెం.412/204,యు/యస్ 384, 307 ఆర్/డబ్ల్యు. 120 (బి) ఐ.పి.సి. సెక్షన్ 25 మరియు 27 ఆఫ్ ఆర్మ్స్ యాక్ట్ మరియు సెక్షన్ 7 ఆఫ్ క్రిమినల్ లా అమెండ్‌మెంట్ యాక్ట్ ఆఫ్ పి.ఎస్. బంజారా హిల్స్ క్రింద బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. టాస్క్ ఫోర్స్ ఎదుట చేసిన వాంగ్మూలంలో ఈ ముఠా నేరస్థులు ఇదివరలో ముంబై, వారణాసి ప్రాంతాలలో కాంట్రాక్ట్ నేరాలు చేసేవారని (చోటా రాజన్ అనుచరులుగా వుండి) వారి ముఠాలోని అంతర్గత విభేదాలవల్ల హైదరాబాదుకు మకాం తరలించారనీ బోయినపల్లి ఏరియాలో భూ తగాదాల పరిష్కారినికై వచ్చారని వివరించారు. భూ తగాదాల విషయమై ఒక వ్యక్తిని కలవడానికి ఫిల్మ్‌నగర్ ప్రాంతానికి వెళ్ళిగా అక్కడ పోలీసులు ముందుగానే లభించిన సమాచారం మేరకు వారిని అరెస్ట్ చేయడానికి ప్రయత్నించారు. కాని నేరస్థులు పోలీసులపై తుపాకి కాల్పులు జరిపి తప్పించుకున్నారు. తరువాత 18 వ తేదీన వారిని అరెస్ట్ చేసి కోర్ట్‌కు రిమాండ్ పంపడం జరిగింది. రాజకీయ నాయకుల హత్యకు కాంట్రాక్ట్ కుదుర్చుకున్నట్లు నేరస్థులు పేర్కొన లేదు. అందువల్ల పై వార్త పూర్తిగా నిరాధారమైనది.

అయినప్పటికీ విచారణ కొనసాగుతూ వున్నది. మళ్ళీ పోలీసు కస్టడీలోకి తీసుకుని, మళ్ళీ విచారణలో ఏదైనా కన్‌ఫెషన్ వచ్చినా, లేక అటువంటి పరిస్థితులు వున్నట్లుగా కనుగొన్నా, ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవడానికి, దాని వెనుక ఎవరైనా ఇంకా వ్యక్తులు వున్నట్లయితే, ఆ సమాచారాన్ని కూడా ఇన్‌వెస్టిగేషన్ ద్వారా సేకరించి తగిన విధంగా వ్యవహరించడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : అధక్షా, జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమైన సంఘటన. ఈ లా అండ్ ఆర్డర్ సిట్యువేషన్ మీద, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో జరుగుతున్న పొలిటికల్ మర్డర్స్ మీద మరొకసారి సభ దృష్టికి తీసుకురావలసిన పరిస్థితి రావడం చాలా బాధాకరంగా వుంది. మొన్ననే, 3 రోజులు దీనిపైన చాలా చర్చ జరిగింది. ప్రజాస్వామ్యంలో, హౌజ్‌లో ఒక అపోజిషన్ పార్టీగా వున్న మా పార్టీ వర్కర్స్ మీద జరుగుతున్న దాడులలో మా గొంతు ఎంతవరకూ విప్పి చెప్పగలుగుతామో, మా లిమిటేషన్స్‌లో మేము చెప్పే ప్రయత్నం చేసాము.

అదే విధంగా మా పార్టీ లీడర్స్‌ను, ఎం.పి.లను అందరినీ అక్కడకు పంపించాము. ఒక వైపున మేము ఆ ప్రాంతంలో తిరుగుతూ వుంటే, ఒక సంఘటన చూడడానికి వెళ్లేసరికి, అక్కడ ఇంకొక సంఘటన జరిగింది. ఆ విధంగా 1, 2 కాదు, 3 టీమ్‌లు ఆ జిల్లాకు వెళ్లి, మా వర్కర్స్‌లో కాన్ఫిడెన్స్ ఇవ్వడానికి మేము ప్రయత్నం చేస్తున్న సందర్భంలో కూడా ఆ మర్డర్స్

ఆగలేదు. అప్పుడు ఇదే శాసన సభలో మేము ప్రస్తావనకు తీసుకొచ్చాము. మీరు సమయం ఇచ్చారు, కొంతవరకూ గ్రావిటీ ఆఫ్ ది ప్రాబ్లమ్ ఎంత వున్నదో చెప్పడానికి ప్రయత్నం చేసాము, ప్రొటెస్ట్ చేసాము.

సభలో వున్న గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ప్రామిస్ చేసారు, అటువంటి సంఘటనలు జరగకుండా తప్పకుండా యాక్షన్ తీసుకుంటామని చెప్పారు. ఆ తరువాత మళ్లీ సంఘటనలు జరుగుతూ వుంటే, ప్రజాస్వామ్యంలో మాకున్న పరిధిలో మేము ఫంక్షన్ చేస్తున్నాము కనుక మేము రాష్ట్రానికి వచ్చిన పెద్దలకు చెప్పాము. గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చిన తరువాత గవర్నర్ గారి దృష్టికి, ప్రెసిడెంట్ గారు వచ్చినపుడు వారి దృష్టికి, ప్రైమ్ మినిస్టర్ గారు వచ్చినపుడు వారి దృష్టికీ తీసుకువచ్చాము. మీరు ఖచ్చితంగా చెప్పండి, ప్రజాస్వామ్యంలోవున్నాము, ఎన్నికలు ఒక డెమాక్రటిక్ ప్రాసెస్‌లో జరుగుతున్న సందర్భంలో రాజకీయ కక్షలకు పాల్పడి, దారుణంగా హత్యలు జరుగుతూ వుంటే అది మంచి పద్ధతి కాదని ఇక్కడకు వచ్చిన పెద్దల దృష్టికి తీసుకు వెళ్లాలని గవర్నర్ గారికి, ప్రెసిడెంట్ గారికీ చెప్పడం జరిగింది.

ఇక్కడకు సాక్షాత్తు భారత ప్రథమ పౌరుడైన భారత రాష్ట్రపతి గారు వచ్చినపుడు వారు మన అందరినీ ఉద్దేశించి ప్రసంగించారు. అదే సమయంలో కడప జిల్లాలో కిరాతకంగా, మనం టి.వి.లలో చూసాము ఏ విధంగా కనపడిందో, భయంకరంగా నలుగురు వ్యక్తులు చంపబడ్డారు, ఇద్దరు సీరియస్‌గా ఇన్‌జూర్ అయి హాస్పిటలైజ్ అయ్యారు. చాలా అటవికంగా జరిగిన సంఘటనను చూసాము. మనందరమూ ఆలోచించవలసిన అవసరం వుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇది నిజంగా భయాందోళనలను కలిగించే అంశం. పట్టపగలు 12.15 గంటలకు బస్సులో ప్రయాణం చేస్తున్న వ్యక్తులను అత్యంత కిరాతకంగా ఏ విధంగా చంపారో మనం చూసాము.

ఈ రోజు ఇక్కడ ఏదో రాజకీయం చేయాలనో, రాజకీయంగా మేము లబ్ది పొందాలనో ఉద్దేశ్యం లేదు. ఆ అవసరమూ లేదు, మేము ఆ ప్రయత్నం కూడా చేయడం లేదు. దయచేసి నేను ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ జరుగుతున్న కిరాతకాన్ని మీరు ఖచ్చితంగా ఆపవలసిన అవసరం వుంది. ఏ విధంగా చర్యలు తీసుకుంటారు అనే దాని మీద కూడా కొంత ' వే ' వుంది. మన ఇంటెన్షన్స్‌నూ, మన డెటర్మినేషన్‌నూ క్రింది వారికి చెప్పవలసిన అవసరం వుందని నేను తెలియజేస్తున్నాను.

మ.12.10

కాబట్టి ఎప్పుడయితే ప్రభుత్వంలో ఎన్నికలు జరిగాయో, ఏదయితే 1,2 సంఘటనలు జరుగుతాయో, అవి అర్థం చేసుకోవచ్చు కానీ ఆ విధంగా కాకుండా కంటిన్యుయస్‌గా మనుషులను ఈ విధంగా చంపుకుంటుపోతే ఇది ఎక్కడికి దారి తీస్తుందో మనం ఆలోచించాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇక్కడే ఉన్నారు. హోమ్ మినిస్టర్ ఉన్నారు. వీరందరూ దీని మీద ఒక మంచి మెసేజ్ క్లియర్‌కట్‌గా ఇవ్వాలని తమ ద్వారా కోరుతున్నాను. ఖచ్చితంగా మేము కంట్రోల్ చేస్తామని అంటున్నారు. But you have to send a message to the administration. ఒకవేళ ఇటువంటిది జరిగితే వారు మొన్ననే చెప్పారు. ఖచ్చితంగా ఎవరయినా స్టేషన్ హెడ్ ఆఫీసర్ కానివ్వండి, ఇంకెవరయినా కానివ్వండి మేము ఖచ్చితంగా యాక్షన్ తీసుకుంటామని చెప్పారు. కాబట్టి మాకు ఇప్పుడు కావలసింది ఇది ఆగడం, ఏ విధంగా ఆగాలి అన్న దాని మీద కావాలి. మేము కూడా గతంలో ఫేస్ చేశాము. అలా వచ్చినప్పుడు సాధ్యమైనంతవరకూ అక్కడున్న వారు ఇంపార్షియల్‌గా, టఫ్‌గా చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఫ్యాక్షన్ వారు చేయడం అనే విషయం కాదు. మనం చాలా చిత్తశుద్ధితో పని చేయాలి. ప్రభుత్వం వైపు నుండి మెసేజ్ వస్తే తప్ప ఇది ఆగదు. ఇలాగే కొనసాగితే అపోజిషన్‌లో ఉన్న మెంబర్స్‌పైన ఈ విధంగా హత్యలు జరిపుతూ ఉంటే మనం ఎక్కడికి పోతున్నామో ఒక్కసారి ఆలోచించాలి. రెండవ విషయం చూస్తే, నిన్న, ఈరోజు ఈనాడు పత్రికలలో వచ్చింది.

గౌరవసభ్యులు మూడుసార్లు శాసనసభ్యులుగా ఎన్నిక అయిన వ్యక్తి. మా జిల్లా పార్టీ అధ్యక్షులుగా వరంగల్‌వారున్నారు. మా పార్టీలో కీలకమయిన వ్యక్తి, ప్రభుత్వ విప్‌గా చేసిన వ్యక్తి , వారిని చంపడానికి కిరాయి రౌడీలతో ఏ విధంగా ఒప్పందం కుదుర్చుకుంటున్నారో, ఆ విషయం బహిరంగంగా ఏ విధంగా బయటకు వచ్చిందో తమకు మనవిచేస్తున్నాను. ఈ నాడు మంత్రిగారు చెబుతున్నారు, అలాంటిది మా దృష్టికి రాలేదన్నారు. ఇంటరాగేషన్‌లో ఇంకేమయినా వాస్తవాలు ఉంటే ఖచ్చితంగా చెబుతాము. యాక్షన్ తీసుకుంటామని చెబుతూ ఉన్నారు. టోటల్‌గా పోలీస్ ఇంటరాగేషన్‌లో ప్రతీ అంశం బయటకు తొందరగా రాదు. కాబట్టి నేను రిక్వెస్ట్ చేసేదేమంటే, ఈనాడు మొదట ముఖ్యంగా సభ్యుడిగా అక్కఖున్న పరిస్థితిలో అవతల వ్యక్తులు ఎట్టి పరిస్థితిలో, ఏదయినా ఎలిమినేట్ చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు. అవతల వ్యక్తి ఇదే శాసనసభలో చాలా చర్చ జరిపారు. ఇదే కొండా మురళి గురించి ఎన్నో సంధర్భాల్లో చర్చ జరిగింది. ఆ సంధర్భాల్లో మేమూ ప్రభుత్వంలో ఉన్నప్పుడు చెప్పాము. అతని మీద ఉన్న కేసులు, డాక్యుమెంట్లు, అతను ఏ విధమైన కార్యక్రమాలు చేస్తున్నారు, అలాంటి వ్యక్తిని మీరు వెనక్కి తీసుకువస్తున్నారు, ఇది మంచి పద్ధతి కాదు, ఇటువంటి వ్యక్తితో ప్రమాదం ఉంది అక్కడ లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ రోజురోజుకూ దెబ్బతింటోందని ఆ రోజు చెప్పాము. గన్‌మెన్స్ కావాలని ఇదే శాసనసభలో రాజశేఖరరెడ్డిగారు ప్రతిపక్షనాయకులుగా ఉన్నప్పుడు అన్నారు. వారికి ఖచ్చితంగా గన్‌మెన్‌లు కావాలని చాలా పట్టుపట్టి గన్‌మెన్‌లను ఇప్పించారు. మేము అప్పుడు స్పీకర్‌గారి ఛాంబర్‌లో డిస్కస్ చేశాము. నేను వారిని రిక్వెస్ట్ కూడా చేశాను. ఇది రాజకీయం కాదు. మీరు అతని విషయం, ప్రవర్తన అన్నీ తెలుసుకోండి, అతను చేస్తున్న పద్ధతులవల్ల ఆ జిల్లాలో ఎటువంటి కార్యక్రమాలు చేపడుతున్నారో తెలుసుకొని అప్పుడు మాట్లాడమంటున్నాను. అప్పుడు హోమ్ మినిస్టర్‌గా రిక్వెస్ట్ చేశాను. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు అప్పుడు ఏమన్నారంటే, లేదు, ఈసారి కంట్రోల్‌లో ఉండమని చెబుతాను, నేను వారితో మాట్లాడతానని చెప్పారు. వారం రోజుల తరువాత అతను ఏ విధంగా హత్యలు చేశారో చూసాము. అటువంటి వ్యక్తితో ఈనాడు మా దయాకర్‌రావుగారికి ప్రమాదం ఉందన్న విషయం వాస్తవం. ఆ విధంగా వారు చేస్తున్న కార్యక్రమాలు , నిన్న జరిగిన ఇంటరాగేషన్‌లో ఏమి వచ్చింది. హోమ్ మినిస్టర్‌గారికి పోలీసులు చెప్పారో లేదో తెలియదుకానీ ఖచ్చితంగా వాకల మాత్రం ఈయనను ఎంగేజ్ చేసుకొని కోట్లాది రూపాయలు ఇచ్చారు. ఎట్టి పరిస్థితిలో ఫిజికల్‌గా ఎలిమినేట్ చేయాలనే కార్యక్రమంలో వారు ఉన్నారు, ఆ విధంగా సమాచారం కూడా పత్రికలలో వచ్చింది. ఆ విషయాన్ని తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.మా నాయకులను మొత్తం ఎట్టి పరిస్థితుల్లోను ఎలిమినేట్ చేయాలనే దాని మీద ప్రయత్నం జరుగుతోంది. మంత్రిగారిని తమ ద్వారా రిక్వెస్ట్ చేసేదేమంటే, సరయిన సెక్యూరిటి ఇవ్వమనండి, తరువాత వీటిని కంట్రోల్ చేయమనండి. వారు ఒక క్లియర్‌కట్ మెసేజ్ రాష్ట్రానికి ఇవ్వవలసిన అవసరం ఎంతయినా ఉంది. మేము ఎట్టి పరిస్థితుల్లోనూ దీనిని టాలరేట్ చేయములనే పరిస్థితిలో మెసేజ్ ఇవ్వాలని కోరుతున్నాము. గౌరవ ఇప్పటి ముఖ్యమంత్రిగారి మీద కూడా మేము అప్పుడు చాలా విమర్శలు చేసాము. మాకూ ఒకోసారి బాధ కలిగేది. వ్యక్తిగతంగా వారి మీద విమర్శలు చేసాము. కొన్ని పాత కథలు చెప్పాము. ఈనాడు వారికి ప్రజలు ఒక అవకాశాన్ని ఇచ్చారు. 25 సంవత్సరాలుగా అనేక విధాలయిన కార్యక్రమాలతో తపనపడ్డ, కష్టపడినా, ఈనాడు వారికి ఒక అవకాశం వచ్చింది. అలా ముఖ్యమంత్రిగా అవకాశం రావడం చాలా అరుదు. అంత పెద్ద అవకాశం ప్రజలు వారికి ఇచ్చారు. కాబట్టి వారు క్లియర్‌కట్ మెసేజ్‌ని అందించవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ ముఠా నాయకత్వాలను, ఈ ఫ్యాక్షన్ రాజకీయాలను నేను నడవనివ్వను, మాకు ఉన్న చెడ్డ పేరును తీసివేస్తాను, తొలగించుకుంటానుఅనేదానికి ఇదొక అవకాశంగా వినియోగించుకోవాలని కోరుతున్నాను.

( అంతరాయం )

నేను ఎమంటున్నాను. మేము అంటున్నాము, ఆ రోజు చెప్పాను. నేను విమర్శించను. ఇది తప్పుఅని ప్రూవ్ చేసుకోమని , ఆ అవకాశం వచ్చిందనీ, ప్రూవ్ చేసుకోండని అంటున్నాను. ఇది ఒక అడ్వైజ్. ఒక రెస్పాన్సిబుల్ పర్సన్‌గా రెస్పాన్సిబిలిటి పొంది ఉన్న వ్యక్తికి నేను అడ్వైజ్ ఇస్తున్నాను. మేము కోరేదేమంటే, వారి నాయకత్వంలో ఇటువంటి తగాదాలు జరగకపోతే మంచి పేరు వస్తుంది. ఆ విధంగా వారు ప్రయత్నం చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

( అంతరాయం )

గతంలో మాట్లాడింది తప్పుఅని ప్రూవ్ చేసుకోవడానికి అవకాశం వచ్చింది. దానిని వినియోగించుకోవాలి. నేను విమర్శించడం లేదు.

( అంతరాయం )

శ్రీ ఎన్. దివాకర్‌రావుః ' చెడ్డ పేరు ' అనే మాటను విత్‌డ్రా చేసుకోమనండి.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ చేశారు. దాని మీదనే మాట్లాడండి...

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ః నేను వారిని వ్యక్తిగతంగా విమర్శించడం లేదు..

శ్రీ కె. రోశయ్యః మామూలుగా ఒక స్టేట్‌మెంట్ అయిన తరువాత క్లారిఫికేషన్ అడగడం, తమరు అనుమతి ఇచ్చిన తరువాత అడుగుతారు. క్లారిఫికేషన్ కాకుండా మళ్లీ ఫ్రెష్‌గా ప్రశ్నలాగా మొదలుపెట్టడం ఏమిటి?

( అంతరాయం )

నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటంటే, స్టేట్‌మెంట్‌పైన క్లారిఫికేషన్ అడగవచ్చుతప్ప ఫ్రెష్‌గా వేరే విషయాలు కలిపి ప్రశ్న అడగడానికి అనుమతి ఇస్తున్నారా, నేను తమ రూలింగ్ అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః స్టేట్‌మెంట్ తరువాత ఏమీ ఉండదు,but going a little bit by all the conventions and practices, small clarifications can be allowed. I have allowed. They have to seek clarifications. I suggest that you stick to clarifications only.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ః రోశయ్యగారూ, ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉన్నారు. నేను తమ ద్వారా తెలియచేసేదేమంటే మేము ఎట్టి పరిస్థితిలోనూ రాజకీయం చేయదలచుకోలేదు. ప్రజలు ఉన్నారు. బయట ఇంకా వేదికలు ఉన్నాయి. ఖచ్చితంగా ఇది ఒకటే వేదిక కాదు. మీరు ఇదే విధంగా చేస్తే, తప్పకుండా ప్రజల వద్దకు వెళ్లడం అవుతుంది. నేను ఒక్క అంశం కూడా రాజకీయం చేయదలచుకోలేదు.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః దివాకర్‌రావుగారూ కూర్చోండి. Only clarifications. Nothing more than that. Please take your seat.

శ్రీ ఎన్. దివాకర్‌రావుః ' చెడ్డ పేరు ' అనే మాటను విత్‌డ్రా చేసుకోమనండి.

మిస్టర్ స్పీకర్ః మేము ఫ్లోర్ లీడర్స్‌మీటింగ్ పెట్టాము.

మ. 12.20

(అంతరాయం )

శ్రీ ఎన్.దివాకరరావు:- అధ్యక్షా, దేవేందర్‌గౌడ్ గారు మాట్లాడుతూ, ఎమ్.ఎల్.ఏ.లపై ఈ విధంగా ఔతోందని అన్నారు. ఇటువంటి వాటిని ఎవరూ ఉపేక్షించరు. ఏ పార్టీకి సంబంధించిన శాసనసభ్యులపైనైనా ఈ విధంగా జరగడానికి వీల్లేదు. దేవేందర్‌గౌడ్ గారు మాట్లాడుతూ, మీకు (ముఖ్యమంత్రి గార్కి) 'ఒక చెడ్డ పేరు' ఉంది అని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గార్ని పట్టుకొని అలా అనడం ఏమిటి? ముఖ్యమంత్రి గారి తండ్రిని చంపిన సందర్భంలో యావత్ రాష్ట్రానికి ఎటువంటి సంఘటనలు చేయడానికి వీలు లేదని పిలుపు ఇచ్చారు. అటువంటి వారిని పట్టుకొని ఈ విధంగా ఆయన మాట్లాడడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నిస్తున్నాను. ఈ విధంగా వారు మాట్లాడడం వల్ల, యావత్ రాష్ట్రానికి ఒక తప్పుడు మెసేజీ వెళుతోంది. గౌరవ ముఖ్యమంత్రి గార్ని పట్టుకొని, ఆ విధంగా ఆలోచించని వ్యక్తిని, వేరే తప్పు పట్టే విధంగా మాట్లాడుతున్నారు. ఆ విధంగా మాట్లాడ వద్దని తెలియజేస్తున్నాను. ఈ సభలో ఉన్న సభ్యులెవరిపైనా అన్యాయం జరగడానికి వీలు లేదు. ఎవరూ హత్యలు చయడానికి ప్రోత్సహించడానికి వీలు లేదు. దేవేందర్ గౌడ్ గారు ఆయన వాడిన మాటను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- మొదట చెప్పాను,ఇప్పుడూ చెపుతున్నాను. ఈ అంశమై ఏమాత్రం రాజకీయం చేయదలచుకో లేదు. మీరు అర్థం చేసుకోండి. నేను ఏదైనా రాంగ్‌గా మాట్లాడితే నేను కరెక్ట్ చేసుకొంటాను. నేను ఒకటే మెన్షన్ చేశాను. గత శాసనసభలో మేము వారిపై విమర్శలు చేశాము. మా విమర్శలు తప్పనవి ప్రూవ్ చేసుకోడానికి ప్రజలు వారికి అవకాశం ఇచ్చారు. వారు ముఖ్యమంత్రి అయ్యారు, కాబట్టి ప్రూవ్ చేసుకోండని చెప్పాను. ముఠా కక్షలు ఉన్నాయి. మర్డర్స్ జరుగుతున్నాయి. వాటిని ఖచ్చితంగా ఆపాలి. ప్రభుత్వం ఈ విషయంలో క్లియర్ కట్ సందేశం ఇవ్వాలి.

( అంతరాయం )

మాకు అవకాశం ఇవ్వకుండా చేయాలని అనుకొంటే, మీకు ఒక నమస్కారం పెడుతాన్నాను. ఎంత మందిని చంపుతారో చంపండి.

( అంతరాయం )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు చాలా కాలం హోం మంత్రిగా చేశారు. వారి సమయంలో జరిగిన హత్యలకు, దేవేందర్ గౌడ్ గారు, తెలుగుదేశం పార్టీ బాధ్యత వహిస్తుందా? పది సంవత్సరాలు బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా మేము వ్యవహరించాము. 1989-94లో వారు ప్రతి పక్షంలో ఉండగా ఏ విధంగా చేశారో అందరికి తెలుసు. అప్పుడు సభా కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారం లేదు. ప్రతిపక్షంలో ఎంతో గాలి పోగుచేసి గోల చేశారు. సభా కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారం జరుగుతున్నప్పుడు, మేము ప్రతిపక్షంలో ఉండగా ఎన్నో నీతులు చెప్పారు. నేడు ఇక్కడ కూర్చున్నాము. 1994 నుండి 2004 దాకా జరిగిన హత్యలు మొత్తం ప్రోత్సహించి వుంటే....

( అంతరాయం )

ఈ రోజు శాసనసభ ప్రత్యక్ష ప్రసారాలు జరుగుతున్నాయి. ప్రతిపక్షంలో చంద్రబాబునాయుడు గారి పాత్ర ఏమిటని ప్రజలు చూస్తున్నారు. రెండు మాసాల్లోనే, 'ఛీ' కొడుతున్నారు. నిన్నటి వరకు ఎన్నో నీతులు చెప్పారు. ప్రతిపక్షంలో కూర్చొన్నాక, ఏమిటి వీరి ప్రవర్తన ఇంత ఛండాలంగా ఉందని అంటున్నారు. ఒకటి, రెండు నెలలకే ఛీ కొడుతున్నారు. ప్రజలు మాకు అవకాశం ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఈ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దిగజార్చింది. దానిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారి నాయకత్వానికి ఉంది. ఖచ్చితంగా అభివృద్ధి చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- ఎన్నికల్లో మీరు గెలిచారు. వాస్తవం. ప్రభుత్వాన్ని, మంత్రి వర్గాన్ని ఏర్పాటుచేసుకొన్నారు. వాస్తవం. దానిని నడిపించండి. మీరిచ్చిన వాగ్దానాలను నెరవేర్చండి. మీ ప్రయత్నం మీరు చేయండి. మంచి పేరు తెచ్చుకొండనే అంటున్నాము. ఈ రోజు జరుగుతున్న సంఘటన.. There must be some end కదండి. మీరు ఏ మెసేజ్ ఇవ్వదలచుకొన్నారు.

(అంతరాయం )

ఈ శాసనసభలో మేము లేవనెత్తే అంశాలను లేవనెత్తుతాం. మీరు చెప్పనీయకపోతే, వేరే ఫోరంలో ప్రజలకు చెపుతాము. కనీసం ఏమి జరుగుతోందో, చెప్పనీయకపోతే ఎట్లా. మా పరిస్థితి హౌజ్‌లో ఇలా ఉంటే, నిండు సభలో అన్యాయం జరుగుతున్నదని చెప్పనీయకపోతే ఈ శాసనసభ ఎందుకు ? ఈ సభ్యులు ఎందుకు. ఈ ప్రభుత్వం ఎందుకు. ఎవర్ని రక్షిస్తారు. బయట ప్రజలను చంపుతున్నారు. మేము ఒక్క విమర్శ చేయలేదు. కావాలంటే రికార్డులు చూడండి. ఉన్న బాధను చెపుతున్నాము. మీకు (కాంగ్రెస్) అవకాశం వచ్చింది కాబట్టి మీరు రాష్ట్రాన్ని బాగు చేయండని, ప్రజలు మీకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేయండని చెపుతున్నాను. అధికారాన్ని అడ్డు పెట్టుకొని, ఈ విధంగా ప్రజలను చంపవద్దని చెపుతున్నాను. మాకు అందోళన ఉంది. శాసనసభలో ఎవరు ఎక్కువ గొంతెత్తితే వారిపై యింక్వైరీ అంటున్నారు. నేను బాధతో చెపుతున్నాను. ఆనాడు మీరు నాకు అవకాశం ఇవ్వడం లేదని నేను కూర్చొన్నాను. ఎన్. జనార్ధనరెడ్డి గారు సమయం వచ్చినప్పుడు,అవకాశం తీసుకొని మాట్లాడుతున్నారు. ఒక విషయానికి వస్తూ, టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో ప్రత్యేకంగా 'నీ కాన్‌స్టిట్యుయెన్సీలో' అని ఒక ముఖ్యమంత్రి గారు ఆ విధంగా మాట్లాడవచ్చా. Is it correct way of doing things? Terms of reference లో జనార్ధనరెడ్డి గారు మీ పైన విచారణ వేయిస్తాను. ఇదా అపోజిషన్ లీడర్‌కి చెప్పేది. Is it a way to deal with the situation? Is it a way of doing things? ఇది పద్ధతా? It is only a beginning.

శ్రీ కె. రోశయ్య :-అధ్యక్షా, గౌరవ నీయులైన దేవేందర్ గౌడ్ గారు చాలా సాఫీగా ప్రసంగాన్ని మొదలుపెట్టి, సాఫీగా ముగించే ప్రయత్నం చేశారు. మధ్యలో ఒక మాట అన్నారు. ' మీకు (ముఖ్యమంత్రి) ఎదో చెడ్డ పేరు ఉంది' అని అన్నారు. ఆ జోలికి వెళ్లకుండా ఉంటే, వారిచ్చిన సలహాలు తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఒక్కొక్కరికి ఒక్కో ముద్రలు ఉంటాయి. మీరు ఆ మాట అనగానే తిరిగి ఇక్కడ (పాలకపక్షం ) నుండి రియాక్షన్ వస్తుంది. ఈ విషయాలు గమనించుకొంటే బాగుంటుంది.

రెండవది, జనార్ధనరెడ్డి గారి పైన ప్రత్యేకంగా terms of reference లో పెట్టామని ముఖ్యమంత్రి గారు అన్నారని అది న్యాయమా? ఆలోచించండి అని చెప్పారు. పదే పదే బయట, లోపల కూడా నా నియోజకవర్గంలో ఏమైనా జరిగితే, దేనికైనా బాధ్యుణ్ణి, విచారణ జరిపించండి అంటుంటే, ఆయన నిజాయితి రుజువు చేయడానికి అవకశాం ఇవ్వాలా? వద్దా ? చెప్పండి. ఆయనపై ఆరోపణలు చేయలేదు. వారు తన నిజాయితీ నిరూపించుకోడానికి పదే పదే పట్టు పడితే, నా పాతివ్రత్యాన్ని నిరూపించుకోడానికి అవకాశం ఇవ్వమంటే, ప్రభుత్వం దుర్మార్గం చేసిందనే నింద పడలేక, 'అయ్యా, మీ గురించి ప్రత్యేకంగా రెఫరెన్స్‌లో ఒక మాట చెప్పి' విచారణచేయిస్తామన్నారు. లేకపోతే ఒక వ్యక్తిపై విచారణ చేయించాల్సిన అవసరం ఏమి ఉంది. జనార్ధనరెడ్డి గారంటే, నాకుగానీ, రాజశేఖరరెడ్డి గార్కి గాని పగేమి ఉంటుంది. పగ లేదు. శత్రుత్వం లేదు. ఆ రోజు 'వార్త' పత్రికలో ఒక వార్త వచ్చింది. దానితో వారు ఇరిటేటై ముందు నా సంగతి తేల్చండి. నాపై విచారణ జరపాలంటే, నా నియోజకవర్గంలో విచారణ జరపాలంటే deny చేయలేక వారిపై విచారణకు ఆదేశించామే తప్ప మరొకటి కాదు. ఆయనపై ఎటువంటి కక్ష లేదు.

శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి :– అధ్యక్షా, ఇక్కడ జరిగిన చర్చ సందర్భంగా......

మిస్టర్ స్పీకర్ :– సబ్జక్ట్ డీవియేట్ చేయకండి. సభ్యులు దయచేసి కూర్చోండి.
మ. 12.30

డా. ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, నేను అక్కడ మా చర్చల సందర్భంలో .... మేము లేచేసరికి మీరు కల్పించుకుంటున్నారు, అక్కడ వారందరూ నన్ను భయపెట్టడానికి చూస్తున్నారు. ఇప్పుడు పంచాయత్ రాజ్ శాఖా మంత్రి గారు ఏమన్నారరట, నేను ఏదో అడిగినప్పుడు వారున్నారు. ప్రత్యేకంగా రిఫార్మ్స్ పెడతామని అన్నారు. పెట్టుకోమని చెప్పారు. నేను వెనుకకు పోవడం లేదు. దాని తర్వాత ఈ రోజు రోశయ్య గారు చెప్పారు. దానికి నేను వెనకకు పోలేదు. పెట్టుకోమని చెప్పాను. ముఖ్యమంత్రి గారిని మేము అడగలేదు. వారు కూడా పఅంటే ఉండి ప్రత్యేకంగా ఉంచమని అంటే ఉంచమని చెప్పాను. పులివెందుల కూడా పెడతామని చెప్పాను. అంతేగానీ నేను వెనుకకు పోలేదు. ఈ రోజు కూడా నేను వెనుకకు పోవడం లేదు.

MR.SPEAKER: Please take your seat. I have called Devender Goud. I am sorry. I cannot allow. No more on this. Devender Goud garu, you have made your point clear. Janardhana Reddy garu, it is getting out of time. We are going to the Statement. I am sorry. I cannot allow. I called Devender Goud and nobody else. This is not the issue. This is not the subject here. It is a bad practice. I am sorry. I cannot allow. I have called Devender Goud. I am sorry Janardhana Reddy garu. I cannot deviate from the Statement.

(INTERRUPTIONS)

MR.SPEAKER: Devender Goud garu, I have called you. Please complete. We are on the Statement. Please confine on that and conclude. Let us get on to the Statement.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, ఎందుకంటే హరు మధ్యలో లేచి అడిగినందుకు నేను ఆ విషయాన్ని తెచ్చాను. అప్రోచ్ ఏమిటంటే మనం చేసే ప్రతి కార్యక్రమాలలో కొన్ని అర్థం కావు. కాబట్టి ఔట్‌సైడ్ అవి ఏ విధంగా ఉన్నాయో , ఏ విధంగా దానిని ఫర్నిష్ చేస్తున్నామో గమనించాలి. ఒక విషయం వచ్చినపుడు బయట వారికి బాగా తెలుస్తాయి. గత శాసన సభలో రోశయ్య గారు సభలో లేరు. కానీ హరికి ప్రతి విషయమూ తెలుసు. రాజశేఖర్ రెడ్డిగారు మమ్మల్ని ఎంక్వయిరీ వేసుకుంటే వేసుకోండని ఎన్నిసార్లు ఇక్కడ అడగలేదు. అది వాస్తవం . ఇన్క్వైరీ అడిగినప్పుడల్లా , అడిగిన దానికల్లా వేయడం సాధ్యమా? ఎవరు ఎక్కువ మాట్లాడితే వారికి వాళ్ల పేరు పెట్టి వారి మీద ఎంక్వైరీ వేస్తాం, మీ సంగతి తేలుస్తాం అనడం .... ఏమిటిది? ప్రతిపక్ష పార్టీకి కనీసం మాట్లాడేందుకు అవకాశం ఇవ్వరా? అవును ప్రతిసారీ బురదజల్లుతూ ఉంటే ఇన్క్వైరీ వేసుకోండని అంటాము. నీవు అడిగావు కాబట్టి నీ పైన ఇన్క్వైరీ వేస్తాం అనడం ఏమిటి? వేసుకోండి. మాకు అభ్యంతరం లేదు. నేను మీ అప్రోచ్‌ని, మీ ఆలోచనా విధానాన్ని తెలియజేస్తున్నాను. అంతకంటే ఇంకేమీ లేదు.

ఈ విషయంలో మాత్రం జరుగుతున్నటువంటి హత్యాకాండను మీరు ఆపవలసిన అవసరం ఉంది. దాని కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలేమిటి? అదే విధంగా ఇప్పటికి మాకు అనుమానం ఉంది. మా కార్యకర్తలనే కాకుండా ముఖ్య నాయకులను కూడా ఏదో విధంగా ఎటాక్ చేసి హాళ్లను ఫిజికల్‌గా తొలగించాలనే కార్యక్రమం జరుగుతున్నది. అందులో అనుమానం లేదు. దానికి సరైన ఆధారాలు మాకు దొరుకుతున్నాయి. దానిపై ఏ విధమైన ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటారని మను మిమ్మల్ని అడగదలచుకున్నాము. అదేవిధంగా మా లీడర్సుకు తగిన విధంగా ప్రొటెక్షన్ ఇవ్వవలసిన

అవసరం ఉంది అని ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాము. We will send the list. మీరు దానిని తెలుసుకొని, వెరిఫై చేసుకొని వారికి ఖచ్చితంగా ప్రొటెక్షన్ ఇవ్వాల్సిందిగా తెలియజేస్తున్నాను. అదే విధంగా మురళి పైన ఉన్నటువంటి కేసులపై ఇన్వెస్టిగేషన్స్ ఎక్కడ ఉన్నాయి? దానిని ఏమి చేస్తున్నారు? ముఖ్యమంత్రిగారు గానీ, హోం మంత్రి గారు గానీ అందరికీ యాక్సెసబిలిటీ ఉన్నటువంటి విధంగా అతను ప్రవర్తిస్తూ ఉంటే ఆ వ్యక్తిని మీరు ఏ విధంగా కంట్రోలు చేస్తారు? శాసన సభలో ఈ విధంగా పూర్తిగా ఎలిమినేట్ చేసే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసం . ఆ వ్యక్తిపై ఉన్న కేసులు ఏమయ్యాయి? వాటిని మీరు ఎక్కడికి తీసుకు వెడుతున్నారు? ఏ స్టేట్‌లో ఉన్నాయి? గౌరవ మంత్రిగారిని తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, హత్యల స్టేట్‌మెంట్‌కు సంబంధించి పూర్తి ఫాక్టర్స్ వచ్చాయి. నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, వారు డబుల్ మర్డర్ కేసు ఉన్న నిందితులు . అందులో అనుమానం ఏమీ లేదు. అందువల్ల ఈ విధంగా అంతకు ముందు ఏదో నిందితుడయి ఉంటే వాళ్లు చంపబడి, మళ్లీ వీళ్లు నిందితులు కావడం . మళ్లీ వీళ్లు చంపబడటం అన్నది హత్యల పరంపరగా కొన్ని సంవత్సరాలుగా సాగుతూ వస్తున్నది వాస్తవం . దీని మీద మా అభిప్రాయం ఏమంటే, గతంలో ఉన్న ప్రభుత్వం సబ్‌కమిటీ వేసి పూర్తి వివరాలు తీయడం జరిగింది. మంత్రి వర్గం సబ్ కమిటీ అది. దాని తర్వాత హౌస్ కమిటీ వేసిన సందర్భంగా మొత్తం వివరాలు తీసారు. రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులందరినీ ఒకటిగా పలు మార్లు పిలచి పరిశీలన చేసి ఎక్కడెక్కడ ఏ ఫ్యాక్షనిజం పరిఢవిల్లుతున్నదో, దానికి కారణాలు ఏమిటో మనం పరిశీలన చేసినప్పుడు ప్రత్యేకంగా ఈ ముఠాతగాదాలను ప్రోత్సహిస్తున్నాం. వారి మీద కఠిన చర్యలు లేకపోవడం , వాళ్లను ఏదో రూపంగా రాజీ అయ్యే పరిస్థితుల్లో రాజీ చేయడంలో మీడియేటర్స్ కొరవడటం అనే రెండు అంశాలున్నాయి. మరొకటి పని లేకపోవడం వల్ల ఏదో పద్ధతిలో హైడ్ హంతకులుగా మారిపోయే పరిస్థితి వచ్చిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఎవరు ఏ విధంగా రోదించినా, బాధించినా, అరచుకున్నా ఇప్పుడున్న పరిస్థితులలో ఒక వైపు , గతంలో ఉన్నటువంటి గత 5, 10 సంవత్సరాల పూర్వం ఉన్న పరిస్థితులు వేరు. ఇప్పుడున్న పరిస్థితులు వేరు. మా వరకు మేము దక్షిణ తెలంగాణా గురించి మాట్లాడినా, తెలంగాణా సాయుధ పోరాటం గురించి మాట్లాడినా , దాని తర్వాత వచ్చిన పరిణామాలను గురించి మాట్లాడినా , అనేక రకాల హింసా విధానాలతో రెచ్చిపోయినప్పటికీ దాని మూలంగా ఏదీ పరిష్కరించబడదు. ప్రజాస్వామ్య పద్ధతులే అవసరమని గట్టిగా నమ్మిన వారిగా మేము చెప్పదలచుకున్నది ఏమంటే ముందు కేసులు ఉన్నావయి. మంత్రి గారు చెప్పినట్లు డబుల్ మర్డర్ కేసులు ఉన్నాయి. దానిలో ఉన్న విక్టిమ్స్ , కేసులో ఉన్న ఆ ప్రాంతానికి చెందిన విక్టిమ్స్‌ను ఒకసారి పోలీసు ఈఅధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేయండి. మీరు అధికారుల మార్పిడి జరపండి. ప్రభుత్వం ఒక పార్టీ నుంచి మరొక పార్టీ ప్రభుత్వంగా మారింది. మార్పు పార్టీదే. ప్రభుత్వం అందరిదీ . పార్టీ ఒకరిదయినా ప్రభుత్వం అందరిదీ. ప్రాసిక్యూటింగ్ ఏజెన్సీని స్ట్రెంగ్తన్ చేసి నిందితులకు శిక్షపడటానికి ఏర్పాటు చేస్తున్నట్లు, మీరు ఏ విధమైన రెవేంజ్‌కూ పోవద్దని వారిలో ఒక కాన్ఫిడెన్సును ఇస్తే, ఆ విక్టిమ్స్ మళ్లీ ఒకసారి హత్య చేయడం కోసం పోడు. ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి. ఈ శాసన సభలో మనం ఒకటికి నాలుగు సార్లు ఈ విషయమై చర్చించాము. ఆ ప్రాసెస్‌లో ప్రభుత్వం ఉందా లేదా? ఆ విధంగా ఉంటే ఇప్పుడు ఈ విధంగా జరుగకూడదు కదా? అటు వైపు పెంచడానికి ప్రయత్నం చేయకండి. నేను ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. జిల్లా కోర్టుకు సంబంధించిన అడ్వకేట్స్‌ని గాని, జిల్లా జడ్జెస్‌ను గానీ వేస్తూ సుప్రీం కోర్టు ఒక డైరెక్షన్ వచ్చింది. లోక్ అదాలత్ కమిటీ చేయాలని చెప్పింది. ఫ్యాక్షనిజం నుండి ఏరియాలకు సంబంధించి లోక్ అదాలత్‌లు కండక్టు చేయడం వల్ల ప్రజలు సాక్షాత్తూ గౌరవ ముఖ్యమంత్రి గారి వద్దకు ఫ్యాక్షన్స్ వద్దు రాజీపడతామని చెప్పి ఒక ఆలోచనకు వచ్చారు. లోకదనాలత్ లు మీరు కండక్ట్ చేసి, ఎప్పటికప్పుడు వాటికి సంబంధించి అనువైన వాతావరణాన్ని తయారు చేస్తే మార్పు రావడానికి అవకాశం ఉంటుంది. దాని కోసం మీరు ప్రయత్నం చేయండి. ఇప్పుడున్న పరిస్థితులలో ఈ విధంగా మనం ఒకరి తర్వాత ఒకరు హత్యాకాండ జరుపుతూ పోతే గతంలో ఏమి జరగలేదండీ, రికార్డులు ఉన్నాయి. అనేక రకాల ఘటనలు జరిగాయి. దానికి రిటారియేషన్‌గా పోయిన తర్వాత దీనికి ఫుల్ స్టాప్ ఎక్కడ ఉంటుంది? దానిరి ఎక్కడో ఒక చోట ఫుల్‌స్టాప్

పెట్టాలి వాళ్లను ప్రాసిక్యూట్ చేయాలి. వారికి శిక్ష పడాలి. అందుకోసం మీరు కోర్టులను స్ట్రెంగ్తన్ చేయండి. ప్రాసిక్యూటింగ్ ఏజెన్సీలను స్ట్రెంగ్తన్ చేయండి. ఆ విధంగా ప్రయత్నం చేస్తే సరిపోదు, ప్రధానమైన అంశం ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. వారికి ఉన్న అభిప్రాయాన్ని నేను అర్థం చేసుకున్న మేరకు , వారు దృఢ సంకల్పంతో ఉన్నారు. ఎస్.ఐలను, సి.ఐ లను గానీ పోస్ట్‌లోని వారిని వేయండి ఆ ప్రాంతానికి చెందని వారిని వేయండి. దానింతో ' లా అండ్ ఆర్డర్ ' కంట్రోల్ అయ్యే అవకాశం ఉంది. ఎస్.ఐ లను, సి.ఐ లను జేబులు పట్టి, ఎక్కడ పడితే అక్కడ సంచులు మోసిన వాళ్లు . ఆ ప్రాంతంలో ఇప్పుడు మొత్తం మా చుట్టూ తిరుగుతూ ఉన్నవారే. నేచెప్పేది లా అండ్ ఆర్డర్ వేరు. చట్టం వేరు. ఇక్కడ ప్రత్యేకంగా కొన్ని జోన్స్ ను నిర్ణయించారు. ఈ విషయంలో మీరు ఖచ్చితంగా ఎస్.ఐ లను, సి.ఐ. లను ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చిన వారిని తగిన విధంగా వ్యవహరించాలని చెప్పాలని తమ ద్వారా కోరుతున్నాను.

మ.12.40

ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు, మంత్రిగారివైపు నుంచి ఆ రకమైన ఆలోచన రావాలని చెప్పి ఈసందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో హత్య జరగకుండా అమానుషం జరిగింది ఎవరు కాదనలేరు. ఇప్పుడు కొంత ఉత్సాహం పెరిగింది ఇది జరగడానికి వీలుంది. మనం దానిని ఫోర్‌కాస్టు చేసి కట్‌చేయకపోతే శాంతి అనేది రాదు. గతంలో అశాంతి వున్నది దానిని కొనసాగించ వద్దు అని మాకు ఉన్న అభిప్రాయం. ప్రభుత్వం తగిన విధంగా కఠినంగా వ్యవహరించాలి. ఒక ఖచ్చితమైన మెసేజ్ ప్రభుత్వం ద్వారా ప్రజలకు వెళ్లాలని కోరుతున్నాము. మరొక అంశం ఉత్తర తెలంగాణా ప్రాంతానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ నుంచి ఎన్నికైన ఎంఎల్ఏ పేరు మంత్రిగారు స్టేట్‌మెంటులో ఇచ్చారు. నేను మంత్రిగారిని కోరేది ఏమంటే ఏదో ఒక రకమైన కుట్ర జరుగుతోంది. ఆ కుట్రకు కారణం ఏమంటే వాళ్లకు ఉన్నటువంటి అనేక రకాల రాజకీయ, మరొక కారణాలు కావచ్చు. కారణాలు ఏమైనా కాని నేను చెప్పదల్చుకుంది ఏమంటే వీటి విషయంలో నిర్దాక్షిణ్యంగా అణిచివేయాలి, ఎవరైనా కాని ఎంత పెద్ద వ్యక్తులు అయిన కాని అది జరగకపోతే ఆ కుట్ర అక్కడ దాకానే ఆగదు. రాష్ట్రానికి, దేశానికి ఎంతోమంది వారి నాయకత్వం క్రింద బలైనారని తెలుసు. మనం తాత్సారం చేయడంవల్లనే, సాచివేత వైఖరి అవలబించడంవల్లనే మరొకటి కాదని గమనించాల్సిన అవసరం వున్నది. అందుకని ఎంఎల్ఏ మీద జరిగినా ఏయొక్క పౌరుడి మీద జరిగినా అది దుర్మార్గమైనటువంటిది. ఒక విషయం చెప్పాను, ఈ రోజు కూడా అదే విషయాన్ని పెద్దలు హోం మంత్రిగారికి తెలుసు, ముఖ్యమంత్రిగారి నోటీస్‌కు కూడా తీసుకొనివెళ్లాను. ఏదైనా సమాచారం వచ్చినప్పుడు ప్రాంప్టుగా వ్యవహరించమని చెప్పండి ఎంత పెద్ద నాయకుడు ఉండనీయండి ఇంత కిరాతంలో నీవు రావడానికి వీలులేదు. అవసరమైతే నిన్ను కూడా , you will be the accused. నేరం జరిగినప్పుడు దానిని సపోర్టు చేసే పరిస్థితుల్లో వాడు కూడా నేరమైనవాడు అవుతాడండి. దయచేసి అట్లా కంట్రోల్ చేయకపోతే మాలాంటి వాళ్లకు ఏమి ఇబ్బంది లేదు. మేము ప్రజాస్వామ్య పద్దతులో ప్రజలలో ఉన్నాము. ప్రజలతో ఎదుర్కొగలము ప్రజలకు చేయగలము, ప్రజల కష్టాలు వలన అనేక రకాల ఇబ్బందులకు గురౌతున్నాము. ఇప్పుడు రైతాంగానికి, కూలీలకు ఒక మంచి ఆలోచనతోటి కష్టం చేసుకొని వాళ్ల బ్రతకాలి వాళ్ల ఆదాయం రావాలనికోవడం, అశాంతి వుంటే ఎలా ఆదాయం వస్తుంది. అశాంతి పేరుతోటి అది రాకుండా పోతుంది, ఆ సందర్భం రాకుండా ఉండవలసిన అవసరం వున్నది. అటువంటి వైపు నుంచి చూడాలి. Repeatedly it is going on. దయచేసి అటువైపు నుంచి జరగకూడదని చెప్పి తమరి ద్వారా తెలియపరుస్తున్నాను . రక్షణ పేరుతోటి ప్రతిపక్షం వైపు నుంచి చేసినా పాలకపక్షం వైపు నుంచి చేసినా అవి సరైన ఎంఎల్ఏకు సంబంధించి మిత్రులు ఇంతకు ముందు చెప్పారు మాకు ఉండవలసిన రక్షణ కంటే కొంత తగ్గింది. ముఖ్యమంత్రిగారు క్యాటగ్యారికల్‌గా చెప్పినారు ఆ రకంగా ఉండడానికి వీలులేదు. కట్టుదిట్టంగా చేస్తాము. అది దయాకరరావు విషయంలో కాని పరిటాల రవి కాని మాజి ఎంఎల్ఏ విషయంలో కాని రక్షణ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానిది. ఆ రకమైన రక్షణ కోసం తగిన విధంగా వెంటనే స్పందించాల్సిన అవసరం వున్నది. అది ఏమైనా జరగకూడని ఈ దుర్మార్గం జరిగితే దుమ్మెత్తిపోసేటటువంటి పరిస్థితి ఉన్నది. గతంలో అనేక రకాల ఇన్సిడెంట్సు మనం చూశాము. ఆ రకంగా జరగకుండా ఉండాలని చెప్పి క్లియర్‌కట్‌గా జరిగినటువంటి అంశం మీద ఏ

రకమైన పక్షపాతం రాకుండా ఉండడానికి ఎస్.పి.లకు క్లియర్‌గా డైరక్షన్ ఇవ్వండి. ఆ రకంగాచేయాలని చెప్పి తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి: అధ్యక్షా, కడపజిల్లా కొండాపురం మండలంలో ప్రొద్దుటూరులో జరిగినటువంటి 4 దారుణ హత్యలను తీవ్రంగా మేము ఖండిస్తున్నాము. ఇది ఒక రకంగా ప్రజాస్వామ్యానికి ఒక పరిక్షగా ఒక రకంగా ఫ్యాక్షనిజాన్ని ఒక సవాల్‌గా ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం వున్నది. దానిని తీవ్రంగా ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. ఆర్‌టిసి వాళ్ల పుణ్యమా అని ఇద్దరు బ్రతికారు వెంటనే పోలీసు వాళ్లు స్పందించడంవలన లేకుంటే 6 హత్యలు జరిగేటటువంటివి. ఆర్‌టిసి వాళ్లను మేము అభినందిస్తున్నాము. రాయలసీమలో ఫ్యాక్షనిజం వచ్చింది మూడు దశాబ్దముల నుంచే, గతంలో ఎట్లా వుండేది అంటే మూడు దశాబ్దల క్రితం ఈ ఫ్యాక్షనిజంలో పాల్గొనే వారు ఆస్థులు అమ్ముకొనే వారు. ఈ మూడు దశాబ్దములలో ఏ పార్టీ అధికారంలో వుంటే ఆ పార్టీ గూడు క్రిందకు వచ్చి కాంట్రాక్టర్సు, అనేక పద్దతుల్లో స్థానిక సంస్థలలో ప్రజాప్రతినిధులుగా ఇలా పరిస్థితి మూలంగా మరింత ఫ్యాక్షనిజం పెరగడానికి, వాళ్ల ఆస్థులు పెంచుకోడానికి అవకాశం ఏర్పడింది. ప్రధానంగా రాయలసీమలో కడప, అనంతపూర్, కర్నూల్ జిల్లాలో ఎక్కువగా జరుగుతున్నాయి. చిత్తూరు జిల్లాలో మనం ఫ్యాక్షనిజం చూడలేదు. నిన్న జరిగిన సంఘటన ఇవాళ ఈనాడు పేపర్లో వచ్చింది. గతంలో 9,10 సంవత్సరాలుగా అనంతపురంలో ఒక ముఖ్య నాయకుడు సివిల్ సప్లయిస్ టెండర్సులో పాల్గొనేవాడు. దీనికి అవకాశం లేకుండా పోయింది. ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వచ్చినటువంటి వాళ్లు ఎవరినీ టెండర్లో పాల్గొననీయనే పద్దతిలో వాళ్లు బెదిరిస్తే పారిపోయిన పరిస్థితి కనిపిస్తున్నది. అంటే ఫ్యాక్షనిజం పడగవిప్పి అనేక గందరగోళానికి దారితీసిన పరిస్థితి కనిపిస్తున్నది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనంతపురం జిల్లాలో యాడికి, పెద్దపూర్ మండల అధ్యక్షులు హత్యలకు గురైనారు. వారు అధికారంలో ఉన్నప్పుడు పెంచిపోషించిడం అనేది న్యాయం కాదు. అందువల్ల దానికి సంబంధించిన సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం వున్నది . దాని కొరకు ప్రత్యేకమైన పద్దతిలో లా అండ్ ఆర్డర్ కాపాడాలి . పోలీస్ యంత్రాంగానికి పటి ష్టమైన అధికారాలు ఇచ్చి పూర్తిగా ఫ్యాక్షనిష్టులను కౌన్సిలింగ్ చేసి హత్యలలో ఎవరు పాల్గొన్నారో వాళ్లను పిలిపించాలి. ఇప్పుడు నక్సలైట్సు కౌన్సిలింగ్‌తో కొంత మార్పు తీసుకొని వచ్చారు. ఫ్యాక్షనిష్టులు ఒక మర్డర్ ఉన్నటువంటి వాళ్లు మళ్లీ మర్డర్లో పాల్గొనే పరిస్థితి వస్తావున్నది. అందువల్ల ఈరోజు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వాళ్లు హత్యకు గురైనారని ఆరోపణ జరుగుతావున్నది. గతంలో కాంగ్రేస్ పార్టీ వాళ్లు హత్యకు గురౌతున్నారు. ఇవాళ కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి గత 9 సంవత్సరాలుగా అణిచివేయబడిన వాళ్లు ఆవేదనకు బలైనటువంటి కుటుంబాల వాళ్లు ఆవేదన వుండి ఒకవేల ఎదో రకమైన పరిస్థితి వస్తే ఇది రాజకీయ పార్టీలకు దాకా వచ్చి ప్రభుత్వానికి పరిక్ష ఉండే అవకాశం వున్నది. ముఖ్యమంత్రిగారిని,హోం మంత్రిగారిని మా పార్టీ తరుపున కోరుతున్నాము. సీరియస్‌గా తీసుకొని ఫ్యాక్షనిజాన్ని అంత చేయడం ద్వారా లేకపోతే తుడిచి పెట్టడం ద్వారా మీరు రాష్ట్రాన్ని శాంతిభద్రతల వైపు కొనసాగించాలి. దయాకరరావుకు సంబందించి కూడా చాలా స్పష్టంగా హోం మంత్రిగారు స్టేట్‌మెంటులో పేర్కొన్నారు. ఇది నిజంగా బాధాకరం, ఒక శాసన సభ్యునికి ఈ రకమైన పద్దతిలో బెదిరింపులు 4 కోట్ల రూపాయలకు ప్రాణాన్ని బలిచేసే పరిస్థితికి వాళ్లు తయారు అవుతున్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి ముఠాల గుట్టు రట్టు చేయాలి, వాళ్లు దొరికారని హోం మంత్రిగారు చెప్పారు, పోలీసులు స్వాధీనంలో ఉన్నారని చెప్పారు. సీరియస్‌గా ఇంటరాగేట్ చేసి వాస్తవాలు బయటకు తీసి, వాళ్ల వెనుక ఎవరున్నారు, అలాంటి వాళ్లపైన సీరియస్‌గా చర్య తీసుకుని భవిష్యత్తులో ఇలా జరగకుండా ఎక్స్ఎంఎల్ఏ, ఎవరైనా సీరియస్‌గా తీసుకొని కఠినంగా చర్యలు తీసుకొంటే ఇంకా ఎవరు ముందుకు రాకుండా పోతారు. అందువల్ల సీరియస్‌గా తీసుకోమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

•శ్రీ మందాడి సత్యనారాయణరెడ్డి(హన్మకొండ):అధ్యక్షా, వరంగల్ జిల్లాకు సంబంధించి ఈరోజు ఈనాడు పేపర్లో వచ్చింది . హోం మంత్రిగారు ప్రస్తావించారు, చాలా ఆందోళకరమైన విషయం . ముఖ్యంగా మాజిల్లాలో పరిసరప్రాంతాలలో

• An asterisk before the name indicates confirmation by the Member.

రాయలసీమ ఫ్యాక్షనిజం వాస్తవంగా లేదు. అయితే మంత్రిగారు పత్రికల్లో వచ్చింది నిరాధారమైనది అన్నారు. నేను మంత్రిగారికి మీ ద్వారా మనవిచేసేది ఏమంటే పేపర్లో వచ్చిన వార్త రాసిన పత్రిక వాళ్లను నిలదీసి నీ దగ్గర ఉన్న ఆధారమేమిటి? కేవలం నీ పత్రిక సేల్సు పెంచుకోడానికి సెన్‌షేషన్ వార్తలు రాస్తున్నావా? లేదా? ఇందులో నిజం వున్నదా ? నిజం వుంటే కఠినమైన చర్యలు తీసుకొని ఏ ఒక్క శాసన సభ్యుడుకే కాదు ఏ పార్టీ వారికి కూడా ప్రాణానికి హాని జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. కాబట్టి పేపరు వాళ్లను నిలదీయండి, నీ దగ్గర ఉన్న వార్త ఏమిటి? దానికి ఆధారం ఏమిటి? తెలుసుకొని ఒకవేళ వార్తా పత్రిక దగ్గర వాస్తవమైన ఆధారం లేకుండా సెన్‌షేషన్ వార్తలు తీసుకొనివచ్చి రాసి వుంటే అతనిది నేరంఅవుతుంది కనుక పత్రిక మీద కూడా చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఇక్కడ శాసన సభలో లేని వ్యక్తి పేరు తీసుకురావడం పెద్దలు దేవేందర్‌గౌడ్‌గారికి భావ్యంకాదని నేను భావిస్తున్నాను. కొండా మురళిగారికి,దయాకరరావుకి గట్టు పంచాయితీ లేదు, చెట్టు పంచాయితీ లేదు, ఆయన నియోజకవర్గం వేరు, ఈయన నియోజకవర్గం వేరు, నేను ఆ జిల్లాకు సంబంధించిన వాడిని. రాజకీయ విబేధాలు ఉండవచ్చు .

మ.12.50

ఎన్నికలప్పుడు కోపమొస్తే వారిని వీరు, వీరిని వారు రాళ్లతో కొట్టుకుని ఉండవచ్చు. వారిద్దరి మధ్య పెరుగుతున్న అగాధాన్ని ఎట్లా పూడ్చాలో ఆలోచించాలి తప్ప ఎవరూ ఇంకొక రకంగా ఆలోచించవద్దు. పత్రికల్లో వచ్చిన దానిపై సమగ్రమైన దర్యాప్తుచేయాలి. హోంమంత్రిగారు దీనిని నిగ్గుతేల్చాలి. ఈరోజు పత్రికల్లో కడప వార్త చదివాము. చాలా దారుణమైన సంఘటన. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కడు స్పందించి బాధపడవలసిన సంఘటన జరిగింది. ప్రొద్దుటూరు, రాయలసీమలలో ఎక్కడ జరిగినప్పటికీ దానిని రాజకీయం చేయవద్దు, చేయవద్దు అంటూనే నిండు సభలో దీనిని రాజకీయం చేయటం బాధాకరం. నాకు తెలిసినంతవరకు రాయలసీమలో తెలుగుదేశం ప్రమేయంతోనే, కాంగ్రెస్ ప్రమేయంతోనే ముఠాకక్షలు నడుస్తున్నాయని నేను అనుకోవటం లేదు. కక్ష సాధింపు ధోరణి వారిలో కొంతమందికి ఉంది. కొన్ని గ్రామాల్లో ఆ పరిస్థితి ఉంది. ఆయా గ్రామాలనుండి ముఠా లీడర్లు తయారవుతున్నారు. నోముల నరసింహయ్యగారు గతంలో చెప్పారు. వాడి జుట్టుకు మన జెండా కట్టటం, మన జుట్టుకు వాడు జెండా కట్టటం, వీడు కాంగ్రెస్ అనటం, వాడు తెలుగుదేశం అనటం తప్ప వేరే ఏమీ కాదు. వారు అటు పోతూ ఉంటారు, ఇటు పోతూ ఉంటారు. 20, 30 ఏళ్ల చరిత్ర చూడండి. ఇటువారు వెళ్లి అటు కలిశారు, అటువారి వచ్చి ఇటు కలిశారు. రాజకీయాలు కూడా అట్లాగే ఉంటున్నాయి. వారి వారి అవసరాల కోసం అటు, ఇటు మారుతున్నారు. కాబట్టి దీనిని ఆ దృష్టితో చూడాలి. నిన్న ప్రొద్దుటూరులో జరిగిన దారుణమైన హత్యలను కాంగ్రెస్‌పార్టీ చేయించిందని మీరు అనగలరా? కాంగ్రెస్‌పార్టీగాని, ప్రభుత్వంగాని దీనిని చేయించి ఉంటుందా? నేనైతే కాంగ్రెస్‌పార్టీ అలా చేయించి ఉంటుందని అనుకోవటంలేదు. జరుగుతున్న వాటిని అణచటానికి ఏవిధంగా చేయాలో ఆలోచించాలి తప్ప వేరే రకంగా చేయటం మంచిది కాదు. అక్కడ మీ ప్రమేయం లేకుండానే జరుగుతాయి. జరుగుతున్నవాటిని ఏవిధంగా అదుపుచేయాలో ఆలోచించాలి. నిజంగా ఈ రక్తపాతాన్ని ఏవిధంగా ఆపుదామని నిండు మనసుతో బాధ్యత కలిగిన రాజకీయవేత్తలు ఆలోచించాలి. ప్రభుత్వ నాయకత్వంపైన, ప్రతిపక్ష నాయకులపైన ఈ సామాజిక బాధ్యత ఉన్నది. దీనిని ఎట్లా దూరం చేద్దామో ఆలోచించాలి తప్ప ఎక్కడో ఏది జరిగినా ప్రభుత్వమే చేపిస్తోందని, కాంగ్రెస్‌పార్టీ కొమ్ముకాస్తుందని అనటం భావ్యం కాదు. తెల్లవారిన తరువాత కాంగ్రెస్‌కు సంబంధించిన వారు చనిపోతే తెలుగుదేశం వారే చంపించారని, దీని వెనుక చంద్రబాబునాయుడి ముఠా ఉందని అనటం భావ్యం కాదు. ఇది మరింతగా రెచ్చగొట్టినట్లు అవుతుంది. ఇరువైపుల వారు కూడా సంయమనం పాటించాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవ మాజీ ముఖ్యమంత్రులు ఇరువురు రాయలసీమకు చెందినవారే. వారిద్దరు కలిసి ఒకసారి పాదయాత్రచేసి ప్రజలకు ఒక సందేశం ఇస్తే ఈ ముఠా కక్షలు పోతాయి. ''బాంబులతో, బరిసెలతో దాడులెందుకు?

రక్తపాతమెందుకు? బ్రతికినంత కాలం ఈ కక్షలెందుకు?'' అంటూ చంద్రబాబునాయుడుగారు, వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు పాడుకుంటూ పోతే బ్రహ్మాండంగా ఉంటుంది.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, హోంమినిస్టర్‌గారు ''పాము చావదు, కర్ర విరగదు'' అనే చందాన స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారు చాలా మంచివారు. స్టేట్‌మెంట్ మాత్రం ఇట్లా ఇచ్చారు. ఏ సెక్షన్స్ పెట్టారు, ఎక్కడ అరెస్ట్ అయ్యారు, ఏమి జరిగిందనేది పేపర్లో వచ్చింది. దీని వెనుక ఏముంది? దోషులు ఎవరు? ఏ పార్టీవారు? బాధితులు ఎవరు? ఏ పార్టీవారు? వీరికి ఏమైనా రాజకీయ కక్షలు ఉన్నాయా? ఒకవైపు తెలుగుదేశంపార్టీ నాయకులు రాష్ట్రపతిని కలిసి హత్యల విషయాన్ని నివేదిస్తున్న సమయంలో ప్రొద్దుటూరులో వారి పార్టీ కార్యకర్తలు ఈ రకంగా హత్యలకు గురికావటం బాధాకరం.

పెద్దలు సత్యనారాయణరెడ్డిగారు చెప్పారు. ఇటీవల జరిగిన హత్యల మీద ఒక హౌస్ కమిటి వేయాలి. ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్ష నాయకులు, మిగిలిన రాజకీయపార్టీల నాయకులు రాయలసీమలో ఒక వారం రోజులపాటు తిరిగి ఈ హత్యలన్నీ సమసిపోయే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావటానికి ఈ సభ సిద్ధంగా ఉన్నదా? గత 20, 25 సంవత్సరాలుగా ఇది జరుగుతోంది. ఫ్యాక్షన్ రాజకీయాలను అంతమొందించే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు వారి ఛేంబర్‌కు పిలిచి కాంప్రమైజ్ చేశారు. ఒకరిద్దరు ఫ్యాక్షన్ లీడర్స్‌ను కాంప్రమైజ్ చేస్తే సమస్య పరిష్కారం కాదు. రాష్ట్రంలో రాజకీయాలకు సంబంధించిన ఫ్యాక్షన్‌ను రూపుమాపాలనే విషయంలో సీరియస్‌గా ఉంటే ముఖ్యమంత్రిగారు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మిగిలిన అన్ని రాజకీయపార్టీల నాయకులు అందరూ కలసి ప్రజల మధ్యకు వెళ్లి వీటిని మేము వ్యతిరేకిస్తున్నామని చెప్పటానికి సిద్ధంగా ఉన్నారా? ఆరకంగా చేయటానికి ముఖ్యమంత్రిగారు ముందుకు రావాలి. ఒకరిద్దరిని కాంప్రమైజ్‌చేస్తే సమస్య పరిష్కారం కాదు. నాలుగు జిల్లాలకు ఆల్ పార్టీ లీడర్స్‌ను తీసుకెళ్లి ఐకమత్యాన్ని ప్రోత్సహించి హత్యా రాజకీయాలకు ఫుల్‌స్టాప్ పెట్టే విధంగా చైతన్యపరచాలి. రాజశేఖరరెడ్డిగారి ఫాదర్ చనిపోయినప్పుడు నేను చాలా బాధపడ్డాను. ఈనాడు నలుగురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చనిపోయినట్లు ఉదయం పత్రికల్లో చూసినప్పుడు, టి.వి.లో చూసినప్పుడు మా 8 సంవత్సరాల మా పాప నిజంగా బాధపడింది. కాబట్టి వారియొక్క సెంటిమెంట్స్‌ను మనం అర్థంచేసుకోవాలి. ఈ హత్యా రాజకీయాలను తుదముట్టించాలి. వీటిని రాజకీయ దృక్పథంతో చూడకూడదు. మనం ఈ రోజు ఎమ్.ఎల్.ఎ.లుగా ఉండవచ్చు, పోవచ్చు. కాని ఈ విషయాన్నిగురించి ఆలోచించాలి. రాజకీయాలనుండి నేరస్తులను వెలివేయాలి. అధికారం కోసం రాజకీయం చేయకూడదు.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు ఏ పార్టీ వారని అడుగుతున్నారా లేక ఫలానా పార్టీవారు ఈ పని చేశారని చెబుతున్నారా? ఆ విషయం మీరు స్పష్టంగా చెప్పండి. ఫలానా పార్టీవారని మీకేదైనా సమాచారం ఉన్నదా, లేక ఏ పార్టీవారు చేశారని అడుగుతున్నారా? మీకు తెలిసిన వివరాలు ఏమైనా ఉంటే అవి స్పష్టంగా సభకు తెలియచేసి ప్రభుత్వంనుండి స్పష్టమైన సమాధానం తీసుకోవాలని కోరుతున్నాను. స్టేట్‌మెంట్‌లో అన్ని వివరాలు ఇవ్వలేము కాబట్టి మీకు అవసరమైన క్లారిఫికేషన్స్ ఇవ్వటానికి అభ్యంతరం లేదు. పార్టీల ముందు అన్ని విషయాలు చెబితే ఒకరిమీద మరొకరు ఆరోపించినట్లు అవుతుంది. పదేపదే మాట్లాడిన విషయాలే మాట్లాడితే కన్‌ఫ్యూజన్ వచ్చే అవకాశం ఉంది.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: నేనెవరి మీదా ఆరోపణలు చేయలేదు. మీ మీదగాని, ఎవరి మీదగాని ఆరోపణలు చేయలేదు. మీరు వింటున్నారు. గవర్నమెంట్‌నుగాని, పార్టీలనుగాని ఎవరినీ నేను విమర్శించలేదు. జరుగుతున్న హత్యలను ఆపాలి. ముఖ్యమంత్రిగారు, హోంమినిస్టర్‌గారు, రోశయ్యగారు కూడా గతంలో ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఏవిధంగానైనా ఈ హత్యలను ఆపాలి. అన్ని రాజకీయపార్టీలు కలిసి వారం రోజులపాటు ముఖ్యమైన కేంద్రాలలో పర్యటిద్దాము. ప్రజలకు ఒక మంచి మెస్సేజ్ ఇద్దాము. దయాకరరావుగారి విషయం వచ్చింది. హోంమినిస్టర్‌గారుచెప్పారు. చాలా బాధాకరం. శాసనసభ్యుని మీదే కాదు, ఒక వ్యక్తి మీద అటువంటి ప్రయత్నం జరిగినా మనం చాలా సీరియస్‌గా తీసుకోవాలని ముఖ్యమంత్రిగారిని,

హోంమినిస్టర్‌గారిని నేను వ్యక్తిగతంగా కోరుతున్నాను. కిరాయి దాడులను మనం ఈరకంగా ఎంకరేజ్ చేద్దామా? కిరాయి దాడులను ప్రోత్సహించటం చాలా విచారకరం. వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి: మనం ఈ సభను నడిపించుకోవటానికి కొన్ని రూల్స్ పాటించాలి. వాటన్నింటినీ మనం పాడుచేస్తున్నాము. వారు అంగీకరించిన రూల్స్ ఇవి. Rule No. 298, Page No.119 says that "A statement may be made by a minister on a matter of public importance with the consent of the Speaker but no questions shall be asked at the time the statement is made". మీరు ఏదో ఉపన్యాసం చెబుతున్నారు. మీరు ఏదో కొంత అనుమతించారు. అందరూ ఉపన్యాసం చెబుతున్నారు. మీరు దానిని ఖండించాలి. ఈ విషయంలో ఒక రూలింగ్ ఇవ్వాలి. ఒకరిపై ఒకరు నిందలు మోపుతూ ఈ సభా సమయాన్ని వృథా చేస్తున్నారు. సభ గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపైనా ఉన్నది. సభా సమయాన్ని సక్రమంగా వినియోగించవలసిన బాధ్యత సభ్యులందరిపైనా ఉన్నది. వారిని పద్ధతిలో ఉంచవలసిన బాధ్యత స్పీకర్‌పైన ఉన్నది. స్పీకర్‌గారు ఈ విషయంలో రూలింగ్ ఇవ్వాలి.
మ.1.00

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, Rule, 298 is very clear. దానిలో ఎలాంటి అనుమానం లేదు. ఈ సందర్భంగా నేను మనవి చేసేదేమంటే స్టేట్‌మెంట్ల మీద క్లారిఫికేషన్స్ మాత్రమే అడగాలని గతంలో ఒక రూలింగ్ ఇచ్చారు. కాకపోతే ఇష్యూ ఇంపార్టెన్స్‌ని బట్టి కొన్ని సందర్భాలలో డిబేట్ కూడా జరిగింది. దానికి తమరే అనుమతించారు. కాబట్టిఇప్పుడు గౌరవసభ్యులు రెయిజ్ చేసిన అభ్యంతరం అరైజ్ కాదు. ఇది ఒక ప్రత్యేక ఇష్యూ. ఈ శాసన సభలో ఏదైతే మేము నోటీసు ఇచ్చామో దానిపై ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇచ్చింది. ఎందుకంటే ఇది శాసనసభ్యుల సెక్యూరిటీకి సంబంధించిన అంశం. ఈ సభలో చాలా ఇంపార్టెంట్ ఇష్యూస్‌చర్చించవలసి ఉన్నది. కాని, ఇది కూడా ప్రధానమైన అంశమే. ఎందుకంటే గౌరవసభ్యుల సెక్యూరిటీకి సంబంధించిన విషయం కాబట్టి ఇది కూడా చాల ప్రధానమైన విషయం. గౌరవ సభ్యులకు సెక్యూరిటీ కల్పించే అంశంపై చర్చించడంలో తప్పు లేదని మా అభిప్రాయం. దీనిపై గౌరవసభ్యులందరూ తమ అభిప్రాయాలను ఎక్స్‌ప్రెస్ చేయడానికి పర్మిట్ చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి: అధ్యక్షా, ఈ హౌస్‌లో మినిస్టర్ గారు ఏదైతే స్టేట్‌మెంట్ చేసారో దాని పైన క్లారిఫికేషన్స్ అడిగితే బాగుంటుంది కాని దానిని పక్కన పెట్టి ఉపన్యాసాల ద్వారా ఒక రినొకరు నిందించుకునే విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం? ఇలాంటివి తమరు అనుమతించకూడదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:గౌ.సభ్యులు నర్సి రెడ్డి గారు చెప్పినట్లు హౌస్ ఈ రోజు అజెండాలో వున్న అన్ని అంశాలను టేకప్ చేసి కంప్లీట్ చేయవలసిన అవసరముంది కాబట్టి ఈ విధంగా డిబేట్స్ జరగడం సాంప్రదాయం కాదని అలా జరిగితే సమయం సరిపోదని, అందువల్ల ఒట్టి క్లారిఫికేషన్స్‌కు మాత్రమే పరిమితమైతే బాగుంటుందని అంటున్నారు. వారు చెప్పింది సమంజసమే. అదేవిధంగా రామకృష్ణుడు గారు చెప్పినట్లు గతంలో కొన్ని సందర్భాలలో డిబేట్స్ జరిగినసందర్భాలున్నప్పటికీ ప్రస్తుతం సమయం వృథా కాకుండా ఈరోజు చేపట్టవలసిన ఎజెండా కంప్లీట్ చేయడం కోసం ఉపన్యాసాలు చేయకుండా కేవలం క్లారిఫికేషన్స్ అడిగితే బాగుంటుంది. కాబట్టి సభ్యులందరూ స్టేట్‌మెంట్ పైన ఏవైనా చిన్న చిన్న క్లారిఫికేషన్స్ అడగండి.కావాలంటే లా అండ్ ఆర్డర్ ఇష్యూ పైన డిమాండ్స్ వచ్చినప్పుడు కాని లేక వేరే రూపంలో చర్చ వచ్చినప్పుడు కాని ఇలాంటి విషయాలను మాట్లాడవచ్చు. కాబట్టి సమస్య ప్రాధాన్యతను, సభా సమయాన్ని ఈ రెండింటిని దృష్టిలో పెట్టుకొని కో ఆపరేట్ చేయాలని, కేవలం క్లారిఫికేషన్స్ మాత్రం అడగవలసిందిగా సభ్యులను కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడి: అధ్యక్షా, గౌరవసభ్యులు దయాకర్ రావు గారి ఇన్సిడెంట్‌కి సంబంధించి ఒక హైలెవల్ కమిటీని వేసి వాస్తవాలను బయటకు తీసుకురావలసిన అవసరం ఉంది. ఎందుకంటే, దోషులు కస్టడీలోనే ఉన్నారు కాబట్టి వారి నుండి నిజానిజాలు రాబట్టడానికి ఒక హైలెవల్ కమిటీని వేయవలసిందిగా కోరుతూ నేను ముగిస్తున్నాను.

శ్రీ సిహెచ్. ఆదినారాయణ రెడ్డి(జమ్మలమడుగు): అధ్యక్షా, నిన్న ప్రొద్దుటూరు సమీపంలోని జమ్మలమడుగు నియోజక వర్గంలో నాలుగు హత్యలు జరగడం చాలా బాధాకరం. గతంలోఅక్కడ రెండు హత్యలు జరిగిన సందర్భంగా తెలుగుదేశం వర్గీయులను మా పార్టీ వారు క్వశ్చన్ చేస్తే అందులో మాకు ఎటువంటి సంబంధం లేదు. కాంగ్రెస్ కాంగ్రెస్ వారే చేసుకున్నారు అని వారు చెప్పిన సందర్భాన్ని ఒకసారి గుర్తుచేస్తున్నాను. ఇప్పుడు ఈ హత్యలు జరిగితే, అందులో కాంగ్రెస్ వారే చనిపోతే తెలుగుదేశం పార్టీ వారు దీనిని రాజకీయం చేసి మాట్లాడడం చాలా బాధాకరం. మినిస్టర్ గారు ఈ దాడిలోచనిపోయిన వారు కాంగ్రెస్ పార్టీ వర్గీయులా లేక తెలుగుదేశం వర్గీయులా, వారు ఏ విధంగాఈహత్యకు గురయ్యారు అన్న దానిని క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానా రెడ్డి: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా కొన్నిచోట్ల ముఠా కక్షలు ఫ్యాక్షన్ తగాదాల వల్ల ఒకరినొకరు హత్యలకు గురికావడం జరుగుతున్నది. దీని వల్ల సామాజిక స్పృహ కోల్పోవడం తద్వారా సామాజిక బాధ్యత లోపించడం జరుగుతున్నది. దానితో ఆ ప్రాంతంలోని అనేక కుటుంబాలు ఆందోళనకు గురి కావడం జరుగుతున్నది. దీనిని సామాజిక స్పృహతో అరికట్టడం సామాజిక బాధ్యత అని నేను ఈ సభలో తెలియజేస్తున్నాను. నేను దీనిపై వచ్చిన జరిగిన చర్చ సందర్భంగా వచ్చిన అన్ని విషయాలను స్వీకరిస్తూ ఇటువంటి దుస్సంఘటనలని, అమానుష చర్యలని ఖండిస్తున్నాను. ఇటువంటి చర్యలను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించవలసిన అవసరం ఉంది. ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ అందులకు బాధ్యత వహించి కఠినమైన చర్యలు తీసుకుంటుదని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో సభ్యులు చాలా విషయాలు చెప్పడం జరిగింది. నేను నా శాఖ తరపున మాట్లాడుతున్నానంటే యావత్ ప్రభుత్వం తరపున మాట్లాడుతున్నానని సభ్యులు గమనించాలి. అంతేకాదు, నేను చెబుతున్న విషయాలే ప్రభుత్వం చెబుతున్నదని వాటిని ముఖ్యమంత్రి గారు కూడా ఆమోదించినట్లు భావించాలి. రిటాలియేషన్ మాదిరిగా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని మనం ఒక అవగాహనకు రావాలి. ఇలాంటి విషయాలవల్ల కలుగుతున్న ఆందోళనను తొలగించడానికి నేను ఈ సందర్భంగా రెండు మూడు విషయాలు మీ ముందు చెప్పదలచుకున్నాను.

1956లో లింగమనేని పల్లి అనేది ఒక కుగ్రామం. కేవలం 40, 50 ఓట్లు మాత్రమే ఉండేవి. అప్పుడు రెండు కుటుంబాల మధ్య ఉన్న తగవు 1956లో మొదలై అప్పటి నుండి కక్షలుగా రూపు దాల్చినవి. 2002 వరకు ఆ విధంగానే వున్న కక్షలు తరువాత కాలంలో రెండు మ ర్డర్స్ కు దారితీశాయి. ఆ రెండు మర్డర్స్ జరిగిన తరువాత వారు ఆ ఊరి నుండి వెళ్లిపోయి కొంత మంది తాడిపత్రికి కొంతమందిపక్కనున్న గ్రామాలకు వెళ్లిపోవడం జరిగింది. రెండు మూడేళ్ల తరువాత ఒకహత్య కేసులో వున్న ముద్దాయిలు ఏడుగురు కోర్టుకు హాజరై తిరిగి వచ్చే సందర్భంలో వారి ప్రత్యర్థి వర్గానికి సంబంధించిన తొమ్మిది మంది వీరు ప్రయాణిస్తున్న బస్సు మీద దాడి చేయడం అందులో నలుగురు చనిపోవడం,ఇద్దరు గాయాలపాలు కావడం జరిగిందని మీకు తెలియజేస్తున్నాను. దీనిలో ఇదివరకువారి మధ్య వున్న కక్షలు, కార్పణ్యాలేకారణం కాని ఇందులో ఈ పార్టీకి, ఆ పార్టీకి సంబంధం ఉందని ఎవ్వరూ చెప్పడం లేదు. పేపర్లలో వచ్చిన విషయాలు యధార్థం కావచ్చు, కాకపోవచ్చు. నేను చెప్పేది కూడా ఇది కేవలం రిటాలియేషన్ వల్ల జరిగింది తప్ప మరొకటి కాదు. అయితే, ఇటువంటి సంఘటనలు ఎక్కడ జరిగినప్పటికీ వాటిని మనం ఖండించవలసిన అవసరం ఉంది. దాడికి ప్రతిదాడి జరిగి అది హింసకు దారి తీస్తే దానిపై ప్రజాప్రతినిధులుగా మనం ఆందోళన చెంది దానిని అరికట్టడానికి చర్యలు తీసుకోవడం మన ధ్యేయం. నేను ఇచ్చిన సమాచారం గురించి మీరు ఇక్కడ కొంత ఆలోచించవలసిన అవసరం ఉంది. 2002 సంవత్సరంలో జమ్మలమడుగు నియోజకవర్గంలో వ్యక్తిగత కక్షల వల్ల ఎక్కడ

హత్యలు జరిగినా అవి తెలుగుదేశం వర్గీయులే చేస్తున్నారని కాంగ్రెస్ వర్గీయులు ఆరోపించడం తగదని పెద్ద ముడియం సింగిల్ విండో అధ్యక్షుడు ఉలవల విశ్వనాధ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాత్రి స్థానిక దేశం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కొండాపురం మండలం లింగమనేని పల్లి గ్రామంలో పేకాట వద్ద జరిగిన ఘర్షణ కారణంగా ఇది జరిగిందని అయితే ఇందులో నిందితులు, బాధితులు కాంగ్రెస్ వర్గీయులేనని, ఆ గ్రామంలో తెలుగుదేశం వర్గీయులే లేరన్న విషయం అందరికీ తెలిసిందేనని స్పష్టం చేశారు.

మ.1.10

దేవగుడి నారాయణ రెడ్డి నిజానిజాలు తెలుసుకోకుండా రామసుబ్బారెడ్డిపై బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ బాధితులు వీళ్లు, వాళ్లని ఆనాడు అన్నారు. అప్పుడు కూడా కొంతమంది తెలుగుదేశం వాళ్లు చేయి స్తున్నారన్నారు. ఈరోజు కాంగ్రెస్ వాళ్లు చేస్తున్నారని మళ్లీ పేపర్లో వచ్చిందని మీరంటున్నారు. నిన్న గాయపడిన వాళ్లు స్వయంగా చెబుతూ, మేము ఏ పార్టీ కాదు, మాకు ఏ పార్టీతో సంబంధం లేదని వాళ్లు స్టేట్‌మెంటు ఇచ్చారు. రాజకీయాలతో మాకెలాంటి సంబంధం లేదు, మేము ఎప్పుడూ ఏ పార్టీలో లేము, కేవలం గ్రామంలోని ఫ్యాక్షన్ వల్లే ఈ సంఘనటనలు జరుగుతున్నాయని నిన్న బుధవారము లింగమనేనిపల్లి ప్రత్యక్ష దాడిలో గాయపడిన వెంకటనారాయణ రెడ్డి, శివ నారాయణ రెడ్డి విలేఖరులకు వివరించారు. ఇక్కడ ఫ్యాక్షన్‌తోటే ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు తప్ప ఈ పార్టీ, ఆ పార్టీ అని చెప్పలేదు. ఈ విషయాన్ని గమనించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. నేను సభ్యులందరికీ విజ్ఞప్తి చేసేదేమంటే , ఎప్పుడైనా ఎక్కడైనా హత్యలు జరిగినపుడు అందులో పాల్గొన్నవారు, బాధితులు ఏదో ఒక పార్టీకి చెందిన వారై వుండవచ్చు, వాళ్లకు ఏదో ఒక పార్టీతో affiliation వుండవచ్చు . కాని సొంత కక్షలతో, సొంత emotional feelings తో, వారికున్న సంస్కృతి, సంస్కారంతో జరిగిన సంఘటనలకు సంబంధించి వాటిని ఒక పార్టీకి ఆపాదించడం, ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వ పక్షాన్ని నిందించడం, లేకపోతే ప్రభుత్వ పక్షం ప్రతిపక్షాన్ని తప్పుబడుతూ వాదోపవాదనలు చేయడంలో ఉపయోగం లేదు. ఈ ఫ్యాక్షనిజాన్ని, ముఠాత త్వాన్ని, కక్షలను అరికట్టవలసిన అవసరం వుంది. అందుకు అవసరమైన సలహాలు మీరు అందిస్తూనే వున్నారు . దీనిపై ఇంతకు ముందు జరిగిన చర్చలు, మీరిచ్చిన సూచనలన్నీ ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి.

అధ్యక్షా, ఇక్కడ నేను ఒక ఉదాహరణ చెబుతాను. ఇది మీరు అర్థం చేసుకోవడానికి తప్ప వేరే కాదు. నేను ఇంతకు ముందు కూడా చెప్పాను, కాని మీరు దాన్ని స్వీకరించలేదు. రాష్ట్రంలో 1989-94 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. అప్పుడు పొలి టికల్ మర్డర్స్ 390 జరిగాయి . అందులో కాంగ్రెస్ వాళ్లు 192 మంది, టిడిపి వాళ్లు 132 మంది చనిపోయినట్లు రికార్డుల్లో వుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వుండీ కూడా 192 మంది కాంగ్రెస్ వాళ్లను చంపుకుంటారా? ఆలోచించండి. అలాగే 1995-2004 లో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నపుడు టోటల్ పొలిటికల్ మర్డర్స్ 964 జరిగాయి. అందులో కాంగ్రెస్ వాళ్లు 445 మంది, తెలుగుదేశం వాళ్లు 418 మంది చనిపోయారు. ఇక్కడ మీరు ప్రభుత్వంలో వుండి దీన్ని అరికట్టారా? అప్పుడు ప్రభుత్వంలో వుండి చంపుకున్నారా? ఈ రెండు విషయాలను మీరు ఒకసారి గమనిస్తే, ఫ్యాక్షనిజం, సంస్కృతి, ఈ సంఘంలో ఉన్నటువంటి ముఠాకక్షలు పెచ్చుపెరిగిపోయి జరుగుతున్నటువంటి అంశం ఇది అని మీకు బోధపడుతుంది. దీన్ని వాస్తవంగా అరికట్టవలసిన బాధ్యత డెమోక్రసీలో ప్రభుత్వాల మీద వుంది. సామాజిక స్పృహ గల మీరందరూ అందుకు ఇస్తున్న సలహాలు స్వీక రిస్తూ, గతంలో మీరు వేసిన కమిటీల నివేదికలలో తెలియజేసినటువంటి విషయాల ఆధారంగా , లేకపోతే రేపు జరగబోయే ఫ్లోర్ లీడర్స్ సమావేశంలో మీ సూచనలను తీసుకుని తప్పకుండా స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేసి, ఫ్యాక్షన్ ఏరియాస్‌లో అవసరమైన స్పెషల్ ఆఫీసర్స్‌ను నియమించి, అన్ని పార్టీల ఆలోచనలను షేర్ చేసుకుని, పటిష్టంగా ప్రయత్నాలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. అవసరమైన కఠినమైన చర్యలు తీసుకుని తెలియజేస్తాం . ప్రభుత్వ పక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా ఎవరైనా దోషు లుగా నిర్ధారించబడితే వారిని కఠినంగా శిక్షించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. అందులో సందేహం లేదు, ముఖ్యమంత్రిగారి తర పున, ఈ ప్రభుత్వం తరపున నేను ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. అంతేకాదు, పేపర్లో వచ్చిన విషయం ఏదైతే వుందో దాన్ని

నేను చాలా క్షుణ్ణంగా పరిశీలించాను. పేపర్లో చూసిన ప్రతి క్షణం నుంచీ, ఇక్కడ సభలో చెప్పిన ప్రతి నిమిషం నుంచీ పట్టుబడిన ముఠా, అక్కడ జరిగిన సంఘటన వివరాలు, ఆ స్టేట్‌మెంట్ మొత్తం పరిశీలించాను. వాళ్లను కోర్టులో రిమాండ్ చేయడం జరిగింది. ఇంకా ఏమైనా అనుమానాలు, ఆధారాలున్నా, ఈ కేసే కాదు ఏ కేసులోనైనా దోషుల నుంచి కన్‌ఫెషన్ వచ్చినా, ఆ దోషులు ఎప్పుడైనా ఎక్కడైనా ఎవరినైనా సంప్రదించి ఉన్నా, లేక ముఠాతో ఎవరికైనా చాలా ప్రమాదం వున్నా వాటిని వెలికి తీయడంతో బాటు అందుకు సంబంధించిన వారు ఎవరైనా వుంటే జతచేసి తప్పకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సభాముఖంగా తెలియజేస్తున్నాను. అంతేగాదు, సభ్యులు గాని లేక ఇతరుల రక్షణకు సంబంధించి రెవ్యూ కమిటి వుంది. రెవ్యూ కమిటి పైన ప్రభుత్వం వున్నది . రెవ్యూ కమిటి తీసుకున్న నిర్ణయాల వల్ల మీకు న్యాయం జరగకపోతే ప్రభుత్వానికి వివరించండి, విన్నవించండి. తగిన విధంగా రక్షణ ఏర్పాటు చేయడంతోబాటు సభ్యుల రక్షణ విషయంలో ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుంది. ఇందులో నిష్పక్షపాతంగా వ్యవహరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. సంఘటనలు జరిగినపుడు వాటి పూర్తి సమాచారం మాకు చేరకపోతే ఈలోపు సభ్యులు మీరెవరైనా మాదృష్టికి తెచ్చినా, ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చినా వెంటనే పోలీసుల ద్వారా అక్కడ కఠినంగా వ్యవహరించడమే గాకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించడానికి మేము సంసిద్ధంగా వుంటాం . అవసరమైతే మా ఛేంబర్‌లో ఎప్పటికపుడు కేసు టు కేసు డిబేట్ చేసి న్యాయాన్యాయాలు నిస్సందేహంగా తెలుసుకోవచ్చు . ఏదేమైనా లా అండ్ ఆర్డర్ చాలా అవసరం . మీ సహాయంతో, మీరు ఇచ్చే సూచనలతో తప్పకుండా ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించి స్పెషల్ మెథడ్స్‌తో ఫ్యాక్షనిజం, ముఠా కక్షలను అరికట్టడానికి సిద్ధంగా వుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్‌గారు రిప్లై ఇచ్చారు, క్లారిఫికేషన్స్ కూడా చాలా అడిగారు. పోతే కొందరి సభ్యుల రక్షణ విషయంలో గాని, అలాగే రాయలసీమలోని కొన్ని జిల్లాలలో గల ఫ్యాక్షనిజంపై ఇంకా అనుమానాలుంటే రేపు నా ఛేంబర్‌లో ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ ఏర్పాటు చేద్దాం .ఏమైనా విషయాలుంటే అందులో we can sort it out. ఇప్పుడు కరువు మీద చర్చ మొదలు పెడదాం . I have already assured the House that there would be a Floor Leaders Meeting tomorrow in my Chambers. మీటింగులో సభ్యుల రక్షణ విషయంపై గాని, ఆ ప్రాంతంలో ఇంకా తీసుకోవలసిన చర్యలపైగాని All the Floor Leaders will be invited and the issue will be sorted out. So, let us get into discussion on drought now.

శ్రీ పి. కేశవ్ : స్పీకర్ సార్, నేనేమీ లెంగ్తీగా అడగడం లేదు. కాని మంత్రిగారు అడిగిన దాని మీద కంటె అడగని దాని మీద చాలా సుదీర్ఘంగా చెప్పారు. బిగినింగ్ నుంచి కూడా మా స్టాండ్ చాలా క్లియర్‌గా వుంది. We don't want to politicise this issue. అయితే అక్కడ జరిగినటువంటి సంఘటనలను సభ దృష్టికి తీసుకరావడం, దాని మీద ప్రభుత్వాన్ని స్పందింపజేయాలన్నది ఒకటి . రెండవదేమంటే ప్రధానంగా సభ్యులకు రక్షణ కరువైన విషయం ఏదైతే వుందో దానిపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామి కోరాలన్నదే మా ఆలోచన . దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడినా, ఎవరు మాట్లాడినా ఎటువంటి రాజకీయ ప్రకటనలు చేయలేదు. మంత్రిగారు మాట్లాడుతూ ఒక పత్రికా ప్రకటన చదివారు. ఎప్పుడో పేకాట సందర్భంగా జరిగిన సంఘటనపుడు ఆ గ్రామంలో తెలుగు దేశం లేదని చెప్పారు. దాని మీద నాదృష్టికి వచ్చిన సమాచారాన్ని మంత్రిగారికి తెలియజేస్తాను . అది కరెక్టే ఆ రోజున్న పరిస్థితుల్లో . వారికి ఎంత తెలుసో నాకు కూడా అంతే తెలుసు . నాకు కూడా సెకండ్ హ్యాండ్ ఇనఫర్మేషనే వుంది. ఇయితే ఇక్కడ ఒక స్పష్టత వుంది. ఆ గ్రామంలో ఈ చనిపోయిన వారు, చంపిన వారు ఇద్దరూ కూడా ఆరోజు పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టే. తర్వాత కాంగ్రెస్ పార్టీతో విభేదించి వీరు తెలుగుదేశంలోకి వచ్చారు. తర్వాత షెల్టర్ కోసం తాడిపత్రిలో గడిపారు. మొన్న ఎన్నికల సమయంలో నామినేషన్ సందర్భంగా పార్టిసిపేట్ చేశారు . రామసుబ్బారెడ్డిగారి నామినేషన్ సమయంలో ముందుండి నామినేషన్ వేయించింది ప్రధానంగా కనిపించింది. ఓటింగ్ కోసం ఊరికెళితే ఓటు వేసుకునే పరిస్థితి కూడా లేదు ఆరోజు గ్రామంలో . ఆరోజు గ్రామంలో ఓట్లు వేయలేదనే మాట వాస్తవం . అయితే దానిమీద నేను లోతుగా పోవడం లేదు. చాలా వివరంగా అడక్కపోయినా మంత్రిగారు చెప్పారు. But I want to set the records straight. వారు గతంలో తెలుగుదేశా

నికి పని చేసిన మాట వాస్తవం . అందులో ఏవిధమైన అనుమానం లేదు. ఎప్పుడో 1989 లో వున్న రికార్డు కన్నా నేను ఇప్పుడు చెబుతున్నది కరెక్ట్ .

ఇక రెండవదేమంటే, ఇక్కడ సభ్యులు భద్రత గురించి ఆందోళన వ్యక్తం చేస్తుంటే, మీ ఛేంబర్లో ఫ్లోర్ లీడర్స్ మీటింగు ఏర్పాటు చేస్తాం, అక్కడ మాట్లాడమంటే అది కొంచెం భావ్యంగా లేదు. రాష్ట్రానికి ఈ సభ ద్వారా ఒక సందేశం పోనీయండి.
మ.1.20

మంత్రిగారు మాట్లాడుతూ ఇంకొక మాట అన్నారు.

MR. SPEAKER: What is that?

SRI P. KESHAV: I will come to the point.

చంపుకోండి. కేసులు పెట్టుకోండి. తరువాత కేస్ టు కేస్ డిబేట్ చేసి న్యాయం చేస్తామన్నారు. అది మంచిది కాదు. ఏ పార్టీ వారైనా చనిపోకుండా చూడవలసినది ప్రభుత్వ బాధ్యత. దీనికి సంబంధించి ప్రివెంటివ్ మెజర్స్ ఏమి తీసుకోబోతున్నారు? ఈ కేసు ద్వారా ఏమి సందేశం ఇవ్వదలచుకున్నారు? భవిష్యత్తులో జరుగకుండా ఏమి చేస్తున్నారనేది ఫ్యాక్షన్ గురించి అడుగుతున్నాము. సభ్యుల భద్రత గురించి పది రోజుల క్రితం ఎస్ఆర్సి అన్నారు. తీవ్రమైన త్రెట్ ఉందని మీరు బయట తిరగవద్దని, నియోజక వర్గంలో తిరగ వద్దని, గ్రామంలో ఉండవద్దని హైదరాబాదుకు వెళ్లమని చెప్పిన సందర్భం ఉంది. స్కేల్ డౌన్ చేశారు. నాకు సైతం . మరల వెంటనే ఎందుకిలా చేశారు? ప్రజలలో ఉన్నాం కాబట్టి ఉంటే ఉంటాము, పోతే పోతాము. దానిని గురించి ఆలోచించడం లేదు. ఎన్నికయ్యాం కాబట్టి బాధ్యత ఉంది. ప్రజలకు సేవ చేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఎస్ఆర్సి ని మార్చడం ఏమిటి? దీనికి సంబంధించి ప్రకటన చేయమని కోరుతున్నాము.

శ్రీ కె.జానారెడ్డిః ప్రివెంటివ్ మెజర్స్ తీసుకోకుండా జరిగిన సంఘటనపై కఠినమైన చర్యలు తీసుకోకుండా ఉండడం కాదు. ఏదైనా కేసులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నా, తప్పుడుగా వ్యవహరించినా, కేసు పెట్టవలసిన వాళ్ల మీద కాకుండా వేరే వాళ్లమీద పెట్టినా, మీరు ఆ కేసును నా దృష్టికి తెస్తే న్యాయం చేస్తాను. భద్రత విషయంలో అంతకుముందు ఉన్న మెంబర్స్ ఉన్నారు. వారిని మార్చలేదు. ఆ కమిటీ రెవ్యూ చేసే ఏర్పాటు చేస్తుంది. ఆ కమిటీ చేసిన నిర్ణయం వల్ల మీకు ఇబ్బంది ఎక్కువ ఉందనిపిస్తే, ప్రభుత్వం దగ్గరకు వస్తే , పరిశీలించి కమిటీకి తప్పకుండా అడ్వయిజ్ చేసి సూచనలు ఇచ్చి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెబుతున్నాను. ఫ్లోర్ లీడర్స్ను ఎన్నిసార్లైనా సమావేశాలకు పిలిచి ముఠా కక్షలను అరికట్టడానికి ప్రివెంటివ్ మెజర్స్ తీసుకోవడానికి చట్టంలో ఏమి మార్పు చేయాలో , ఉన్న పరిస్థితులలో ప్రభుత్వం ఎలా వ్యవహరించాలో సలహాలను తీసుకొని వాటి ఆధారంగా నిర్వహిస్తుందని అంటున్నాను. మేము నిర్వహించే దానిలో లోపం వస్తుందన్నప్పుడు సభ నుండి అయినా ప్రభుత్వం దృష్టికి తేవచ్చునని తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఫ్లోర్ లీడర్స్ మీటింగుకు అందుకే పిలిచాను. .........

(అంతరాయం)

శ్రీ పి.కేశవ్ః మినిస్టరుగారు ఎస్ఆర్సి గురించి చెప్పారు. సభ్యులకు కరెక్ట్ ఇన్ఫర్మేషన్ రాకపోతే ఎలా?

మిస్టర్ స్పీకర్: ఫ్లోర్ లీడర్స్ డిబేటు ఉంది. కొన్ని విషయాలు చెప్పకూడనివి, అక్కడ చెప్పవచ్చు. అందుకని ఫ్లోర్ లీడర్స్ మీటింగులో you can raise all the issues.

శ్రీ పి.కేశవ్: ప్రభుత్వం చెప్పే సమాధానంలో లోపాలు ఉంటే అడుగుతున్నాము. వద్దంటే కూర్చుంటాము. ఎస్ఆర్‌సి మార్చలేదన్నారు.

శ్రీ కె.జానారెడ్డి: గౌరవ సభ్యులు ఇంకో మాట అన్నారు. మీరు చంపుకోండి తరువాత చూస్తామని అన్నారు. అది విత్‌డ్రా చేసుకోవాలి. అక్కడ జరిగిన సంఘటనలు మా దృష్టికి తెస్తే మీకు న్యాయం జరగకుంటే న్యాయం చేస్తామని అన్నారు. సెక్యూరిటీ విషయంలో రెవ్యూ కమిటీ ఉంది. భద్రత ఎవరికి ఎంత అవసరమో ఎప్పటికప్పుడు ఆ కమిటీ మీరు ఇచ్చిన విజ్ఞప్తి మేరకు భద్రతా సమస్యల కు సంబందించి వెంటనే చర్యలు తీసుకుంటుంది. ఆ కమిటీ చర్యలు తీసుకోకపోతే దానిని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే అది అవసరాన్ని బట్టి కమిటీని ఆదేశించి చర్యలు తీసుకుంటాము.

( అంతరాయం)

మిస్టర్ స్పీకర్: సభ్యుల రక్షణ కొరకు ఫ్లోర్ లీడర్స్ మీటింగుకు పిలిచాము. నిన్న జరిగిన సంఘటన కడప జిల్లాలో జరిగింది. ఇంకొకటి సభ్యుల రక్షణ విషయం . రాయలసీమ ప్రాంతంలో జరుగుతున్న కొన్ని సంఘటనలపై మినిస్టరుగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. క్లారిఫికేషన్స్ అడిగారు. విషయాలను స్ట్రెంతెన్ చేసుకోవడానికి ఫ్లోర్ లీడర్స్ మీటింగులో సభ్యుల రక్షణ విషయం, ప్రత్యేకంగా కొందరు సభ్యుల రక్షణ గురించి అడిగారు. అటువంటి సభ్యులు ఎవరెవరున్నారో we can personally discuss.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: మీరే చూశారు. ఈ హౌస్‌లో ఫ్లోర్ లీడర్స్ అందరూ చెప్పారు. దయాకర్‌రావుగారి విషయం, పరిటాల రవి విషయం, కేశవ్ గురించి త్రెట్ ఉంది. దాని గురించి డిస్కస్ చేద్దాము. కనీసం వారికి ఒక అవకాశం ఇవ్వాలి. ముఖ్యమంత్రిగారు కూడా వింటారు. కనీసం దాదాపు చర్యలు తీసుకోవడానికి ఉపయోగపడుతుంది. కనీసం వారికి ఒక అవకాశం ఇచ్చి వినండి. మా పార్టీ నుండి వినండి.

మిస్టర్ స్పీకర్: చంద్రబాబుగారు, మీరు మూడు పేర్లు చెప్పారు. ఇటు వైపు కొంతమంది ఉన్నారు. ఇంకా కొంతమంది సభ్యులున్నారు. సభ్యులకు రక్షణ కల్పించడానికి ఫ్లోర్ లీడర్స్ మీటింగులో ఏ పార్టీకి సంబందించిన వారైనా వారి యొక్క ఫ్లోర్‌లీడర్సు, ఫ్లోర్ లీడర్స్ మీటింగులో తెలిపినట్లయితే we can sort them out. If I start allowing now, there will be so many Members. నాకు త్రెట్ ఉంది, నాకు త్రెట్ ఉంది అని అంటారు. ఒక మెంబర్‌కు అవకాశం ఇచ్చి ఇంకొక మెంబర్‌కు అవకాశం ఇవ్వకుంటే బాగుండదు. పర్సనల్ విషయం కాని, సభ్యుల రక్షణ విషయం కాని , నేను స్వయంగా I will take up in tomorrow's Floor Leaders' meeting.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ప్రధానమంత్రిగారికి, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు ఒక రిప్రజెంటేషన్ ఇచ్చాను. దయాకర్ రావుగారు మాట్లాడుతానని అన్నారు. ముఖ్యమంత్రిగారున్నారు. నేను మూడు పేర్లు చెప్పాను. వారి పేర్లు ఫ్లోర్ లీడర్స్ మీటింగులో పెడతాను. ముఖ్యమంత్రిగారు తప్పకుండా ప్రొటెక్ట్ చేస్తాను, రక్షణ ఇస్తాను అని అంటే నాకు అభ్యంతరం లేదు. వారిని మాట్లాడనివ్వండి. ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు హౌస్‌లో లేని మెంబర్స్ సెక్యూరిటీ గురించి సెక్యూరిటీ ఇప్పించిన సందర్భాలు చాలా ఉన్నాయి. కనీసం ఈ హౌస్‌లో ఉన్న వారికి సెక్యూరిటీ త్రెట్ ఎక్కడ ఉంది? కనీసం మీరు ఆ బాధ్యత తీసుకుంటానని అంటే నాకు అబ్జక్షన్ లేదు . ఆ ముగ్గురు మెంబర్సుకు రక్షణ ఇస్తామంటే మంచిది.

294 మంది సభ్యులకు ఇవ్వండి. ప్రత్యేకంగా ముగ్గురి పేర్లు చెప్పాను కాబట్టి వారికి ప్రత్యేక రక్షణ కల్పిస్తామంటే మాకు అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్: ఎవరికైతే ప్రత్యేక రక్షణ కావాలని కోరుతున్నారో, వారి గురించి ఆ పార్టీనుండి ఆ సభ్యునికి రక్షణ కావాలనే విషయం ఫ్లోర్ లీడర్స్ మీటింగులో పెట్టండి.

మ.1.30

మిస్టర్ స్పీకర్ : రేపు ఫ్లోర్ లీడర్స్ మీటింగులో ఏ పార్టీకి సంబంధించిన వారైనా మాట్లాడవచ్చు.

డా.వై.యస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, రక్షణ విషయంలో ఏ సభ్యుడికి ఎంత అవసరమో అంత ఇవ్వడంలో ఏ మాత్రం ఇబ్బంది లేదు. తప్పనిసరిగా ఇస్తాము. ప్రతిపక్ష నాయకుడికి ఈ రోజున నాకంటె ఎక్కువ సెక్యూరిటీ వుంది. I personally feel that he needs more security than me. నాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. తప్పనిసరిగా ప్రతిపక్ష నాయకుడికి ఎంత సెక్యూరిటీ ఇవ్వాలో, ఎంత అవసరముందో అంత సెక్యూరిటీ ఇస్తాము. వారు చెప్పిన శాసనసభ్యులకు ఎంత సెక్యూరిటీ అవసరమో తప్పనిసరిగా అంత సెక్యూరిటీ ఇస్తాము. వారి పేర్లు చెప్పమనండి. మీరు ఫ్లోర్ లీడర్స్ మీటింగుకి పిలిచారు.We will give adequate security to every one concerned. లింగమనేనిపల్లె అనే గ్రామం పేరు నేను వినడం చాలా తక్కువ. It is such a small village having the population of just 40 people. కడప జిల్లాలో ఈ గ్రామం వున్నది. కాని ఆ జిల్లాలో ఏ మండలంలో వున్నదో కూడా నాకు తెలియదు. ఆ గ్రామంలో మొత్తం 40మంది జనాభా వున్నారు. 10,15 కుటుంబాలు వున్నాయి. ఆ 10,15 కుటుంబాలలో రెండు సంవత్సరముల క్రితం రెండు మర్డర్స్ జరిగాయి. జంట హత్యలు జరిగాయి. ఈ రోజున నలుగురు వున్నారు. అసలు ఆ గ్రామంలోకి వెళితే మగవాళ్లు కనబడకుండా కేవలం వితంతువులే కనబడే పరిస్థితి వుంది. ఇది చాలా బాధాకరం. ఔ్హ ఞ్చుజాజా టజీట్ఛ ఛౌర్చ్టిజ్చి ఞౌజాజ్జీజీఛిట దీనికి ప్రతి ఒక్కరమూ బాధపడవలసిన అవసరముంది, సిగ్గుపడవలసిన అవసరముంది. ఇది ఎంతో బాధాకరమైన పరిస్థితి. ఇటువంటి వాటికి రాజకీయ రంగులు పులమడం ఎందుకు అని చెబుతున్నాను. ఆ గ్రామానికి సంబంధించి వున్న 10,15 కుటుంబాలలో ఏ పార్టీకి సంబంధించిన వారు వున్నా వారికి న్యాయాన్ని చేకూర్చవలసిన అవసరముంది. నిన్న జరిగిన ఈ ఇస్యూ డెఫినెట్‌గా నాన్-పొలిటికల్ ఇస్యూ. ఆ ఇస్యూ జరిగిన తరువాత స్టేట్‌మెంట్ ఇచ్చాము. ఆ పర్టిక్యులర్ ఇస్యూకి సంబంధించిన దానిలో నలుగురు హత్య కావించబడ్డారు, ఇద్దరు గాయాలపాలయ్యారు. ఈ ఇస్యూకి సంబంధించిన సాక్షులు చెప్పిన దాని ప్రకారం వారు ఏ పార్టీకి సంబంధించిన వారు కాదు. ఇది కేవలం గ్రామ కక్ష్యల వల్లనే జరిగిందని చెప్పడం జరిగింది. నా దృష్టిలో ఇది చాలా ముఖ్యమైన విషయం. ఈ ఇన్సిడెంట్ జరిగిన తరువాత నాకు తెలిసిన వెంటనే ఇది పోలీసులకు సంబంధించి, they way laid జరిగిందా అని స్పెసిఫిక్‌గా వెంటనే ఎంక్వయిరీ చేశాము. పోలీసులు నాతో చెప్పిన దాని ప్రకారం ఇది dereliction of duty కానే కాదు. గతంలో రెండు సంవత్సరముల క్రితం ఒక డబుల్ మర్డర్ కేసు జరిగింది. ఎక్యూజ్‌డ్ అయినవారు they are living in the neighboring town of Tadipatri. ఇది యాక్చువల్‌గా కడప జిల్లా బార్డర్‌లోని కొండాపురం అనే మండలంలో వుంది. ఆ మండలానికి సంబంధించిన వారు సెక్యూరిటీ కోసమో, ఇంకొక దాని కోసమో ఆ వూరిలో వుండలేక, వూరు విడిచి 15,20 కుటుంబాలతో గడచిన రెండు సంవత్సరముల నుండి వారు తాడిపత్రిలో వుంటున్నారు. తరువాత ఈ ఇన్సిడెంట్‌లో వాళ్లు ఫలానా రోజుకు కోర్టు వాయిదాకు వస్తారని చెప్పి కోర్టుకు వెళ్లారు. అంతకు ముందు హత్య కావించబడిన వారికి సంబంధించిన వారు వీళ్లు తప్పనిసరిగా కోర్టుకు వస్తారని చెప్పి కాచుకొనివున్నారు. ఇందులో ఏ విధంగానూ ఏ ఒక్క ఆఫీసరునూ తప్పు పట్టడానికి వీలులేదు. ఏ ఒక్క ఆఫీసరైనా ఈ సంఘటనకు సంబంధించి బాధ్యుడుగా వుంటే వారి పేరును తప్పనిసరిగా చేర్చేవాళ్లము. అందువలన మేము కోరేది ఏమిటంటే ఇటువంటి విషయాలలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలి. చట్టం అనే భయం,భక్తి వుంటే న్యాయం చేయవలసిన అవసరముంది. ఇటువంటి విషయాలు జరిగిన తరువాత కూడా ఈ హత్య జరిపించిన వారిలో, ఎలేజ్డ్ ఎక్యూజ్డ్ లో చట్టం అంటే

భయం వుండేటట్లు పోలీసులు వ్యవహారం చేయవలసిన అవసరమున్నది.There will not be any sort of compromise as far as the safety is concerned. ఆ విధంగా వుండాలని చాలా గట్టిగా మేము కోరుతున్నాము. శాంతి,భద్రతలు నిర్వహించే విషయంలో ఎక్కడైనా ఇటువంటివి జరుగుతూనే వున్నవి. నాకు తెలిసినంతవరకు మా కడప జిల్లాలోనే మొట్టమొదటి బాంబు పేలుడు సంఘటన జరిగింది. ఇది బహుశా 1930లో జరిగిందనుకుంటాను. మొదటి రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలోనే కడప జిల్లాలో బాంబు పేలుళ్లు జరిగాయి. అప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి సంబంధించి కూడా బాంబులు లేవనుకుంటాను. కొంతమంది సభ్యులు అన్నట్లుగా chronic backwardness is also one of the reasons. . Idle mind is a devil's workshop. పనిలేనితనం, వెనుకబాటుతనం మొదలైనవి ఇటువంటి వాటికి కారణాలు. చిన్న చిన్న వాటికి కూడా ఖూనీలు చేసుకున్న వారు వున్నారు. వాటి గురించి వింటేనే బాధ కలుగుతుం¨.As a Government, we are totally committed for maintaining the law and order in the state. ఎట్టి పరిస్థితులలోనైనా లా అండ్ ఆర్డర్ మెయింటెయిన్ చేస్తాము. రేపు మీటింగ్ జరగబోతుంది. Let the Leader of the Opposition say that ఫలానా వారికి అడిషనల్ సెక్యూరిటీ కావాలని చెప్పమనండి. దానికి సంబంధించి స్టేట్ సెక్యూరిటీ రివ్యూ కమిటీ వుంది. దానికి సంబంధించి వాళ్ల రిపోర్టులు కూడా చూస్తాము. వాళ్ల రిపోర్టులు లేకున్నా ప్రతిపక్ష నాయకుడు అడిగితే We will definitely consider the best possible efforts to provide needful security to all the members. శాసనసభ్యులే కాకుండా, మాజీ శాసనసభ్యులకు, ముఖ్యమైన పొలిటికల్ పీపుల్‌కు సెక్యూరిటీ ఇచ్చే విషయంలో ఏ మాత్రం వెనుకాడమని మనవి చేస్తున్నాను.

(INTERRUPTIONS)

మిస్టర్ స్పీకర్ : We will take it up tomorrow. మరలా డిమాండ్స్ వున్నాయి. దీని గురించి ఇప్పుడే ముఖ్యమంత్రి గారు చెప్పారు. రేపు ఫ్లోర్ లీడర్స్ మీటింగు వుంది. I am sorry. I called Chandra Babu Naidu garu. స్టేట్‌మెంట్‌లో ఏముందో ముఖ్యమంత్రిగారు ఇప్పుడే చెప్పారు. మరలా అందరికీ చెబుతున్నారు. రేపు ఫ్లోర్ లీడర్స్ సమావేశానికి పిలిపించి, ఆ సమావేశంలో సభ్యులలో ఎవరెవరికి ప్రత్యేకమైన రక్షణ కావాలంటే వారికి ఇవ్వడం జరుగుతుంది. Nothing more than this will be allowed.

The House is adjourned to meet again at 4.00 P.M. today.

(The House then adjourned at 1.37 P.M. to meet again at 4.00 P.M.)

( సభ సాయంత్రం గం.4.00 లకు ప్రారంభమయినది.)
(గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## 2004-2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)పై చర్చ

మిస్టర్ స్పీకర్: డిమాండ్స్. నరేంద్ర కుమార్ గారూ మాట్లాడండి.

శ్రీ డి. నరేంద్ర కుమార్ః అధ్యక్షా, ఈ నాడు రాష్ట్రంలో పంట భూముల పరిమాణాన్ని ఒక సారి చూస్తే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పుడు 1956లో ఈ రాష్ట్రంలో నెట్ సోర్ ఏరియా 113.7 లక్షల హెక్టార్లు ఉంటే, 1983-84లో చూస్తే, 114.35 లక్షల హెక్టార్లకు మాత్రమే రావడం జరిగింది. నేను మొన్న మాట్లాడినప్పుడు చెప్పాను. రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు, రాష్ట్రంలో మనం ఆధారపడిన ప్రధానమైన ఆనకట్టలలో నీరు లేని సమయాలలో మన యొక్క నెట్ సోర్ ఏరియా ఫిగర్స్ ఒకసారి చూస్తే, కరవు వచ్చిన సంవత్సరాలలో ఆలోచిస్తే, 1999-2000 వ సంవత్సరంలో 107.05 లక్షల హెక్టార్లకు పడిపోయింది. 2001-02 లో 105.25 లక్షల హెక్టార్లకు తగ్గడం జరిగింది. 2002-03లో చూస్తే, 97.30 లక్షల హెక్టార్లకు పడిపోవడం జరిగిందనే విషయం సభ దృష్టికి తెస్తున్నాను. అదే విధంగా ఇటువంటి వర్షాభావ పరిస్థితుల వల్ల ఈ రాష్ట్రంలో ఎందుకూ పనికి రాని భూములు, ఉపయోగించని భూముల వివరాలు చూస్తే, గత రెండు సంవత్సరాలలో 2001-02లలో 30.08 లక్షల హెక్టార్లకు వచ్చింది. 2002-03 సంవత్సరానికి 35.07 లక్షల హెక్టార్లకు వచ్చి ఫ్యాలో ల్యాండ్స్ గా ఉండడం జరిగింది. ఒకసారి గ్రాస్ ఏరియా ఇరిగేటెడ్ చూస్తే 1994-95వ సంవత్సరంలో 51.8 లక్షల హెక్టార్లు ఉంది. 1998-99కి వచ్చేసరికి 69.12 లక్షల హెక్టార్లు గ్రాస్ ఏరియా ఇరిగేటెడ్ ఉంటే,గత రెండు సంవత్సరాలలో 2001-02కి వచ్చే సరికి 55.49లక్షల హెక్టార్లకు తగ్గిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను. 2002-03 నాటికి 45.36 లక్షల హెక్టార్లకు పడిపోయిన పరిస్థితిని ఒకసారి మనందరం ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేస్తున్నాను. ఈ నాడు మనందరం ఆలోచించాలి. రాష్ట్రంలో వ్యవసాయం అనేది పూర్తిగా వర్షాధార వ్యవసాయంగా ఉంది. ప్రధాన ఆనకట్టలలో నీరు లేకపోతే, వ్యవసాయ విస్తీర్ణం ఏ విధంగా తగ్గుతుంది, గ్రాస్ ఇరిగేటెడ్ ఏరియా ఏ విధంగా తగ్గుతుంది అనేది ఆలోచిస్తే, చాలా ఆందోళన కలిగించే విషయం. గ్రాస్ ఇరిగేటెడ్ ఏరియా తగ్గిపోతే, ఏ విధంగా ఇరిగేట్ అవుతుందనేది ఆలోచిస్తే, కెనాల్స్ క్రింద ఆధారపడిన ఆయకట్టు క్రమంగా తగ్గుతోంది. 2001-02లో 20.89 లక్షల హెక్టార్లు ఉంటే, 2002-03 కి వచ్చే సరికి, 14.5 లక్షల హెక్టార్లు మాత్రమే కెనాల్స్ ద్వారా ఇరిగేట్ అయిన పరిస్థితి ఉంది. ఒకసారి ఆలోచిస్తే, బావులు, బోర్స్ మీద ఆధారపడిన వ్యవసాయం గురించి ఆలోచిస్తే, క్రమంగా పెరుగుతున్న పరిస్థితి గురించి గుర్తు చేసుకోవాలని కోరుతున్నాను. 1994-95లో 20.57 లక్షల హెక్టార్ల ఉంటే, 2001-02లో 26.18 లక్షల హెక్టార్లకు చేరిన విషయం ఆలోచించాలని కోరుతున్నాను. ఈ మధ్య పత్రికలలో వచ్చిన అంశాలను దృష్టిలో పెట్టుకుంటే, చాలా మంది రైతులు వారి ఆవేదన తెలిపారు. ఒకే పొలంలో ఒక రైతు వివిధ చోట్ల బోర్ వేసినా నీరు రాక, నష్ట పోయిన వాస్తవ పరిస్థితి కూడా మనందరం తెలుసుకోవాలి. ఆలోచించాలి. వర్షాభావ పరిస్థితులు ఈ విధంగా ఉంటే, ఒక దాని మీద ఆధారపడి ఏ విధంగా మన రాష్ట్రంలో పరిస్థితులు నెలకొని ఉన్నాయో మనందరం గుర్తు చేసుకోవాలి. వర్షాలు బాగా ఉండి, డ్యామ్‌లలో నీరు ఉండి, వ్యవసాయానికి ఉపయోగంగా ఉన్నప్పుడు తిండి గింజల ఉత్పత్తి చూస్త, 1998-99లో ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత అధికంగా 149.05 లక్షల టన్నులను సాధించాము. 2000-01లో 160.2 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించుకున్న పరిస్థితి ఒకసారి సభ దృష్టికి తెస్తున్నాను. గత సంవత్సరం ఏ విధంగా పరిస్థితులు ఉన్నాయో, ఈ సంవత్సరం కూడా అదే విధమైన పరిస్థితులు రాష్ట్రంలో ఉండడం వాస్తవం అనేది గుర్తు చేసుకోవాలి. ఒకసారి ఆలోచిస్తే, నా వద్ద గల సమాచారం ప్రకారం మా జిల్లాలో సాగర్ కుడి కాలువ క్రింద 1999-2000 లో 10.8 లక్షల ఎకరాల మాగాణి కానీ మెట్ట కానీ సాగులోకి వస్తే, 2002ఉ03లో 2.2 లక్షల ఎకరాలకు వచ్చింది. 2003-04లో 4.25 లక్షల ఎకరాలు మాత్రమే సాగులోకి వచ్చిన పరిస్థితి గుర్తుంచుకోవాలి. మనందరం ఆలోచించవలసిన అవసరం ఉంది. మనకి అన్ని రకాలుగా వర్షాలు అనుకూలించి, మన ప్రాజెక్టులలోకి నీరు వస్తే తప్ప, వ్యవసాయం ముందుకు పోని పరిస్థితి అని గుర్తు చేసుకోవాలి. చాలా మంది సభ్యులు మాట్లాడారు. గ్రాస్ ఇరిగేటెడ్ ఏరియా తగ్గిపోవడం కానీ, పంట విస్తీర్ణం తగ్గిపోవడం కానీ, వీటిని దృష్టిలో పెట్టుకుని గత ప్రభుత్వం విఫలమయిందని వివిధ సభ్యులు మాట్లాడడం జరిగిందని సభ దృష్టికి తెస్తున్నాను. ప్రకృతి ఎవరి చేతిలోను ఉన్నది కాదు. ప్రకృతి సహకరించక పోతే, ఏ ప్రభుత్వము ఏమీ చెయ్యలేదనేది ఈ నాడు ప్రభుత్వం ముందు కనిపించే వాస్తవం. ప్రకృతి అనుకూలించక పోతే, వర్షాలు పడక పోతే, బావులలో నీరు లేకపోతే, డ్యామ్‌లలోకి నీరు రాకపోతే, ఏ ప్రభుత్వం ఎంత డబ్బు ఖర్చు చేసినా, నీరు రాదు. వర్షాలు రావు. మేఘమధనం మీద కొంత వరకే ఫలితాలు వస్తాయి కానీ పూర్తి స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా ముందుకు పోతేమనే వాస్తవాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలి. వ్యవసాయానికి అతి ప్రధానమయినది పెట్టుబడి. వ్యవసాయంలో రైతు ఏ పద్ధతిలో ముందుకు పోవాలన్నా, వ్యవసాయంలో రైతు ఎరువులు,

విత్తనాల కొనుగోలు, కూలీలకు డబ్బు ఇవ్వాలన్నా, రైతుకు పరపతి లేకుండా వ్యవసాయం ముందుకు నడవదు. ఇది రెండవ ప్రధానమైన అంశమని ప్రభుత్వం గుర్తు ఉంచుకోవాలి. మొన్న సభలో ఒక బిల్లు రావడం జరిగింది. ఈ ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తుల నుండి తీసుకున్న రుణాలపై మారిటోరియం మీద బిల్లు తెచ్చారు. ఒక్క నిమిషం ఆలస్యమయినా, రైతుల ఆత్మహత్యలకు తోడ్పడినట్లు అవుతుందని, వెంటనే ఈ బిల్లును ఆమోదించాలని, ఏ మాత్రం జాప్యం చేసినా, రైతులు ఇబ్బందులలో పడతారని చెప్పిన విషయం గుర్తు చేస్తున్నాను. పునరాలోచన చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ నాడు మారిటోరియం విధించిన తరువాత, ఏ విధమైన పరిస్థితులు గ్రామలలో ఉన్నాయో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఏ విధమైన పరిస్థితులలో గ్రామాలలో రైతాంగం ఉందో చూడాలి. చాలా దయనీయమైన పరిస్థితులు ఉన్నాయి.  అధ్వాన్న పరిస్థితులలోకి రైతాంగం నెట్టబడి ఉన్నారనే విషయం మీ దృష్టికి తెస్తున్నాను. మా జిల్లాలో వివిధ పత్రికలలో చాలా వార్తలు వచ్చాయి. ఒక సారి వాటిని ప్రభుత్వానికి చదివి, వినిపిస్తాను. '' ఎవరి కోసం ఈ మారిటోరియం'' అని చెప్పారు. ప్రైవేటు వ్యక్తులు కాకుండా వాణిజ్య బ్యాంకుల రుణాల మీద మారిటోరియం విధిస్తే, రైతుకు ఉపయోగం కానీ ప్రైవేటు వ్యక్తుల రుణాల మీద విధిస్తే రైతులకు మేలు జరగదు అనే అభిప్రాయాన్ని చాలా మంది రైతులు కూడా చెప్పారు.

సా. 4.10

కొందరు చెప్పారు. ఈ వాణిజ్య బ్యాంకులలో కానీ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకులలో తీసుకున్న బాకీల సంగతి ఏమిటని అడుగుతున్నారు. ఈ నాడు మన ప్రభుత్వం ద్వారా ఇచ్చిన రుణ విధానం గురించి ఆలోచిస్తే, 20 శాతం నుండి 30 శాతం వరకే రుణం ఇచ్చే పరిస్థితి ఉంది. ఎక్కువ మంది ప్రైవేటు వ్యక్తుల నుండి కానీ సహచర రైతుల వద్ద కానీ బయట నుంచి కానీ తెచ్చుకునే రుణాల మీదనే ఆధారపడి ఉన్నారు. కొందరు రైతులు చెబుతున్నారు. రెంటికీ చెడిన పరిస్థితులలో ఉన్నామని అంటున్నారు. మారిటోరియం విధించడం వల్ల గ్రామాలలో రైతులకు అప్పులు పుట్టడం లేదు.  తెచ్చిన అప్పు తీర్చకుండా, క్రొత్త అప్పులు లేక, సాగుకి పెట్టబడి ఏ విధంగా తెచ్చుకోవాలో అనే ఆవేదనతో రైతాంగం ఉన్నదన్న వాస్తవాన్ని గుర్తు చేసుకోవాలి. వివిధ పత్రికలలో ఎడిటోరియల్స్ వచ్చాయి. '' మారిటోరియం మాకు వద్దు'' అని చాలా మంది రైతులు అంటున్నారు. చాలా మంది రైతులకు సంస్థాగత రుణాలు 30 శాతం ఉంటే, 70 శాతం బయట వ్యక్తుల రుణాల మీద జీవనం సాగిస్తున్న విషయం మీ దృష్టికి తెస్తున్నాను. అప్పు పుట్టక, సాగు సాగని పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఈ విషయం ఆలోచనలో పెట్టుకోవాలి. ఈ నాడు మారిటోరియం వల్ల పెనం మీద నుంచి పొయ్యిలో పడిన పరిస్థితిగా ఉంది. ప్రభుత్వం ఆల్టర్నేటివ్ పరిస్థితి గురించి ఆలోచించిందా? రైతాంగానికి తగిన విధంగారుణాలు రాని పరిస్థితి ఉంటే, ఆల్టర్నేటివ్ యంత్రాంగాన్ని ఏ విధంగా ఏర్పాటు చేశారు?  రైతులకు క్రొత్త రుణాలు ఇవ్వడానికి ఏ మేరకు ప్రభుత్వం ఈ సహకార వ్యవస్థ ద్వారా కానీ, బ్యాంకుల వ్యవస్థ ద్వారా కానీ ఇప్పటి వరకూ రుణాలు ఇవ్వగలిగారు అనేది ఆత్మపరిశీలన చేసుకోవాలి. మొన్న కూడా ఈ చర్చ సందర్భంగా చెప్పారు. ఆప్కాబ్ ద్వారా ఒక ఆర్డర్ ఇచ్చారు. విల్‌ఫుల్‌గా డబ్బు కట్టని బారోయర్స్ ఉంటే, వారి నుండి డబ్బు వసూలు చెయ్యాలని అన్నారు. క్రింది స్థాయి సహకార అధికారులు, క్రింది స్థాయి రైతుల మీద వత్తిడి తెచ్చి, రుణాలు కట్టుకుంటున్న పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. ఒక వైపున చెబుతున్నారు. రెండవ వైపున వత్తిడి చేసి, వసూళ్ల కోసం ప్రయత్నం చేసే పరిస్థితిని గుర్తుంచుకోవాలి. అదే విధంగా కరవు మండలాలలో రుణాల వాయిదాకు సంబంధించి, మా గుంటూరు జిల్లా విషయం ఆలోచిస్తే, నేను కూడా చూశాను – మా వద్ద 57 మండలాలు ఉంటే 53 మండలాలలో రుణాల రీషెడ్యూల్ కోసం ఇచ్చామన్నారు. ఈ నాడు జిల్లా స్థాయిలో కలెక్టర్ల సమావేశం పెడితే చెప్పిన అంశాలు చూడండి. గతంలో రైతాం గానికి ఇస్తామన్న రుణాలు, రుణ పరిమాణాల విషయంలో రు. 1000, రు. 2000, రు. 3000 రుణాలను పంట వారీగా పెంచారు కానీ క్రొత్త అప్పులు రైతాంగానికి వచ్చే పద్ధతి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోలేదు. ప్రకటించని కరవు మండలాలు మా జిల్లాలో నాలుగు మిగిలాయి. ఆ మండలాల స్థితిగతులు ఆలోచించాలి. నూజెండ్ల, ఎడ్లపాడు, మాచెర్ల, అమరావతిలను మినహాయించారు. మిగతా మండలాలలో ఉన్న కరవు కంటే ఈ నాలుగు మండలాలలో తక్కువ కరవేం లేదు. మిగతా మండలాల రైతుల పరిస్థితి కంటే ఈ నాలుగు మండలాల రైతుల పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు.  కనుక ఈ నాలుగు మండలాలను కూడా ప్రకటించిన రీషెడ్యూల్ పరిధిలోకి వచ్చే విధంగా చెయ్యాలి. రాష్ట్రంలో

ప్రభుత్వం స్టేట్ లెవెల్‌లో బ్యాంకుల మీటింగ్ పెట్టి, రీషెడ్యూల్‌ను ప్రకటించారు. లక్ష్యాలు ఎక్కువగా తీసుకున్నారు. రు. 11 వేల 205 కోట్లు రుణాలు ఇచ్చే విధంగా తీసుకున్నాము. ఒక సారి ఆలోచించాలి. మనకు ఎంత సమయం ఉంది? బ్యాంకులు రుణాలు ఇచ్చినా, సహకార వ్యవస్థ ద్వారా రుణాలు ఇచ్చినా కేవలం ఈ నెలలోనే ఇచ్చే అవకాశం ఉంది.
సా. 4.20

అవసరమైన సమయంలో ఈ సంస్థలు రుణాలు యివ్వకపోతే , అందువల్ల రైతులకు ఎటువంటి మేలు జరగదని విజ్ఞప్తి చేస్తున్నాను. స్టేట్ లెవెల్‌లో బ్యాంకర్స్ ద్వారా చేసిన నిర్ణయాన్ని త్వరితగతిన గ్రామాల్లో అమలుజరిగే విధంగా జిల్లా స్థాయిలో సమీక్షించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాడు మనం ఒక విషయం ఆలోచించవలసిన అవసరం వుంది. మా జిల్లాలో స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ సమావేశం జరుగగా, మా జిల్లాలో రుణాల పరిణామాన్ని పెంచి రుణాన్ని రు. 852 కోట్లుగా నిర్ణయించారు. రు. 187 కోట్లు టెర్మ్ లోన్స్‌గా నిర్ణయించారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన బ్యాంకర్స్ సమావేశం రు. 852 కోట్లకు అదనంగా అదనంగా రు.300 కోట్లు పెంచి మా జిల్లాలో రు. 1152 కోట్లు యివ్వాలని రాష్ట్రస్థాయి బ్యాంకర్స్ నిర్ణయించిన విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. జిల్లా స్థాయిలో రు. 852 కోట్లు యివ్వాలని వారు నిర్ణయిస్తే , అదనంగా మరొక రు. 300 కోట్లు కలిపి మొత్తం రు. 1152 కోట్లు ఆచరణలొ ఎలా యివ్వగలరు? గత అనుభవాలు చూసుకున్నా , ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా 60 నుండి 65 శాతం మించి జిల్లాలో రుణాలు యిచ్చిన పరిస్థితి లేదనే విషయం గుర్తు చేస్తున్నాను. ఈనాడు రైతాంగం తీవ్ర దుర్భిక్ష పరిస్థితిలో వున్నారు. గతంలో ప్రభుత్వం కొన్ని ప్రయత్నాలు చేసిన విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం కరువు మండలాల్లో నూటికి నూరు శాతం వడ్డీ రాయితీని యిచ్చిన పరిస్థితిని గుర్తు చేస్తున్నాను. కరువు లేని మండలాల్లో 5 శాతం వడ్డీ రాయితీని తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటించిన విషయం మీకు తెలియజేస్తున్నాను. ఎంతో కాలంగా రైతులు చెల్లించవలసిన అపరాధ వడ్డీ రాయితీమీద 3 శాతం రాయితీ యిచ్చాము. ఆ విధంగా రు. 180 కోట్లు వివిధ రాయితీల క్రింద యిచ్చిన విషయం గుర్తు చేస్తున్నాను. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత గతంలో రైతాంగం తీసుకున్న 5 శాతం వడ్డీ రాయితీ మాత్రమే పొడిగించిన విషయం గుర్తు చేస్తున్నాను. అది కూడా జూన్ నెలాఖరువరకు యిచ్చారు. రైతాంగం పరిస్థితులను దృష్టిలో వుంచుకొని రాబోయే రోజుల్లో దాన్ని పొడిగించవలసిన అవసరం ఎంతయినా వుందనే విషయం మీకు గుర్తు చేస్తున్నాను. ఒకసారి మనం ఆలోచిస్తే ఈ రాష్ట్రంలో వున్న రుణపంపిణీ స్థితిగతులను గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. 1992-93 సంవత్సరంలో ఎగ్రికల్చర్ క్రెడిట్ రు. 1756 కోట్లు వుండగా, 2002-03 నాటికి అది రు. 10,925 కోట్లకు చేరిందనే వాస్తవం మనం గుర్తించవలసిన అవసరం వుంది. గ్రామీణ స్థాయి బ్యాంక్స్ కావచ్చు, వాణిజ్య బ్యాంక్స్ కావచ్చు, సహకార బ్యాంకులు కావచ్చు, ఏవయినా సరే ఆనాటికి, ఈనాటికి ఎగ్రికల్చర్ క్రెడిట్ ఎంత శాతం వరకు పెంచి యిచ్చాయనేది గమనించాలి. కోఆపరేటివ్ సొసైటీస్ ద్వారా 1993-94 సంవత్సరంలో దాదాపు 3 లక్షల 48 వేల 783 లోన్స్ అడ్వాన్స్ చేస్తే 2000-01 నాటికి 7 లక్షల లోన్స్ పంపిణీ చేసిన విషయం గుర్తు చేస్తున్నాను. వైయస్. రాజశేఖరరెడ్డి గారి పాదయాత్రల సందర్భంగా వారు చెప్పిన విషయాల ప్రెస్ కటింగ్ చదివి వినిపిస్తాను. వారి 63వ రోజు పాదయాత్ర సందర్భంగా శ్రీకాకుళం జిల్లా , బూర్జం మండలంలోని తోటవాట ఏరియాలో రైతాంగానికి హామీ యిచ్చిన విషయం వారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈనాడు సహకార రుణాల వడ్డీ రేటు ఎంతయితే వుందో దాన్ని మూడు లేక రెండు శాతానికి తగ్గిస్తామని తెలియజేశారు. వాణిజ్య బ్యాంకుల నుండి రైతులు తీసుకునే రుణాలపై వడ్డీని తగ్గించడానికి తమ ప్రభుత్వం సబ్సిడీ యిస్తుందని రాజశేఖరరెడ్డిగారు చెప్పిన విషయం గుర్తు చేస్తున్నాను. వారు యింకొకమాట కూడా చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అధికారానికి వస్తే రైతాంగం యొక్క ఆర్థిక పరిపుష్టి కోసం వారు బకాయిపడ్డ సహకార రుణాలను కూడా రద్దుచేస్తామని చెప్పడం జరిగింది. ఎంతమటుకు రద్దు చేస్తారని అడుగుతే అప్పటి రైతుల ఆర్థిక పరిస్థితి మీద ఆధారపడి వుంటుందనే విషయం వారు చెప్పడం జరిగింది. నేను ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను ఆనాడు రాజశేఖరరెడ్డిగారు చెప్పిన విధంగా చేస్తారా? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చింది. రైతాంగం పరిస్థితుల్లో గతానికి , ఇప్పటికీ తేడా ఏమీ లేదనే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. రైతాంగం యొక్కఆర్థిక స్థితిగతులను దృష్టిలో వుంచుకొని ఆనాడు యిచ్చిన హామీని ఖచ్చితంగా నెరవేరుస్తారా అని అడుగుతున్నాను. వాణిజ్య బ్యాంకుల రుణాల

విషయంలో ప్రభుత్వం ఖచ్చితంగా సబ్సిడీ యివ్వాలని కోరుతున్నాను. రైతుల ఆర్థిక పరిపుష్టిని బట్టి సహకార రుణాలను రద్దుచేస్తామని చెప్పిన హామీని దృష్టిలో వుంచుకొని , ఈనాడు రైతాంగం తీవ్ర ఆర్థిక యిబ్బందుల్లో వున్నందువల్ల , తీవ్ర సంక్షోభంలో వున్నందువల్ల , ఆనాడు రాజశేఖరరెడ్డిగారు చేసిన వాగ్దానం ప్రకారం సహకార రుణాలను కూడా పూర్తి స్థాయిలో మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. నేను ప్రభుత్వాన్ని ఒకటే కోరుతున్నాను. ఈనాడు రైతాంగం విషయంలో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో వుంచుకొని ప్రత్యేక ప్యాకేజ్‌తో ప్రభుత్వం ముందుకు రావలసిన అవసరం ఎంతయినా వుందని విజ్ఞప్తి చేస్తున్నాను. మొన్న కూడా మారటోరియం గురించి చర్చ జరిగినప్పుడు కమ్యూనిస్టు మిత్రులు రుణ విమోచన చట్టాన్ని అమలు చేయాలని కోరడం జరిగింది. ఈనాటి ప్రత్యేక పరిస్థితుల్లో రుణవిమోచన చట్టాన్ని అమలుచేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. గ్రామీణ రైతాంగం యొక్క ఆర్థిక స్థితిగతులను, నేటి సంక్షోభాన్ని దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం ప్రత్యేక పరపతి విధానాన్ని రూపొందించవలసిన అవసరం వుంది. ప్రభుత్వ పరంగా రైతాంగానికి రుణవిముక్తి కలిగే విధంగా నిధులు యివ్వవలసిన వాస్తవ పరిస్థితి ఈనాడు వుంది. బ్యాంక్స్ 18 శాతం వ్యవసాయానికి రుణాలు యివ్వవలసిన పరిస్థితి వుంది. కానీ అంత శాతం బ్యాంక్స్ వ్యవసాయిక రుణాలు యివ్వడం లేదు. నిన్నగాక మొన్న కేంద్రం బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. కేంద్రంలోను, రాష్ట్రంలోను వ్యవసాయమే ప్రధాన రంగమని చెబుతున్నాము. ఏ ప్రభుత్వానికైనా దిక్సూచి రైతు అని కేంద్రం, రాష్ట్రాలు చెబుతున్నాయి. ఈనాడు వాణిజ్య బ్యాంకులు యిస్తున్న 18 శాతం వ్యవసాయిక రుణాలు కాకుండా , రైతాంగంయొక్క ఈనాటి పరిస్థితులను దృష్టిలో వుంచుకొని , వారి ప్రత్యేక అవసరాలను దృష్టిలో వుంచుకొని 50 శాతానికి పెంచే విధంగా తగుచర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా మనం ఈనాడు విత్తనాల అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుంది. రైతుకు తాను పెట్టిన పెట్టుబడి వెనక్కు రావాలి. పడిన శ్రమకు తగిన ప్రతిఫలం రావాలి. తగిన విత్తనం లభిస్తేనే యివన్నీ సాధ్యమవుతాయనే విషయం మనందరికీ తెలుసు. రోజూ పేపర్స్‌లో చూస్తున్నాము. ఎక్కడికక్కడ రైతులు విత్తనాలు అమ్మే షాప్స్ ఓనర్స్ మీద దాడి చేస్తున్న పరిస్థితి చూస్తున్నాము. ఒక గ్రామంలో ఒక కోటి రూపాయల విలువైన విత్తనాలను అందజేస్తే , రైతులు నష్టపోయిన విషయం పేపర్‌లో వచ్చింది. ఈ ప్రభుత్వాన్ని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా వున్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా డెల్టా, రాయలసీమ ప్రాంతంలో , ఇతర ప్రాజెక్టుల క్రింద వున్న ఆయకట్ రైతాంగం స్థితిగతులు చూస్తే వారికి సరియగు విత్తనాలు లేని విషయం అవగతం అవుతుంది. ఈనాడు ప్రభుత్వం ముందుకు వచ్చి రైతాంగానికి సహాయం చేయవలసిన అవసరం వుందని గుర్తు చేస్తున్నాను. రంగారెడ్డి జిల్లాలో 'రాజీవ్ పల్లెబాట' సందర్భంగా కొంతమంది విలేకరులను అడుగగా వారు చెప్పారు. రైతులకు ఎందుకు సబ్సిడీ యివ్వలేదంటే గతంలో ఖరీఫ్ సీజన్‌లో సబ్సిడీ యిచ్చిన పరిస్థితులు లేవు కనుక ఈనాడు తాము యివ్వడం లేదనే మాట రాజశేఖరరెడ్డి 'రాజీవ్ పల్లెబాట ' సందర్భంగా రంగారెడ్డి జిల్లాలో చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో వున్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ఖరీఫ్ సీజన్‌లో 50 శాతం సబ్సిడీకి విత్తనాలు యిచ్చిన పరిస్థితి వాస్తవం కాదా అని వ్యవసాయ శాఖ మంత్రిగారిని అడుగుతున్నాను. వారి ప్రభుత్వ విధానాన్ని గురించి చెప్పినప్పుడు కూడా రెండే విషయాలు చెప్పారు. సోయాబీన్, వేరుశనగ, వీటికి మాత్రమే సబ్సిడీ యిస్తామని, మిగతా వాటికి సబ్సిడీ యివ్వము అని వారు చెప్పారు. నేను ప్రభుత్వాన్ని ఒకటే కోరుతున్నాను. నిజామాబాద్, వరంగల్, యింకా యితర జిల్లాలలో రైతులు డబ్బు పెట్టి కొన్న విత్తనాలు కూడా వర్షాభావ పరిస్థితుల వల్ల మొలకెత్తని పరిస్థితులు వాస్తవం కాదా అని అడుగుతున్నాను. అటువంటి పరిస్థితుల్లో వున్న రైతాంగానికి సబ్సిడీ యివ్వవలసిన అవసరం వుంది. ప్రభుత్వ పరంగా ముందుకు రావలసిన అవసరం వుంది. మెట్టపైరు అయినా, యితర పైర్లకు అయినా ప్రభుత్వం ఖచ్చితంగా ముందుకు వచ్చి సబ్సిడీ మీద అన్ని రకాల విత్తనాలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం తక్కువ విస్తీర్ణంలో పంటలు వేసిన పరిస్థితి వుంది. సబ్సిడీ విత్తనాలను ప్రభుత్వం అందించకపోతే రైతులు తీవ్ర సంక్షోభం ఎదుర్కునే పరిస్థితులు వున్నాయి. గత ప్రభుత్వం యిచ్చిన ఆనవాయితీ వుంది. గత ఖరీఫ్‌లో 50 శాతం సబ్సిడీకి విత్తనాలు యిచ్చారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో కూడా మొక్కజొన్న, శనగలు, మరే పైరు

వేసుకున్నా రైతులకు సబ్సిడీపై విత్తనాలు యివ్వడానికి ప్రభుత్వం ముందుకు రావలసిన అవసరం వుంది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం యిచ్చిన విషయం మరొకసారి గుర్తు చేస్తున్నాను.

సా.4.30

గత సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితులు వున్నప్పుడు , రైతులు పంటలు కోల్పోయినప్పుడు రబీ సీజన్‌లో కూడా 90 శాతం సబ్సిడీకి మా ప్రభుత్వం విత్తనాలు యిచ్చిన పరిస్థితులు వున్నాయి. వరదలు వచ్చిన ప్రాంతాలలో 70 శాతం సబ్సిడీకి విత్తనాలు యిచ్చాము. మీరు ' మాది రైతు ప్రభుత్వం' అని చెబుతున్నారు. మీరు ఎందుకు సబ్సిడీకి విత్తనాలు యివ్వడానికి ముందుకు రావడం లేదని ప్రశ్నిస్తున్నాను. అధ్యక్షా, ఒక్క విషయం మనం ఆలోచించవలసిన అవసరం వుంది. విత్తనాల లభ్యత విషయంలో మన రైతులకు కావలసిన విత్తనాలు సరిగా లభ్యం కాని పరిస్థితులు వున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నో సందర్భాల్లో ' మనసు వుంటే మార్గం వుంటుంది' అని చెప్పారు. ఈనాడు రైతులు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో , రాష్ట్రంలోని వర్షాభావ పరిస్థితులను దృష్టిలో వుంచుకొని అన్ని మెట్ట పైర్లకు విత్తనాలను సబ్సిడీపై యివ్వడానికిక ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను. గతంలో వున్న పరిస్థితులను బట్టి వ్యవసాయానికి సంబంధించి ఎన్నో చర్యలు తీసుకోవడం జరిగింది. రైతులకు క్షేత్ర పాఠశాలలు, గ్రామ స్థాయిలో అధికారుల నియామకం, యింకా ఎన్నో పనులు చేసిన విషయం గుర్తు చేస్తున్నాను.

రైతు ఎంతో కష్టపడి పంట పండించినప్పుడు ఆ పంటకు గిట్టుబాటు ధర లేనప్పుడు , తగు విధంగా వారికి ఆదాయం లేని పరిస్థితి వుంది. రైతులు గిట్టుబాటు ధరలు లేక యిబ్బందులను ఎదుర్కొంటున్న విషయం గుర్తు చేస్తున్నాను. రైతులకు గిట్టుబాటు ధరల కోసం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వివిధ ఏజెన్సీల ద్వారా కొనుగోళ్లు చేసిన పరిస్థితులను గుర్తు చేస్తున్నాను. 1996లో ప్రత్తి కొనుగోలు చేయడం జరిగింది. 1998లో నాఫెడ్ , మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి తెచ్చి మిర్చికి గిట్టుబాటు ధర కల్పించడం కోసం గ్రామాలకు అధికారులు వెళ్లి కొనుగోళ్లు చేసిన సందర్భాలు వున్నాయి. 1998లో సోయాబీన్‌కు గిట్టుబాటు ధర లేదంటే అప్పుడు కూడా ఈ విధంగా కొనుగోలు చేసిన సందర్భాలు వున్నాయి. మొక్కజొన్నకు గిట్టుబాటు ధర లేనప్పుడు మార్క్‌ఫెడ్‌ను రంగప్రవేశం చేయించి కొనుగోలు చేసిన పరిస్థితిని గుర్తు చేస్తున్నాను. గుంటూరు జిల్లా మిర్చి రైతాంగం పరిస్థితిని గురించి ఆలోచించండి. ఈనాడు రైతాంగానికి మిర్చి కొనుగోలుకు సంబంధించి రు. 37 కోట్లు రావలసిన అవసరం వుంది. మూడు నెలలైనా డబ్బు రాని పరిస్థితుల్లో , రైతాంగం పెట్టుబడికి కూడా డబ్బు లేక దిగజారిన పరిస్థితిలో వున్న విషయం దృష్టిలో వుంచుకోండి. రైతాంగానికి బకాయివున్న రు. 37 కోట్లు రైతులకు చెల్లించే విషయంలో, మార్క్‌ఫెడ్ నుండి డబ్బురాకపోతే ప్రభుత్వం బాధ్యత తీసుకొని డబ్బు యిప్పించాలి. మార్క్‌ఫెడ్‌నుండి డబ్బు రాలేదని రైతులకు డబ్బు యివ్వకపోవడం శోచనీయం . నేను పేపర్‌లో చదివాను. మార్క్‌ఫెడ్ ఎందుకు డబ్బు యివ్వడం లేదంటే , మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసిన మిర్చిలో సరియగు నాణ్యత లేదట. ఈనాడు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన సెంటర్స్‌లో చాలామంది కమిషన్ ఏజెంట్స్ , వారు కూడా తమ యొక్క సరుకును పెట్టి కొన్ని కోట్ల రూపాయల డబ్బు తీసుకున్న పరిస్థితి వుందని చెబుతున్నారు. గ్రౌండ్ స్థాయిలో వున్న అధికారులు, సెంటర్ అధికారులు కుమ్మక్కయి తక్కువ నాణ్యతగల మిర్చిని అక్కడ పెట్టి ఎక్కువ ధరను ప్రభుత్వం నుండి పొందడం జరిగింది. మిర్చి క్వింటాల్ ధర రు. 2015 వుంటే రు. 2700 చొప్పున తీసుకొని రు. 10 కోట్లు కమిషన్ ఏజెంట్స్ , అక్కడున్న అధికారులు పంచుకున్నారు. దీనిపై స్పష్టమైన విచారణ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను.

(బెల్)

విజిలెన్స్ అధికారుల ద్వారా విచారణ చేయిస్తారా? మరెవరి ద్వారా విచారణ చేయిస్తారు? కొంతమంది కమిషన్ ఏజెంట్స్ వల్ల రైతులు నష్టపోయిన పరిస్థితులు వున్నాయి. మొన్న నా దగ్గరకు రైతులు వచ్చారు. మార్క్‌ఫెడ్ విషయంలో ఎంఆర్‌వో ఎంక్వయిరీ చేస్తే , గోడౌన్‌లో మిర్చి వుండగా సర్టిఫై చేసి, మార్క్‌ఫెడ్ లో పెడితే , వారు తాము కొనమని, సమయం అయిపోయిందని , తమ పై అధికారుల నుండి పర్మిషన్ వస్తే తప్ప తీసుకోము అని చెప్పిన పరిస్థితులు వున్నాయి. సెంటర్ కొనసాగించిన వుద్దేశమే మరుగుపడింది. కొంతమంది తమ వ్యక్తిగత స్వార్థం కోసం చేసిన పనికి రు. 10 కోట్లు కమిషన్ ఏజెంట్స్‌కు వచ్చింది. కోటిన్నర రూపాయలు క్రింది నుండి పై స్థాయి వరకు వున్న అధికారులు పంచుకున్నట్లుగా చెబుతున్నారు. , మార్క్‌ఫెడ్ ద్వారా డబ్బు రాకపోవడానికి ప్రధాన కారణం వారు కొనుగోలు చేసిన మిర్చికి , వుండవలసిన ప్రామాణిక నాణ్యత లేకపోవడమే. కమిషన్ ఏజెంట్స్ ద్వారా నాణ్యత తక్కువ గల మిర్చి కొనుగోలు చేయడం వల్ల మార్క్‌ఫెడ్ వారు ముందుకురావడం లేదు. ఈ విషయమై సమగ్ర విచారణ చేయించవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. గతంలో వున్న ప్రభుత్వం ఎన్నో రకాల చర్యలు తీసుకోవడం జరిగింది. ఆగ్రో ఎక్స్‌పర్ట్ జోన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మంత్రిగారు తమ స్టేట్‌మెంట్‌లో ప్రతి సంవత్సరం లక్ష ఎకరాల భూమిని లిఫ్ట్ యిరిగేషన్ క్రిందికి తీసుకురావడం జరుగుతుందని చెప్పారు. రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో ఐదు లక్షల హెక్టార్ల భూమిని లిఫ్ట్ యిరిగేషన్ క్రిందికి తీసుకువస్తామన్నారు. గత ప్రభుత్వంలో రు. 1200 కోట్ల ఖర్చుతో 6.25 లక్షల హెక్టార్ల భూమిని, 50 శాతం సబ్సిడీతో సాగులోకి తేవాలనుకున్నప్పుడు వారు ఎన్నో ఆరోపణలు చేశారు. ఈనాడు వారు చేసినా, మేము చేసినా , ఎవరు చేసినా మనం చేసే పని రైతాంగానికి ఉపయోగపడే విధంగా, వారి అవసరాలకు అనుగుణంగా వుండే వింగా రూపొందరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మొన్న సభలో కూడా ఎంతో చర్చ జరిగింది. రైతుల ఆత్మహత్యలను గురించి చర్చ జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి జ్యుడిషియల్ కమిషన్ వేస్తామని చెప్పారు. హెల్ప్ లైన్ పెట్టినట్లు చెప్పారు. మీరు హెల్ప్‌లైన్ పెట్టిన తరువాత రైతుల నుండి ఎన్ని కాల్స్ వచ్చాయి? నాకు తెలిసినంతవరకు 508 ఫోన్ కాల్స్ హెల్ప్ లైన్‌కు వచ్చాయి. మేము హెల్ప్ లైన్ ప్రవేశపెట్టినప్పుడు రోజువారీగా 40, 50 ఫోన్ కాల్స్ వచ్చిన పరిస్థితులు వున్నాయి. మీరు ప్రవేశపెట్టిన తరువాత ఏమేరకు రైతుల నుండి ఫోన్ కాల్స్ వచ్చాయని అడుగుతున్నాను. హెల్ప్ లైన్ ఫోన్ కాల్స్ తగ్గినంత మాత్రాన రైతుల స్థితిగతులు బాగుపడ్డాయా అని అడుగుతున్నాను. ఇదే సభలో గతంలో కూడా రైతుల ఆత్మహత్యలను గురించి చర్చించుకున్నాము. ప్రభుత్వపరంగా మీరు 150, 160 ఆత్మహత్యలు అంటూ లెక్కలు చెబుతున్నా అవి ఆగాయా అని అడుగుతున్నాను. వ్యవసాయానికి, రైతులకు కావలసిన ఆర్థికపరమైన సహాయం అందించే విధంగా ప్రభుత్వ విధానాలు వుండాలి. కౌన్సిలింగ్ వల్ల, మనం చెప్పే మాటల వల్ల తాత్కాలిక ఉపశమనం వుండవచ్చు కాని రైతు ఆర్థికంగా ముందుకు వెళ్లడానికి ఇవి దోహదం చేయడంలేదని ప్రభుత్వం గుర్తుంచుకోవాలి.

సా.4.40

ఈనాడు మనం రైతుల ఆత్మహత్యల విషయం చూస్తే, నేను ఆరోపణ చేయడం కాదు, గౌరవ వ్యవసాయ శాఖ మంత్రిని కోరుతున్నాను. చాలా మంది రైతులు మా జిల్లాలోనే దాదాపు 45 మంది చనిపోతే, అందులో కేవలం 13 మందిని మాత్రమే అర్హత కల్గిన వారిగా గుర్తించడం జరిగింది. నేను ప్రభుత్వాన్ని ఒక్కటే కోరుతున్నాను. గవర్నర్‌గారి ప్రసంగంలో ఒక సెంటెన్స్ నేను చదివి వినిపిస్తాను. There have been a large number of suicides among the farmers and rural artisans who directly or indirectly depend upon agriculture. .... అని చెప్పి చెప్పారు. మీరు ఏదైతే గవర్నర్‌గారి చేత మీ ప్రభుత్వ విధానాన్ని చెప్పించారో, అందులో కేవలం వ్యవసాయం కోసం indirectగా లేదా direct గా అని చెప్పడం జరిగింది. ఈనాడు మీరు చేస్తున్నది ఏమిటి? కేవలం వ్యవసాయ రుణాలు ఉంటేనే మేము ఆత్మహత్యలుగా పరిగణిస్తాము అని అంటున్నారు. మరి ఆ యొక్క రుణాల వల్ల ఆస్తులు అమ్ముకోవాలని వెళ్లితే, కుటుంబాల్లో తగాదాలు వచ్చి, చాలా మంది ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులున్నాయి. అటువంటివన్నీ కూడా కుటుంబ తగాదాల పేరుతో చాల మంది పేద రైతులకు ఆర్థిక సహాయం అందని వాస్తవాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.....

ఛైర్మన్: నరేంద్రగారు మీకు ఇంకా ఎంత టైమ్ కావాలి?

శ్రీ డి. నరేంద్ర కుమార్ : ఇంకొక పది నిమిషాలు కావాలి. అధ్యక్షా, నేను ప్రభుత్వానికి ఒకసారి గుర్తు చేస్తున్నాను. రోశయ్యగారు వ్యవసాయ శాఖకు సంబంధించి బడ్జెట్‌లో 933 కోట్ల రూ.లు పెట్టారు. కేంద్ర బడ్జెట్‌లో చాలా చెప్పారు. నేను అడుగుతున్నాను--ఆచరణలో ఏ విధంగా ఉంది? రేపు మీరు లక్షల, కోట్ల రూ.లు ఖర్చు పెట్టి ప్రాజెక్టులు కట్టవచ్చు, లక్షల,కోట్ల రూ.లు ఖర్చు పెట్టి లక్షల ఎకరాలను ఆయకట్టు కిందకు తీసుకుని రావచ్చు. నేను ప్రభుత్వాన్ని ఒక్కటే అడుగుతున్నాను ఈవేళ ఉన్న రైతు పరిస్థితి ఏమిటి? ఈవేళ మీరు ప్రభుత్వ పరంగా రైతుల్ని ఆదుకోవడానికి తీసుకుంటున్న చర్యలు ఏ విధంగా ఉన్నాయి? ఏ విధంగా ముందుకు పోతున్నారు అని అడుగుతున్నాను. మీరు గవర్నర్ చేత మరో మాట కూడా చెప్పించారు. The people will not excuse those in power and authority if they are insensitive to farmers who are the majority of the people. .. అని చెప్పి చెప్పారు. ఈనాడు ఉన్న పరిస్థితుల్లో, ఈనాడు రైతు ఉన్న పరిస్థితులు, రైతుకు సరైన విత్తనం అందని పరిస్థితులు గాని, ప్రస్తుతం ఉన్న వర్షాభావ పరిస్థితులు గాని, రైతులకు సరైన పరపతి దొరకకుండా ఇబ్బంది పడుతున్న పరిస్థితులు కాని, సబ్సిడీ ఇవ్వని పరిస్థితులు, కాని రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులు కాని ఇవన్నీ ప్రభుత్వ దృష్టికి రాలేదా అని అడుగుతున్నాను. ఈనాడు మీ యొక్క స్టేట్‌మెంట్‌లో చెప్పడం జరిగింది. ఈనాడు ప్రభుత్వం యొక్క లక్ష్యం రాబోయే అయిదు సంవత్సరాల్లో 40 శాతం ప్రొడక్టివిటీ సాధించాలని చెప్పారు. అలాగే వ్యవసాయాభివృద్ధి సూచిక ఆరు శాతంగా తీసుకుని వెళ్లాలని చెప్పారు. రైతుల్ని ఆదుకోకుండా, రైతుకు సరైన ఆర్థిక పరమైన సహాయం అందించకుండా ఏ విధంగా ముందుకు వెళ్లతారు అని అడుగుతున్నాను. చాలా చోట్ల చెపుతున్నారు, చాల చర్చల్లో చెప్పారు. ఈ రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత మొట్టమొదటి సంతకం పెట్టిన ఫైలు ఉచిత విద్యుత్ అని చెప్పడం జరిగింది. అలాగే, ఈనాడు రైతాంగం యొక్క విద్యుత్ బకాయిలను మాఫీ చేశామని చెపుతున్నారు. నేను ప్రభుత్వాన్ని ఒక్కటే అడుగుతున్నాను ఈ రెండు అంశాల వల్లే రైతాంగం యొక్క సమస్య పరిష్కారమవుతుందా? ఈ రెండు అంశాలతోనే రైతు యొక్క ఆర్థిక పరమైన స్థితిగతులు పూర్తి స్థాయిలో మారిపోయే పరిస్థితులున్నాయా అని అడుగుతున్నాను. ఈనాడు మీరు ఒకసారి గుర్తుంచుకోవలసిన అంశం ఉంది. మన శరీరంలో అన్ని భాగాలు సరిగా పనిచేస్తేనే మనం సమర్థవంతంగా పనిచేయగల్గుతాము. ఒక కాలో, ఒక చేయో పనిచేసినంత మాత్రాన లాభం లేదు. ఈనాడు మీరు ప్రవేశపెట్టిన ఈ రెండు అంశాలతో రైతుల యొక్క స్థితిగతులు మెరుగుపడతాయనుకుంటే అది పొరపాటు అని తెలియచేస్తున్నాను. ఈనాడు రైతాంగం యొక్క అవసరాలను గుర్తించకుండా రైతుల్ని ఏ విధంగా ఆదుకుంటారు? తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చే ఆలోచన చేయండి. ఈనాడు రైతాంగం ఉన్న పరిస్థితుల్లో వారికి సరైన పరపతి అందే విధంగా చర్యలు తీసుకోండి. మీరు విధించిన మారటోరియం వల్ల బయట మార్కెట్‌లో డబ్బు దొరక్క, అటు సహకార వ్యవస్థ ద్వారా కాని, ఇటు వాణిజ్య బ్యాంకుల ద్వారా కానివ్వండి రుణాలు అందక, ఇబ్బంది పడుతున్న పరిస్థితులను మీరు గుర్తుంచుకోవాలి. అదే విధంగా సబ్సిడీ మీద విత్తనాలు ఇవ్వవలసిన పరిస్థితిని గమనించాలి. రేపు రాబోయే రోజుల్లో ఇవన్నీ సాధించాలంటే, మన వ్యవసాయ రంగం ముందుకు వెళ్లాలి. రైతులు తమ కాళ్ల మీద తాము నిలబడగలగాలి. అలా నిలబడాలంటే మీరు తక్షణమే కొన్ని చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. అటు పరపతి పరంగా గాని, ఇటు విత్తనాల సబ్సిడీ పరంగాగాని లేదా ఇతర ఆర్థికపరమైన కార్యక్రమాలు ఏవైతే ఉన్నాయో వాటన్నింటిని ఖచ్చితంగా మీరు అమలుచేసే విధంగా చేయాలని చెప్పి నేను ఈ ప్రభుత్వాన్ని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, సహకారం, వ్యవసాయం, పశు సంవర్థక, మత్స్యశాఖ, పౌరసరఫరాల నిర్వహణ పద్దులపై మాట్లాడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు తమరికి మొట్టమొదటగా నా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. దాదాపుగా మూడు, నాలుగు రోజుల నుండి వ్యవసాయ దాని అనుబంధ శాఖల పద్దులపై మాట్లాడే అవకాశం వస్తుందని ఎదురుచూడటం జరిగింది.

కాని సభలో జరుగుతున్నటువంటి విషయాల వల్ల ఆ అవకాశం ఈ రోజు రావడం జరిగింది. దానికి నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

ఈ రాష్ట్రం యొక్క ప్రధాన వృత్తి వ్యవసాయం . దాదాపుగా 70 శాతం ప్రజలు వ్యవసాయ రంగం పైన ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఆధారపడటం జరుగుతున్నది. నా కన్న ముందు మాట్లాడిన ప్రతిపక్షసభ్యులు నరేంద్రకుమార్‌గారిని ఒకసారి జ్ఞాపకం చేసుకోమని కోరుతున్నాను. భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి పరిస్థితులేమిటి, ఈనాడు మన వ్యవసాయ రంగం ఏ స్థితిలో ఉన్నదో ఒకసారి గమనించమని కోరుతున్నాను. ఆనాడు మన దేశ జనాభా 33 కోట్లు. అప్పుడు ఉత్పత్తి అవుతున్నటువంటి ధాన్యం కేవలం 50 మి.టన్నులు మాత్రమే. మరి ఆ ధాన్యం 33 కోట్ల మందికి సరిపోని పరిస్థితి ఉండే. అటువంటి సమయంలో మనం పి.ఎల్.-480 అనే స్కీమ్ కింద అమెరికా లాంటి ధనిక దేశాల నుండి ఉచితంగా ధాన్యాన్ని పొందే పరిస్థితిని మనం ఆనాడు చూశాము. అలాంటి సందర్భంలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు భారతదేశంలో ఉన్న నదులపైన అనేక ప్రాజెక్టులను నిర్మించి, విద్యుత్ ఉత్పత్తి చేసి, వ్యవసాభివృద్ధికి ఎంతో తోడ్పడం జరిగింది. మరి ముఖ్యంగా వ్యవసాయ రంగంలో 1964 తరువాత హరిత విప్లవం రావడం జరిగింది. ఆనాడు శ్రీమతి ఇందిరా గాంధీగారు ప్రధాన మంత్రిగా ఉన్న సందర్భంలో ఉత్తర భారతదేశంలో గోధుమ పంట, దక్షిణ భారతదేశంలో వరి పంటల ఉత్పాదనలు పెంచడానికి మెక్సికో నుండి నోబుల్ గ్రహీత నార్మన్-ఇ-బోర్లాగ్ అనే శాస్త్రవేత్త ఉత్పత్తి చేసినటువంటి గోధుమ వంగడాలను మనం ఆ రోజున ఇంపోర్ట్ చేసుకోవడం జరిగింది. ఆ మాదిరిగా ఇంపోర్ట్ చేసుకున్న గోధుమ వంగడాలు మన భారతదేశ రైతులకు కాని, ప్రజలకు కాని నచ్చని సందర్భంలో ఆ గోధుమ ద్వారా వచ్చే గోధుమ పిండి రంగు మార్చడానికి జెనిటిక్ ఇంజనీరింగ్ ద్వారా ఈనాడు ఏదయితే కేంద్రంలో కొత్తగా ఏర్పడినటువంటి యు.పి.ఏ. ప్రభుత్వం ఉందో, అక్కడ ఒక అగ్రికల్చర్ కమీషన్ ఏర్పాటు చేసి, ఆ కమీషన్‌కు డా.ఎం .ఎస్.విశ్వనాథన్ ఛైర్మన్‌గా వేశారో

సా. 4.50

అలాంటి ఎం.ఎస్. స్వామినాథన్ గారు గోధుమలో ఉండే రంగును మార్చడం ఆనాడు రేడియేషన్ రీడింగు ద్వారా అది సాధ్యపడిందని మనవి చేస్తున్నాను . గోధుమ వాడే రైతుకు ఆ గోధుమ రంగు మారేక ముఖ్యంగా ఉత్తర భారతదేశం లో హరిత విప్లవం గోధుమ విషయంలో మనం చూడటం జరిగింది.

దక్షిణ భారత దేశంలో ప్రధాన పంట వరి. బాగా ఎత్తుగా పెరిగి, పంట పండినపుడు క్రిందకు పడిపోయి, తక్కువ దిగుబడి ఇచ్చే పరిస్థితులలో చైనా నుంచి, జపాన్ నుంచి అధిక దిగుబడి నిచ్చే పొట్టి వరి వంగడాన్ని ఆనాడు ప్రధానమంత్రిగా ఉన్న శ్రీమతి ఇందిరా గాంధీ గారు దిగుమతి చేసుకుని హరిత విప్లవం తెచ్చారు. ఆ హరిత విప్లవం ఫలితాలను ఈనాడు మనం అనుభవిస్తున్నాము.

నిన్నటి రోజున ఇదే సభలో శాసన సభ్యులను ఉద్దేశించి గౌ. భారత రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారు ప్రసంగించారు. అలాంటి భారత రాష్ట్రపతి కూడా ఈనాడు భారతదేశంలో పెరుగుతున్న జనాభాకు మొత్తం సరిపోయినంత ఆహారం అందించాలంటూ, రెండవ హరిత విప్లవం అవసరాన్ని పదే పదే చెప్పడం జరిగింది. రెండవ హరిత విప్లవం విషయానికి వస్తే ఈనాడు మనకుండే వనరులు ఏ మాత్రం పెరగడం లేదు. పెరగకపోవడమే కాదు, తగ్గుతూ వస్తున్నాయి. ఇలాంటి సందర్భంలో మనం పెర్ యూనిట్

ప్రొడక్షను పెంచుకోగలిగితేనే ఈ రెండవ హరిత విప్లవం సాధ్యం అవుతుంది. లేకపోతే సాధ్యం కాదు. మనకు స్వాతంత్ర్యం వచ్చినపుడు ఆనాడు దేశంలో పండే తిండి గింజలు సరిపోక వేరే దేశాల నుండి దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి ఉండేది. అటువంటి పరిస్థితి భవిష్యత్తులో రాబోతున్నదని మనవి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు గత 10 సంవత్సరాల నుంచి చూస్తున్నాము. ఒక దశాబ్దం నుంచి చూస్తున్నాము. పెర్ హెక్టార్ ఈల్డ్స్ ఏ మాత్రం పెరగడం లేదు. పెరగకపోగా తగ్గుతూ ఉండటం చాలా విషాదకరమని మనవి చేస్తున్నాను. ఈనాడు కొత్తగా ఏర్పడిన కాంగ్రెసు ప్రభుత్వం వ్యవసాయం పైన, వ్యవసాయం చేస్తున్న రైతు పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి, తన జీవన విధానమే వ్యవసాయమని చెప్పుకునే పరిస్థితి ఈ ప్రభుత్వానికి ఉంది.

గతంలో ఉండే ప్రభుత్వం వ్యవసాయాన్ని మరిచిపోయారు. వ్యవసాయం అంటే ఏదో అంటరానిదిగా భావించారు. హైటెక్ పేరుతో, ఐ.టి. పేరుతో, బి.టి. పేరుతో కాలం వెళ్లబుచ్చడం వల్ల వ్యవసాయం పూర్తిగా చిన్నాభిన్నం అయిపోయిందని సవినయంగా మనవి చేస్తున్నాను. గత 10 సంవత్సరాలలో 3 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దేశంలో ఆత్మహత్యలు చేసుకుని చనిపోయిన రైతులలో పది మందిలో ముగ్గురు ఇక్కడి వారేనని చెప్పడానికి నేను సిగ్గు పడుతున్నాను.

వాతావరణ సమతౌల్యం లేకపోవడం, అడవులు తగినంతగా లేకపోవడం వల్ల వర్షాలు సరిగా పడటం లేదని మనవి చేస్తున్నాను. అనుకున్న సమయంలో వర్షాలు రాకపోవడం వల్ల ఈ నాడు వ్యవసాయం పైన ప్రతికూలమైన ప్రభావం చూపించడం జరిగింది.

మొన్నటి ఎన్నికలలో భారతదేశ స్థాయిలో ఉండే ఎన్.డి.ఎ. ప్రభుత్వం చెప్పింది, '' ఫీల్ గుడ్'' అనే విషయం. '' భారతదేశం వెలిగిపోతోంది '' అని. ఈ రెండు స్లోగన్సుతో ఎన్నికలలో పోటీ చేశారు. భారతదేశం ఎలా వెలిగిపోతోందన్నారో ఒకసారి గమనించాలని కోరుతున్నాను. కేవలం దక్షిణాదిలో 3 రాష్ట్రాలలో తప్ప, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు లలో తప్ప, భారతదేశం అంతా పోయిన సంవత్సరం అధిక వర్షపాతం నమోదు అయింది. ఢిల్లీలో చూస్తే గత 50 సంవత్సరాలలో ఎప్పుడూ కురవనంత వర్షాలు పోయిన సంవత్సరం కురిశాయి. అదే పరిస్థితి ఉత్తర భారతదేశం మొత్తం అంతా ఉంది. పోయిన సారి భారతదేశంలో అత్యధికమైన ధాన్య ఉత్పత్తి కూడా జరిగింది. పోయిన సారి 212.6 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి కావడం జరిగింది. అందుకనే భారతదేశంలో ఎప్పుడూ లేనంతగా గ్రోత్ రేటు దాదాపు 8.2 శాతం గత సంవత్సరం నమోదు అయింది. ఈ సంవత్సరం గ్రోత్ రేటు 7 శాతం ఉండాలని కోరుకుంటున్నారు. మాన్సూన్ సరిగా ఉంటుందని పదే పదే ఆర్థిక శాఖా మంత్రి గారు చెప్పడం జరుగుతోంది. ఈ విషయంలో ఉద్దేశ్యం ఏమిటంటే, వర్షాలు సరిగా ఉండి, ధాన్యం ఉత్పత్తి సరిగా ఉంటే భారతదేశంలో గ్రోత్ రేటు 8.2 గాని, దాదాపు 10 శాతంగా ఉండటానికి ప్రయత్నం చేసి, దానిని సాధించగలము. వర్షాలు లేనపుడు పంటలు సరిగా పండనపుడు దానిని సాధించలేము. మన ప్రధాన వృత్తి, మనం ప్రధానంగా ఆధారపడేది వ్యవసాయ రంగం. ఈ వ్యవసాయ రం గాన్ని చిన్న చూపు చూడ వద్దు. ప్రభుత్వ నిరాదరణకు గురి కావద్దు. ప్రభుత్వం ఆదరిస్తేనే వ్యవసాయ రం గం ముందుకు పోతుంది. రైతు సంతోషంగా వ్యవసాయం చేయడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం అండగా నిలబడకపోతే చాలా కష్టం. నేను మనవి చేసేది, కొత్తగా ఏర్పడిన ఈ ప్రభుత్వం, డా. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో రైతే ప్రధానమైన వ్యక్తి. వ్యవసాయమే మా ప్రధాన వృత్తి. ఇలాంటి వ్యవసాయం పైన ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని, కేవలం రెండు మాసాల ముందు మాత్రమే వచ్చిన ఈ ప్రభుత్వం వ్యవసాయం గురించి అనేక కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. ఇందులో ప్రధానంగా రాష్ట్రంలో ఉండే నీటి పారుదల రంగాన్ని చూస్తే కేవలం 40 శాతం పొలానికి మాత్రమే నీటిపారుదల సౌకర్యం ఉంది. మిగతా 60 శాతం మెట్ట వ్యవసాయం. వర్షం పైన ఆధారపడి ఉంది. మెట్ట సేద్యంలో ఎక్కువ మంది రైతులు కరెంటు మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. బోర్లు, బావుల మీద కరెంటు మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. ఈ రైతు గత ప్రభుత్వ హయాములో 9 సంవత్సరాలు చంద్రబాబు నాయుడు గారు దాదాపు 8 సార్లు కరెంటు బిల్లు పెంచితే, రైతు పైన విపరీతంగా భారం పడింది. వర్షాలు లేకపోవడం వల్ల, విపరీతంగా బోర్లు వేయడం వల్ల, అవి కూడా ఇంకిపోవడం వల్ల, రైతు చేసిన అప్పులు తీర్చలేక అనేక మంది రైతులు

ఆత్మహత్యలకు పాల్పడ్డారు.  రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో ఏర్పడిన ఈ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మొట్టమొదటి సంతకం రైతాంగానికి  విద్యుత్తు ఉచితంగా కల్పిస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకోవడానికి చేసిన సంతకం. కేవలం రైతాంగానికి ఉచితంగా కరెంటు ఇవ్వడమే కాకుండా గతంలో ఉండే బకాయిలు దాదాపు రూ.1200 కోట్ల విలువైనవి మాఫీ చేయడం జరిగింది.  ఉచిత విద్యుత్తుకు కేవలం రైతాంగానికి బోరు బావులకే కాకుండా లిఫ్ట్ ఇరిగేషనుకు కూడ విద్యుత్తును ఉచితంగా సప్లయి చేయడం చాలా గొప్ప విషయం.  ఆ విధంగా రైతాంగానికి ప్రోత్సాహం కల్పించడం జరుగుతోంది.  ఇది ఒకసారి ఇచ్చే విషయం.  ఉచిత విద్యుత్తు అంటే, ఇదేదో ఆర్థిక వ్యవస్థ పైన నెగిటివ్ ఇంపాక్టు ఉంటుందని కొంతమంది వాదిస్తున్నారు. ఈవేళ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారు రెండవ హరిత విప్లవం రావాలంటున్నారు.  పండించే రైతుకు ఇన్‌సెంటివ్స్  పెంచాలని అన్నారు. ఉచిత విద్యుత్తు కూడా రైతుకు ఇచ్చే ఇన్‌సెంటివే కాని ఇంకొకటి కాదు.

సా.5.00

దీనివల్ల రైతు నిశ్చింతగా వ్యవసాయం చేసుకోవడానికి అవకాశం వుంటుంది.  ఎప్పుడైనా ప్రతికూల పరిస్థితులు వుండి, పంట ఎండిపోయినా, రైతు పైన భారం పడదు.  అదే మాదిరిగా ఈనాడు ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు లక్ష రూపాయలను, ఆ చనిపోయిన రైతుల కుటుంబానికి  ఆసరాగా  వుండడానికి ఇస్తున్నారు.  రు.50,000 రైతు చేసిన అప్పును తీర్చడానికి ప్రభుత్వం ఈ రోజు ఇవ్వడం జరుగుతోంది.  అదే విధంగా ఆత్మహత్యలు చేసుకున్న రైతుకు పక్కా గృహాన్ని ఐ.ఎ.వై. పథకం క్రింద మంజూరు చేయడం జరుగుతోంది.

అదే విధంగా డి.ఆర్.డి.ఎ. లోన్‌ను ఇప్పించి, ఆ కుటుంబం బ్రతకడానికి వీలుగా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఆత్మహత్య చేసుకున్న రైతు పిల్లలకు ఉచితంగా విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో వారికి ఆశ్రమ పాఠశాలల్లో అడ్మిషన్స్ ఇప్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.  ఈ కరువుకు విరుగుడు నీటి పారుదల సౌకర్యం కల్పించడమే తప్ప మరొకటి కాదు.  అందుకనే శాశ్వత నీటి పారుదల సౌకర్యం కల్పించడానికి ఈ రాష్ట్రంలోవుండే పెండింగ్ ప్రాజక్ట్‌లను దశల వారీగా చేపట్టి, మొదటి దశలో 26 ప్రాజక్ట్‌లను ఈ ప్రభుత్వం ఎంపిక చేసుకుని 8 ప్రాజక్ట్‌లను 3 సంవత్సరాలలో పూర్తి చేయడానికి, 18 ప్రాజక్ట్‌లను రాబోయే 5 సంవత్సరాలలో పూర్తి చేయడానికి దాదాపుగా 26000 కోట్ల రూపాయలు ఖర్చయ్యే ప్రాజక్ట్‌లకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగింది.

తమరు కూడా చాలా కరువుతో బాధపడే  మహబూబ్‌నగర్ జిల్లా వాస్తవ్యులు.  నా కంటే వయసులో మీరు చాలా పెద్దవారు.  మీ రాజకీయ అనుభవం అంత వయసు నాకు లేదు.  మనం ఎంతో కాలం నుంచి వేచి చూస్తున్నాము.  అక్కడ వుండే 3 పెండింగ్ ప్రాజక్ట్‌లు పూర్తయితే మహబూబ్‌నగర్ జిల్లా దశ మారిపోయే అవకాశం వుంటుంది.  అటువంటి ప్రాజక్ట్‌లను మొట్టమొదటగా 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం, మొన్న రెవ్యూ సమావేశం జరిగినపుడు ఈ జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం వుంది, ఈ జిల్లాలో వుండే ప్రాజక్ట్‌లను 3 సంవత్సరాలలో పూర్తి చేస్తే బాగుంటుందనే మన అందరి అభ్యర్ధన మేరకు గౌరవ ముఖ్యమంత్రిగారు 3 సంవత్సరాలలో పూర్తి చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

అందుకనే ఈ నీటి పారుదల ప్రాజక్ట్‌లు –  కృష్ణా నదిపై, గోదావరి నదిపై, తుంగభద్ర నదిపై, బీమా నదిపై, పెన్నా నదిపై ఎక్కడ వీలుంటే అక్కడ ప్రాజక్ట్‌లను తీసుకుని ఈ ప్రాంతానికి సాగునీరు అందించి 60 శాతంగా వున్న మెట్ట వ్యవసాయదారుడిని ఆర్థికంగా బాగు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది.  ఆ మెట్ట వ్యవసాయదారుడికి అండగా నిలబడవలసిన అవసరం

వుంది. అదే మాదిరిగా డ్రిప్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ మీద చాలా పెద్ద ఎత్తున స్కీమ్స్ తీసుకుంటున్నాము, మొదలు పెడుతున్నామని గత ప్రభుత్వం చెప్పిన సందర్భంలో, అప్పుడు కేవలం 50 శాతం సబ్సిడీ ఇస్తామని చెప్పగా కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో డ్రిప్ కాని, స్ప్రింక్లర్ కాని ఇవ్వడం జరుగుతోంది.

ఈనాడు, నరేంద్ర కుమార్‌గారు మనవి చేసారు. ' మేము విత్తనాలు సబ్సిడీ మీద ఇచ్చాము, ఖరీఫ్‌లో కూడా ఇచ్చాము, మీరు ఇవ్వలేకపోతున్నార 'ని చెప్పడం జరిగింది. వారిని ఒకసారి జ్ఞాపకం చేసుకోమని కోరుతున్నాను. ఎన్నిసార్లు మీరు సబ్సిడీ మీద విత్తనాలు ఇచ్చారు ? పోయిన సంవత్సరం ఒక్కసారి మాత్రమే మీరు ఖరీఫ్‌లో సబ్సిడీ మీద విత్తనాలు ఇవ్వడం జరిగింది. అది కూడా మొట్టమొదటిసారిగా రైతు విత్తనాలు విత్తుకుంటే తొలకరి వర్షాలకు మొలకలు వచ్చి, తరువాత వర్షాభావ పరిస్థితులు రావడంవల్ల ఆ మొలకెత్తిన విత్తనాలు ఎండిపోతే 50 % సబ్సిడీ పైన పోయిన సంవత్సరం ఇవ్వడం జరిగింది. గతంలో ఏ విధంగా పరిస్థితి వుందో గమనించమని కోరుతున్నాను. ఈ సంవత్సరం ఎప్పుడూ లేనంత పెద్ద ఎత్తున దాదాపుగా 5 లక్షల టన్నుల వేరుసెనగ విత్తనాలను సప్లయ్ చేయడం జరుగుతోంది. మొక్కజొన్న విత్తనాలు 50 శాతం సబ్సిడీపైన ....

( డా. నాగం జనార్ధన రెడ్డిచే అంతరాయం )

జనార్ధన రెడ్డి గారు మాటి మాటికీ లేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మీకు ఎన్ని విత్తనాలు కావాలవంటే అన్ని విత్తనాలనూ సరఫరా చేస్తున్న మాటలు వాస్తవమా కాదా అని అడుగుతున్నాను. కందులు కాని, పెసలు కాని ఈ నాడు రైతాంగానికి ఇవ్వడం జరుగుతోంది.

డా. నాగం జనార్ధన రెడ్డి : అధ్యక్షా, 5 లక్షల టన్నులు అన్నారు. వారు ఆ సమాచారాన్ని సరిగ్గా తెలుసుకుని చెబితే బాగుంటుంది. ఆ రోజు కూడా మేము ముఖ్యమంత్రిగారిని కోరాము. ఇప్పుడు వర్షాలు వచ్చాయి, 50 శాతం సబ్సిడీ మీద ఆముదం కాని, ప్రొద్దు తిరుగుడు కాని విత్తనాలను ఇస్తారా అని అడిగాము. గతంలో మనం ఇచ్చాము. ఈసారి ఇవ్వకుండానే ఇచ్చాము, ఇచ్చామని చిన్నారెడ్డిగారు చెప్పుకుంటూ పోతున్నారు. మీరు చెప్పిన 5 లక్షల టన్నుల ఫిగర్‌ను ఒకసారి వెరిఫై చేసుకోండి.

డా.జి.చిన్నారెడ్డి : గతంలో మీ ప్రభుత్వం వున్నపుడు 2.70 లక్షల టన్నుల వేరుశెనగ విత్తనాలను సరఫరా చేసారు. ఈ సంవత్సరం మాత్రం 5 లక్షల టన్నులకు పైబడి వేరుశెనగ విత్తనాలను ఇవ్వడం జరుగుతోంది. వ్యవసాయ శాఖా మంత్రిగారు సమాధానం చెప్పేటపుడు ఈ విషయం చెప్పవచ్చని నేను అనుకుంటున్నాను. మీరు చెప్పినట్లుగా ఆముదాలు కాని, ప్రొద్దు తిరుగుడు విత్తనాలు కాని కావాలని అడుగుతున్నాము. ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా వుందని అనుకుంటున్నాను. ఈ విత్తనాల విషయంలో కూడా ప్రభుత్వం ముందుకు వచ్చి తప్పకుండా రైతుకు అండగా వుండాలి. వర్షాభావ పరిస్థితులను మనం చూస్తున్నాము. అగ్రికల్చర్ సీజన్ మొదలై, మాన్‌సూన్ మొదలై నెలా పదిహేను రోజులు అయినా కూడా తీవ్రమైన వర్షాభావ పరిస్థితులను మనం చూస్తున్నాము.

అటువంటి పరిస్థితులలో ఈ ప్రభుత్వం మేఘ మదనం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా రెయిన్ షాడో శాఖను ఏర్పాటు చేసుకుని, నంద్యాల కేంద్రంగా పెట్టుకుని, రాడార్‌ను ఏర్పాటు చేసుకుని, దాదాపు 10 జిల్లాలలో క్లౌడ్ సీడింగ్ ఏర్పాటు చేయడం జరుగుతోంది. దానికి టెండర్లు కూడా పూర్తయ్యాయి. 10 రోజులలో మేఘ మదనం పూర్తవుతుంది. ఈనాడు మేఘ మదనంలో వుండే టెక్నాలజీ రెండు రకాలుగా వుంది. అప్పటికే మేఘాలు ఏర్పడ్డ ప్రాంతాలలో వాటిపైన ఐస్ క్యూబ్స్ చల్లడం ఒకటి, సిల్వర్ అయోడైడ్ చల్లడం ఒకటి, ఈ రెండు పద్ధతులను అనుసరించడం జరుగుతోంది.

ఐస్ క్యూబ్స్ చల్లే పద్ధతికి వస్తే, మనకు వున్న అడవుల శాతం దాదాపుగా 33 శాతం వుండే పరిస్థితులలో, ఆంధ్ర రాష్ట్రంలో 23 శాతం వున్నట్లుగా మనకు లెక్కలు కాగితాల మీద చూపిస్తున్నారు. వాస్తవంగా 23 శాతం లేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో కేవలం 13 శాతం కూడా లేని పరిస్థితులను మనం చూస్తున్నాము. అడవులు వుంటే, చెట్ల నుంచి వచ్చే చల్లటి గాలిలో వుండే ఆక్సిజన్ మేఘాలను కురిసేలా చేసే అవకాశం వుంది. ఆ అవకాశం లేదనే ఉద్దేశ్యంతో కృత్రిమంగా సిల్వర్ ఐయోడైడ్ చల్లడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి పెట్టి వాతావరణ సమతౌల్యం వుండడానికి గాను 33 శాతం అడవులు వుండే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

అదే విధంగా ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో దాదాపుగా 18 శాతం పొలాలు వేస్ట్ ల్యాండ్‌గా వుంటున్నాయి. అందుకని, ఈ వేస్ట్ ల్యాండ్ డవలప్‌మెంట్ గురించి బయో డీజిల్ ప్లాంటేషన్‌ను పెద్ద ఎత్తున చేసే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేయడం జరుగుతోంది. దానికి గాను కానుగ, జిత్రోబా చెట్లను పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయడం కూడా జరుగుతోంది. మనం దాదాపుగా భారతదేశం యొక్క పరిస్థితిని చూస్తే రు.85000 కోట్ల విలువైన ఆయిల్‌ను ఇంపోర్ట్ చేసుకుంటున్నాము. రు.85000 కోట్ల ఫారిన్ ఎక్స్‌చేంజ్ రిజర్వ్స్ మనకు కరిగిపోతున్నాయి.

ఈ వేస్ట్ ల్యాండ్ డవలప్‌మెంట్ గురించి కాని, లేకపోతే వర్షాభావ పరిస్థితులు వుండే ప్రదేశాలలో రైతుకు సహాయం చేసే పంటగా కానుగ, జిత్రోబా చెట్లను పెంచే ప్రయత్నాలను పెద్దఎత్తున చేపట్టాలని, ఈ పంటను తీసుకురావలసిన అవసరం ఎంతైనా వుందని ముఖ్యమంత్రిగారు పదే పదే చెబుతున్నారు. ఎటువంటి పంటా పండని ప్రదేశాలలో కూడా ఈ చెట్లను పెంచడానికి అవకాశం వుంది. అందువల్ల కానుగ, జిత్రోబా చెట్లను పెంచేందుకు సబ్సిడీ మీద రుణాలను, విత్తనాలను ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చి, డ్రిప్ ఇరిగేషన్ పెట్టుకునేందుకు తగిన సహాయం అందించాలని నేను కోరుతున్నాను.

అదే విధంగా అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్‌ను కూడా ఈ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తామని, వ్యవసాయ రంగానికి వుండే సంక్షోభం కాని, రైతుకు వుండే ఇబ్బందులు కాని, పూర్తిగా క్షుణ్ణంగా పరిశీలన చేసి, వారికి పరిష్కారం చూపించడానికి ఈ అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్ ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రిగారు చాలాసార్లు తెలియపరచడం జరిగింది.
సా.5.10

ఇంతవరకూ జరిగిన వాటిని గత రెండు మాసాలలో వ్యవసాయం రంగానికి ఊతం ఇచ్చే విధంగా ఈ ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయి. అదే విధంగా కేంద్రంలో కొత్తగా ఏర్పడిన యు.పి .ఏ ప్రభుత్వం వ్యవసాయం మీద ప్రత్యేకమైన శ్రద్ధ పెడుతూ వారు అనేక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అందులో ముఖ్యమైనవి. రైతుల రుణాలు మూడు సంవత్సరాలలో రెట్టింపు చేస్తామనీ, తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామని, వ్యవసాయ ప్రాంతానికి రు.1000 కోట్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం, సేద్యపు భూమికి కొత్త రూపం ఇవ్వడం, వ్యవసాయ పశు సంపదకు భీమాకి అవకాశం ఇవ్వడం, ఎరువుల సబ్సిడీ, అదే విధంగా పామ్ ఆయిల్ మీద ఇంపోర్ట్ డ్యూటీ పెంచాలి. లేనట్లయితే నేటివ్‌గా ఈ పామ్ ఆయిల్ ఉత్పత్తి చేసే రైతు ఆ ఇంపోర్ట్స్ మీద కంపీట్ చేయలేకపోతున్నారు. పామ్ ఆయిల్ ఇంపోర్ట్‌మీద ఎక్సైజ్ డ్యూటీ వేస్తేనే ఈ రైతుకు గిట్టుబాటు అవుతుందని పదే పదే కోరడం జరిగింది. అటువంటి ఎన్నో ప్రోగ్రామ్స్‌ని తీసుకోవలసి వచ్చింది. ట్రాక్టర్స్ పైన ఎక్సైజ్ సుంకం పూర్తిగా రద్దు చేయడం గొప్ప విషయం. ఈ రోజు ధనవంతులుగా ఉన్న వ్యక్తులు జీరో పర్సంట్ వడ్డీతో కారు కొనడానికి ఫైనాన్స్ దొరుకుతుంది. ఈనాడు రైతు ట్రాక్టర్ కొనాలంటే దాదాపు 12 నుండి 18 శాతం వడ్డీరేటు లభించే పరిస్థితి గ్రామీణ ప్రాంతాలలో ఉంటోంది. అలాంటి ట్రాక్టర్ మీద ఎక్సైజ్ సుంకం పూర్తిగా రద్దు చేయడం చాలా గొప్ప విషయం. ఈనాడు ఫార్మింగ్‌లో, పౌల్ట్రీ రంగంలో ఈబీమా సౌకర్యం కల్పించి సహకార బ్యాంకింగ్‌పై టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం, జాతీయ హార్టీ కల్చర్‌ని ఏర్పాటు చేయడం, జాతీయ నీటి

అభివృద్ధి ప్రాజెక్ట్‌కి రు.100 కోట్లు ప్రత్యేకంగా కేటాయించడం, దేశ వ్యాప్తంగా నీటి అభివృద్ధి పథకాలు కొత్తగా ఏర్పడిన కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని నిర్ణయం చేయడం జరిగింది. ముఖ్యంగా 5 జిల్లాల్లో నిపుణులు భారీ ప్రాజెక్ట్‌కి రు.100 కోట్లు కేటాయించడం జరిగింది. అదే విధంగా ట్రాక్టర్స్ మాదిరిగా వ్యవసాయ పరికరాలపై ఎక్సైజ్ సుంకం రద్దు చేయడం చాలా గొప్పనిర్ణయం. నీటిపారుదల సౌకర్యాన్ని సత్వరంగా రైతులకు అందించడానికి, పునర్వ్యవస్థీకరించడానికి ఈ ఏఐబిపి క్రింద రు.2,800 కోట్లు ఒక్క సంవత్సరానికే కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం కొత్తగా విస్తృతంగా భూమి పథకం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామీణ మౌలిక సదుపాయం అభివృద్ధి క్రింద రు.8,000 కోట్లు కార్పస్‌ఫండ్ ఏర్పాటు చేయడం, వ్యవసాయంతోబాటు పరిశ్రమలకు రాయితీ కల్పించడంఅనే మాట చెప్పడం, ఆహార సబ్సిడికి రు.25,800 కోట్లు కేటాయించడం, ఎరువుల సబ్సిడీకి రు.12,622 కోట్లు సబ్సిడీ ఇవ్వడం ఈనాడు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలుఅని మనవి చేస్తున్నాను.ఈ రెండు మాసాలలో ఏర్పడిన అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం, మన రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఎంత ఎక్కువ వీలయితే అంత ఎక్కువ ఈనాడు ఊతం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రయత్నం చేయడం జరుగుతోంది. ఈనాడు మొట్టమొదటగా వ్యవసాయ శాఖను ఒక్కసారి గమనించవలసిందిగా కోరుతున్నాను. గత ప్రభుత్వ హయాంలో ఈ వ్యవసాయ రంగం పరిస్థితి ఏమి ఉండిందో? గతంలో ఆనాడు అగ్రికల్చర్ ఆఫీసర్ అంటే, గౌరవం ఉండింది. ఆయన పేరు మదత్‌గార్. అందరికీ సహాయపడేవారు. ఇది ఉర్దూ పదం. అటువంటి వ్యవసాయ అధికారులు రాష్ట్రంలో మొత్తం శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ 2,113 అయితే, దాదాపు 874 ఈనాడు ఖాళీలు ఉన్నాయి. గత 5 సంవత్సరాలు అక్కడ ప్రతిపక్షంలో సభ్యుడిగా ఉంటూ ప్రభుత్వం దృష్టికి చాలా సార్లు తీసుకురావడం జరిగింది. వ్యవసాయ రంగానికి ఏ యూనివర్సిటీలలోగానీ, రీసర్చ్ లాబరేటరీలలో చేసే ప్రయోగ ఫలితాలు కావాలంటే ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉండేవారు. ఈ అధికారి చాలా ముఖ్యమైన వారు. అటువంటి వ్యవసాయ అధికారి కనీసం మండలానికి ఒకరయినా ఉండాలనే మాట పదే పదే చెప్పడం జరిగింది. గతంలో 1000 పోస్టులు ఖాళీగా ఉంటే కొన్ని పోస్టులు భర్తీ చేయడంవల్ల ఇప్పటికి 874 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీలయినంత త్వరగా వీటిని భర్తీ చేస్తే వ్యవసాయ రంగానికి గొప్ప ఊపు ఉంటుంది. మన ప్రయోగ ఫలితాలు రైతులకు అందించే అవకాశం ఉంది. రైతులకు ఉండే ఇబ్బందులు పోరాడి తీసుకోవడానికి అనుసంధాన కర్తగా వీరు పని చేస్తారు. వ్యవసాయ అధికారి క్రింద పని చేసే అసిస్టెంట్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పోస్టులు ఈ రాష్ట్రంలో 4,120 ఉంటే, ఈరోజుకి 1,861 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 1,861 పోస్టులు ఖాళీగా ఉంటే డిపార్ట్‌మెంట్‌ని ఏ విధంగా నడుపుకున్నాము. వీటిని కూడా వీలైనంత త్వరగా భర్తీ చేసే అవసరం ఉందని తమ ద్వారా సవినయంగా ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచాను. ఇవి కాకుండా గత తెలుగు దేశం ప్రభుత్వం కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టింది. యం.పి.ఇ.ఓ అంటే మల్టీ పర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్. ఉన్న అగ్రికల్చర్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ పోస్టులను భర్తీ చేయకుండా యంపిఇవోస్ పోస్టులను తీసుకువచ్చి ఎన్ని పోస్టులు ఆ రోజు మంజూరు చేసారంటే, దాదాపు 7,876 మంజూరు చేయగా 6,906 పోస్టులు భర్తీ చేయడం జరిగింది. ఇంకా 970 ఖాళీగా ఉన్నాయి. వాటిని ఏ విధంగా భర్తీ చేసారంటే, ఈనాడు 10వ తరగతి చదివే వ్యక్తి యంపిఇఓగా పని చేస్తున్నారు. వారికి పొలం, వ్యవసాయం, పంట మొదలైన రైతుకు సంబంధించిన వాటి మీద ఏ అవగాహన లేని వారికి ఇచ్చారు. ఇంటర్మీడియట్ చదివిన వారికి ఇచ్చారు. ఆర్ట్స్, కామర్స్ గ్రాడ్యుయేట్‌కి ఇచ్చారు. బి.ఎస్‌సి., (అగ్రికల్చర్) చేసిన వారు అసిస్టెంట్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌గా పని చేయడానికి సిద్ధంగా ఉన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ పాలిటెక్నిక్ డిప్లొమా పొందిన విద్యార్థులు అసిస్టెంట్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లుగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారు. వారందరిని వదిలిపెట్టి తమకు కావలసిన వారితో ఈ పోస్టులను ఈ విధంగా అన్‌క్వాలిఫైడ్‌వారితో భర్తీ చేసుకున్నారు. ఇప్పుడు వారు ఎక్కడున్నారో, ఏమి చేస్తున్నారో ఈరోజు వరకూ తెలియదు. ఈనాడు ఆ డిపార్ట్‌మెంట్ పూర్తిగా నిర్వీర్యం అయింది. డిపార్ట్‌మెంట్ పని చేసే పరిస్థితి లేదు. డిపార్ట్‌మెంట్‌ని పెద్ద ఎత్తున టోనప్ చేయవలసిన పరిస్థితి ఉంది. అప్పుడే ఈ శాఖ ద్వారా ప్రభుత్వం అనుకున్న రీతిలో ఈ పథకాలన్నీ అమలుచేయడానికి అవకాశం ఉంటుంది. రైతులకు సహాయం చేయడానికి కూడా అవకాశం ఉంటుంది. కేవలం అగ్రికల్చర్ ఆఫీసర్, అంతకన్నా క్రింది పోస్టులు కాకుండా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పోస్టులు రాష్ట్రంలో మొత్తం 507 శాంక్షన్డ్ పోస్టులయితే అందులో 44 ఖాళీలు ఉన్నాయి. డెప్యూటీ డైరెక్టర్ పోస్టులు 84 మంజూరుంటే, 16 ఇప్పటికే ఖాళీగా ఉన్నాయి. జాయింట్ డైరెక్టర్ ఆఫ్

సా.5.20

అగ్రికల్చర్ పోస్టులు జిల్లాకు ఒకరే ఉంటారు. ఆ పోస్టులు మొత్తం 30 అయితే దానిలోనూ 5 ఖాళీలున్నాయి. అడిషనల్ డైరెక్టర్, అగ్రికల్చర్ పోస్టులు 5 మంజూరయితే, అందులో 3 ఖాళీలు ఉన్నాయి. ఇవి రాష్ట్రవ్యాప్త పోస్టులు. డిపార్ట్‌మెంట్‌ని అంతా ఖాళీగా ఉంచి, డిపార్ట్‌మెంట్‌ని ఎలా నడుపుతున్నారో? వ్యవసాయ పరిస్థితి అందుకే అధ్వాన్నంగా తయారయింది. ఈనాడు సాయిల్ టెస్టింగ్ లేబరేటరీ ఉంది. ప్రతి సంవత్సరం 25 లక్షల సాంపుల్స్ తప్పకుండా పరీక్ష చేస్తామని చెప్పడం జరిగింది. ఈ రోజు మనకు ఈ సాయిల్ టెస్టింగ్ ల్యాబరేటరీస్ 72 ఉన్నాయి. 54 గతంలో మనం ఏర్పాటు చేసాము. గత ప్రభుత్వం 23 సాయిల్ టెస్టింగ్ ల్యాబరేటరీస్‌ని కొత్తగా పెట్టింది. ఈ 23 సాయిల్ టెస్టింగ్ ల్యాబరేటరీస్‌ని మార్కెట్ యార్డ్‌లలో సెస్ కలెక్ట్ చేసి దానిని వినియోగించి ఏర్పాటు చేశారు. ఆ విధంగా 77 సాయిల్ టెస్టింగ్ ల్యాబరేటరీస్ ఉంటే సిబ్బంది మాత్రం లేరు, కావలసిన పరికరాలు లేవు. సాయిల్ టెస్టింగ్ ల్యాబరేటరీస్‌లో సాంపుల్స్ పరీక్ష చేయడానికి అవకాశం లేకుండా ఉంది. 77 సాయిల్ టెస్టింగ్ ల్యాబరేటరీస్ పూర్తి స్థాయిలో నడచినా సంవత్సరానికి రెండు లక్షల నమూనాలు కూడా పరీక్ష చేసే పరిస్థితిలో లేదు. ఇక విత్తనాల గురించి చాలా ఇబ్బందిగా ఉంది. వ్యవసాయ సీజన్ మొదలైనప్పుడు విత్తనం కోసం వెతుకుతున్నాము. ఈ విత్తనం ఎప్పటికప్పుడు మార్కెట్ కొనడానికి దొరకదు. ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, అగ్రికల్చర్ ఇంప్లిమెంట్స్ మార్కెట్‌లో కొనవచ్చు, కానీ విత్తనం గురించి ఒక సీజన్ మొదలే ప్లాన్ చేసుకోవాలి. ఒక సంవత్సరం అడ్వాన్స్‌గా ప్లాన్ చేసుకోకపోతే సప్లయి చేయడానికి అవకాశం ఉండదు. వ్యవసాయ శాఖలో 41 అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ఫార్మ్స్ ఉన్నాయి. గత ప్రభుత్వం 14 సీడ్ ఫార్మ్స్‌ని మిగతా కమర్షియల్ ఆర్గనైజేషన్స్‌కి అప్పజెప్పింది. మిగిలిన 27 సీడ్ ఫార్మ్స్ సీడ్ ప్రొడక్షన్ యాక్టివిటి ఎక్కువ చేపట్టలేదు. ఈనాడు ఒక్కసారి చూసినట్లయితే, ఏదయినా కొత్త వంగడం తయారయితే అది మన యూనివర్సిటీలలో వేయాలి. దాని పేరెంటల్ మేల్, ఫీమేల్ వాటిని మనం సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కి ఇవ్వడం జరుగుతుంది. లేకపోతే, ప్రైవేట్ ఫరంగా ఉంటే, సీడ్ ప్రొడ్యూసింగ్ ఏజెన్సీస్‌కి ఇవ్వడం జరుగుతుంది. వారు దానిని ఉత్పత్తి చేసి డిపార్ట్‌మెంట్‌కో, సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కో ఇవ్వడం జరుగుతుంది. ఈనాడు దేశంలో ఒక్కసారి చూస్తే, ఉత్తర్ ప్రదేశ్‌లో ముఖ్యంగా

ఛైర్మన్ః ఇంకా ఎంత సమయం తీసుకుంటారు?

శ్రీ జి. చిన్నారెడ్డిః నాకు సమయం ఇస్తే ఇంకొక గంట సేపు చెబుతాను. నేను ఎవరినీ క్రిటిసైజ్ చేయడం లేదు. మంచి సలహాలు ఇస్తాను. వాటిని పాటిస్తే బాగుంటుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు వ్యవసాయం మీద ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నారు. అలాంటి సందర్భంలో ఇది పనికి వస్తుంది. ఈనాడు దేశంలో ఒక్కసారి చూస్తే, సీడ్ ప్రొడక్షన్ విషయంలో భారతదేశంలో చాలా గొప్పగా చెప్పుకునే అగ్రికల్చర్ యూనివర్సిటి జి.వి.పంత్ యూనివర్సిటి, ఇది నైనిటాల్, ఉత్తరాంచల్‌లో ఉంది. దీని క్రింద ఉన్న రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్‌వారు ప్రొడ్యూస్ చేసిన పేరెంటల్ లైన్స్‌ద్వారా వారు సీడ్ ప్రొడక్షన్ చేస్తున్నారు. వారు ఉత్పత్తి చేసే దానిని అమ్మితే ఆ యూనివర్సిటీకి ఈనాడు సెల్ఫ్ సఫీషియంట్ అయింది. దానికి మిగులు బడ్జెట్ ఉంది. కాబట్టి సీడ్ గురించిప్రతిసారి మహారాష్ట్ర, గుజరాత్, ఇతర రాష్ట్రాలపైన ఆధారపడకుండా మన రాష్ట్రంలో ఉండే వ్యవసాయ విశ్వవిద్యాలయంకానీ, మన రాష్ట్రంలో ఉన్న డిపార్ట్‌మెంట్ ఫార్మ్స్‌ని పూర్తి స్థాయిలో వినియోగించుకొని సీడ్ ప్రొడక్షన్ చేస్తే డిపార్ట్‌మెంట్‌కే, యూనివర్సిటీకి లాభం వస్తుంది. రైతులకు కల్తీలేని విత్తనాలు దొరికే అవకాశం ఉంటుంది. చాలా పెద్ద ఎత్తున బుల్లెట్ సీడ్ కాన్సెప్ట్‌ని గతంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మండలానికి కావలసిన సీడ్‌ని ఆ మండలంలో ఉన్న కొన్ని గ్రామాలలో కొంత మంది ప్రోగ్రెసివ్ ఫార్మర్స్‌ని ఐడెంటిఫై చేసి, వారి ద్వారా ఆ ప్రాంతానికి కావలసిన విత్తనాలు ఉత్పత్తి చేసే కాన్సెప్ట్ మన దగ్గర ఉంది. కానీ డిపార్ట్‌మెంట్‌లో ఎవరూ ఆచరణలో పెట్టడం లేదు. కనీసం ఇప్పటికయినా మన రిక్వైర్‌మెంట్‌నిబట్టి ఏ మండలానికి ఎంత సీడ్ కావాలీ, ఆ విధంగా జిల్లాల వారీగా, మండలవారీగా చూసుకొని ఉత్పత్తి చేయడానికి ప్రయత్నం చేస్తే, తప్పకుండా విత్తనాలలో సత్ఫలితాలను సాధించవచ్చు. ప్రభుత్వం మీద భారం కాకుండా ఈ డిపార్ట్‌మెంట్స్‌ద్వారా పని

చేయడానికి అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఈ రోజు గౌరవ జనార్ధనరెడ్డిగారు ఆముదం గురించి అంటున్నారు. ఈనాడు తెలంగాణాకి సంబంధించి అగ్రికల్చర్ రీసర్చ్ సెంటర్ పాలెంలో ఉంది. మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ఈ ఆముదం ప్రధానమైన పంట. ఇందులో ఎప్పుడో 'అరుణ'అనే ఇంప్రూవ్డ్ వెరైటీ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రిలీజు చేయడం జరిగింది. దాని తరువాత 20 సంవత్సరాల వరకూ ఏ కొత్త వెరైటీ కూడా రాలేదు. మనం గుజరాత్‌పై ఆధారపడ్డాము. కానీ ఈ మధ్యకాలంలో 'క్రాంతి'అనే కొత్త వెరైటీ ఆ ప్రయోగశాల నుండి రావడం జరిగింది. స్థానికంగా ఉండే మన రీసర్చ్ స్టేషన్స్‌లో పని జరగడం లేదు. వ్యవసాయ అధికారులకు పని పెట్టడం లేదు. వారి ద్వారా ఈ పనులు కల్పించి కొత్త వంగడాలు తయారుచేస్తే రైతుకు సహాయం అవుతుంది. ఆ అధికారికి పని ఉంటుంది. వారి పేరు ప్రతిష్టలు కూడా రైతాంగంలో పెరగడానికి వీలుంటుంది. డ్వాక్రా మహిళల గ్రూపుల వల్ల పార్టీకి వోట్ బ్యాంక్‌గా అది మారింది. ఈ రైతులను కూడా గ్రూపులుగా చేసి రైతు మిత్ర సంఘాలు ఏర్పాటు చేస్తే, ఆడవారి డ్వాక్రా గ్రూపుల మాదిరిగా ఈ మగవారి రైతు మిత్ర సంఘాలు పని చేస్తాయి. అవి కూడా వోట్ బ్యాంక్‌గా మారుతాయి. ఇవన్నీ కూడా తాత్కాలికమే. తాత్కాలికమయిన పనులపై వారు శ్రద్ధ వహించకుండా , రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, రైతులకు కావలసిన గిట్టుబాటు ధరలు అందించడంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహాయం చేయవలసిన అవసరం ఉంది. సబ్సిడీలు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆ విధంగా రైతును ఆదుకుంటే, రైతు వ్యవసాయం చేసే పరిస్థితి ఉంటుంది. ఇక వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు వస్తే, వీటి స్టాండర్డ్స్ చాలా బాగా ఉంటాయి. అయితే ఇక్కడ చాలా చక్కటి విషయాలు జరుగుతూ ఉంటాయి. అటువంటి వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గత సంవత్సరం నుండి వైస్‌ఛాన్సలర్ లేరు. దానికి బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ లేదు. ఈనాడు వ్యవసాయ శాఖ సెక్రటరి, ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సిలర్‌గా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో కరువు, వరద మొదలైన ప్రకృతి విపత్తులు వచ్చి రైతాంగానికి ఇబ్బంది కలిగినప్పుడు దిక్సూచిగా , గైడ్‌గా యూనివర్సిటీ వ్యవహరించవలసిన అవసరం ఉంది. సలహాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. సదరు కంటిన్‌జెన్సీ ప్లాన్ తయారుచేయవలసిన అవసరం యూనివర్సిటీకి ఉంది. కాబట్టి వీలయినంత త్వరగా బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌ని ఏర్పాటు చేయడం, వైస్ ఛాన్సలర్‌ని అపాయింట్ చేయడంలో త్వరగా నిర్ణయం తీసుకొనవలసిన అవసరం ఎంతయినా ఉంది. విశ్వవిద్యాలయంలో ప్రాంతాలవారీగా కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగింది. కొత్త అగ్రికల్చరల్ కాలేజీలు ప్రాంతాలవారీగా మూడు ఏర్పాటు చేశారు. కొత్తగా నంద్యాలలో ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం జిల్లాలో నైరాలో, తెలంగాణా ప్రాంతానికి ఖమ్మం జిల్లాలోని అశ్వారావుపేటలో ఏర్పాటు చేయడం జరిగింది. కొన్ని కారణాలవల్ల తెలంగాణా ప్రాంతంలో అశ్వారావుపేటలో ఏర్పాటు చేసింది, అక్కడ నుండి తరలించడం జరిగింది. ఈప్రాంతానికి ఉన్న కళాశాలని ఒకవేళ ఆ స్థలం అనుకూలంగా లేకపోతే ఈతెలంగాణా ప్రాంతంలోని ఇంకొక జిల్లాలో తరలించి అక్కడి కళాశాలను నడిపించడానికి ప్రయత్నం చేసే అవసరం ఉందని తమ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. ఆ రోజు విశ్వవిద్యాలయానికి రఘోత్తమరెడ్డిఅనే గ్రాడ్యుయేట్ కాని వ్యక్తిని వి.సిగా చేశారని అంటూ పోవడం జరిగింది. అయితే వారు వారికుండే ఫీల్డ్ ఎక్స్‌పీరియన్స్‌తో కొత్త ప్రోగ్రామ్‌ని ఎవాల్వ్ చేశారు. ఆ ప్రోగ్రామ్ పేరు రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రామ్. భారతదేశంలో ఏ విశ్వవిద్యాలయం ప్రవేశపెట్టని ప్రోగ్రామ్ అది. విశ్వవిద్యాలయాల్లో 4 సంవత్సరాలు విద్య చెబితే, ఈ విశ్వవిద్యాలయంలో మూడున్నర సంవత్సరాలకే ఈ కోర్స్ పరిమితమై, ఆఖరి సెమిస్టర్ గ్రామాలను అడాప్ట్ చేసుకొని, రైతు కుటుంబాలను అడాప్ట్ చేసుకొని మూడున్నర సంవత్సరాలు చదువుకున్న తరువాత ఈ విధంగా ప్రాక్టికల్‌గా గ్రామీణ ప్రాంతాల్లో వారికి అవకాశం కల్పించడం జరిగింది. ఈ ప్రోగ్రామ్‌ని ఒక నావెల్ ప్రోగ్రామ్‌గా, దిక్సూచిగా తీసుకొని భారతదేశంలో ఉండే మిగతా యూనివర్సిటీలకు ఆ ప్రోగ్రామ్ పెట్టే పరిస్థితి ఉండింది. అటువంటి ప్రోగ్రామ్ ద్వారా ఆ రాష్ట్రం తప్పకుండా సొమ్ము చేసుకోవచ్చు. ఇక ఉద్యానవన శాఖకు వస్తే, జిల్లాల వారీగా చూసినట్లయితే, వ్యవసాయ అధికారి , హార్టీకల్చర్ ఆఫీసర్ ఎవరు ఏ పని చేస్తున్నారో పొంతన లేదు. వీరందరినీ కోఆర్డినేట్ చేసే అవసరం ఉంది. సెరీ కల్చర్ వ్యవసాయానికి అనుబంధంగా ఉంటుంది. ఈ అధికారికి వ్యవసాయ శాఖాధికారికి ప్రాపర్ కోఆర్డినేషన్ లేకుంటే ఎవరికి వారే పని చేస్తే లాభం లేదు. ముఖ్యంగా హార్టీ కల్చర్ విషయంలో బాధాకరమైన విషయం చెప్పదలచాను. ఒకనాడు ద్రాక్ష పంటకు హైదరాబాదు చాలా ప్రాముఖ్యత ఉన్న ప్రాంతం.

సా.5.30

ఈనాడు హైదరాబాద్‌లో ఉన్న గ్రేప్ గార్డెన్స్ మహారాష్ట్రకు తరలిపోతున్నాయి. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ ఉద్యానవనాల విషయంలో రోజు రోజుకూ చాలా ముందుకు పోతోంది. ఆ ప్రాంతంలోని రైతులు దానిమ్మకాయలు (పామోగ్రనేట్)ని పండిస్తున్నారు. వందలాది ఎకరాల్లో ఈ పంటను పండిస్తున్నారు. వారు గల్ఫ్ లాంటి దేశాలకు ఎక్స్‌పోర్టు చేసి, ఆ వందాల ఎకరాలపైన ఎకరానికి లక్ష రూపాయల చొప్పున, సంవత్సరానికి కోటి రూపాయల చొప్పున ప్రస్తుతం మహారాష్ట్ర రైతులు సంపాదిస్తున్నారు. అటువంటి పరిస్థితులు మన రాష్ట్రంలో ఉన్నా, ఈ ఉద్యానవన శాఖ కి ప్రభుత్వ సహాయం లభించక పోవడం వల్ల మనం బాగా వెనుకబడిపోయాము. గతంలో ఉన్న ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్‌కి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పింది, కానీ కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన సబ్సిడీ కూడా వాడుకోలేదు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ గతంలో 90 శాతం ఉండేది. దాన్ని 50 శాతం, 30 శాతానికి తగ్గించగా, మహారాష్ట్ర ప్రభుత్వం ఆ సబ్సిడీని తగ్గించకుండా, రాష్ట్ర బడ్జెటు నుండి సొమ్ము కేటాయించి 90శాతం సబ్సిడీని ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వం, చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. రూ. 1120 కోట్లతో అందులో 50శాతం సబ్సిడీ, నాబార్డు నుండి 560 కోట్ల రూపాయలు, మిగతా రూ.560 కోట్ల బ్యాంకు నుండి అప్పు ఇప్పిస్తామని దాదాపుగా 6లక్షల25వేల ఎకరాల్లో డ్రిప్ వేస్తామని దానికి కూడా 7 కంపెనీలను సెలక్ట్ చేయడం జరిగింది. ఈ మేరకు సెలక్టెడ్ కంపెనీలను ఎంచుకొంటే,ఆ సెలక్టెడ్ కంపెనీలకు మీరు మొనోపోలి ఇచ్చినట్లుగా వారు వ్యవహరించి విపరీతంగా ధర పెంచడం జరుగుతోంది. గత ప్రభుత్వం ఈ కార్యక్రమం ప్రకటించిన తరువాత, మార్కెటులో 12వేలకు ఒక ఎకరానికి డ్రిప్ ఇచ్చి మామిడి తోటకు దాదాపుగా రెండు వందలకు ధర పెంచడం చేస్తున్నారు. కొన్ని కంపెనీలకు దాసోహం కాకుండా మీరు కాంపటీషన్ కంపెనీల మధ్యలో పెట్టండి. రైతులకు స్వేచ్ఛ ఇవ్వండి. మీకు ఇచ్చే సబ్సిడీ 50వేలు మ్యాగ్జిమం . నీవు ఎన్ని ఎకరాలైనా పెట్టుకో నీవు సొంతగా మార్కెటులోకి వెళ్లి నీవే కొనుక్కో. నాణ్యమైన డ్రిప్ దొరికితే అక్కడే నీకు సబ్సిడీ ఇస్తామని చెపితే, రైతులకు ఎక్కువ లాభం లభిస్తుంది. అందుకని డ్రిప్ కార్యక్రమం తీసుకోవాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. వర్షాభావ పరిస్థితుల్లో ఈ హార్టీకల్చర్‌లో, ఈ ఏకరేజీ పెంచేవారమౌతాము. ఫారెస్ట్ శాతం పెంచిన వారం అవుతాము. ఫుడ్ క్రాప్స్ కాకుండా , బయోడీజిల్ ప్లాంటేషన్, టేక్ ప్లాంట్స్ వస్తున్నాయి, డ్రిప్ ఇరిగేషన్ చేసుకొనే అవకాశం ఉంటుంది. ఈ హార్టీ కల్చర్, వ్యవసాయ శాఖల మధ్య ప్రాపర్ కోఆర్డినేషన్ క్రింది స్థాయిలో ఉండాల్సిన అవసరం ఉంది. ఇది డూప్లికేషన్ కారాదని తెలియజేస్తున్నాను. డి.పి.ఏ.పి., ఎస్.సి. కార్పోరేషన్ వారు కుడా హార్టికల్చర్ చూస్తున్నారు. రెగ్యులర్ హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ ఉంది. వాటర్ షెడ్స్ లో వ్యవసాయ శాఖ చేసే హార్టీకల్చర్ ఉంది. ఈ వర్క్ డూప్లికేషన్ అవుతోందని తెలియజేస్తున్నాను. అలాకాకుండా, ఈ కోఆర్డినేషన్ చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. వాటర్‌షెడ్ విషయంలో, వ్యవసాయ గ్రాడ్యుయేట్ ప్రతి ఒక్కరు విద్యని అభ్యసించేప్పుడు అగ్రికల్చర్ ఇంజనీరింగ్, చెక్ డ్యామ్, పర్కొలేషన్ ట్యాంక్స్, డిపిఎపి, వాటర్ షెడ్ లాంటి ఏ కార్యక్రమం తీసుకొన్నా టెక్నికల్‌గా క్వాలిఫై అయిన అగ్రికల్చర్ ఆఫీసర్‌కే ఈ కార్యక్రమాలను అప్పగిస్తే బాగుంటుంది. డిపిఎపి వారు చేసే వర్క్‌లో ఎక్కువగా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ క్రిందే నిర్వహిస్తున్నారని మనవి చేస్తున్నాను. నేషనల్ వాటర్‌షెడ్స్ ఉన్నాయి, అవి వ్యవసాయ శాఖ చేస్తోంది. soil conservation వ్యవసాయ శాఖ ద్వారానే జరిగితే బాగుంటుంది. ఇప్పటికైనా దీని విషయం ఆలోచించండి. డిపిఎపి కన్నా అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కే పూర్తి స్థాయిలో నియామకాలు చేసి వాటర్ షెడ్ కార్యక్రమాలు పూర్తి స్థాయిలో డిపార్ట్‌మెంట్స్‌కి అప్పచెపితే, హార్టికల్చర్, సెరీకల్చర్ శాఖ ద్వారా ఎక్కువ గా కోఆర్డినేషన్ చేసుకోడానికి అవకాశం ఉంటుంది. సెరీకల్చర్ విషయానికి వస్తే, ఈ రాష్ట్రంలో ఎంతో అవకాశం ఉంది. అనంతపూర్, చిత్తూరు జిల్లాల్లో సెరీకల్చర్ అభివృద్ధి చెందినట్లు చెపుతున్నాం. అనంతపూర్, మహబూబ్‌నగర్ లలో సిమిలర్ ఆగ్రో క్లైమెటిక్ కండీషన్స్ ఉన్నా, మహబూబ్‌నగర్ జిల్లాలో సెరీకల్చర్ ముందుకు పోవడం లేదు. సెరీకల్చర్ వల్ల కుటుంబంలో ఉండే ప్రతి ఒక్కరికీ ఉపాధి లభించే అవకాశం ఉంటుంది. అందుకని సెరెకల్చర్‌ని పెద్దఎత్తున ముందుకు తీసుకువెళ్లాలని కోరుతున్నాను. సెరీకల్చర్ డిపార్ట్‌మెంట్ లోఅవినీతి కార్యక్రమాలు చోటు చేసుకొంటున్నాయి. బి. వెంకటేశ్వర్లు అనే అధికారి అందులో పని చేస్తున్నారు. ఆయనపై కోట్లాది రూపాయల డబ్బు తినేశారని అనేక పర్యాయాలు అలిగేషన్స్ వచ్చాయి. అయినప్పటికీ, ఆయన పై చర్యలు తీసుకోలేదు. ఆయనను చిత్తూరు జిల్లాకు ట్రాన్స్‌ఫర్ చేసినా, ఆ ట్రాన్స్‌ఫర్‌ని క్యాన్సిల్ చేయించుకొని ఇక్కడే కొనసాగుతున్నారు.

ఇటువంటి అవినీతి కార్యక్రమాలను ఈ శాఖలో నిర్మూలించాలని కోరుతున్నాను. డబ్బు కేంద్రం నుండి, రాష్ట్రం నుండి వస్తోంది. అది రైతాంగానికి అందించేట్టు చూడాలి. మహబూబ్‌నగర్ సెరీ కల్చర్ ఆఫీస్, షాద్‌నగర్ ప్రక్కనే ఉన్న లింగారెడ్డి గూడా లో ఉంది. అక్కడ నుండి ఈ ఆఫీస్ ను జిల్లా హెడ్ క్వార్టర్స్‌కి తరలిస్తే, జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతాంగానికి ఉపయోగంగా ఉంటుంది. లింగారెడ్డి గూడలో ఉంటే అది హైదరాబాద్ లింగారెడ్డి గూడా వరకే అధికారులు పరిమితమౌతున్నారు. జిల్లాలోని మిగతా ప్రాంతాలు తిరిగే పరిస్థితి లేదని మనవి చేస్తున్నాను.

పశు సంవర్ధకశాఖకు వస్తే, ఈనాడు వర్షాభావ పరిస్థితుల్లో ఉండే ప్రాంతాల్లో అతి ముఖ్యమైన శాఖగా నిలుస్తుందని తెలియజేస్తూన్నాను. వ్యవసాయ శాఖలో మాదిరిగానే పశు సంవర్ధక శాఖలో కూడా ఖాళీలు ఉన్నాయి. గత ప్రభుత్వం ఈ పోస్టులను భర్తీ చేయలేదు. కరువు జిల్లాలైన అనంతపూర్, మహబూబ్‌నగర్, మెదక్ వంటి జిల్లాల్లో, చాలా వరకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు దాదాపు సాపు వంతు ఖాళీగా ఉన్నాయి. వీటిని వెంటనే భర్తీ చేయాలి. పశు సంపదపైన, పోషణపైన, ఆర్టిఫిషియల్ ఇన్‌సిమినేషన్, లోకల్ క్యాటిల్‌ని అప్‌గ్రేడ్ చేసుకోడానికి గొప్ప అవకాశం ఉంది కాబట్టి, మన ప్రాంతంలో ఉన్న క్వాలిటీ లేని క్యాటిల్‌ని అప్‌గ్రేడ్ చేయడానికి ప్రయత్నం చేయాలి. ఆర్టిఫిషియల్ ఇన్‌సిమినేషన్ సెంటర్లు ఎక్కువగా చేయాలని కోరుతున్నాను. చాలా గొప్పగా ఉండే విజయా డెయిరీని, హెరిటేజ్ పేరుతో గత ప్రభుత్వం పూర్తిగా నాశనం చేసింది. 'హెరిటేజ్' పెరిగింది కానీ, మన సంస్థ అయిన విజయా డెయిరీ పూర్తిగా నాశనమయింది. చిత్తూరు డెయిరీ కూడా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన డెయిరీ అని మనందరకు తెలుసు. అది కూడా నాశనమయింది. మన విజయ డెయిరీని అభివృద్ధి చేయడానికి ఈ ప్రభుత్వం తప్పకుండా కృషి చేయాలని కోరుతున్నాను. పౌల్ట్రీ రంగంలో ఎగ్ ప్రొడక్షన్, బ్రాయిలర్ ప్రొడక్షన్‌లో మన రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉన్నాము. షీప్ రీరింగ్‌పై ఎక్కువ శ్రద్ధ వహి ంచాలి. మహబూబ్‌నగర్ జిల్లాలో వర్షాభావ పరిస్థితులు ఉన్నా, అనంతపూర్ జిల్లాలో డెయిరీ, పౌల్ట్రీగానీ షీప్ రీరింగ్‌గానీ వ్యవసాయానికి అనుకూలంగా ప్రతి కుటుంబానికి ఏదో రకంగా స్కీమ్ సాంక్షన్ చేస్తే, వారి ద్వారా చేయిస్తే మాన్‌సూన్ లేకపోయినా, వర్షాలు లేకపోయినా, కనీసం పాల ఉత్పత్తిపైన, ఈ గుడ్ల ఉత్పత్తి పైనా, క్యాటిల్ ఉత్పత్తి పైనా, షీప్ రీరింగ్ పైనా బ్రతకడానికి అవకాశం ఉంటుంది. ఆ కుంటుంబాలు మైగ్రేట్ కాకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది. గత మూడు సంవత్సరాలుగా వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి. పశు సంవృద్ధి లేక ఇబ్బంది పడుతున్నారు. ఒక గ్రామంలో ఒక ఆడ మనిషి అడిగారు. మనుషులకు పనికి ఆహార పథకం క్రింద బియ్యం ఇస్తున్నారు.
సా. 5.40

మరి మా పశువులకు గడ్డి ఇవ్వడం లేదు. మనుషులకు ఓట్లు ఉన్నాయి కాబట్టి బియ్యం ఇస్తున్నారు. పశువులకు ఓట్లు లేవు కాబట్టి గడ్డి ఇవ్వడం లేదు అంటున్నారు. ఎందుకంటే గత ప్రభుత్వం ఓట్ల గురించి ఒక కార్యక్రమాన్ని చేశారు. కానీ నేను కోరేది మానవతా దృక్పథంతో ఎక్కడయితే పశువులకు గ్రాసం కొరత ఉందో, మాన్‌సూన్ చాలా ఆలస్యంగా రావడం మూలంగా పశుగ్రాసం దొరకని పరిస్థితులున్నాయి. కాబట్టి ఈ పశు గ్రాసం గానీ, మేత గానీ తక్షణమే ఇవ్వవలసిన అవసరం ఉందని సవినయంగా మనవి చేస్తున్నాను.

మత్స్య పరిశ్రమకు వచ్చినట్లయితే దాదాపుగా ఒక వేయి కి.మీ ఉండే కోస్టల్ లైన్ ఉంది. ఈ నాడు టిష్యూకల్చర్, చేపల, రొయ్యల పెంపకం చాలా గొప్పగా ఉంది. దీని మూలంగా విదేశీ మారకం పెరిగే అవకాశం ఉంది. కనుక దీనిపైన చాలా శ్రద్ధ పెట్టాలని మనవి చేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో మత్స్య కారులకు కావలసిన ఇండ్ల వసతి, వలల వసతి, రుణ సౌకర్యాలు, చేప పిల్లలను ఇవ్వడానికి ప్రభుత్వం సత్వరం తగు చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్‌లో రైతు దాదాపు 4, 5 మాసాలుగా రాత్రనక – పగలనక, ఎండనక– వాననక , చలి అనక కష్టపడి పెంచిన పంటను తీసుకుని మార్కెటుకు వచ్చి అమ్ముకునే రైతుకు గిట్టుబాటు ధర రావడం లేదు. ఆ విధంగా

అమ్ముకుంటూ అతను కట్టే ' సెస్సు ' ఈ రోజు వందల కోట్ల రూపాయలు ప్రభుత్వం వద్ద ఉంది. గత ప్రభుత్వం లింక్ రోడ్స్ పేరుతో, రైతుకు ఉపయోగపడవలసిన దానిని వారికి ఉపయోగించకుండా , కొత్తగా ఎమ్‌పిఓ పోస్టులు క్రియేట్ చేసి వాళ్లకు ఇచ్చే శాలరీస్ కూడా సెంట్రల్ మార్కెటింగ్ ఫండ్ నుంచి వాడుకోవడం జరిగింది. ఏ కార్యక్రమాన్ని చేసినా ఈ మార్కెట్ ఫండే ప్రభుత్వానికి ఆశ అన్నది వాస్తవం . ఈ ఫండ్‌ను రైతులకు వినియోగించడానికి ఉపయోగించడం లేదు. గిట్టుబాటు ధర రానప్పుడు మార్కెట్‌లోకి ప్రవేశించి, ఆ మార్కెట్ ధరను మినిమం సపోర్ట్ ప్రైస్ వచ్చే విధంగా నిధిని ఉపయోగించి రైతుకు సహాయపడవలసిన విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. రైతుకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. కానీ ఎమ్.పి.ఇ.ఓ లకు , లింక్ రోడ్స్‌కు, డ్రిప్ ఇరిగేషన్‌కు వాడడానికి చేయవద్దని సవినయంగా తెలియజేస్తున్నాను. రైతు తన కష్టంతో కట్టిన డబ్బును రైతు వినియోగానికే ఉపయోగించాలని నేను తెలియజేస్తున్నాను.

సహకార డిపార్ట్‌మెంట్‌కు వచ్చినట్లయితే ఈ రోజు చాలా పెద్ద ఎత్తున ఈ సహకార డిపార్ట్‌మెంట్ నిర్వీర్యమైందని మనవి చేస్తున్నాను. 1994-95 సంవత్సరం ప్రాంతంలో సెక్షన్ పదకొండు కింద కోపరేటివ్ బ్యాంక్స్ , డి.సి.సి బ్యాంక్స్ కేవలం మూడు మాత్రమే ఉండేవి ఈ నాడు అవి 9 దాకా ఈ సెక్షన్ పదకొండు కింద ఎట్రాక్ట్ అయి ఉన్నాయి. సహకార బ్యాంక్స్ విషయంలో మనం దృష్టి పెట్టాలని గౌరవ మంత్రివర్యులకు మరియు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ముఖ్యంగా రీ స్ట్రక్చర్ చేయవలసిన అవసరం ఉంది. ఈ సెక్షన్ పదకొండు ఎట్రాక్ట్ అయి, డిసిసిపి లను రివైవ్, రీ స్ట్రక్చర్ చేయాలి. దాని తర్వాత ఎన్నికలు కూడా జరపవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

1994 సంవత్సరంలో నేను ఎమ్ఎల్‌ఏగా ఓడిపోయిన తార్వాత సింగిల్ విండో అధ్యక్షునిగా పోటీ చేశాను. రెండుచోట్ల పోటీ చేసి, రెండుచోట్లా నెగ్గాను. దాని తర్వాత 1999 వ సంవత్సరంలో ఎన్నికలలో ఎమ్ఎల్‌ఏగా నేను ఎన్నుకోబడిన తర్వాత దానికి రాజీనామా చేయడం జరిగింది. నేను రెండు సార్లు ఎన్నికలలో పోటీ చేయడం, ఒకసారి ఎమ్ఎల్‌ఏగా నెగ్గడం, మరోసారి ఓడి పోవడం జరిగినప్పటికీ, ఇప్పటికి పది సంవత్సరాలు గడచినప్పటికీ ఆ సింగిల్ విండో అధ్యక్షులు ఇంకా కొనసాగుతూనే ఉన్నారు. తిరిగి ఇంతవరకూ ఎలక్షన్స్ జరుగలేదని మనవి చేస్తున్నాను. ఇంకా ఆ నాటి వారే కంటిన్యూ చేస్తున్నారు.

ఆప్కాబ్ లో 200 కోట్ల రూపాయలు దుర్వినియోగం చేయబడినప్పటికీ ఇంత పెద్ద గోల్‌మాల్ జరిగిందని పేపర్లో పతాక శీర్షికతో వచ్చినప్పటికీ ఆ సింగిల్ విండో అధ్యక్షులపై చర్యలు తీసుకోలేదని మనవి చేస్తున్నాను. అందువల్ల పూర్తిగా అవినీతి మయం కావడం మూలంగా ఈ నాడు కోపరేటివ్ వ్యవస్థ పూర్తిగా అడుగంటి పోయింది. కోపరేటివ్ చట్టానికి రెండు ప్రక్కలా పదును ఉంది. ఒక వేళ కోపరేటివ్ సంస్థలో వ్యక్తి మంచి వాడయితే అది చాలా ఉన్నత స్థితికి పోయే అవకాశం ఉంది. కరీంనగర్ జిల్లాలో ' ముసకనూరు ' సొసైటీని చూసినట్లైతే అది రైతాంగానికి చాలా సేవచేస్తున్నది. ఎక్కడయితే వ్యక్తి చెడుకి అలవాటు పడితే పూర్తిగా తినడం మొదలు పడితే ఆ సంస్థ ఎందుకూ పనికి రాకుండా పోతుందని మనవి చేస్తున్నాను. కోపరేటివ్ సంస్థను ముఖ్యంగా తప్పకుండా మీరు రివైవల్, రీస్ట్రక్చర్ చేయడం, ఎలక్షన్స్‌ను పెట్టేందుకు శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. వీలైనంత తొందరలో ఎన్నికలు జరపాలని, గత 9 సంవత్సరాలుగా ఎన్నుకోబడి, ఇంకా కొనసాగుతున్న వారిని ప్రక్కకు తొలగించి, ఇన్‌చార్జులుగా మంచి వారిని పెట్టి సంస్థలను నడప వలసిన అవసరం ఉంది.

రైతాంగానికి రావలసిన అప్పులను సకాలంలో ఇప్పించవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా వడ్డీ రేట్స్ చాలా ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి వీలైనంత తక్కువ చేయాలని కోరుతున్నాను. మనం ఎన్నికల సందర్భంగా రైతాంగానికి ఇచ్చే రుణానికి వడ్డీని 25 పైసలకు చేస్తామని చెప్పడం జరిగింది. దానిని మొదలు పెట్టాలని సవినయంగా మనవి చేస్తున్నాను.

అదే విధంగా ఈ రోజు పవర్ సరఫరా విషయంలో ఈ నాడు మనకు దాదాపు ఒక 10 సంవత్సరాల నుంచి మాకు కొత్త కార్డులు ఇవ్వాలని జనమంతా అడిగారు. కానీ వారి బాధను ఆనాడు ఆ ప్రభుత్వం చెవిన పెట్టిన పాపాన పోలేదు. కొత్త కార్డులు కాదు, ఉన్న కార్డులను తగ్గించాలని ప్రపంచ బ్యాంకు అనేక రకాలుగి ఈ ప్రభుత్వానికి రాస్తే, ఆ మాదిరిగా శ్రద్ధ తీసుకోలేదు ఈ ప్రభుత్వం . ఎన్నికలను దృష్టిలో పెట్టకొని ఆదరాబాదరాగా కోటి వరాలలో భాగంగా 30 లక్షల కార్డులను పెంచాలని నిర్ణయం చేసింది. ఒత్తిడి పెరగడం మూలంగా దాదాపు ఆ కార్డులను 38 లక్షలకు పెంచడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ జరిగిన పంపిణీపైన మళ్లీ పరిశీలన చేయాలని సవినయంగా మనవి చేస్తున్నాను. గతంలో ఈ రాష్ట్రంలో 98 లక్షల తెల్ల కార్డులు ఉండేవి. ఈ విషయం కాకుండా ఎన్నికల సందర్భంగా అదనంగా ఒక 38 లక్షల తెల్ల కార్డులను మళ్లీ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. పంపిణీ చేసిన కార్డుల పైన మళ్లీ ఒకసారి దృష్టి పెట్టాలని కోరుతున్నాను. ఈ విధంగా రైతాంగానికి ఇస్తున్న లెవీని వీలైనంత ఎక్కువ పెంచి రైతాంగానికి గిట్టుబాటు ధర వచ్చే విధంగా చేయాలని సవినయంగా మనవి చేస్తున్నాను.

ఈ రోజు కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, గౌ. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతాంగానికి మనో ధైర్యం, మనో స్థైర్యం ఏర్పడ్డాయి. ఈ ప్రభుత్వం నాకు అండగా ఉంటుందని, తన కష్ట సుఖాలలో పాలు పంచుకుంటుంది అనే నమ్మకం వారికి ఉంది. కాబట్టి నేను కోరేది ప్రభుత్వం ఏ కార్యక్రమం ఏది జరిగినా చివరకు ' జై కిసాన్ ' పేరుతో ఆ కార్యక్రమం ముగించాలని కోరుతున్నాను. ఆ రైతు ఆత్మ స్థైర్యం, మనో ధైర్యం, మనో స్థైర్యం పెరిగేలా చూడాలని, రైతు ప్రతిష్టను పెంచాలని తెలియజేస్తున్నాను. గతంలో చాలా మంది ' స్వర్ణాంధ్రప్రదేశ్ ' చేస్తామన అన్నారు. ఆ మాటేమో గానీ , ' రుణ ఆంధ్ర ప్రదేశ్ ' గా మారింది. ఈ నాడు మనం కోరుకుంటున్నది ' హరిత ఆంధ్ర ప్రదేశ్ ' కావాలని . అలాంటి ' జై కిసాన్ – జై హరితాంధ్ర ప్రదేశ్ ' అనే మాటలతో నాకు ఇచ్చిన సమయానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఇ. రాజేందర్(కమలాపూర్) : అధ్యక్షా, మొట్టమొదటి సారిగా ఈ శాసన సభలో అడుగుపెట్టిన వాడిని కాబట్టి దయచేసి నేను పది మాటలను చెప్పాలి అనుకుని వచ్చాను. కానీ రెండు మూడు మాటలను చెప్పడానికి ఆస్కారం ఉంటుంది. కాబట్టి తప్పకుండా మా మాటలలో పొరపాట్లు ఉంటే క్షమిస్తారని ఆశిస్తున్నాను.

ఈ రోజు తెలంగాణా అన్నారు. ఎప్పుడూ చెపుతూనే ఉంటాము. గ్రామీణ ప్రజల గురించి చెబుతున్న సందర్భంలో ఒక మాట తెలియజేస్తాను. ' ఏ దేశంలో ఎద్దు ఏడుస్తుందో అక్కడ వ్యవసాయం బాగుపడదు. రైతు ఏడ్చినా దేశం బాగు పడదు' అని పెద్దలు చెబుతూ ఉంటారు. 'గాంధీజీ' ప్రవచించిన గ్రామ స్వరాజ్యం, తప్పకుండా గ్రామీణ ప్రాంతాలలో, ఏ కుల వృత్తుల మీద ఆధారపడి బ్రతుకుతున్నప్పటికీ, వ్యవసాయ రంగం బాగు పడకుండా ఏ రంగం బాగుపడటానికి ఆస్కారం లేదు. కాబట్టి తప్పకుండా వ్యవసాయ రంగం అన్ని రకాలుగా పరిపుష్టిగా ఉండాలని మనం ఎప్పుడూ అనుకుంటూ ఉంటాం .
సా.5.50

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రైతాంగం ఎరువులు, విత్తనాలు, గ్రామాల్లో బార్టర్ విధానం ద్వారా తీసుకొనేవారు. అప్పటివరకు బ్రహ్మాండంగా గ్రామ స్వరాజ్యం ఉన్నది. హరిత విప్లవం వచ్చి గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగాన్ని బాగుచేసి ప్రజలయొక్క కష్టాలను, సుఖాలను తీర్చే అవసరం ఉండేనో దాని తరువాత హరిత విప్లవ గ్రామీణ ప్రాంతాలలో రైతులు అందరు కూడా ఇతర వ్యక్తుల మీద ఆధారపడే పరిస్థితి వచ్చిందని మనవిచేస్తున్నాను. హర్యానా, పంజాబ్ రాష్ట్రాలలో నీటి సౌకర్యం ఉన్న దగ్గర వాటికి పెట్టుబడులు సమకూర్చుకొన్నదగ్గర టెక్నాలజీ బాగా ఇన్‌వాల్వు చేసిన దగ్గర వ్యవసాయ రంగం బాగుపడింది. వెనుకబడిన ప్రాంతాలలో ఎక్కడైతే నీటి సౌకర్యం విత్తనాలు అందించలేకపోయినామో, గ్రామీణ ప్రాంతాలలో సరిపడ లోన్సు

ఇవ్వలేకపోయినామో ఆ ప్రాంతాలలో నెగటివ్ రిజల్ట్సు వచ్చిందని చెప్పడానికి మనకు బోలెడెన్ని ఉదాహరణలు. ఇవాళ గతం గురించి తప్పకుండా తర్కించుకోకపోతే, గతం నుంచి గుణపాఠం తీసుకోకపోతే రాబోయే కాలంలో మంచి జరగడానికి ఆస్కారం లేదు కాబట్టి తప్పకుండా మనం గతాన్ని గురించి తర్కించుకోవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. గత ప్రభుత్వాలు ఎన్ని చెప్పినప్పటికి సైంటిఫిక్ టెక్నాలజి బ్రహ్మాండంగా డెవలప్ అయినది . గోబలీకరణ జరిగిన తరువాత ఈటెక్నాలజీ అంతా ఇంపోర్టు చేసుకోవాలని చెప్పిన తరువాత ఈ పరిణామక్రమంలో గ్రామీణప్రాంతాలలో వ్యవసాయ రంగం మీద రైతులు ఆత్మహత్యలు వైపు పోతున్నారు. మన దేశం ఒక అమెరికా కాదు, థాయిల్యాండ్ కాదు, సింగపూర్ కాదనే విషయాన్ని మనం గుర్తు చేసుకోవలసిన అవసరం వుంది. మనం దేశం రకరకాల కులాలు మతాలు కుడిన దేశం కాబట్టి తప్పకుండా మన దేశానికి ప్రజానీకానికి కావలసిన పద్ధతులు మనం తప్పకుండా అన్వయించుకోవలసిన అవసరం వుంది. మెకానికల్గా మొత్తం ఉన్న గ్లోబుల్కరణ పేరిట మొత్తం సిష్టంమ్ అంతా ప్రజల మీద వాళ్ల అవసరాలు లేకుండా ఉన్నప్పటికి కూడా రుద్ది మనం ఇలా చేయడంవల్లనే ఈ నాడు గ్రామీణ ప్రాంత ప్రజలలోఆంధోళనకు గురై ఆత్మహత్యలవైపు పోతున్న సత్యాన్ని మనం గ్రహించవలసిన అవసరం వున్నది. ఇవాళ్టికైన అగ్రికల్చర్ రంగాన్ని ప్రయారిటి సెక్టారుగా గుర్తించినందుకు తప్పకుండా ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అగ్రికల్చర్ సెక్టార్ను మనం డెవలప్ చేయడం అంటే గ్రామీణ ప్రాంతాలలో కుల వృత్తుల వాళ్లను మనం డెవలప్చేసిన వాళ్లం అవుతాము. తప్పకుండా వ్యవసాయ రంగాన్ని బాగుపరిస్తేనే ఇవి అన్ని బాగుపడుతాయనే ఆశ ఉంది. మనం అనేక రకాలు ప్రయత్నాలు చేసినప్పటికి కూడా వ్యవసాయ రంగానికి కావలసినటువంటి విత్తనాన్ని మనం డెవలప్చేసుకోకపోతే మనం ముందుకుపోలేమని సత్యాన్ని గమనించాలని చెప్పి మనవిచేస్తున్నాను. మనం సైటిఫిక్గా విత్తనాలు డెవలప్ చేసుకోవాలి. ఇప్పటికి 45వేల టన్నులు అందించలేకపోతున్నాము. మన గణాంకాలు చెబుతున్నాయి కల్తీ మందులు ఇవాళ రకరకాల పద్ధతుల్లో రైతులు మోసపోవడం మనం చూస్తున్నాము. ఇవాళ రైతాంగం అంతా కూడా వర్షాల మీద ఆధారపడి వ్యవసాయం చేసే క్రమంలోపల వర్షాలు లేక అర్ధాంతరంగా పంటలు ఎండిపోవడంవల్ల రైతాంగం నష్టపోతున్నారు. ఇవాళ వేరే మార్గాలు లేవు, ఓన్లీ అగ్రికల్చర్ మాత్రమే వున్నది. వాళ్ల పిల్లలు అగ్రికల్చర్లో బాధపడటం ఇష్టంలేక చదివించడం, వాళ్లు చదివినా ఉద్యోగాలు రాని పరిస్థితి ఉన్నది . ఒక తండ్రికి అన్నలు తమ్ములు అందరు చదువుకొని కంపెనీలలో ఉద్యోగాలు చేస్తున్నప్పుడు కంపెనీలు అన్నీ మూతపడి పడినందువల్ల వాళ్లు అగ్రికల్చర్ వైపు చూసే పరిస్థితి వుంది. కేవలం రైతాంగం కాదు ఇవాళ విద్యార్ధి వర్గం, కార్మికవర్గం కాని అన్నీ రకాల ప్రజలను అక్కున చేర్చుకొని అన్నం పెట్టే సత్తా భూతల్లికి మాత్రమే ఉన్నది కాబట్టి భూతల్లికి నీరు కావాలంటే నీటి రంగాన్ని డెవలప్చేయకుండా వ్యవసాయన్ని డెవలప్ చేయకుండా పంటలు పండించే ఆస్కారం లేదు. కాబట్టి తప్పకుండా నీటి కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తునందుకు నేను అబినందిస్తున్నాను. ఒక కుటుంబంలో తండ్రి, ఇద్దరు, ముగ్గురు కొడుకులు వుంటే తండ్రికి సామాజిక స్పృహ ఉంటుంది. తండ్రి కూడా ఎప్పుడు ఏమి చేస్తారు అంటే ఏ కొడుకైతే బలహీనంగా ఉన్నాడో ఆ కొడుకు పక్షాన వుండి ఆకొడుకు అభివృద్ధికి ప్రయత్నం చేస్తాడు. అలాంటి వ్యవస్థలో మన వ్యవస్థ ఇవాళ వ్యవస్థకి మన స్వాతంత్ర్యం వచ్చిన సామాజిక రంగాన్ని ఎన్నుకున్నాము తప్ప మనం వ్యాపారాన్ని ఎన్నుకోలేదు. ఇవాళ రాజకీయాలు, రాజకీయ నాయకులు, పార్టీలు సామాజిక స్పృహలో ఆలోచించాలి తప్ప గత ప్రభుత్వం లాగా సామాజిక స్పృహ లేకుండా మనం వ్యాపారం చేయడం తప్ప ఇంకొకటి కాదు అన్నారు.

మాజీ ముఖ్యమంత్రిగారిపైన ఒక ఎగ్జాంపుల్ చెబుతున్నాను. సాఫ్టువేర్ మాత్రమే మనకు అన్నం పెడుతుందని ఆ రోజుల్లో చెప్పారు. యుఎస్ఎస్ఆర్ వ్యవసాయం రంగం లేకుండా అభివృద్ధి చెందినదని ఆ నాడు చెప్పినారు. ఆ నాడు తెల్లారి పేపరు లోపల ఒక కార్టూను వచ్చింది. ఇల్లాలును భోజనం పెట్టమని చెబితే ప్లేట్ లోపల కంప్యూటర్ తెచ్చి పెడతారు. ప్రజలలో ఎంత సెంట్మెంటుకు పోయినారో దానిని బట్టే మీకు అర్ధం అవుతుంది. ఆ ప్రయత్నం చేసినప్పుడే వాళ్లు ఒక విషయం చెప్పినారు. రాబోయే కాలంలోపల సత్ఫలితాలు ఇస్తాయని చెప్పినారు. ఆ సత్ఫలితాల క్రమంలో ఇవాళ గ్రామీణ ప్రాంతాలలో ఆత్మహత్యలు చేసుకొని స్మశానాలుగా తయారు అయ్యే పరిస్థితి వచ్చింది దానికి తార్కారణం . అందుకని ఆ దౌర్భాగ్య పరిస్థితిని పునరావృత్తం కాకుండా చేయడం కోసం తప్పకుండా రాబోయే కాలంలో అగ్రికల్చర్ వ్యవస్థని బ్రహ్మాండంగా చేసుకోవలసిన

అవసరం వున్నది.   ఒక అగ్రికల్చరే కాదు అగ్రికల్చర్ లోపల పశుసంవర్ధక శాఖ, పౌల్ట్రీ రంగం, సెరీకల్చర్,  ఆర్ట్ కల్చర్ ఉన్నది. మనకు కనబడకుండా ఇవాళ కొత్త ఆర్థిక వ్యవస్థగా పౌల్ట్రీ రంగం 4 వేల కోట్లరూపాయలు ఆంధ్రప్రదేశ్‌లో వస్తున్నది. మొత్తం ఆర్దిక వ్యవస్థలో 29 వేల కోట్ల రూపాయలు పౌల్ట్రీ రంగం అందిస్తావున్నది. ఇంత గొప్ప రంగాన్ని కూడా ఏ ప్రభుత్వం కూడా దానిని పట్టించుకోలేదు, ఎప్పుడు ప్రయత్నం చేయలేదు. పౌల్ట్రీరంగం లో ప్రపంచంలోనే 4వ స్థానంలో ఉన్నాము. భారతదేశంలో మొదటి స్థానంలో ఉన్నాము. పౌల్ట్రీ రంగం రాష్ట్రంలో చాలా బాగుంది , వాళ్లకి కరెంటు సౌకర్యంలో వివక్షత కొనసాగుతోంది. వాళ్లకి ఇన్‌కం ట్యాక్సీ ఎగ్జింప్షన్ లేకుండా 4 శాతం ట్యాక్సీవేసి పౌల్ట్రీ రంగంపై అధిక భారం వేశారు. పౌల్ట్రీ రంగాన్ని ముందుకు తీసుకుపోయే ప్రయత్నం చేయాలి. వ్యవసాయ రంగాన్ని చాలా గొప్పగా ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నం క్రమానికి రాబోయే కాలంలో అన్నీ వర్గాల ప్రజలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు బాగు పడాలంటే తప్పకుండా అగ్రికల్చర్ మెరుగుపర్చుకోవలసిన అవసరం వున్నది. మాటల్లో కాకుండా కేవలం అంకెల గారడి కాకుండా ప్రాక్టికల్‌గా ఇంప్లిమెంటేషన్ చేసి ప్రజలు బ్రతికు బాగుచేయాలని మనందరం ఆ రంగంలో కృషిచేస్తారని ఆశిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ పి.వెంకటేశ్వర్లు(బూర్గంపహాడ్):అధ్యక్షా, వ్యవసాయ పద్దు మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. 2004-05 వ్యవసాయ రంగం మీద ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్‌లో చాలా తక్కువ వుందని చెప్పడానికి విచారిస్తున్నాను. మన రాష్ట్రంలో చూసినట్లయితే అత్యధిక జనాభా వ్యవసాయ రంగం పట్ల ఆధారపడి జీవిస్తున్న పరిస్థితి ఉన్నది. అలాంటి రంగాన్ని గడిచిన ఆర్థిక సంవత్సరం కంటే తక్కువ 90.3 కోట్ల రూపాయలు తగ్గించడం ఏ రకంగా చూసినా న్యాయం కాదు. నేను కొత్తగా ఎన్నికయ్యాను, ప్రసంగం చేస్తున్నప్పుడు ఏమైనా పొరపాటు దొర్లితే మన్నించాలని కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగం చాలా ప్రధానమైన రంగం వ్యవసాయ రంగం ప్రాధాన్యత గుర్తించి మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు వై.ఎస్. రాజశేఖరరెడ్డి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయడం జరిగింది. ఎన్నికల ముందు ఏ వాగ్దానం ఇచ్చారో ఆ వాగ్దానానికి ప్రభుత్వం కట్టుబడి ముఖ్యమంత్రిగారు పదవిస్వీకారం చేసిన వెంటనే తొలి సంతకాన్ని ఉచిత విద్యుత్ ఫైల్ మీద సంతకం పెట్టారు. రాష్ట్రంలో 1200 కోట్ల రూపాయలు పైచిలుకు బకాయిలను రద్దు చేసినటువంటి ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది.
సా.6.00

ఈ నిర్ణయం తీసుకున్న ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మా పార్టీ తరఫున, మా తరఫున అభినందిస్తున్నాను. గత ప్రభుత్వం ఈ రాష్ట్రంలో నూతన ఆర్దిక విధానాలు, ప్రపంచబ్యాంక్ విధానాలు, రైతాంగ వ్యతిరేక విధానాలు అమలుచేయటంవల్ల రైతాంగం దివాళాతీసి అప్పుల పాలైన విషయం మీకు తెలిసినదే. గత ప్రభుత్వ పాలనలో దేశవ్యాప్తంగా 4,000 మంది రైతులు మరణిస్తే మన ఆంధ్రప్రదేశ్‌లో 3,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇప్పుడు క్రొత్త రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక బాధలతో ఈ రాష్ట్రంలోని 300 మంది రైతులు మరణించారు. 14 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఈరోజు కూడా పేపర్లో రావటం జరిగింది. ఈ ఆత్మహత్యలను ఆపాల్సిన బాధ్యత నూతనంగా ఏర్పడిన ఈ ప్రభుత్వంపై ఉన్నది. రైతాంగ అభివృద్ధికి పెద్ద పీట వేస్తామని ప్రభుత్వం ప్రకటించినది. రైతుల సమస్యలను, బాధలను లోతుగా పరిశీలన చేసి రైతాంగాన్ని పూర్తిగా ఆదుకునేవిధంగా ఈ ప్రభుత్వం చేయూత ఇవ్వాలని కోరుతున్నాను. జనాభాలో 70% మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. దుర్భిక్ష పరిస్థితులవల్ల, వేసిన పంటలు పూర్తి స్థాయిలో పండకపోవటంవల్ల రైతాంగం దివాళాతీసే పరిస్థితికి వచ్చిన విషయం మనందరకు తెలుసు.

సాగునీటి ప్రాజెక్ట్‌ల విషయానికొస్తే కృష్ణా నదిపై కర్ణాటక ఆల్మట్టి డ్యామ్ కట్టటంవలన కృష్ణా డెల్టాకు పూర్తి స్థాయిలో నీరు రావటంలేదు. మిగిలిన ప్రాజెక్ట్‌లైన నాగార్జునసాగర్, శ్రీశైలంలలో కూడా పూర్తి స్థాయిలో నీరు లేక రాష్ట్రంలోని వ్యవసాయరంగం

దెబ్బతింటున్నది. ఇటువంటి పరిస్థితులనుండి గట్టెక్కటానికి ఈ ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్ట్ల సాధనలో ముందుకు వెళ్లి రైతాంగానికి సాగునీరు వచ్చేవిధంగా చేయాలని కోరుతున్నాను.

విత్తనాల విషయానికొస్తే ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా విత్తనాలు సకాలంలో అందటంలేదు. ఖమ్మం జిల్లా బూర్గంపహాడ్‌లోని హరిజన, గిరిజన రైతాంగానికి ఈరోజువరకు విత్తనాలు అందలేదు. రైతులు అనేక ప్రాంతాలలో ఆందోళనలు చేస్తున్నారు. అనంతపురం గౌరవ మంత్రివర్యులు రఘువీరారెడ్డిగారి జిల్లా. అనంతపురంలో కంది పంట విత్తనాలు అందలేదని రైతులు ఆందోళన చేస్తుంటే రఘువీరారెడ్డిగారు వెళ్లి వారి బాధలను తెలుసుకుని దానిపై వెంటనే స్పందించి అక్కడి ఎ.పి.సీడ్స్ మేనేజర్‌ను సస్పెండ్ చేశారు. గౌరవ మంత్రివర్యుల జిల్లాలోనే విత్తనాల కొరత ఆవిధంగా ఉంటే రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో ఎంత తీవ్రంగా ఉన్నదో అర్థంచేసుకోవచ్చు. నకిలీ విత్తనాలవల్ల రైతులు నష్టపోతున్నారు. పంటలు మధ్యలోనే ఎండిపోతున్నాయి. అటువంటి పరిస్థితుల్లో ఈ నకిలీ విత్తనాలను అరికట్టటానికి ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపాలి.

రాష్ట్రంలో 75% రైతాంగం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఋణాలపై ఆధారపడి వ్యవసాయం చేయటం జరుగుతోంది. సింగిల్ విండో చూసినా, వాణిజ్య బ్యాంకులను చూసినా ఖరీఫ్ సీజన్‌లో రైతాంగానికి ఋణాలు ఇవ్వటానికి అవి ముందుకురావటంలేదు. ప్రభుత్వం రైతుల అప్పులపై మారటోరియం విధించింది. దీనివల్ల ప్రైవేటు వ్యక్తులనుండి రైతులకు ఋణాలు వచ్చే పరిస్థితి లేదు. ఈ మారటోరియం పూర్తిగా అన్ని వర్గాల రైతాంగానికి అందేవిధంగా ప్రభుత్వం చొరవ చూపాలి. సింగిల్ విండోస్ రాష్ట్రంలో అనేకం ఉన్నాయి. ఆర్థిక ఇబ్బందులవల్ల ఈ సింగిల్ విండోస్ పూర్తి స్థాయిలో పనిచేయటంలేదు. 800 శాఖలు మాత్రమే పనిచేస్తున్నాయి. ఇవి పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా అధికారులను నియమించి తప్పనిసరిగా తీసుకోవలసిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఋణ సౌకర్యం అందని రైతాంగం కొరకు ప్రత్యేక గ్రాంటు రూ.500 కోట్లు కేటాయించి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

పంటల భీమా పథకం అస్తవ్యస్తంగా ఉన్నది. ఈ పథకం అశాస్త్రీయంగా ఉన్నది. దీనికి సవరణ చేసి వ్యవసాయ సీజన్ అయిన జూన్, జులైలో రైతులకు ఇచ్చే ఋణాలు బ్యాంకులకు సంబధం లేకుండా, కౌలుదారులు ఎవరైతే ఉన్నారో, బ్యాంకులలో ఋణాలు తీసుకోకుండా ఎవరైతే ఉన్నారో వారికి కూడా వర్తించేవిధంగా ఇన్సూరెన్స్ కవరేజ్ ఉండేట్లు చూడాలని కోరుతున్నాను.

మార్కెటింగ్ విషయానికొస్తే ఈ రాష్ట్రంలో మార్కెట్ కమిటీలు చాలా ప్రాంతాల్లో ఉన్నాయి. మా ప్రాంతంలో కూడా మార్కెటింగ్ కమిటీలు ఉన్నాయి. అవి పేరుకే మార్కెటింగ్ కమిటీలుగా ఉన్నాయి తప్ప పూర్తి స్థాయిలో రైతంగానికి గిట్టుబాటు ధర కల్పించటంలోగాని, రైతాంగానికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వటంలోగాని విఫలమయ్యాయి. మీటింగ్‌లు పెట్టుకుని వ్రాసుకోవటానికి, ప్రణాళికలు తయారుచేసుకోవటానికి మాత్రమే ఈ మార్కెటింగ్ కమిటీలు ఉపయోగపడుతున్నాయి తప్ప వేరొక ఉపయోగం లేదు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ వారి అధీనంలో ఉండేవిధంగా అక్కడ నామినేటెడ్ పోస్ట్‌లు ఏర్పాటుచేసుకుని రైతు కమిటీల ఛైర్మన్‌లను ఎన్నుకోవటం జరుగుతోంది. మార్కెట్ కమిటీలో పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా, ఉన్నటువంటి నార్మ్స్ ఫాలో అయి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చి వారికి గిట్టుబాటు ధర కల్పించటానికి ప్రయత్నించాలి.

పాడి పశువుల విషయానికొస్తే ఈ రాష్ట్రంలో గత 3, 4 సంవత్సరాలుగా కరువు నెలకొనడంవల్ల పశుగ్రాసం కొరత ఏర్పడి అనేక పశువులను పట్టణాలలోని కబేళాలకు తరలిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులనుండి ఈ పశు సంపదను కాపాడటానికి, పశుగ్రాసం అభివృద్ధిచేయటానికి బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించాలి.

అగ్రికల్చరల్ ఆఫీసర్స్ విషయానికొస్తే మా ప్రాంతంలో అగ్రికల్చర్ ఆఫీసెస్ బోర్డ్లు ఉంటాయి తప్ప వ్యవసాయాధికారులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి, రైతులవద్దకు వెళ్లి సలహాలు, సూచనలు ఇచ్చే పరిస్థితి లేదు. ఏ నేల మీద ఏ పంట వేయాలి, ఏ సమయంలో ఏ మందు వాడాలో తెలియని పరిస్థితిలో గిరిజన, హరిజన రైతులు ఉన్నారు. వారిని ఎడ్యుకేట్ చేయాలి. వ్యవసాయాధికారులు సరైన చొరవ చూపటంలేదు. వ్యవసాయాధికారుల పోస్ట్లు ఖాళీగా ఉన్నాయి. అవి పూర్తిచేయటానికి ప్రభుత్వం చొరవ చూపాలి. వ్యవసాయ సంబంధ సలహాలు, సూచనలు రైతాంగానికి అందించి వారిని ఆదుకోవాలి.

వెటర్నరీ హాస్పటల్స్ విషయానికొస్తే మా ప్రాంతంలోనేగాక రాష్ట్రంలోని చాలా ప్రాంతాలలో పేరుకే వెటర్నరీ హాస్పటల్స్ ఉన్నాయి. హాస్పటల్స్లో డాక్టర్స్ లేరు. హాస్పటల్స్, డాక్టర్స్ ఉన్నచోట్ల పక్కా బిల్డింగ్స్ లేవు. సరైన మందులు లేక చాలా ప్రాంతాలలో వెటర్నరీ హాస్పటల్స్ పనిచేయటంలేదు. ఈ హాస్పటల్స్కు పక్కా బిల్డింగ్స్ నిర్మించాలని అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేస్తూ వస్తున్నాము. అయినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం తప్పనిసరిగా వెటర్నరీ హాస్పటల్స్కు పక్కా భవనాలు నిర్మించాలని కోరుతున్నాను. డాక్టర్స్ లేనిచోట్ల డాక్టర్లను నియమించటానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

2003, 2004 సంవత్సరాలలో పంటలకు ఋణాలు ఇచ్చారు. ఋణాలు సకాలంలో చెల్లించిన రైతులకు 5% వడ్డీ రిబేటు ప్రకటించారు. ఈ పథకం జూన్ నెల చివరితో ముగిసింది. ఆగస్ట్ నెల చివరి వరకు దీనిని పొడిగించాలని కోరుతున్నాను.

ఉద్యానవనాల విషయానికొస్తే ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి 90% సబ్సిడీతో తుంపర సేద్యానికి సహాయపడుతుందని ప్రకటించారు. ఈనాటి వరకు దీనికి సంబధించిన వివరాలను ప్రభుత్వం ప్రకటించలేదు. వెంటనే ఆ వివరాలను ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. దీనితోపాటు తోటలలో నీరు నిల్వచేసే సంప్లకు కూడా ఈ రాయితీలను వర్తింపచేయాలి. వీటితోపాటు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తూ పూర్తి సహాయసహకారాలు అందించాలి. లేదంటే రైతాంగం అప్పుల పాలై అత్మహత్యలకు పాల్పడుతుంది.
సా.6.10

ఇక పశు సంవర్థక శాఖకు సంబంధించి పశుగ్రాసాన్ని సబ్సిడీ ధరలపై సరఫరా చేయాలి. పశు సంపదను పెంచడానికి, పశు సంవర్థక శాఖ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. అదేవిధంగా ఈ పాడి పరిశ్రమను సహకార రంగంలో పరిరక్షించవలసిన అవసరముంది. ముఖ్యంగా ప్రైవేట్ రంగంలోని హెరిటేజ్ లాంటి సంస్థలు ఈ సహకార రంగంలోని పాడి పరిశ్రమను బలహీన పరుస్తున్న సంగతి మన అందరికీ తెలిసిందే. కాబట్టి ప్రైవేట్ సెక్టార్ను అరికట్టి సహకార రంగంలో పాడి పరిశ్రమను ప్రోత్సహించవలసిన అవసరముంది. ఈ పాడి పరిశ్రమాభివృద్ధి విషయంలో ప్రభుత్వం అన్ని స్థాయిల్లో అంటే గిరిజన, హరిజన వెనుకబడిన వర్గాలకు చెందిన వారిని పశు సంపదను పెంపొందించే విషయంలో ఎక్కువగా ప్రోత్సహించడం ద్వారా ఆయా వర్గాల వారు అభివృద్ధి చెందే అవకాశం కల్పించాలి. ఇక రైతాంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం ఈ సంవత్సరం వ్యవసాయ రంగానికి కేటాయించిన బడ్జెట్ ఏ మాత్రం సరిపోదని మా అభిప్రాయం . దానిని మరింతగా పెంచవలసిన అవసరముందని తద్వారా రైతులకు మరింత సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నాకు ఈ అవకాశం కల్పించినందులకు అధ్యక్షుల వారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కట్టా వెంకట నరసయ్య: అధ్యక్షా, వ్యవసాయం పద్దు మీద చర్చజరుగుతున్న సందర్భాన్ని దృష్టిలో పెట్టుకొని నేను కొన్ని విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. ముఖ్యంగా ఈ నాడు జాతీయ వ్యవసాయ రంగం మీద కూడా దేశవ్యాప్తమైన చర్చ జరుగుతున్న సందర్భంలో మన రాష్ట్ర వ్యవసాయం రంగం కూడా సంక్షోభంలో వున్నటువంటి పరిణామాలను

దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం కూడా తన బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి పెద్ద పీట వేసిన పద్ధతుల్లో మనం కేటాయింపులు చూశాము. అదే రకంగా మన రాష్ట్ర వ్యవసాయ రంగం కూడా ఈనాడు తీవ్రమైన సంక్షోభంలో వున్న విషయం మనందరికీ తెలిసిందే. రాష్ట్ర వ్యవసాయ రంగం ఈ సంక్షోభ పరిస్థితుల నుంచి బయటపడే ఆలోచనతో ప్రభుత్వం కేటాయింపులు చేయవలసిన అవసరముంది. ఇప్పుడు ఎన్నికైన ప్రభుత్వం ఆ మేరకు కొంతవరకైనా ఆ ఆలోచనను కొనసాగించబట్టే రైతులకు చేయూత నందించాలనే ఆలోచనతోటే , మనకు ప్రధానమైనది వ్యవసాయరంగమని గుర్తించబట్టే అందుకనుగుణంగా నీటి ప్రాజెక్టులను కట్టాలనే అంశాన్ని చేర్చుతూ ప్రకటించడం జరిగింది. మన రాష్ట్ర వ్యవసాయ రంగంలో ఏర్పడిన ఈ ప్రతిష్టంభనను తొలగించడానికి, సంక్షోభాన్ని నివారించడానికి ఎన్నుకోబడిన ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను ఆచరణలో పెట్టబోయే అంశాలను దృష్టిలో పెట్టుకొని మన ముఖ్యమంత్రి గారు తాను చేసిన వాగ్దానాలను అమలు పరిచే క్రమంలో కొంత ముందడుగు వేసే పరిస్థితి కనపడుతున్నది. తద్వారా అనేక కష్టాల్లో , ఇబ్బందుల్లో వున్న వున్న రైతాంగం కొంత మేరకైనా సేద తీర్చుకోవడానికి అవకాశం ఏర్పడింది.

ఏట్లో కొట్టుకుపోతున్న వారికి ఏ చిన్న పుల్ల దొరికినా దాన్ని ఆసరాగా చేసుకుని బయట పడే ప్రయత్నం చేసినట్లు వ్యవసాయ రంగానికి సంబంధించి మన ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ప్రకటనల మేరకు ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ఎక్స్ గ్రేషియా ఇవ్వడంతో పాటు వ్యవసాయ రంగంలో కరెంటు ఛార్జీలు పెంచకపోగా కరెంటు మీద వున్న అప్పులను రద్దు చేయడం, మరియు ఉచిత కరెంటు ఇవ్వడం అనేది ఒక ప్రధానమైన అంశంగా భావించినప్పుడు ఇది రైతాంగానికి ఇది ఆశాజనకమైన పరిణామంగా భావించవలసివుంటుంది. ఏదనేవిధంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం మరికొన్ని నిర్ణయాలు తీసుకోవలసిన అవసరముంది. ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న రైతులకు ఈనాడు రుణ సౌకర్యాలు ప్రధా అడ్డంకిగా మారిన విషయాన్ని ఈ రోజు మనం దృష్టిలో పెట్టుకోవాలి.కాబట్టి ఈ రుణ సౌకర్యం కల్పించే విషయంలో చేసిన చట్టాలే కాకుండా ప్రభుత్వ బ్యాంకులలో వున్న రుణాలచెల్లింపులను వాయిదా వేసే పద్ధతులను ఆలోచించడం, అదేవిధంగా సన్న, చిన్నకారు రైతులకు సంబంధించిన అప్పులను మాఫీ చేయడం, పై తరగతులకు చెందిన రైతులఅప్పుల విషయంలో వడ్డీలను మాఫీ చేయడం లాంటి పద్ధతులను అనుసరించినట్లయితే ఈ సమస్య వల్ల తలెత్తిన ప్రమాదాన్ని నివారించే అవకాశముంటుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.ఈ సందర్భంగా ఈనాడు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంబంధించి ప్రభుత్వం మన ముందుంచిన డిమాండ్ల విషయానికి వస్తే అవి ఎంతవరకు ఆచరణసాధ్యమన్న విషయం మన ముందున్న ప్రధాన చర్చనీయాంశమని నేను భావిస్తున్నాను. ఈ సందర్భంగా ఆహార ధాన్యాల విషయానికి వస్తే ఉత్పత్తిని172. 68 లక్షల టన్నులు సాధించాలని, నూనె గింజల ఉత్పత్తిని31.61 లక్షల టన్నులు సాధించాలని, ప్రత్తి 20.15 లక్షల టన్నులు సాధించాలని టార్గెట్‌గా పెట్టుకోవడం జరిగింది. ఇంత టార్గెట్ పెట్టుకోవడమనేది సామాన్య విషయం కాదు. గతంలో ఎవరూ ఇంత టార్గెట్ పెట్టుకోవడం జరగలేదు.ఇంతటి సాహసం ఈ ప్రభుత్వం చేయబూనడం చూస్తుంటే అది సాధ్యం కావాలని మనం ఆశిద్దాము. ఈ సందర్భంగా ఒకసారి గత సంవత్సరం టార్గెట్‌ను పరిశీలించినట్లయితే ఆహారధాన్యాల టార్గెట్ గత సంవత్సరం 142 లక్షల టన్నులు కాగా ఈసంవత్సరం 172 లక్షల టన్నులు పెట్టుకోవడం జరిగింది. నూనె గింజల ఉత్పత్తి గత సంవత్సరం 11.64 లక్షల టన్నులుంటే ఈ సంవత్సరం అది 31.61 లక్షల టన్నులుంది. ప్రత్తి ఉత్పత్తి గత సంవత్సరం 19.36 లక్షల టన్నులు కాగా ఈ సంవత్సరం 20.15 లక్షల టన్నులుంది. ఈ లక్ష్యం నెరవేరే అవకాశాలున్నాయా అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా వుంది. ఎందుకంటే గత ఐదారు సంవత్సరాలను పరిశీలిస్తే సగటున 120 లక్షల టన్నులు మాత్రమే ఫలితాలు వచ్చినట్లు కనబడుతున్నది.ఇటువంటి దశలో ఈ సంవత్సరం ఇప్పుడున్న పరిస్థితులను దృష్టిలో వుంచుకొని ఆలోచించవలసివుంటుంది. ఎందుకంటే ఇప్పుడున్న వాతావరణ పరిస్థితులు అనుకూలత లేని విషయాన్ని మనం గమనం లోకి తీసుకోవాలి.ఇప్పటికి 25 శాతం పంటలు మాత్రమే వేయడం జరిగింది.2002-03లో 106.55 లక్షల టన్నుల ఉత్పత్తి మాత్రమే వచ్చింది.

గత 2002-03లో వచ్చిన ఆదాయం ఒకసారి పరిశీలిస్తే ఈ రోజున్న వాతావరణ పరిస్థితులు నిరాశాజనకంగా వున్న సందర్భంలో ఈ దశకు చేరుకోవడం ఏవిధంగా సాధ్యమౌతుందన్న విషయాన్ని ప్రభుత్వం అధ్యయనం చేయవలసిన అవసరముంది. గతంలో ఏయే అంశాలు దెబ్బ తీశాయో, ఏయే విషయాల్లో నష్టపోయామో ఆయా అంశాలను పూర్తిగా అధ్యయనం చేసి వాటిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో మనం పెట్టుకున్న ఏడు శాతం గ్రోత్ రావాలన్న ఉద్దేశంతో గతంలో కన్నా రు.200 కోట్లు ఈ సంవత్సరం మనం నిధులు ఎక్కువగా కేటాయించడం జరిగింది. ప్రస్తుతమున్న వాతావరణ ప్రతికూల పరిస్థితుల్లో ఈ గ్రోత్‌రేట్‌ను సాధించడం కాస్త అనుమానాస్పదంగానే వుంది. ఎక్కువ గ్రోత్ రేటును సాధించడం కోసం మనం ఎక్కువ నిధులు కేటాయించుకున్నప్పటికీ ఈ అననుకూల వాతావరణ పరిస్థితులలో కూడా దానిని సాధించడానికి వీలుగా సమగ్రంగా అధ్యయనం చేసి గతంలో మనకు వచ్చిన అడ్డంకులేమిటి, వాటిని ఏవిధంగా అధిగమించవచ్చుననే అంశాలపై పూర్తిగా దృష్టిని కేంద్రీకరించి వాటిని సమగ్రమైన పద్ధతుల్లో పాటించడం ద్వారా ఆ సమస్యను ఎదుర్కొనే కీలకమైన నిర్ణయాలు తీసుకోవలసిన అవసరముంది. (బెల్ మోగింది)

ఇంతకుముందు గౌ.సభ్యులు చిన్నారెడ్డి గారు చెప్పినట్లు మనం అధిక వ్యవసాయోత్పత్తిని సాధించాలంటేమనకు విత్తనాల సమస్య కీలకమైనది. రైతులు అనుకున్న రీతిలో తమ పంటలను పండించాలంటే వారికి అవసరమైనంత మేలైన మరియు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. కాని దురదృష్టవశాత్తూ మన రాష్ట్రంలో నాణ్యమైన విత్తనాలకు కొరత ఏర్పడడం వల్ల నకిలీ విత్తనాలతయారీదారులు రంగప్రవేశం చేసి కల్తీ విత్తనాలను విరివిగా సరఫరాచేయడంతో రైతులు ఆ కల్తీ విత్తనాలనే కొనుగోలు చేసి మోసపోతున్నారు. కాబట్టి రైతాంగాన్ని ఆదుకోవాలంటే ముందుగా కావలసింది వారికి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయటమే. నకిలీ విత్తన ఉత్పత్తిదారులను ప్రవేశించకుండా కఠినమైన చర్యలు తీసుకోవడం ద్వారా రైతులకు కల్తీ విత్తనాల బాధ నుండి విముక్తుల్ని చేయవలసిన అవసరముంది. ఆ విధంగా రైతులకు మేలైన మరియు నాణ్యమైన విత్తనాలను అందించడంలో ముందుగా సాఫల్యత సాధించవలసిన అవసరముందని నేను మనవి చేస్తున్నాను.

సా.6.20

మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయం మొత్తానికి అన్ని రకాల విత్తనాలు 52 లక్షల క్వింటాళ్ల వరకు అవసరమవుతాయని అంచనాలున్నాయి. గతంలో ఎవరి వల్ల జరిగినా, ఏ రూపంలో జరిగినా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 52 లక్షల క్వింటాళ్ల వరకు సరిపోయే విత్తనాలు ఆంధ్రదేశంలో రైతాంగానికి అందించే విషయంలో అననుకూల పరిస్థితులున్న తర్వాత, కేవలం 13.10 లక్ష క్వింటాళ్ల వరకే అందించగలిగితే, 52 లక్షల క్వింటాళ్లకు గాను కేవలం 13 లక్షల క్వింటాళ్ల విత్తనాలు మాత్రమే అందిస్తే ఇక వ్యవ సాయ రంగంలో మనం అనుకున్న ఫలితాలు సాధించడం సాధ్యమవుతుందా? కీలకమైన ఈ విత్తనాల విషయం గురించి ఇంతకు ముందు చిన్నారెడ్డిగారు చెప్పారు. వ్యవసాయ రంగంలో ఎరువులు, క్రిమిసంహారక మందులు, అప్పులు, సబ్సిడీలు రావాలనే విషయాన్ని ఇంతకు ముందు వారు చెప్పారు. అది వాస్తవం . అందుకని మొట్టమొదట విత్తనాల సమస్య ఈవిధంగా వుంటే ఏడు శాతం గ్రోత్ సాధించడం ఎలా సాధ్యమవుతుందో ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. గత ఏడు సంవ త్సరాలుగా ఆంధ్రదేశం కరువు వాత పడుతున్న విపరీతమైన పరిస్థితులున్నాయి. గత 2003-2004 సంవత్సరంలో రాష్ట్రంలో మొత్తం 451 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. అంతకు ముందు సంవత్సరంలో కూడా 1041 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన విషయం మనకందరికీ తెలుసు . రాష్ట్రంలో నాలుగింట మూడవ వంతు కరువు ఎదు ర్కొంటున్న పరిస్థితి వుంది. అందుకుని 52 లక్షల క్వింటాళ్లకు గాను కేవలం 13 లక్షల క్వింటాళ్ల విత్తనాలు ఇస్తే మిగతా విత్తనాలు రైతులు ఎక్కడి నుంచి తెచ్చుకుంటారు, ఏరకమైన పంటలు పండించగలుగుతారో ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వుంది. విత్తన వ్యవస్థ మీద, విత్తన విధానం మీద ప్రభుత్వానికి ఒక సునిశితమైన ఆలోచన లేనటువంటి కారణం చేతనే ఈవిధంగా జరు గుతోంది. ఈ సందర్భంగా మీకు ఒక విషయం చెప్పదలుచుకున్నాను. అనంతపురం జిల్లాలో ప్రధాన పంట వేరుశనగ . గతంలో ఆ వేరుశనగకు సంబంధించి జె.ఎం 24 రకం విత్తనాలు జిల్లాలో వేస్తే, వాతావరణం సరిపడక పంటకు మొవ్వ కుళ్లు తెగులు

వచ్చింది. ఈ పేరుశనగ విత్తనాలు వేసిన తర్వాత ఎన్నడూ లేని విధంగా పంటకు మొవ్వ కుళ్లు తెగులు వస్తే, రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తే, ప్రభుత్వం దానికి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మోనోక్రొటోఫాస్ మందును సరఫరా చేసింది. ఆ మందు కొడితే పంట దక్కదని శాస్త్రజ్ఞులు చెబితే, రైతులు ఆ మందును పంటకు కొట్టలేక, ఆ పరిస్థితులను ఎదుర్కోలేక ఆమందునే తాగి చచ్చిపోయిన పరిస్థితి వుంది. అందువల్ల విత్తనాలకు ఎంత ప్రాధాన్యత వుందో, కల్తీ విత్తనాల వల్ల ఏవిధమైన పరిణామాలు ఏర్పడుతున్నాయో ప్రభుత్వం గమనించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ముందు చూపుతో విత్తనాల సరఫరా చేయకపోతే, ఈ విత్తన పథకం సరైన పద్ధతిలో పెట్టకపోతే ఏ రకమైన లాభాలు సాధించలేమనే విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. పథకాలు అనేకం తీసుకరావచ్చు . గత ప్రభుత్వం గ్రామీణ విత్తన పథకం ఒకటి తీసుకొచ్చింది. ఆ విత్తన పథకం తీసుకొచ్చిన సందర్భంలో మొత్తం మండలంలో పది గ్రామాలను ఎన్నుకుని, గ్రామంలో పది ఎకరాల చొప్పున ఎంచుకుని, ఆ పది ఎకరాలలో విత్తన ఉత్పత్తి చేసి రైతులకు అందించే పద్ధతిలో గత ప్రభుత్వం అనుసరించిన విధానం వైఫల్యం చెందింది. ఈ రకమైన పద్ధతి మంచిదే అయినప్పటికీ దానికిఅనుగుణమైన, విధి నిర్వహణకు కావలసిన సిబ్బంది లేకపోవడం వల్ల ఆ రకమైన ఫెయిల్యూర్స్ వచ్చాయి. ఆ ఫెయిల్యూర్స్ వచ్చిన తర్వాత, మా అనుభవం కొద్ది చెబుతున్నాను, గత ప్రభుత్వం రైతులు వేసుకున్న పంట చేలలో బోర్డులు పెట్టి వాటికి సబ్సిడీ ఇచ్చిన పరిస్థితి వుంది. అందుకే వ్యవసాయ రంగం మీద సరిగా అధ్యయనం చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఈరకమైన పరిస్థితుల నుంచి కాలక్రమంగా రాష్ట్ర విత్తనాలకు సంబంధించిన అంశం రాష్ట్రం నుంచి కేంద్రం వైపు మరల్చే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ఈ రాష్ట్రప్రభుత్వం, బహుళ జాతి సంస్థలు పరస్పరం గతంలో ఒప్పందం చేసు కోవడం వల్ల మన రాష్ట్రంలో విత్తనాభివృద్ధి సంస్థ నిర్వీర్యమైపోయిన పరిణామాలు మనకందరికీ తెలుసు . అందుకే ప్రైవేటు సంస్థలు మార్కెట్‌లో ప్రవేశించి కల్తీ విత్తనాలు విచ్చలవిడిగా అమ్మిన విషయాన్ని మనం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుంది. గతంలో జరిగిన విషయం ఈ సందర్భంగా చెప్పదలిచాను. నాణ్యత లేని పత్తి విత్తనాలు వేసి వరంగల్ జిల్లాలో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు. ఆవిత్తనాలను అమ్మిన కంపెనీ – అజిత్ సీడ్స్, ఇఐడి ప్యారీ శ్రీరామ్ వైట్ గోల్డ్ ను 35 వేల ఎకరాలలో వేసి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయిన పరిస్థితి వుంది. గుంటూరులో అదే కంపెనీ ద్వారా ఆమేరకు నష్టం జరిగింది. గుంటూరు జి.ఎస్. ప్రైవేటు లిమిటెడ్ కం .,ఎ.పి.సీడ్స్ గుజరాత్ మైకో పేరుతో వున్న లక్షలాది రూపాయల విలువ చేసే నకిలీ విత్తనాలు పోలీసులకు దొరికాయి. వరంగల్‌లో మొక్కజొన్నకు సంబంధించి కాంచన–517, కార్గిల్, ఎ.పి.సీడ్స్ ఆరువేల ఎకరాలలో వేస్తే రైతులు నష్టపోయిన పరిస్థితులున్నాయి. వరంగల్‌లో ఒకసారి 30 వేల ఎకరాలలో వేసిన పత్తి విత్తనాలు కల్తీ విత్తనాలుగా నిర్ధారించ బడ్డాయి. రంగారెడ్డి జిల్లాలో దోసకు సంబంధించి వివిఎస్‌పి నేచురల్ వెరైటీని వేసి రూ. 12 లక్షలు నష్టం జరిగింది. వరంగల్‌లో మిరపకు సంబంధించి సరళ, మయూరి రకాల వల్ల కోట్ల రూపాయల నష్టం జరిగిన పరిస్థితి వుంది. కావున గత అనుభవాలను దృష్టిలో పెట్టుకోనైనా విత్తనాలకు సంబంధించి సరైన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలి, కాని తీసుకోలేదు. ఆ కారణంగా నిన్న మొన్న వినుకొండ ప్రాంతంలో నకిలీ విత్తనాలు వేసిన రైతులు నష్టపోవడంతో ఆందోళనకు దిగి దానికి నాయకత్వం వహించాలని కోరడం జరిగింది. గుంటూరు జిల్లా వినుకొండ నియోజకవర్గంలో రైతులు వ్యాపారుల వద్ద నకిలీ విత్తనాలు కొని అవి మొలకెత్తక నష్టపోవడంతో ఆ రైతులకు నష్టపరిహారం అందించడంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కల్తీ విత్తనాలు అమ్మిన సంబంధిత కంపెనీపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వస్తోంది. అది ఒక పెద్ద సమస్యగా తలెత్తింది . మీరు పత్రికలలో చూసే వుంటారు, ఇప్పటికీ వారు ధర్నాలు చేస్తున్నారు. గొల్లపల్లిలో సద్ద సాగు చేసిన రైతులు కూడా నష్టపోయారు. ఇప్పుడు వినుకొండలో విత్తనాల కోసం ధర్నా చేస్తున్న పరిస్థితి వుంది, రాస్తారోకోలు చేస్తున్నారు. వెలటూరులో ఆర్‌డిఓ సందర్శించి కల్తీ విత్తనాల విషయాన్ని నిర్ధారించిన సందర్భం వుంది. సద్దలో కూడా నాసిరకం విత్తనాలు వచ్చాయి. ఇప్పటికే లక్షలాది ఎకరాలలో కల్తీ విత్తనాల సమస్య జరుగుతున్న పరిణామాలను మనం గమనిస్తే, మన లక్ష్యానికి అనుగుణమైన గ్రోత్ ను ఏరకంగా సాధిస్తామనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి.

అధ్యక్షా, నాకు నా నియోజకవర్గం నుంచి ఒక లెటర్ వచ్చింది. ఆ లెటర్‌లో సబ్జెక్ట్ – పల్లపురెడ్డి సంజీవరెడ్డి, S/o. కోటారెడ్డి, సిక్కినేని గూడెం, మర్లపాడు గ్రామం, మధిర మండలం – ఆర్‌పిహెచ్–2, బి.టి. రకం పత్తి విత్తనం మొలకెత్తని విషయం

గురించి .    ''  అయ్యా, నేను మథిర మండలం, సిక్కినేనిగూడెం రైతును .   నేను మథిరలో  మురళీకృష్ణ ప్రైవేటు లిమిటెడ్ నుంచి  ఆర్‌పిహెచ్-2  బి.టి. రకం పత్తి విత్తనాలను తీసుకెళ్లి సర్వే నెం 91, 192 లలో మూడున్నర ఎకరాలలో, సర్వే నెం  190 లో మూడు ఎకరాలలో మొత్తం ఆరున్నర ఎకరాలలో  విత్తనం  వేశాను.   వీటిలో బ్యాచ్ నెం . 78533 బాపతు మూడు డబ్బాలు,   35 నుంచి 40 శాతం  మొలకెత్తగా, బ్యాచ్ నెం . 77700 బాపతు రెండు డబ్బాలు అసలే మొలకెత్తలేదు.   కావున విచారించి, మొలకెత్తని ఆర్‌పిహెచ్-2 రకం ను  ఇచ్చిన  విత్తనాల కంపెనీ  మీద  చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను '' .  నిన్న నాకు ఈ లెటర్ వచ్చింది అధ్యక్షా  .   ఈ రాష్ట్రంలో  ఎన్నో లక్షల ఎకరాలలో ఈ కల్తీ విత్తనాల ప్రమాదం వుంది .   ఒకవేళ మొలకెత్తినా ఈల్డింగ్ రాదు, గ్రోత్ సరిగా లేని పద్ధతులను రైతులు ఇప్పటికీ గమనించలేని పరిస్థితి వుంది.   చిన్నారెడ్డిగారు ఒక విషయాన్ని ఇంతకు ముందే చెప్పారు.   వ్యవసాయానికి విత్తనాలు నాలుగైదు నెలల ముందుగా తగినటువంటి జాగ్రత్తలో వుంచాలి.    ఈ ప్రభుత్వం అటువంటి జాగ్రత్తలో లేకపోవచ్చు .  కాని  నకిలీ విత్తనాలు అమ్మే కంపెనీల మీద చర్యలు తీసుకుని రైతులు ఎదుర్కొనే సమస్యలకు పరిష్కార మార్గం చూపించవలసిన అవసరం వుంది.   ఆంధ్రదేశంలో రైతుల  ఆత్మహత్యలు నివారించడానికి, అటువంటి ప్రమాద కర  విషయాల గురించి  మనం ఆలోచించవలసిన అవసరం వుంది.

సా.6.30

ఈ ప్రభుత్వం గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుంటే గత సంవత్సరం నుండి, గత సంవత్సర కాలాలలో వ్యవసాయ విధానాలలో  తీసుకువచ్చిన మార్పులు నష్టదాయకంగా వున్నాయి.  రైతు సంఘాలు ఆందోళన చేస్తున్నాయి.  గత ప్రభుత్వ వ్యవసాయ విధానాల యొక్క ప్రమాదం వ్యవసాయ రంగం మీద తీవ్ర పరిణామాలు ఎదుర్కొన్న కారణాల చేత అనేక నష్టాలు జరిగిన అనుభవాలు వున్నాయి.  ఈ ప్రభుత్వం కూడా అదే పద్ధతులను ఈనాడు కేటాయించిన బడ్జెట్ పద్దులకు సంబంధించిన అంశాలలో, విధానపరమైన అంశంలో గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తున్నటువంటి అభిప్రాయములు మనకు కొన్ని కనబడుతున్నాయి.

ఇప్పుడు ఇచ్చినటువంటి పుస్తకాలలో కూడా ఇజ్రాయిల్ సాంకేతిక ప్రాజెక్టును రంగారెడ్డి, మహబూబ్‌నగర్ మరియు విజయనగరం జిల్లాలలో అమలుపరచబడడం, కూరగాయలు, పూల సాగు వంటి ఈ రకమైన పద్ధతులలో ఇజ్రాయిల్ వ్యవసాయ పద్ధతినే ఇంతకు ముందు నుంచే మనం అనేక సందర్భాలలో  అనుసరించడం జరిగింది. ఈ ప్రభుత్వం కూడా ఆ రకమైనటువంటి ఇజ్రాయిల్ ప్రభుత్వ అనుభవాలను, వ్యవసాయ విధానాన్ని 25 లక్షల రూపాయల వ్యయంతో సైబర్ విత్తన ప్రాజెక్టును అమలుపరచడం, కాంట్రాక్టు వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించడం ఈ రకమైన గత అనుభవాలను అధ్యయనం చేశారా అని మేము అడుగుతున్నాము. ఈ రకమైన పద్ధతుల ద్వారానే గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే ఈ ప్రభుత్వం అనుసరిస్తే వ్యవసాయ విధానంలో మార్పులు సాధించకుండా ఏవి నష్టదాయకంగా వున్నాయో, ఏవి ఫలితాలు రాని పద్ధతులుగా వున్నాయో వాటి గురించి ఈ ప్రభుత్వం ఆలోచించకపోతే జరిగేటటువంటి పరిణామాలు ఏమిటనే విషయాన్ని మీదృష్టికి తీసుకువస్తున్నాను.

ఇప్పటికే కుప్పం వ్యవసాయం మీద అనేక చర్చలు జరిగాయి.   ఈ ప్రభుత్వం మీద కుప్పం వ్యవసాయానికి సంబంధించినటువంటివే  కొనసాగిస్తున్న విషయాన్ని బిహెచ్ఇ.,తో కుదిరిన ఒప్పందం ప్రకారం 8 కోట్లు ప్రతిపాదిత పైకంతో ఈ కార్యక్రమాన్ని అమలుపరచడం జరుగుతుందనే విషయాన్ని ఈ ప్రభుత్వం చెప్పింది.   అందుకనే ఈ ప్రభుత్వం వ్యవసాయ రంగములో గతంలో వచ్చిన నష్టాల నుండి గాని, రైతుల కష్టాల నుండి బయటపడే విధానాలు, నూతన విధానాలను రూపొందిస్తుందా, లేదా? సరైనటువంటి అధ్యయనం చేస్తుందా, లేదా? అనేటటువంటి విషయాన్ని ఆలోచించవలసిన అవసరముంది. అందుకని విత్తనాల సమస్య మీద ఈ ప్రభుత్వం ఒక నూతన పద్ధతిని అనుసరించాలి.  ప్రభుత్వం సర్టిఫై చేసిన ఏజెన్సీల ద్వారా విత్తనాలు దొరికే  ఏర్పాట్లు చేయకపోతే , వ్యవసాయ రంగంలోని రైతులకు అందుబాటులోకి వాస్తవంగా

సరైనటువంటి విత్తనాలను అందించేటటువంటి విధానాలను ఈ ప్రభుత్వం అనుసరించకపోతే వున్నటువంటి తేడా ఏమిటి అనే విషయాన్ని మనం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరముంది.

వ్యవసాయ రంగానికి సంబంధించిన శాఖకు కావలసిన ఉద్యోగస్తుల విషయంలో గెజిటెడ్ ఉద్యోగస్తులు 2,810 మంది, నాన్-గెజిటెడ్ ఉద్యోగస్తులు 10,189 మంది అవసరముండగా దీనిలో నాల్గవ వంతు ఉద్యోగాలు ఖాళీగా వున్నాయి. వ్యవసాయ రంగానికి సంబంధించి ఈనాడు ప్రజలలో వున్న చైతన్యం, వ్యవసాయం చేయడానికి కావలసిన శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే ఉద్యోగస్తులు నాల్గవ వంతు మంది ఖాళీగా వున్నాయి. ఈ రకమైన పద్ధతులలో వ్యవసాయ రంగం ఏ విధంగా అభివృద్ధి చెందే అవకాశముంటుంది? గత ప్రభుత్వం వ్యవసాయ విధానంలో కాంట్రాక్టు పద్ధతిన కాంట్రాక్టు ఉద్యోగస్తులను ప్రవేశపెట్టిన పద్ధతినే ఈ ప్రభుత్వం కూడా అనుసరిస్తుందా అనే విషయాన్ని మనం ఆలోచించవలసిన అవసరముంది.

ఛైర్మన్ : దయచేసి ముగించండి, చాలా సమయం తీసుకున్నారు.

శ్రీ కట్టా వెంకటనర్సయ్య : అధ్యక్షా, 7 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఈ రోజున వున్నట్లు అంచనా వేశారు. వీరందరినీ తొలగించి సమర్థులైన వారిని నియమించే అవకాశం వుందని ఆర్థిక మంత్రి గారు చెప్పారు. ఈ సంవత్సరం వ్యవసాయం రంగంలో 7 శాతం గ్రోత్ వుందని అన్నారు. మీరు ఏఏ నిర్ణయాలను తీసుకొని ఈ కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించి, సమర్థులైన వారిని నియమిస్తే వ్యవసాయ రంగములో 7 శాతం గ్రోత్ వస్తుందో అని అడుగుతున్నాను. మన ఆలోచనలకు అనుగుణంగా వ్యవసాయ రంగములో 7 శాతం గ్రోత్ ఏ విధంగా వస్తుందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. అందుకొరకు వ్యవసాయ శాఖ ఉద్యోగులను రైతులకు అందుబాటులో వుండే పద్ధతులను ఆలోచించాలని, ఖాళీగా వున్న స్థానాలలో వెంటనే ఉద్యోగులను భర్తీ చేయాలని కోరుతున్నాను.

ఎరువులకు సంబంధించి ఎరువుల షాపులవాళ్ళే రైతులను ఎడ్యుకేట్ చేయడానికి, పంటలపై అప్పులు ఇవ్వడానికి, వాటిని కొనుగోలు చేయడానికి మార్కెట్‌లో ఎరువుల షాపుల వాళ్ళే కనబడుతున్నారు.

ఛైర్మన్ : దయచేసి ముగిస్తారా.

శ్రీ కట్టా వెంకటనర్సయ్య : గ్రామాలలో సాగునీటి సంఘాలు పెట్టారు. ఆ సంఘాలు పెట్టిన తరువాత చెరువులలో నీళ్లు లేకుండా పోయాయి. సంఘాలను ఎన్నుకోడానికి సక్రమంగా ఎన్నికలు కూడా లేకుండా వున్న పరిస్థితి వుంది. ఎన్నుకున్న సంఘాలు పనిచేయడానికి నీళ్లులేని పరిస్థితి వుంది. అందుకనే నీరు-మీరు పథకం అని, ఇంకుడు గుంతలని, డ్రిప్ ఇర్రిగేషన్ అని, వాటర్ షెడ్స్ అని, బిందు సేద్యమని, తుంపర సేద్యమని అనుసరించినా వీటి ద్వారా ఎక్కువ ఫలితాలు రాలేదన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరముంది. ఆచరణలో పెట్టినటువంటి పథకాలు నిర్వీర్యమైన విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ఈ పథకాలన్నీ గ్రే ఏరియాలలో పెట్టవలసిన పథకాలు మరియు వర్షపాతం తక్కువగా వున్నచోట్ల పెట్టవలసిన పథకాలు, వీటిని తీసుకువచ్చి ...

( బెల్ )

ఛైర్మన్ : మీరు నా మాట వింటారా. మీరు మాట్లాడడం మొదలు పెట్టి ఇప్పటికి అరగంట అయినది.

శ్రీ కట్టా వెంకటనర్సయ్య : ఈ పథకాలన్నీ కాంట్రాక్టర్లకు ఉపయోగపడే పద్దతులు. వీటిని శాస్త్రీయంగా వర్షపాతం తక్కువ వున్నచోట అమలుజరపకుండా కాంట్రాక్టర్లకు ఉపయోగపడే విధంగా ఇర్రిగేషన్ పెట్టవచ్చని, డ్రిప్ ఇర్రిగేషన్ పెట్టవచ్చని

చెబుతున్నారు. వీటిపైన మీకు అనుభవం వుంది. డ్రిప్ ఇరిగేషన్‌లో మాదగ్గర పైపులు కొనలేదని కాంట్రాక్టర్లు గతంలో కోర్టుకు వెళ్లారు. వీటి గురించి పత్రికలలో చూస్తే అర్థమవుతుంది. అందుకని వ్యవసాయ రంగములో డ్రిప్ ఇరిగేషన్ గాని, బిందు సేద్యం గాని తగినటువంటి పద్ధతులలో ప్లాన్ ప్రకారం, పద్ధతి ప్రకారం అమలుపరిచే విషయాన్ని మనం చూడవలసిన అవసరముంది. దానికి సంబంధించి 90 శాతం రాయితీలు కూడా ఇచ్చారు. ఈ విషయాన్ని పరిశీలించి ఆ పథకాలకు నిజమైన లబ్దిదారులకు, అర్హులైనటువంటి లబ్దిదారులకు ఇచ్చారా అని అడుగుతున్నాను. ఈ పథకాలలోని వైఫల్యాలను పరిశీలించి ఈ ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే వీటిని నివారించడానికి ఏరకమైనటువంటి అవకాశం వుంది అని అడుగుతున్నాను.

మన రాష్ట్రంలో వ్యవసాయ రంగములో 106 లక్షల కమతాలు వున్నాయి. ఇందులో 86 లక్షల కమతాలు 5 ఎకరాలలో వున్న పరిస్థితి వుంది. వీరందరికీ రక్షణ కల్పించవలసిన అవసరముంది. గత ప్రభుత్వం వీరందరినీ వ్యవసాయ రంగం నుండి తొలగించడానికి కాంట్రాక్ట్ ఫార్మింగ్, కార్పోరేట్ ఫార్మింగ్ పద్ధతులను ప్రవేశపెట్టింది. ఆ విధానాలను అమలుపరచడానికి రైతుల స్థాయిలోనే భూములను ఏక ఖండముగా చేయాలని ప్రభుత్వం భావించింది. ప్రభుత్వం రైతులకు భూములు ఇవ్వవలసిన సహకారాన్ని ఉపసంహరించుకుంది. విత్తన ప్రైవేటీకరణ, రుణాల తగ్గింపు, వ్యవసాయ శాఖ కుదింపు, మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు లేని పరిస్థితులలో ఈ రకమైన పరిణామాలు ఆంధ్ర దేశపు వ్యవసాయ రంగాన్ని, అన్నపూర్ణ అనే ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడానికి కావలసినటువంటి ఈ కారణాలన్నీ సరిదిద్ది, సరైన అధ్యయనంతో పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. రుణాల విషయంలో కూడా రైతులు ఆత్మహత్యలు చేసుకునే మన రాష్ట్రానికి కాంట్రాక్టు పద్ధతి సరైనది కాదు.

గతంలో వ్యవసాయ రంగం మీద, రైతులు ఎదుర్కొన్న సమస్యల మీద, ఆత్మహత్యల మీద, ఆర్థిక సంక్షోభం మీద, అప్పుల భారం వంటి అనేక కారణాల వలన ఆత్మహత్యలు ఎదుర్కొన్న దశలోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ విషయాలన్నీ ప్రజల ముందు చెప్పింది. ఈ విషయాల పరిశీలన వలననే గద్దెనెక్కింది. తెలుగుదేశాన్ని గద్దె దించి, మిమ్ములను గద్దెనెక్కించిన పరిస్థితులు వున్నాయి. ప్రజలు మీకు అటువంటి అవకాశాన్ని ఇచ్చారు. వ్యవసాయ శాఖను నిర్వీర్యం చేసే విధంగా వ్యవసాయానికి సంబంధించిన వాటిని టి.వి.లలో చూపెడితే ఎంతమంది వ్యవసాయదారులు చదువుకున్నారు? వ్యవసాయదారులు చేను వదిలిపెట్టి టి.విల ముందు కూర్చోడానికి వారికి ఎక్కడ అవకాశం కుదురుతుంది. ఇటువంటి విషయాలలో శాస్త్రీయ దృష్టితో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి ఈ మార్గాలను, ఈ ప్రాక్టికల్ అంశాలను చూడమంటే ఇది అమెరికా వ్యవసాయం కాదు, భారతదేశ వ్యవసాయం అనే విషయాన్ని పరిశీలించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చెట్టు, నీరు, భూసంరక్షణ చట్టం చేశారు. దీని ద్వారా ఎక్కడ పడితే అక్కడ బోర్లు వేశారు. వీటికి పర్మిట్స్ ఎవరిచ్చారో తెలియదు, భూగర్భ శాఖ ఎక్కడుందో తెలియదు గాని ఒక్క ప్రాంతంలోనే 30,40 బోర్లు వేశారు.

ఛైర్మన్ : కొంచెం నేను చెప్పేది వినండి, మీరు చాలా సమయం తీసుకున్నారు.

శ్రీ కట్టా వెంకటనర్సయ్య : ఈ అవరోధాలను అధిగమించి రైతులు పంట ఎలా పండిస్తారు? వీటిని తొలగించకుండా ఉత్పత్తి లక్ష్యం ఎలా సాధిస్తారు? సాగు విస్తీర్ణం తగ్గిపోతున్న పరిస్థితి వుంది. మార్కెట్ రైతులకు అందుబాటులో లేదు. పంటలు కొనే దిక్కు లేదు. ఇటువంటి పరిస్థితులలో మిర్చి మార్కెట్‌కు వస్తే దానికి కూపన్ సిస్టిం పెడితే దానిని ఏదో ఒక కారణంతో సగమే అమ్ముకునే పరిస్థితి వుంది. అందువలన రైతులకు అందుబాటులో గిట్టుబాటు ధరలు ఇచ్చే పరిస్థితి వుండాలి. రైతులను ఆదుకొనే పరిస్థితి గాని, బ్యాంకులు రుణాలు ఇచ్చే పరిస్థితి గాని, వనరులు కల్పించే పరిస్థితి గాని, ఈ సంవత్సరం లక్ష్యం నెరవేరటానికి తక్షణం చర్యలు తీసుకోవాలని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.
సా 6.40

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి (కొవూరు) : అధ్యక్షా, వ్యవసాయశాఖ మంత్రిగారు, గౌరవనీయులు శ్రీ రఘువీరారెడ్డి గారు ప్రవేశపెట్టినటువంటి వ్యవసాయ బడ్జెట్‌ను సహృదయంతో స్వాగతిస్తూ తమరి ద్వారా కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. వ్యవసాయంలో రైతులకు వుండేటటువంటి గిట్టుబాటు ధరలను మొట్టమొదటగా స్థిరీకరించవలసిన అవసరం ఎంతైనా వుంది. అదే విధంగా ఈ కల్తీ ఎరువులను నిరోధించాలి. గతంలో ఎన్నోసార్లు, ఎన్నో దఫాలుగా ఈ అసెంబ్లీలో చర్చలు జరిగాయి. కాని గత ప్రభుత్వం వీటిమీద ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కాబట్టి ఈ రోజు ఈ రాష్ట్రంలో అనేక విధాలుగా నకిలీ మందుల తయారీ కంపెనీలు విచ్చలవిడిగా నకిలీ మందులను తయారుచేస్తూ రైతులను దగా చేస్తూ, మోసం చేస్తూ వారు లాభపడుతున్నారనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. గత ప్రభుత్వం దీనిని నియంత్రణ చేయనందువలన రైతులు ఈ రోజున ఇటువంటి ఇబ్బందులు పడుతున్నారు. అందువలన ఈ నకిలీ మందులు కూడా నియంత్రించవలసిన అవసరం ఎంతైనా వుంది.

ఈ రోజున వ్యవసాయ రంగం పరిస్థితిని చూసినట్లయితే పాడి పశువులు గాని, పత్తి, పొగాకు, వేరుశెనగ రైతుల పరిస్థితులు సరిగా లేవు. వ్యవసాయదారులకు విపరీతమైన ఖర్చులు పెరిగి, భారం ఎక్కువైనది. గత ప్రభుత్వంలో వారికి సరియైన గిట్టుబాటు ధరలు లేవు. కనుక రేట్లను స్థిరీకరించవలసిన అవసరముంది. గతంలో ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని పూర్తిగా మర్చిపోయిన పరిస్థితిలో వ్యవసాయదారులందరూ తిరుగుబాటు చేశారు. ఆ విధంగా చేయడం వలననే ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ రోజున కాంగ్రెస్ పార్టీ పైన వ్యవసాయదారులు, వ్యవసాయ ఉత్పత్తిదారులు అచంచల విశ్వాసంతో వున్నారు. ఈ రోజున భారతదేశ ప్రధాన మంత్రిగా ఒక రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి అయిన మన్మోహన్ సింగ్ గారు వున్నారు. అదే విధంగా వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి గారు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్నారు. రైతులు వారి పైన ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వారి ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేయవలసిన అవసరముందని తమరి ద్వారా నేను విన్నవించుకుంటున్నాను.

అధ్యక్షా, మా నెల్లూరు జిల్లాలో మెట్ట ప్రాంతాలు, మెట్ట తోటలు చాలా వున్నాయి. డ్రిప్ ఇరిగేషన్‌ను మా జిల్లాలో కూడా విస్తరించి 90 శాతం సబ్సిడీని తప్పకుండా మాకు కూడా కలుగజేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. బయో డీజిల్ పెంపకాన్ని నెల్లూరు జిల్లాకు కూడా వర్తింపచేయాలని కోరుతున్నాను. నెల్లూరు జిల్లాలో 15 నుండి 20 వేల ఎకరాల భూమి వృధాగా వుంది. కాబట్టి ఆ భూములలో ఈ పంటను పెంచడానికి అవకాశం వుంది కాబట్టి గౌరవ మంత్రిగారిని మా జిల్లాలో కూడా ఈ ఇర్రిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించే విధంగా ప్రభుత్వం ఈ రోజున ఈ సభలో ప్రకటిస్తారని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

పశు వైద్య శాలలు పెంచి, పశు సంపదను కాపాడవలసిన అవసరం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వుంది. పాల ఉత్పత్తులను పెంచి, వ్యవసాయ కుటుంబాలలో వున్న మహిళలను ఆదుకునే విధంగా హాస్పిటల్స్‌ను పెంచి, పాల ఉత్పత్తులను పెంచవలసిన అవసరముంది. పాల డైరీ కేంద్రాన్ని సహకార రంగములో అభివృద్ధి పథంలో నడిపించవలసిన అవసరముంది.

నెల్లూరు జిల్లాలో వర్షాలు లేనందున మేఘ మధనాన్ని ఈ జిల్లాకు కూడా వర్తింప చేసి, రైతులను ఆదుకోవాలని తమరి ద్వారా మంత్రిగారికి తెలియజేసుకుంటున్నాను. కర్నాటక రాష్ట్రంలో మంచినీటి రొయ్యల పెంపకాన్ని వ్యవసాయ రంగముగా గుర్తించారు. రాష్ట్రంలో రొయ్యల పెంపకాన్ని చేపట్టిన రైతులందరూ కూడా అనేక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. వారికి సరైన గిట్టుబాటు ధరలు లేవు. నాణ్యమైన సీడ్స్ దొరకడం లేదు. దీనిపైన ప్రభుత్వం స్పందించి ఏ విధమైన చర్యలు తీసుకుంటారని అడుగుతున్నాను. మంచినీటి రొయ్యల సాగును వ్యవసాయ రంగముగా గుర్తించి వారికి ఉచిత కరెంటును ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వ్యవసాయ రంగములో ఏవిధంగా ఉచిత విద్యుత్తును ఇస్తున్నామో అదే విధంగా రొయ్యలను సాగు చేసే రైతులకు కూడా ఉచిత విద్యుత్‌ను ఇచ్చి వారిని ఆదుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

ఈ రోజున రాష్ట్రంలో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇటువంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ మీద రైతులందరికీ ఆత్మస్థైర్యం పెరిగింది. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారు కాని, వ్యవసాయ శాఖా మంత్రిగారు కాని దీనిపైన స్పందించి రైతులను ఆదుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

బయో డీజిల్ ప్లాంట్‌ను నెల్లూరు జిల్లాకు కూడా తప్పకుండా వర్తింప చేయాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. బి. కృష్ణార్జున చౌదరి (ఆలమూరు) : అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం రైతు ప్రయోజనాలకు అనగా వ్యవసాయానికి, ఇర్రిగేషన్ రంగానికి ఫస్ట్ ప్రయారిటీ ఇవ్వడం ఎంతగానో గర్వించదగిన విషయం. అలాగే రైతులకు ప్రయోజనకరంగా పశుసంవర్ధక శాఖకు ఎక్కువగా ప్రయారిటీ ఇవ్వవలసిన అవసరమున్నది. గతంలో మన రాష్ట్రంలో ఎక్కువ శాతం మంది రైతులు ఆర్థికంగా వెనుకబడిన వారు. వ్యవసాయం చేసుకుంటూ, గేదెలు పెంచుకుంటూ, పాలను అమ్ముకుంటూ వాటిపై వచ్చే ఆదాయంతో కుటుంబ పోషణ చేసుకొనే పరిస్థితి జరుగుతుంది. అటువంటి పరిస్థితులలో వెటర్నిటీ హాస్పటల్స్, వెటర్నిటీ ఇన్‌స్టిట్యూషన్స్ బాగా పనిచేయవలసిన అవసరము ఎంతైనా వుంది. ఈ ఇన్‌స్టిట్యూషన్స్‌ను గతంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినందువలన, చిన్న, బడుగు రైతులు పశువులు పెంచుకుంటూ పాలు పితుక్కున్నా దానిపైన ఆదాయం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. వెటర్నిటీ హాస్పిటల్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బాగా పెంచి రైతులకు ఉపయోగకరంగా చేయవలసిన అవసరం ఎంతైనా వున్నది.

అధ్యక్షా, మా మండపాటి పట్టణంలో పశు సంవర్ధక శాఖ ప్రగతికి, పురోగతికి, ప్రతిష్టకు మూలకారణమైన పశు వైద్యులకు నిరంతర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ, శాస్త్ర ప్రసిద్ధులైన పశువైద్యుల నిర్వహణలో మెరుగులు విశదీకరిస్తూ విశిష్ట మైన రాష్ట్ర పశు సంవర్ధక శాఖ శిక్షణా కేంద్రం వున్నది. కాని తరువాత దానికి గ్రహణం పట్టింది. దాని గురించి గత ప్రభుత్వం ఏమీ పట్టించుకోలేదు. ముఖ్యంగా మా ప్రాంతంలోని గేదె సుమారు 30 వేల నుండి 40 వేల వరకు ఖరీదు వుంటుంది. కొన్ని గేదెలు లక్షా ఇరవై వేల వరకు వుంటాయి. ఇక్కడి పశువులు సగటున రోజుకు 15 నుండి 20 లీటర్ల పాలిస్తాయి. అత్యధిక పాల దిగుబడిని ఇవ్వగల పాడి పశువుల పోషణలో వాటి పునరుత్పత్తి సామర్థ్యాన్ని సఫలీకృతంగా వినియోగించడంలో ఆధునిక శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానాన్ని పశు పోషణ ప్రగతికి రూపకల్పన చేయడంలో ఎంతో కృషి జరుపుతున్న రాష్ట్ర పశుసంవర్థక శిక్షణా కేంద్రం మనకందరికీ ముదావహం.

అధ్యక్షా, స్థానిక శాసనసభ్యుడి హోదాలో జూలై 31, 2004 నాడు ఆ శిక్షణా కేంద్రానికి వెళ్లి, ఈ క్రింది విషయాలను గమనించడం జరిగింది.

పశువులలో పునరుత్పత్తి వైఫల్యాలకు కారణమైన వివిధ వ్యాధుల పట్ల అవగాహన కలిగించి, ఉపకరించేటట్లు ఏర్పాటు చేయబడిన పురాతన మ్యూజియం అత్యంత ఆసక్తికరంగా చూడముచ్చట గొలుపుతుంది. అరుదైన వ్యాధులకు సంబంధించి నమూనాలను కూడా ఇక్కడ గమనించదగిన విషయం. రాష్ట్ర నలుమూలల నుండి ప్రతి సంవత్సరమూ 226 మంది వెటర్నిటీ డాక్టర్స్ ఇక్కడకు రావడం, శిక్షణ పొందడం జరుగుతుంది. అందుచేత ఇక్కడ మంచి మ్యూజియం కూడా వుంది. వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల, పశువులకు సంక్రమించే వివిధ వ్యాధులను గుర్తించి సంబంధిత చికిత్స చేసే దానికి, తద్వారా సకాలంలో తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించేందుకు ఇది ఉపకరిస్తుంది. కృత్రిమ గర్భధారణ ప్రయోగశాల, ద్రవ రక్షితంలో 196 డిగ్రీల సెంటీగ్రేడ్ వద్ద భద్రపరచిన ఘనీకృత వీర్యాన్ని సశాస్త్రీయంగా ఎదలో వున్న పశువు గర్భాశయంలోకి బదలాయింపు చేయడానికి

సంబంధించి ఇక్కడ పశుపోషక ప్రయోగశాల వుంది. పశు పోషణలో వినియోగించే పశుగ్రాసాలు, దాణాలు, పిండి పదార్థాలు, కొవ్వులు, మాంసకృత్తులు, ఖనిజలవణాల సముదాయాలు విశ్లేషించి పశువుల పాల ఉత్పత్తి మరియు తదనుగుణంగా పునరుత్పత్తి వివరాలు తెలియజేయడం ఇక్కడ జరుగుతుంది. ఒక్కొక్కసారి గత వైభవం చూసుకుంటే 30 సంవత్సరముల క్రిందట ఇండోనేషియా నుండి, మలేషియా నుండి ఇక్కడకు వచ్చేవారు. ఈ మధ్యనే భూటాన్ నుండి ఒక లేడీ వెటర్నిటీ డాక్టరు ఇక్కడకు వచ్చారు. ఇట్లాంటి ఇన్‌స్టిట్యూషన్‌ను భూటాన్‌లో కూడా స్థాపించే ఆలోచన గురించి ఆమె చెప్పడం జరిగింది. మన రాష్ట్రంలోని పశు వైద్యులు, వెటర్నిటీ అసిస్టెంట్ సర్జన్స్ మరియు అసిస్టెంట్ డైరెక్టర్స్‌కు మాత్రమే పునరుత్పత్తి అంశాలపై ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

సా.6.50

అధ్యక్షా, ఇంతటి ఘనకీర్తి వహించిన కేంద్రానికి కాలాక్రమేణా గ్రహణం పట్టింది. దీని పురోగతికి అత్యంత శ్రద్ధ వహించిన దాకలాలు లేవు. ఆగష్టు 2003వ సంవత్సరంలో పశుగణాభివృద్ధి సంస్థ, హైదరాబాదు ముఖ్య కార్యదర్శి గారు, అధనపు సంచాలకులు, సంయుక్త సంచాలకులు ఈ సంస్థను సందర్శించడం జరిగింది. అప్పుడు ఆరు లక్షల అరవై వేల నిధులు మంజూరు చేయడం జరిగింది. అందులో 2.6 లక్షల రూపాయల పరికరాలు కొనుగోలు చేయగా, నాలుగు లక్షలు భవన రిపేర్లకు వాడుకోడానికి చూపించారు. కాని ఆ నిధులు ఆ ఇన్స్‌టిట్యూషన్‌కి రాలేదు. ప్రస్తుతం ఈ ఇన్స్‌టిట్యూషన్‌లో శస్త్ర చికిత్స కూడా చేస్తున్నారు. గత సంవత్సరం పది సిజేరియన్ ఆపరేషన్లు చేసారు. అలాగే ఐ బాల్ ఆపరేషన్, యురేత్రాలో కాల్కులస్ ఆపరేషన్ చేసారు. కొమ్ములు విరిగిపోయిన పశువులకు ఫ్రాక్చర్ చేసారు. కాని దురదృష్టం ఏమిటంటే, ఆపరేషన్ థియేటర్లలో సదుపాయాలు సక్రమంగా లేవు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చాలా లోటుగా ఉంది. ఆపరేషన్ చేసే డాక్టర్లు ఉన్నారు కాని సదుపాయాలు లేవు. మా జిల్లా మంత్రి అయిన యనిమల్ హస్బెండ్రీ మినిస్టర్‌గారు తప్పనిసరిగా శ్రద్ధ వహించి ఆ ఇన్స్‌టిట్యూషన్స్‌కి పూర్వ వైభవం తీసుకురావాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, సహకార రంగం అలాగే పౌరసరఫరాలు, మత్స్య శాఖ డిమాండ్స్ పైన నేను కొన్ని సూచనలు, ప్రభుత్వం తీసుకోవలసిన చర్యల గురించి వివరించాలనుకుంటుకున్నాను. ప్రధానంగా ఈ సహకార రంగం అనేది ఇచ్చిపుచ్చుకునేటువంటిది. అంటే వ్యక్తి సంఘ కొరకు , సంఘం వ్యక్తి కొరకు అనేటువంటి సిద్ధాంతంతో ఏర్పడ్డ వ్యవస్థ. అయితే, ఈ వ్యవస్థకు రాను రాను రాజకీయ జోక్యాలు పెరిగిపోయి తద్వారా సహకార ఉద్యమ స్ఫూర్తికి గందరగోళం ఏర్పడింది. ఒకటి కాదు రెండు కాదు మూడు కాదు అనేక వృత్తులకు సహకార సంఘాలు వచ్చాయి. సహకార సంఘాల పేర్లు చెబితే మనకు ఒకరకమైన ఆశ్చర్యం కలుగుతుంది. నేత, మత్స్య, రజక, గొర్రెలు, లేబర్ కాంట్రాక్ట్స్, లిఫ్ట్ ఇరిగేషన్ అన్ని సహకార సంఘాలే. వీటికి ఒక క్వార్డినేషన్ లేదు. ఏ సంఘానికి ఆ సంఘాలే, ఏ డిపార్ట్‌మెంట్‌కి ఆ డిపార్ట్‌మెంట్‌లే సహకార సంఘాలు ఏర్పాటుచేసుకున్నాయి. సహకార శాఖ మాత్రం ఒక్కటే. సహకార శాఖ మిగతా సంఘాలకు సంబంధం లేనటువంటి పరిస్థితి ఏర్పడింది. దీని పైన ప్రభుత్వం ప్రత్యేకమైన ఆలోచన చేసి ఒక గొడుగు క్రిందకి తీసుకొచ్చే సమన్వయాన్ని ఏర్పరిస్తే బాగుంటుంది. 1964లో ఈ చట్టం వచ్చింది. ఈ చట్టం వచ్చిన తరువాత ప్రజలలో ఉత్సాహం వచ్చింది. అనేక సంఘాలు ఏర్పడ్డాయి. కొన్ని అప్పులు ఇచ్చే సంఘాలు కొన్ని వినిమయదారుల సంఘాలు. వినిమయదారుల సంఘాలలో సూపర్ బజార్లు ఏర్పడ్డాయి. అప్పులు ఇచ్చే దాంట్లో మల్టీ సహకార సంఘాలకు బదులు సింగిల్ విండోస్ ఉన్నాయి. అదే విధంగా జిల్లా సహకార బ్యాంకులు, ఏ.పి. స్టేట్ సహకార బ్యాంకులు ఉన్నాయి. సహకార బ్యాంకు ఏ విధంగా ఉందంటే పూర్తిగా ఆర్థికంగా దిగజారిపోయి నష్టాల పాలైన పరిస్థితి మనకు కనబడుతుంది. దీనికి కారణం ఏమిటని ఆలోచిస్తే 1998-1999లో దేశ వ్యాప్తంగా డెడ్ రిలీఫ్ వచ్చింది. ఆ సంధర్భంగా కేంద్రం నుండి రావలసిన వాటా , రాష్ట్రం నుండి రావలసిన ఆలస్యంగా రావడం వల్ల ఈ నష్టం వచ్చింది. జగదీశ్ కపూర్ రికమండేషన్ ప్రకారం చూస్తే కేంద్రప్రభుత్వం వాగ్దానం మేరకు, రాష్ట్రప్రభుత్వం వాగ్దానం మేరకు 835 కోట్ల రూపాయలు సహకార వ్యవస్థకు రావలసిన అవసరం ఉంది. రుణాలను రద్దు చేసి వడ్డీలు తగ్గించడం వల్ల ఎంత పర్సెంటేజ్ ఇవ్వవలసిన అవసరం

ఉందంటే, కేంద్రప్రభుత్వం 60 శాతం అంటే 500 కోట్ల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం అంటే 330 కోట్ల రూపాయలు అన్నమాట. అవి ఇవ్వనందువల్ల సహకార బ్యాంకులు అలాగే క్రింది స్థాయిలో ఉన్న సింగిల్ విండోస్ నష్టాలలో ఉన్నాయి. 22 సహకార సంఘాలుంటే, ఆ డబ్బు ఇవ్వనందువల్ల 9 నష్టాలలో ఉన్నాయి. అంటే, స్వంత డబ్బుల వాటాలు కూడా ఎగ్జాస్ట్ అయిపోయాయి. 13 సహకార సంఘాలు మాత్రం ఏదో రకంగా నెట్టబడుతున్నాయి. దీనికి శ్రీ పి.వి. రామారావు గారు ఎక్స్ ఎం.పి ఎక్స్‌పర్ట్ కమిటీలో విచారణ చేసి కొన్ని సూచనలు ఇచ్చారు. గత తెలుగుదేశ ప్రభుత్వం దీనిని పట్టించుకోలేదు. ఈనాడు సింగిల్ విండోస్‌లో 9 సంవత్సరాల నుండి ఎన్నికలు లేవు. 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరగవలసిన తరుణంలో ఎన్నికలు జరగక సహకార రంగం పూర్తిగా అయోమయ పరిస్థితిలో ఉంది. అందువల్ల శ్రీ పి.వి. రావ్‌గారి ఎక్స్‌పర్ట్ కమిటీ కాని జగదీశ్ కపూర్ రికమండేషన్‌ని ప్రభుత్వం ఆలోచించి తద్వారా సహకార రంగాన్ని బాగుచేయవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. అదే విధంగా ఈనాడు 4644 సహకార సింగిల్ విండోస్ ఉన్నాయి. అందులో 4304 వేతన కార్మికులు పనిచేస్తున్నారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: సహకార సంఘాల ఎన్నికలు 5 సంవత్సరాలకు ఉండాలా, 3 సంవత్సరాలకు ఉండాలా అనే వాటి మీద మీ వ్యూస్ కోరుతున్నాము.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు సహకార సంఘాల ఎన్నికలు జరిగితే సంతోషమే. ప్రభుత్వం పావలా వడ్డీకి రైతులకు రుణం అని చెప్పారు. ఎలా సాధ్యం అనడానికి నా దగ్గర కొంత డాటా ఉంది చెబుతాను. అంచెలు తగ్గకుండా ఉంది, అంచెలు ఏ విధంగా ఉన్నాయంటే సింగిల్ విండోస్, జిల్లా సహకార బ్యాంకులు అలాగే స్టేట్ సహకార బ్యాంకులున్నాయి. నా అభిప్రాయం ఏమిటంటే, మండలానికి ఒక సింగిల్ విండో నుండి మండల స్థాయి బ్యాంకు లాగ అలాగే ఆప్‌కాబ్ తన బ్రాంచీని జిల్లాలో పెట్టింది, ఆంధ్రబ్యాంక్ ఉందంటే దేశ వ్యాప్తంగా బ్రాంచీలు పెట్టుకున్నాయి. అలాగే ఏ.పి. స్టేట్ సహకార బ్యాంకుల బ్రాంచీలు ఉండాలి. క్రింది స్థాయిలో మండలానికి ఒక బ్యాంకు ఉంటే దాని ద్వారా రుణ సౌకర్యం ఏర్పడడానికి అవకాశం ఉంటుంది. దాని ద్వారా నాబార్డ్ నుండి డైరెక్ట్‌గా 5.5 శాతానికి అప్పు ఇస్తుంది. ఆప్‌కాబ్ 7.5 పర్సెంట్‌కు సి.సి. బ్యాంకుకు ఇస్తుంది. సింగిల్ విండోస్‌కి వచ్చేసరికి 9 శాతం అవుతుంది. ఇట్లా కాకుండా కమర్షియల్ బ్యాంక్ సింగిల్ బ్యాంకుకు డైరక్ట్‌గా నాబార్డ్ ఆంధ్రాబ్యాంకుకు ఇస్తుంది. ఆంధ్రాబ్యాంక్ తన బ్రాంచెస్‌కు ఇచ్చుకుంటుంది. ఈ రకంగా మన సిస్టమ్‌లో మూడంచెలు బదులుగా రెండంచెలు ఏర్పాటుచేసుకోవడం వల్ల సహకార రంగంలో మార్పు తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. మనం అంచెలు తగ్గించుకుంటే 5 పర్సెంట్‌కు మనం డైరెక్ట్‌గా రైతుకు ఇవ్వడానికి అవకాశం ఉంది. పావలా వడ్డీ అంటే నాలుగు శాతం. దీనిపైన ప్రభుత్వం ఆలోచన చేసి ఆ రకంగా పావలా వడ్డీకి ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఈ చర్యలు ప్రభుత్వం తీసుకుంటే బాగుంటుందని నా అభిప్రాయం.

అధ్యక్షా, ఉద్యోగులకు సంబంధించి అందరినీ వేతన కార్యదర్శులను కాని, సహకార కేంద్ర బ్యాంకుల్లో ఉండే వాళ్లను కాని అబ్‌సార్బ్ చేయవచ్చు. ఆప్‌కాబ్‌లో ఎలాంటి గందరగోళం లేకుండా ఈ ఉద్యోగులలో మార్పులు చేయడానికి అవకాశం ఉంది. మన రాష్ట్రంలో బ్యాంకింగ్ రెగ్యులరైజేషన్ యాక్ట్, సెక్షన్ 11 క్రింద 9 సహకార బ్యాంకులకు ప్రభుత్వం ఆలోచన చేసి వన్ టైం అసిస్టెంట్స్‌ను విడుదల చేసి ఆ సహకార బ్యాంకులను కూడా ఒక రకంగా ఆప్‌కాబ్ కాని ఏ.పి. స్టేట్ కోపరేటీవ్ బ్యాంకులతో మింగిల్ చేస్తే సమస్య ఉండదు. ఈ రకమైన పద్ధతిలో దానిని మార్పు చేయవలసిన అవసరం ఉంది. అలాగే, ఈ కేంద్ర సహకార సంస్థలను ప్రకటించిన వన్ టైమ్ సెటిల్‌మెంట్‌లో మనకు రావలసిన వాటాను రాబట్టడానికి కేంద్రం నుండి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే, 60 శాతం రైతులు 820 కోట్లు వచ్చేది ఉంటే ఈ సహకార సంఘాలు పరిపుష్టి అయ్యే అవకాశం ఉంది. రైతులకు అధికంగా రుణ సదుపాయం కలిగించే అవకాశం ఉంటుంది. అందువల్ల సహకార బ్యాంక్, రిజర్వ్ బ్యాంక్ లేదా నాబార్డ్ నియంత్రణతో బ్యాంకింగ్ రెగ్యులరైజేషన్ యాక్ట్ క్రింద పనిచేసేటువంటి చట్టాలను తీసుకురావాలి. ఈ చట్టం తీసుకురాకపోతే, డైరెక్ట్‌గా ఇచ్చే అవకాశం ఉండదు. ఈ చట్టం తీసుకురావడం వల్ల రాజకీయ జోక్యం తగ్గగలదు. ఇక డైరెక్ట్‌గా బ్యాంకింగ్

పద్ధతిలోనే పనిచేసే అవకాశం ఉంటుంది. వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి పనిచేసే అవకాశం ఉంటుంది. అందువల్ల, ఈ సహకార వ్యవస్థలను ప్రక్షాళన చేసి, మార్పులు చేసి ఈ ప్రభుత్వం తప్పనిసరిగా జవహర్‌లాల్ నెహ్రూ కన్న కలలు ప్రకారం సహకార రంగాన్ని పరిపుష్టం చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండేటువంటి సెటప్స్‌ని తీసుకురావలసిన ఆలోచన చేయాలని కోరుతున్నాను.

రా.7.00

అధ్యక్షా, మాకు సహకార రంగంలో విశేష అనుభవం ఉంది. కావాలంటే మేము కూడా సూచనలు, సలహాలు ఇస్తాము. వేతన కార్మికుల సమస్యలు కాని సహకార బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయడానికి అవకాశం ఉంటుంది. అందువల్ల దానిని పరపుష్టం చేయాలని కోరుతున్నాను. అలాగే పౌరసరఫరాలకు సంబంధించి నాకు ఉన్నటువంటి అభిప్రాయం ఏమిటంటే, ఈనాడు పౌరసరఫరాలంటే దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న బడుగు, బలహీన వర్గాల పేదలకు ప్రజాపంపిణీ వ్యవస్థను కొనసాగిస్తున్నాము. అయితే ఈనాడు 11 వేల లోపు ఆదాయం అంటున్నారు. అది తప్పుల తడక. 11 వేల రూపాయల ఆదాయంతో కుటుంబం బ్రతికే అవకాశం లేదు, ఒక్క మనిషి బ్రతికే అవకాశం కూడా ఈనాడు లేదు. గతంలో 6 వేలుంటేనే నేను ఆనాడు ఫైట్ చేసాను. నా అభిప్రాయం ఏమిటంటే ఈ 11 వేల రూపాయలు కరెక్ట్ కాదు. ఈనాడు రేట్లన్నీ పెరిగాయి. కూలీ రేట్లు పెరిగాయి. ఈ పెరిగిన రేట్లను దృష్టిలో పెట్టుకుని ముప్పై వేలకు ఆదాయపరిమితి పెంచాలని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ప్రజలు ఎం.ఆర్.ఓలను బ్రతిమలాడి బోగస్ సర్టిఫికెట్లు తీసుకురావడం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయి. అందువల్ల 30 వేలకు ఈ లిమిట్‌ని పెంచాలని నేను అభిప్రాయపడుతున్నాను. ఈనాడు మనకు తెల్లరేషన్ కార్డులు, గులాబి రేషన్ కార్డులు, అంత్యోదయ అన్న యోజన పథకం, అన్నపూర్ణ పథకం లాంటివి ఉన్నాయి. అసలు బిలో పావర్టీ ఎవరు ఉన్నారు వారికి అందుతున్నాయా లేదా ఒకసారి ఆలోచించాలి. నాకు కూడా మండల అధ్యక్షునిగా పనిచేసిన అనుభవం ఉంది. ఈ రేషన్ కార్డులకు సంబంధించి డీలర్ల దగ్గర దాచుకున్న కార్డులు ఉన్నాయి. మధ్యలో పైరవీలు చేసి ఒకొక్క ఇంట్లో నాలుగైదు కార్డులుంటున్నాయి. అందువల్ల ఈ లెక్కలు తప్పులతడకలుగా ఉంటున్నాయి. దీనిని ప్రక్షాళన చేసి ఒక సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈనాడు ఐదు ఎకరాలున్న రైతు కూడా బ్రతికే పరిస్థితిలో లేడు. అట్లాంటి వాళ్లకు బియ్యం ఇస్తే తప్పు లేదని మనవి చేస్తున్నాను. అసలు పంట లేని వాళ్లకు ఆ బియ్యాన్ని ఇస్తే తప్పులేదు. కాబట్టి ఒక పద్ధతిని ఏర్పాటుచేసి ఒక లిమిటేషన్ పెట్టి కొన్ని సూచనలను పెట్టి వాటి ద్వారా మార్చడానికి కొన్ని చర్యలు తీసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అలాగే పౌరసరఫరాలకు సంబంధించి దీపం పథకం క్రింద గ్యాస్ కనెక్షన్స్ మంజూరు చేసారు. ఎన్నికల ముందు ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది. అవి చాలా మందికి అందలేదు. చాలా మంది మహిళలు తమకు గ్యాస్ కనెక్షన్లు వస్తాయో, రావోనని ఆందోళన చెందుతున్నారు. దీనిని ఆలోచించాలని కోరుతున్నాను. గత ప్రభుత్వం గృహ మిత్ర పథకాన్ని ప్రవేశపెట్టింది. ఆ పథకం ద్వారా అన్ని సరుకులు సప్లై చేస్తామన్నారు. కాని ఏమి చేయలేదు, గృహం లేదు, మిత్ర లేదు. ఈ విధంగా ఉంది. ఈ ప్రభుత్వమైనా సరసమైన ధరలకు నాణ్యమైన వస్తువులను అందించడానికి చర్యలు తీసుకోవాలని నేను అభిప్రాయ పడుతున్నాను. అలాగే, గ్రామీణ ప్రాంతాలలో రూ. 9.50 పైసలకు ఇచ్చే కిరోసిన్‌ను సరిగ్గా పంపిణీ చేయడం లేదు. డీలర్లు అమ్ముకుంటున్నారు. హోల్‌సేల్ డీలర్లకు నిబంధనలు లేనటువంటి పరిస్థితులు ఈనాడు ఉన్నాయి. దీనిని సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నాను. నా ప్రధానమైన ఆవేదన ఏమిటంటే, లక్డావాలా రిపోర్ట్ ప్రకారం కేంద్రప్రభుత్వం నుండి మనకు బియ్యం రావాలి,అవి తక్కువగా వస్తున్నాయి. బిలో పావర్టీ కోటాకి తక్కువ వస్తుంది కాబట్టి దీనిని ప్రక్షాళన చేసి కేంద్రప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాని కోరుతున్నాను. అదే విధంగా కల్తీకి సంబంధించి పౌరసరఫరాలో నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈనాడు పాలల్లో, నూనెలో, పెట్రోల్ , డీసిల్ అన్ని వస్తువలలో కల్తీ ఉంది. అందువల్ల ఈ విషయంలో మిత్రులు, పౌరసరఫరా శాఖామాత్యులు విజయ రామారావు గారు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుతున్నాను. మేము అనేక సార్లు దీనిపై చెప్పడం జరిగింది. కల్తీ వల్ల మూత్రంలో రాళ్లు ఇలా అనేక మంది అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ విషయమై మేము డిస్ట్రిక్ట్ లెవల్ సంబంధిత కమిటీలో చాలా సందర్భాలలో చెప్పడం జరిగింది. టెస్ట్ చేసే వారు లేరని చెబుతున్నారు. అంటే క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్స్ తక్కువ ఉన్నారు. దీని పై ఆలోచించి చర్యలు తీసుకుంటే ప్రజల ఆరోగ్యాలను కాపాడడానికి వీలు ఉంటుంది. సాంపిల్స్ తీసుకున్న తర్వాత అతనికే అప్పచెప్పాలి. సాంపిల్స్

తీసుకున్న తర్వాత టెస్ట్‌కి పంపించి ఇమ్మీడియేట్‌గా చర్య తీసుకునే చట్టాలు ఈనాడు లేవు. అందువల్ల కల్తీ నిరోధక చట్టాన్ని అమలు చేయాలని మనవి చేస్తున్నాను. మారుతున్న పరిస్థితులలో చట్టాలలోని మార్పులు తీసుకొచ్చి కల్తీ నిరోధక చట్టాన్ని పరిపుష్టం చేసి తద్వార ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని, పౌరసరఫరా శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, మత్స్య శాఖకు సంబంధించి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఈ వృత్తి పై ఆధారపడే వారి సంఖ్య గణనీయంగా ఉంది. లక్షల సంఖ్యలో మన రాష్ట్రంలో ఈ వృత్తి పై ఆధారపడి చాలా మంది జీవనం సాగిస్తున్నారు. రొయ్యల పెంపకం, చేపల పెంపకం ద్వారా మన రాష్ట్రానికి అనేక కోట్ల రూపాయలు లాభం వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఈ వృత్తిని బలోపేతం చేయడం ద్వారా మనకు లాభం చేకురుతుందని మనవి చేస్తున్నాను. అందువల్ల ఈ వృత్తిని కాపాడడానికి ప్రయత్నం చేయాలి. ఈనాడు డామ్స్‌లో, చెరువుల్లో, జలాశయాలలో నీటిని పెంచే ప్రయత్నం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో గ్రామానికి ఒక మత్స్య సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. చెరువులు నిండితే తప్ప ఏమి ఉండదు. దీనికి మేము ఫార్మ్ పాండ్స్ ఏర్పాటు చేశాం. అందులో చేపలు పెంచుకోవడానికి అవకాశం ఉంటుంది. అక్కడ ఒక బోర్ వేసి, బావులు త్రవ్వించడం ద్వారా మత్స పరిశ్రమను అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ వృత్తిని నమ్ముకుని బ్రతికే వారికి ఒక ఆధారం చూపించడానికి అవకాశం ఉంటుంది. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించి ఒక పరిపుష్టమైన కార్యాచరణను రూపొందించి తద్వారా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఈ విధంగా చేసినట్లయితే దేశ సంపదను కూడా పెంచడానికి అవకాశం ఉంటుంది. విదేశాలకు ఎక్స్‌పోర్ట్ చేసే అవకాశం ఉంటుంది. చేపలు తినే వారి సంఖ్య ఎక్కువగా ఉంది కాబట్టి ఈ వృత్తిని బలోపేతం చేయాలి. ఇక్కడ ట్యాంక్ బండ్ దగ్గర చేప పిల్లల కేంద్రం ఉండేది. ఇది ఒక కూడలిగా ఉండేది. దానిని తెలుగుదేశం ప్రభుత్వం బయటకి పంపించడం వల్ల చేప పిల్లలను తీసుకునే వారికి ఇబ్బందిగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చేప పిల్లల కేంద్రాన్ని ఎక్కువగా ఏర్పాటు చేసి, సీడ్స్ సప్లై చేయడానికి పూనుకోవాలని కోరుతున్నాను. బడ్జెట్‌లో కూడా నిధులు కేటాయించి మత్స్య కార్మికులకు ఉపాధి కల్పించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి): అధ్యక్షా, ముందుగా రాజశేఖర రెడ్డి గారికి, రోశయ్య గారికి, సంబంధిత మంత్రివర్యులకు అభినందనలు తెలియజేస్తున్నాను. అగ్రికల్చర్ మీద ఆధారపడే రైతులు చాలా మంది ఉన్నారు. నేను అసెంబ్లీకి వచ్చానంటే దానికి రైతులే కారణం. వాళ్ల ఓట్ల వల్లే నేను గెలిచాను. కాబట్టి రైతులను బాగుచేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. కరీంనగర్ జిల్లాలో మెట్‌పల్లి ప్రాంతంలో జెట్రోఫా వ్యవసాయం ఒకటి. మెడిసినల్ ప్లాంట్స్, చెరుకు, మిగతా పంటలకు డ్రిప్ ఇరిగేషన్ ఇస్తామన్నారు. ఇంతవరకు ఇవ్వలేదు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఫెర్టిలైజర్స్ మీద, ట్రాక్టర్ల మీద రైతులకు సబ్సిడీ ఇవ్వాలని కోరుతున్నాను. పశువుల మీద టాక్స్ తీసి వేయాలని కోరుతున్నాను. ఎందుకంటే మహబూబ్‌నగర్ నుండి పశువులను నాందేడ్‌లో లేక మహారాష్ట్రలో అమ్ముతున్నారు కాబట్టి టాక్స్ తీసి వేయాలని కోరుతున్నాను. అదే విధంగా గుంటూరులో కూడా టాక్స్ తీసివేయాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అనువులు, మినవులు, రాగుల పంటలు మహబూబ్‌నగర్ జిల్లాలో రైతులు వేస్తారు. ఈ పంటల వల్ల రైతులకు పెద్ద లాభం ఉండదు. కాబట్టి రఘువీరా రెడ్డి గారిని కోరేదేమిటంటే ఒక స్పెషల్ ఆఫీసరును మా జిల్లాకు పంపించి స్పైస్ కల్టివేషన్ మీద, మెడిసినల్ ప్లాంట్స్ కల్టివేషన్ మీద దృష్టి సారించాలని కోరుతున్నాను. అలాగే వీటి మీద కొంత బడ్జెటును అలకేట్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

**రా.7.10**

అధ్యక్షా, ఇక animal husbandry విషయానికి వస్తే, వ్యవసాయం నడవాలంటేనే గొల్లపల్లి సూర్యారావుగారు ఉండాలి. వారు లేకపోతే వ్యవసాయమే నడవదు. సార్, మా దగ్గర పశు వైద్యశాలలు చాలా తక్కువుగా ఉన్నాయి. వారు మంత్రి అయిన తరువాత, నేను ఎం.ఎల్.ఏ. అయిన తరువాత వారికి చాలాసార్లు చెపుతూ వచ్చాను. అడహాక్ బేసిస్‌గా ఒక అయిదు వెటర్నరీ హాస్పిటల్స్ ఇవ్వమని అప్పీలు చేస్తున్నాను. మాది అంతా కమాండ్ ఏరియా. కాబట్టి వ్యవసాయం ఎక్కువుగా నడుస్తుంది మెట్‌పల్లి ప్రాంతంలో. దయచేసి అయిదు వెటర్నరీ హాస్పిటల్స్ మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. నిన్ననే భారత రాష్ట్రపతి చెపుతూ ఒక ఎగ్జాంపుల్ చెప్పారు. ఎక్కడయితే పాల ఉత్పత్తి ఎక్కువుగా ఉంటుందో అక్కడి రైతు యొక్క ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుందని. కాబట్టి నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను ఈ శాఖకు బడ్జెట్‌లో అలొకేషన్ పెంచమని. తద్వారా ప్రతి కుటుంబానికి ఒక బర్రె, అదే విధంగా యాదవులు గొర్రెలను పెంచుకోవడానికి లోన్స్‌ను అధికంగా ఇవ్వాలి. ప్రస్తుతం Backward Classes Finance Corporation దగ్గర తగినంత నిధులు లేవు. ఆ కార్పోరేషన్‌కు నిధుల కేటాయింపు పెంచి, బర్రెలు, గొర్రెలు పెంచుకునేందుకు ఆయా కులస్థులకు ఋణాల మంజూరు చేయాలని, అదే విధంగా , పౌల్ట్రీ రంగం మీద కూడా ప్రభుత్వం దృష్టిసారించి, ఒక స్పెషలాఫీసర్‌ను వేసి, సర్వే చేయించాలని కోరుతున్నాను.

ఇక fisheries విషయానికి వస్తే, గంగపుత్రులు, బెస్తలు వంటి చాలా కమ్యూనిటీస్ ఉన్నాయి. వారి పరిస్థితి నిజంగా చాలా దయనీయంగా ఉంది. చెరువుల్లో నీరు లేకపోవడం వల్ల చేపలు ఉండటం లేదు. వారి బ్రతుకు చాలా కఠినమైపోతున్నది. నేను మీ ద్వారా మనవి చేసేది, వీళ్ల మీద స్పెషల్‌గా కాన్‌సన్‌ట్రేషన్ పెట్టి అలొకేషన్స్ కొంత పెంచి, మత్స్యకారులకు ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను.

ఇక పౌరసరఫరాల విషయానికి వస్తే, it is one of the most important subjects. కల్తీ గురించి చెప్పాలంటే ఈనాడు తినుబండారాలు, పెట్రోలు, డీజిల్ , ఆయిల్స్ అన్నీ కూడా కల్తీ అవుతున్నాయి. మనం రోజూ టి.వి.లో చూస్తున్నాము కల్తీ కేసులను పట్టుకున్నట్లుగా. అందుకేనేమో కల్తీని నిరోధించేందుకు, కల్తీ ఎక్కడ ఉందో తెలుసుకుంటాడేనేమో ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు, డాక్టర్ విజయరామారావును సివిల్ సప్లయిస్ మినిస్టర్‌గా చేశారు. తినుబండారాలు కల్తీ కాకుండా చూడాలి. ఫేయిర్ ప్రైజ్ షాప్స్ విషయానికి వస్తే, దీని గురించి నేను ఇంతకు ముందు కూడా రిప్రజెంట్ చేశాను. గ్రామాల్లో ఇంకొక ఫేయిర్ ప్రైజ్ షాప్‌ను అదనంగా కేటాయించి, పేద వాళ్లను ముఖ్యంగా ఎస్.సి., ఎస్.టి.లకు నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని కోరుతున్నాను.

ఇక కోఆపరేటివ్ సెక్టార్ విషయానికి వస్తే, మొన్ననే మనీ లెండర్స్ బిల్లు తీసుకుని వచ్చాము. దానిని తీసుకుని వచ్చిన తరువాత ఎక్కడ కూడా లోన్స్ దొరకడం లేదు. మీ ద్వారా కోఆపరేటివ్ మినిస్టర్‌ను రిక్వెస్టు చేస్తున్నాను--లెండింగ్ ఫెసిలీటీని ఇంకా కొంత ఎక్కువ చేసి వీలైతే కొంత మందికి వడ్డీలో రాయితీ ఇచ్చేసి అగ్రికల్చర్ సెక్టార్‌ను ఆదుకోవాలి. ఈ రంగాన్ని ఆదుకొనే బ్యాంక్ కోఆపరేటివ్ బ్యాంక్ ఒక్కటే. రైతుకు అండగా నిలిచే బ్యాంక్ అదే కాబట్టి, ప్రతి గ్రామంలో దాని యొక్క నెట్‌వర్క్‌ను విస్తరింపచేసి, రైతులకు వెంటనే ఇతోధికంగా లోన్స్ ఇచ్చే ప్రయత్నం చేయాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను. అదే విధంగా మా వద్ద రైతుల్ని ఆదుకొనేందుకు ఒక్క ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కూడా లేదు. పండించిన పంట అంతా వృథాగా పోతున్నది. దాని కోసం మా నియోజకవర్గంలో కాని, రత్నాకరరావుగారి నియోజకవర్గంలో కాని ఒక ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను అనౌన్స్ చేయాలని మరొక్కసారి రఘువీరారెడ్డిగారికి మనవి చేస్తూ, మీ దగ్గర నుండి సెలవు తీసుకుంటున్నాను. నమస్కారము.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి (పంగనూరు): అధ్యక్షా, పాలకపక్షం సభ్యులు, మంత్రులు, ముఖ్యమంత్రిగారు, ప్రధానమంత్రిగారు అందరూ కూడా రైతుల కోసం, రైతుల ప్రభుత్వం వచ్చిందని, రైతుల కోసం చేస్తామని చెపుతున్నారు. చాలా సంతోషం . నేను కూడా వ్యవసాయ కుటుంబం నుండి, గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన వాడిని. మొన్న నేను మా ఊరికి

వెళ్లాను. అక్కడ రైతులందరూ విత్తనాలు తెచ్చుకోవడం కాని, పురుగు మందులు, ఎరువులు తెచ్చుకోవడం గాని ఎవరి కార్యక్రమాలు వారే చేసుకుంటున్నారు. బడ్జెట్‌లో మంత్రిగారు చాల మంచి మాట అన్నారు. ప్రకృతి వైపరీత్యాలకు గురి అయినప్పటికీ, మన రైతాంగం గరిష్ట స్థాయిలో ఉత్పత్తి సాధించారన్న విషయం గౌరవనీయులైన సభ్యులందరికీ తెలుసు అని చెప్పారు. చాలా సంతోషం . ఈ జిఎస్‌డిపి, పర్ క్యాపిటా ఇన్‌కమ్, కన్స్యూమర్ ప్రైజ్ ఇండెక్స్ తదితర అంచనాలన్నీ కూడా కరణంగారి కాకి లెక్కలే. వీటిని ఆధారంగా చేసుకుని వాటిని నమ్మి, ఇతరుల మీద బురద జల్లడం, బుడ్డను నమ్ముకుని ఏట్లో దిగినట్లుగా ఉంది. ఎన్నికల సర్వే మాదిరిగా. పరిస్థితులు సహకరించక, ప్రకృతి సహకరించక మొక్కవోని ఆత్మస్థయిర్యంతో రైతు తాను తిని పది మందికి తిండి పెట్టే రైతు కోసం మా ప్రభుత్వం కూడా ఉడతా భక్తిగా కొన్ని కార్యక్రమాలు చేపట్టింది. ఎరువులు, విత్తనాల పంపిణీ, రైతు మిత్ర, రైతుబంధు పథకం, వాటర్‌షెడ్, నీరు–మీరు, వడ్డీ రాయితీ, కరవు ప్రాంతాల్లో వడ్డీ మాఫీ , బిందు సేద్యం వంటి కార్యక్రమాలు చేశాము. ఈ ప్రభుత్వం కూడా ఇప్పుడు రైతులకు ఉచిత విద్యుత్ కానివ్వండి, విద్యుత్ బకాయిల మాఫీ కానివ్వండి ఇటువంటి కార్యక్రమాలు చేసింది. మంచిదే. నేను కాదనడం లేదు. అయితే అక్కడక్కడ జరుగుతున్న సంఘటనలు, రైతుల్లో ఉన్న బాధ, ఆవేదన, ఆందోళన నా మనస్సే కాకుండా మరి సమాజం మొత్తం కలత చెందే విధంగా ఉంది. వాటిలో ఉన్న తప్పొప్పులు ఎత్తి చూపకపోతే అది ఆత్మవంచనే అవుతుంది. ప్రభుత్వాలు ఎన్ని పథకాలు తీసుకొని వచ్చినా కూడా , కొందరి అవినీతి వల్ల పథకాల ఫలాలు రైతులకు చేరడం లేదు. సైంధవ పాత్ర వహిస్తున్నది. అంతేకాకుండా ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు సముద్రంలో నీటి బొట్టు అని తెలుసు. అయితే ఆ ఒక్క నీటి బొట్టు సముద్రాన్ని కలుషితం చేయవద్దు అనేదే మా భావన. ఆత్మహత్యల విషయం చూస్తే, ఈ విషయంలో ప్రభుత్వం ఒక ప్యాకేజ్ ప్రకటించడం జరిగింది. 120 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లుగా మంత్రిగారు శాసనసభకు తెలియచేసారు. ఈ రోజు, ఆ రోజు అని కాకుండా ప్రతి రోజూ ఆత్మహత్యల పరంపర స్కోర్‌బోర్డు పరిగెత్తినట్లుగా పరిగెడుతున్నది. ఈ రోజున దాదాపు 700 మంది పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. ఈ సందర్భంగా మీరు జారీ చేసిన జి.ఓ.ను ఒకసారి పరిశీలించవలసిన అవసరం ఉంది. అందులో ఏమని వ్రాసి ఉందంటే " Committee having officials' jurisdiction of the place of the farmer, who has committed suicide shall verify each case and will establish the correlation between farm related operation. " మరి వీరు ఇచ్చిన జి.ఓలోని నిబంధనల వల్ల చాలా చోట్ల అప్పులపాలై, ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులను ఏదో ఒక మిష మీద ఈ పథకంలోకి రాకుండా తొలగించడం చాలా అన్యాయం, దారుణం . ఏదో విధంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులకు సహాయం అందకుండా చేసేందుకే ఈ జి.ఓ.ను అడ్డం పెట్టుకుని నంబరును ప్రభుత్వం తగ్గించినట్లుగా తెలుస్తున్నది. అప్పులు తీర్చలేక, ఆత్మాభిమానం చంపుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దాంతో వారి కుటుంబాలు విలవిలలాడుతున్నాయి. మీరు నియమించిన కమిటీ వల్ల , కొందరి అవినీతి వల్ల ఈ పథకం నుండి అటువంటి రైతులను తొలగించే పరిస్థితి ఉంది. నేను ఒకటే అడుగుతున్నాను మంత్రిగారిని గుండె మీద చేయి వేసుకొని చెప్పమనండి, ఈ కమిటీలో ఉన్న సభ్యుల సంగతి గురించి. అంతేకాకుండా వీరు ఇచ్చిన మెమోను ఒకసారి చూసినట్లయితే -- " Persons connected through blood relation and marriage network should be excluded. " అని ఉంది. మరి ఈ రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న వారి బంధువులు కాని , ఇతరులు కాని పేద వారై ఉంటారు. వారిలో ఎక్కువ మంది కూలీలకు వలసలు పోయి, వారు తినో, తినకో కొంత డబ్బులు సంపాదించుకుని వచ్చి, చనిపోయిన కుటుంబాల దీనావస్థ చూడలేక వారికి ఇచ్చే వారు ఉన్నారు. చీఫ్ మినిస్టర్‌గారి స్టేట్‌మెంట్‌లో చెప్పడం జరిగింది.

రా.7.20

ఋణదాతలందరూ బాగా ధనవంతులు లేదా దోపిడీదార్లు కాదు అని ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్‌లో చెప్పారు. నల్గొండ జిల్లాకి సంబంధించిన పేపర్ కటింగ్ ఒకటి చెబుతాను. Sri Saraiah who is an agricultural labour has loaned out even a single piasa thereby got trapped into debts. దీనినిబట్టి చూస్తే, ఈ మెమోలో ఈ నిబంధనల వల్ల చిన్న కుటుంబాలవారు అప్పు ఇచ్చిన బంధువుల గతి ఏమిటి? అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు, పేదవారికి ఇచ్చిన

డబ్బులో కోత కోయడానికి ప్రభుత్వ కర్ర పెత్తనం ఏమిటి? బ్యాంకుల్లో ఇచ్చిన రుణాల మీద కంటితుడుపు చర్య ఉంది. మారటోరియం బిల్లు ఆదరాబాదరాగా తీసుకురావడం జరిగింది. గోరు చుట్టు మీద రోకలిపోటు అన్నట్లుంది. బ్యాంకు లావాదేవీలు, రెన్యూవల్స్ లేకుండా బుక్ అడ్జస్ట్‌మెంట్స్ ఉంటాయి. కొత్తగా గమనించే పరిస్థితి లేదు. ఈవిషయం అందరికి తెలుసు. మంత్రి, ముఖ్యమంత్రిగార్లకు బాగా తెలుసు. ప్రధానమంత్రిగారిని ఈ రాష్ట్రానికి రైతులకు ఊరట కలిగించడం కోసం తీసుకురావడం జరిగింది. వారు రిజర్వ్‌బ్యాంక్‌వారితో మాట్లాడతామని, హామీ ఇచ్చినట్లు కూడా మేము పత్రికలలో చదివాము. ముఖ్యమంత్రిగారు బ్యాంకర్లతో సమావేశం కూడా పెట్టడం జరిగింది. వారు రు.11,000 కోట్లు రుణ సౌకర్యం కల్పిస్తామని హామి ఇచ్చినట్లు ప్రభుత్వం చెప్పడం జరిగింది. బ్యాంకర్స్ గత సంవత్సరం రు.9,600 కోట్లు ఇస్తామని 82 శాతం మాత్రమే ఇచ్చారు. క్రిందిస్థాయిలో చూస్తే, కొత్తగా రుణాలు ఇచ్చే పరిస్థితి లేకున్నా రుణ శాతాన్ని కొంత పెంచారు. 70 శాతం వ్యవసాయ రుణ పరపతి ప్రైవేట్ వ్యక్తుల వద్ద, ఎరువులు, పురుగుల మందులు కొనడానికి వ్యాపారస్థుల దగ్గర కూడా దొరుకుతుంది. మారటోరియం వల్ల విత్తనాలు, ఎరువులు కొనలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. మారటోరియం వల్ల ముఖ్యంగా రుణదాతలకు, రైతులకు మధ్యన అవగాహన పోయింది. దీని వల్ల మేలుకన్నా కీడు ఎక్కువ జరిగింది. ప్రభుత్వం ప్రయత్నం చర్యలు ఏమీ తీసుకోలేదని ఈ సందర్భంగా తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రోజు మ్యానిఫెస్టోలో ఉన్న హామీలు వారు ఇచ్చినవి ఒక్కసారి చూసినట్లయితే, బ్యాంకులు, సహకార సంఘాల ద్వారా తీసుకొన్న పంట రుణాలపై రైతులు చెల్లించే వాటాలపై 6 శాతం వరకూ సబ్సిడి అన్నారు. సహకార రుణ పరపతికి సంబంధించి వడ్డీలో ఒక శాతం రిబేటు ఇవ్వాలంటే ప్రభుత్వం రు.25కోట్లు కేటాయించవలసి వస్తుంది. ఈ రోజు ప్యాక్స్, డిసిసిబిలు అరశాతం తగ్గించుకుంటామని మేము అధికారంలో ఉన్నప్పుడు హామీ ఇవ్వడం జరిగింది. మేము ఇచ్చిన 5 శాతమయినా ఇస్తారా, లేదా సంవత్సరానికి వడ్డీ రాయితీ కొనసాగిస్తారా? నిజానికి జూన్ 30వతేదీకి ఈ రాయితీ గడువు ముగిసింది. దీనిని పొడిగించడానికి ఏమయినా చర్యలు తీసుకున్నారా? వివరంగా చెప్పవలసిన బాధ్యత మంత్రిగారిపై ఉంది. వాణిజ్యబ్యాంకులలో 6 శాతం వడ్డీ రాయితీ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌తో ప్రధానమంత్రిగారు చర్చలు జరుపుతున్నట్లు పత్రికలలో చూసాము. వీటి పర్యవసానం చెప్పవలసిన అవసరం ఉంది. వాణిజ్య బ్యాంకుల ద్వారా ప్రభుత్వం సబ్సిడి ఇస్తే, మేము రాయితీ ఇస్తామని రైతులతో అంటున్నారు. ఆ సబ్సిడీ ఇవ్వాలంటే, దాదాపు వాణిజ్య బ్యాంకులుకానీ, సహకార బ్యాంకులు ఈ వడ్డీ రాయితీకి సంబంధించి రు.700 కోట్లు కేటాయించవలసిన అవసరం ఉంది. బడ్జట్‌లో చూస్తే, రు.65 కోట్లు మాత్రమే కేటాయించారు. ఎన్నికల ప్రణాళికలో వీరు ఇచ్చిన హామీ బడ్జట్‌లో కేటాయింపు చూస్తే, వట్టి చేతులతో మూర వేసినట్లుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మ్యానిఫెస్టోలో మూడవ పాయింట్ వ్యవసాయ రుణాల విషయంలో ఆర్.బి.ఐ మార్గదర్శక సూత్రాలు, నాబార్డ్ పథకాలను వాణిజ్య బ్యాంకులు అమలు చేసేలా కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకుంటుంది. మొత్తం రుణంలో 18 శాతం వ్యవసాయ రంగానికి కేటాయించాలని నిబంధనలు సూచిస్తున్నాయి. ఈ రోజు చూసినట్లయితే, నాబార్డ్, వాణిజ్య బ్యాంకులు వాటి పరిమితిలో రుణం 18.5 శాతం వ్యవసాయ రంగానికి కేటాయిస్తున్నారు. వీరుకానీ, కేంద్ర ప్రభుత్వం కానీ కొత్తగా దీనిలో చేసేది ఏమీ లేదు. ఈప్రభుత్వం రుణాన్ని పెంచగలిగితే రైతాంగానికి ఎంతోకొంత మేలు చేసినట్లు అవుతుంది. ఎన్నికల హామీ ప్రకారంగా చూస్తే, అయిపోయిన పెళ్లికి మేళం వాయించినట్లు ఉంటుంది. రుణాల విషయంలో కౌలుదారు గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. మ్యానిఫెస్టోలో ఆరవ పాయింట్ సమగ్రమైన వ్యవసాయ పద్ధతుల ద్వారా ప్రస్తుత భూకమతాలలో వాటికున్న పరిమితులకు లోబడి వ్యవసాయ ఉత్పాదకతను కనీసం 40 శాతానికి పెంచడానికి ముఖ్యమంత్రి, వ్యవసాయ సాంకేతిక అగ్రికల్చర్ మిషన్ ఏర్పాటు చేయడం గురించి అన్నారు. చిన్నారెడ్డిగారు దీని గురించి ప్రస్తావించారు. మేము కూడా టెక్నాలజీ మిషన్, టెక్నాలజీ మిషన్అని బడ్జట్ ప్రసంగంలోకానీ, అదే విధంగా ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు చాలాసార్లు గౌరవ సభలో దీని గురించి వినడం జరిగింది. ఇదేదో పెద్ద మిషన్‌ని వీరు తీసుకువస్తారని అనుకున్నాము. కానీ బడ్జట్‌లో దీని గురించి చూస్తే, రు.1 కోటి మాత్రమే కేటాయించారు. ఈ కోటి రూపాయలతో ఏ మిషన్ తీసుకువస్తారనేది మంత్రిగారు వివరించాలి. మ్యానిఫెస్టోలో ఏడవ పాయింట్ బిందు, తుంపర సేద్యం పథకానికి 90 శాతం సబ్సిడీ అన్నారు. ఆ రోజు మేము బిందు, తుంపర సేద్యం పథకం గురించి మాట్లాడితే ఎగతాళి చేశారు. మేము 50 శాతం సబ్సిడీతో ఆ రోజు రాష్ట్రం అంతా ఇచ్చాము. వీరు 90 శాతానికి పెంచి 7

జిల్లాలకు, 4 జిల్లాలకు అని పంచపాండవుల మంచపుకోళ్ల మాదిరి దానిని కుదించుకుంటూ పోతున్నారు. ఈ రోజు అక్కడ ఉన్న మంత్రిగారు , గతంలో ఈ ప్రక్కన శాసనసభ్యులుగా కూర్చున్నప్పుడు వారు మాట్లాడిన మాటలు తమ దృష్టికి తీసుకువస్తున్నాను. అధ్యక్షా, హార్టీకల్చర్ మినిస్టర్‌ని తమ ద్వారా అడుగుతున్నాను. మండలానికి ఒక అధికారిని పెట్టకపోతే హార్టీ కల్చర్ డెవలప్‌మెంట్ కాదు. ఈ రోజు అన్ని జిల్లాల్లో కూడా బొప్పాయి తోటలకు డ్రిప్ ఇరిగేషన్ ఇస్తున్నారు. ప్రక్కనే ఉన్న కడప, కర్నూలు జిల్లాలకు ఇస్తున్నారు. అనంతపురం జిల్లాలో ఇవ్వడం లేదు. ఒక్కో జిల్లాకు ఎందుకు ఈవిధంగా మారుతోంది ? బొప్పాయి తోటలకు ఈ డ్రిప్ ఇరిగేషన్ ఫెసిలిటి ఏదయితే ఉందో దానిని అనంతపురం జిల్లాకు ఎక్స్‌టెండ్ చేస్తారా, లేదా? మంచిదే, మాకు ఉన్న సమాచారం ప్రకారంగా దీనిని పెద్ద ఎత్తున కంపెనీలకు ఇచ్చి ప్రభుత్వం నేరుగా వారితో అగ్రిమెంట్ అయి రైతులు ఖచ్చితంగా తీసుకోవాలని వారి మీద రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నారు ఇది తప్పు అంటాను. నేను సంవత్సరం క్రితం నా తోటలో డ్రిప్ ఇరిగేషన్ వేయాలంటే, ఒకరు వచ్చి రు.33,000 అవుతుందని చెప్పారు. నేను నేరుగా మార్కెట్‌కి వెళ్లాను. జైన్ కంపెనీ మంచి కంపెనీ. వారేమో రు.33,000 అడిగారు. నేను ఇక్కడ తీసుకొన్నది రు.12,000 లకే. అంటే ఈనాడు దాదాపు 200, 300 శాతం మార్జిన్ . మాకు ఉన్న అనుమానం ఏమిటంటే, రు.1,100 కోట్లు రైతుల వద్ద ఇలా చూపించి మీరు రాబోయే ఎలక్షన్‌లో రు.300, రు.400 కోట్లు కాజేసుకొని ఒక్కో నియోజకవర్గానికి ఒక కోటి రూపాయల చొప్పున మీ పార్టీఫండ్‌గా మీరు ఉపయోగించుకోబోతున్నారని ఈనాడు మేము చెబుతున్నామని ఆనాడు వారన్నారు. అదే నేను చదివాను. నేను తమ ద్వారా ఒక్కటే అడగదలచాను. ఈ పథకం లోతుపాతులు బాగా వారికి తెలిసినట్లుంది. మేము చేయనిది వారి దగ్గర ఉంది కాబట్టి వారు దాని గురించి చెప్పాలి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: గౌరవ సభ్యులు డ్రిప్ ఇరిగేషన్ గురించి మాట్లాడుతూ, రు.33,000 యూనిట్‌కాస్ట్ ఉన్నదానిని తాను రు.12,000లకు తన పొలానికి తీసుకున్నామని చెప్పారు. గతంలో ఈ ప్రభుత్వంలో రు.100 కోట్లు ఖర్చు పెట్టామని చెబుతున్నారు. ఆ విధంగా 9 సంవత్సరాలు ఈ తరహాలోనే దోపిడీ చేశారా? అన్ని కార్యక్రమాలలో ఇదే విధంగా చేశారా? దయచేసి ఈ విషయాన్ని అందరూ అర్థం చేసుకోవాలని తమ ద్వారా తెలియచేస్తున్నాను. ఇదే కరెక్ట్ అయితే, ఈ రాష్ట్రంలో వారు ఖర్చు పెట్టిన దాని మీద 1/3వ వంతు వీరి జేబుల్లో ఉన్నట్లే.

శ్రీ ఎన్. అమర్‌నాథ్ రెడ్డి: అప్పుడు రు.12,000లకు కొన్నామంటున్నారు. ఇప్పుడు ఏ రేటుకు చేస్తారనేది మంత్రిగారు చెప్పాలి. అప్పుడు మేము అంత ఖర్చు పెట్టలేదు. ఇప్పుడు వారి దగ్గర ఉంది. ఈ రోజు ఖర్చు పెట్టాలి కదా. మొత్తం మంత్రిగారికి తెలుసు. అంతా మంత్రిగారే చెప్పాలి. వారి మ్యానిఫెస్టోలోని 8వ పాయింట్‌లో రైతులకు, వ్యవసాయదార్లకు మార్కెటింగ్ సేల్స్ ట్యాక్స్ 4 శాతం నుండి 2 శాతం తగ్గిస్తామని హామీ ఇచ్చారు. అక్కడ ప్రక్కనే ఆర్థిక శాఖామాత్యులు ఉన్నారు. వారు దాదాపు రు.4,500 కోట్లు సేల్స్ ట్యాక్స్ నుండి సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.
రా.7.30

మరి ఈ విధంగా రెండు రకాలుగా మాట్లాడుతున్నారు. ఈ చిదంబర రహస్యాన్ని తేల్చడానికి ఆ చిదంబరమే రావాలేమో మంత్రిగారు సమాధానం చెప్పాలి.

మ్యానిఫెస్టోలోని 9వ పాయింట్‌కు వస్తే అధ్యక్షా, రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు లభించేలా కాంగ్రెస్ పార్టీ జాగ్రత్తలు తీసుకుంటుంది. నకిలీ విత్తనాలు, పురుగు మందులు నిర్మూలించేందుకు కేంద్ర ఔషధాల చట్టం తరహాలో పటిష్టమైన చట్టం తెస్తుంది అని అన్నారు. అధ్యక్షా, నాణ్యమైన విత్తనాలు సకాలంలో పంపిణీ చేయడం జరుగుతుందని హామి ఇచ్చారు. అయితే వాస్తవాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఇంతకు ముందు పెద్దలు చిన్నారెడ్డిగారు కూడా చెప్పడం జరిగింది. గత సంవత్సరంలో మేము నాలుగు లక్షల క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను సబ్సిడీపైన ఇచ్చాము. మరి ఈ సంవత్సరం కేవలం

రెండు లక్షల క్వింటాళ్లు మాత్రమే మీరు సబ్సిడీపైన ఇప్పటి వరకు పంపిణీ చేశారని నేను చెపుతున్నాను. అంతేకాకుండా వేరుశనగ విత్తనాలు చాల్లేదని ముఖ్యమంత్రిగారి స్వంత జిల్లాలోనే రైతులు ధర్నాలు, రాస్తారోఖోలు చేయడం, అధికారులపైన దాడులు చేయడం జరిగింది. నా నియోజకవర్గంలో కూడా ధర్నాలు, రాస్తారోఖోలు జరిగాయి. విత్తనాల సరఫరా చేయలేక, ప్రభుత్వం చతికలపడితే, రైతులు నానా అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా తెలంగాణా ప్రాంతంలోని కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో మామూలుగా కరవులో మొక్కజొన్న వేస్తారు. అయితే ప్రయివేట్ డీలర్ల ఒత్తిడికి తలొగ్గి మొక్కజొన్న విత్తనాలపై సబ్సిడీని ఎత్తివేశారని రైతులు అనుకుంటున్నారు. హైబ్రిడ్ రకమైన వరి, జొన్న విత్తనాల మీద కూడా సబ్సిడీ తీసేశారు. అంతేకాకుండా విత్తనాలను అధిక రేట్లకు నల్లబజారులో అమ్ముతుంటే పట్టించుకునే నాధుడే లేని పరిస్థితి ఈ రోజు ఉంది. అంతేకాకుండా ప్రత్యేక విత్తన చట్టం తెస్తామని వారు చెపుతున్నారు. దాని స్వరూప, స్వభావాలు ఏ విధంగా ఉంటాయో తెలియచేయాలి. అంతేకాకుండా, మొన్న ఎం.పి.ల సమావేశం జరిగినపుడు వారి పక్షంలో ఉన్న ఎం.పి. లే ఈ విత్తన చట్టానికి వ్యతిరేకంగా మాట్లాడినట్లు మేము పేపర్లో చదివాము. అది వాస్తవమేనా మీరు చెప్పాలి. ఎంత కాలంలో ఈ విత్తన చట్టాన్ని తీసుకొని వస్తారో కూడా వారు చెప్పవలసిన అవసరం ఉంది.

ఇక మ్యానిఫెస్టోలోని 11వ పాయింట్ విషయానికి వస్తే, భారత ప్రభుత్వపు సంపూర్ణ పంటల బీమా పథకం గ్రామ స్థాయిలో అన్ని పంటలకు వర్తింపచేయడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారతదేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతామని చెప్పారు. దీనిని ఒకసారి పరిశీలించండి. అధ్యక్ష, బీమా పథకంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దడం సంగతి దేవుడెరుగు, ఈ బీమా పథకంపై సమగ్రమైన అవగాహన మీ పార్టీకి ఉందా అని అడుగుతున్నాను. ఈ బీమా పథకంలో అసలు లోపం పంట దిగుబడిని లెక్కించడం. మామూలుగా గడిచిన అయిదు సంవత్సరాల పంటను యావరేజ్‌గా తీసుకుంటారు. దాని వల్ల రైతు నష్టపోతున్నాడు. అట్లా కాకుండా సాధారణ వర్షపాత సమయంలో వచ్చిన దిగుబడిని పరిగణనలోకి తీసుకోండి. అప్పుడే మనం రైతులకు మేలు చేసినట్లువుతుంది. మేము ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి రికమెండ్ చేయడం జరిగింది. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలని ఈ సందర్భంగా నేను విన్నవించుకుంటున్నాను.

ఇకపోతే, ఇంకొక హామి. వ్యవసాయ కూలీలకు వ్యవసాయ భూయజమానులు చెల్లించే వేతనానికి సంబంధించి ఋణ సౌకర్యం కల్పించేందుకుగాను రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా శ్రామిక బ్యాంకులు ఏర్పాటు చేస్తామన్నారు. అధ్యక్షా, రైతులకు ఇచ్చే రుణాలకే దిక్కులేదు, ఇక రైతులు రైతు కూలీలకు ఇచ్చే కూలీల గురించి ఒక బ్యాంక్‌ను ఏర్పాటు చేస్తారంటా? నమ్మమంటారా?

జలాశయాల్లో నీటిమట్టం చూస్తే అక్కడికక్కడికి ఉంది. కృష్ణా డెల్టాలో ఒక వైపు, నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో మరోవైపు సాగునీరు లేదు. అదే విధంగా కె.సి.కెనాల్, నిజాంసాగర్ అన్నీ కూడా వర్షాభావంతో కొనసాగుతున్నాయి. గడిచిన మూడు నాలుగు సంవత్సరాలుగా ప్రకృతి వైపరీత్యాల వల్ల వర్షం రాకపోతే, అదే ఏదో మా ప్రభుత్వం ఉన్నప్పుడు వర్షాలు కురవలేదన్న అపోహను గ్రామాల్లో కల్పించారు. ఎన్నికల్లో దాన్ని క్యాష్ చేసుకున్నారు. ఈ రోజున ఋతుపవనాలకు హిమాలయాలు అడ్డు వస్తున్నాయని అంటున్నారు. రెండు, మూడు రోజుల్లో ఋతుపవనాలు వస్తాయంటున్నారు. వాటిని ప్రభుత్వమే తీసుకొని వస్తుందా, లేక వాటంతట అవి వస్తాయో కూడ మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, వర్షాలు రాక కొంత మంది రైతులు ఆందోళన చెందుతుంటే, పంట చేతికి వచ్చిన తరువాత వాటికి గిట్టుబాటు ధరలు లేక కొంత మంది వీధిన పడుతున్నారు. ఈ రోజున నిమ్మకాయలు, మిర్చి, టమాట పంటలు పండించే రైతులకు గిట్టుబాటు ధరలు లేక రోడ్ల మీదనే ఆ పంటనంతా పారబోసి వెళ్లుతున్నారు. కాని కర్రపెండలం, ఆముదం పంటలు అంటూ మంత్రిగారు మద్రాసుకు వెళ్లి పరిశీలించి వచ్చారు.

అధ్యక్షా, ఇక పశు సంవర్థక విషయానికి సంబంధించి మేము గతంలో చెప్పిన కార్యక్రమాలనే కొనసాగిస్తున్నారు. కొత్తవి ఏవీ లేవు. జన్మభూమి కార్యక్రమం కింద కొన్నింటిని మేము చేపట్టాము. నట్టల నివారణ, టీకాలు వేయడం, డివార్మింగ్, పశు పోషణ కేంద్రాల నిర్వహణ వంటివి చేపట్టాము. ఈ రోజున మీరు జన్మభూమిని రద్దు చేశారు. అందువల్ల ఆ కార్యక్రమాలన్నీ ఆగిపోయాయి. అయితే దానికి ప్రత్యామ్నాయంగా మీరు ఏవైనా కార్యక్రమాలు చేపడతారా? అయితే సంతోషకరమైనది ఏమిటంటే, మంత్రిగారు ఈ పక్క నుండి అక్కడు పోయినా కూడా మా పైన ఉన్న అభిమానం కొద్దీ కొన్ని కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. మరి జన్మభూమి కార్యక్రమం ఏ పాపం చేసింది? జన్మభూమి కార్యక్రమాలను కూడా అట్లాగే కొనసాగిస్తే బాగుంటుంది.

అధ్యక్షా, ఇక పౌరసరఫరాల విషయానికి వస్తే, ఇటీవల జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరిగినపుడు, గులాబీ రంగు కార్డులన్నీ రద్దు చేయాలని, వాటి స్థానంలో స్మార్ట్ కార్డులు, గౌరవ కార్డులు తీసుకొని రావాలని కలెక్టర్లు సూచించినట్లుగా మేము పేపర్లో చదివాము. దాని మీద ఏమైనా నిర్ణయం తీసుకున్నారా? తీసుకున్నట్లయితే, కిరోసిన్, బియ్యం సరఫరా విషయంలో ఏమైనా వాటికి ప్రత్యామ్నాయంగా ఆలోచించారా? అదే విధంగా తెల్ల కార్డులు ఏరివేయాలని, కొత్తగా కార్డులు ఇవ్వాలని లేదా మొత్తం అన్ని కార్డులు క్యాన్సిల్ చేసి, కొత్త కార్డులు ఇవ్వాలని కలెక్టర్లు సూచించారంటున్నారు. వీటి గురించి ప్రజల్లో సందేహాలు ఉన్నాయి. ఈ సందేహాలన్నింటిని నివృత్తి చేయవలసిన బాధ్యత మంత్రిగారి పైన ఉంది.

అదే విధంగా, హాస్పిటల్స్‌లో వైద్యం కోసం వెళ్లినపుడు వైట్‌కార్డ్ హోల్డర్స్‌కు ఫీజు రాయితీ ఉండేది. దానిని మీరు కొత్తగా తీసుకొనిరాబోయే స్మార్ట్ కార్డులకు, గౌరవ కార్డులకు కూడా వర్తింప చేస్తారా లేదా చెప్పాలి. ముఖ్యంగా దారిద్ర్య రేఖ దిగువున ఉన్నటువంటి మహిళలందరికీ ఎల్.పి.జి. గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చే ఒక మహత్తర కార్యక్రమాన్ని మేము తీసుకుని వచ్చాము దీపం పథకం కింద. గ్రామీణ ప్రాంతాల్లో 21 లక్షల గ్యాస్ కనెక్షన్స్, పట్టణ ప్రాంతాల్లో 8 లక్షల కనెక్షన్స్ ఇచ్చాము. ఎన్నికలకు ముందు గ్యాస్ ధరలు పెరగకుండా చూస్తామని హామి ఇచ్చి, అధికారంలోకి రాగానే సిలిండర్‌కు 20 రూ.ల చొప్పున పెంచేశారు. మేము దీపం వెలిగించే కార్యక్రమం చేస్తే, వీళ్లు ఆర్పే కార్యక్రమం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం మారిన తరువాత ఫేయిర్ ప్రైజ్ షాప్ డీలర్లు ఏ తప్పు చేయకపోయినా, ఎం .ఆర్.ఓ.లు ఆయా డీలర్లను పిలిచి, వారిని బెదిరించి, వారి మీద కేసులు పెడుతూ, డీలర్లందరినీ తొలగించే కార్యక్రమం చేస్తున్నారు. గవర్నర్లనే తీసివేయగా లేనిది, ఈ డీలర్లను తొలగించడం పెద్ద కష్టమేమి కాదని నేను అనుకుంటున్నాను. ఆ విధంగా తీసేసినటువంటి నిరుద్యోగ డీలర్ల పరిస్థితిని మీరు ఒకసారి ఆలోచించాలి అని కోరుతున్నా. సబ్సిడీ పథకం కాని, అన్నపూర్ణ పథకం కాని అంత్యోదయ అన్న యోజన పథకం కాని ఇవన్నీ మేము చేసిన కార్యక్రమాలే. వాటినే మీరు అమలు చేస్తున్నారు. కాబట్టి మీరు కొత్తగా చెప్పవలసిన అవసరం లేదు. ఈ సందర్భంగా నేను మంత్రిగారిని అడుగుతున్నాను--మంత్రిగారు తెలంగాణా ప్రాంతానికి సంబంధించి మాత్రమే సమాధానం చెపుతారా లేక అన్ని ప్రాంతాల గురించి చెపుతారా? బడ్జెట్‌లో కొంత శాతాన్ని పెంచి, వ్యవసాయ రంగాన్ని ఆకాశానికి ఎత్తేసినట్లుగా ఆర్భాటం చేస్తున్నారు. నాకు ఒక సామెత గుర్తుకు వస్తున్నది. రైతు తన బండిని తోలుకొని పోతుంటే, ఆ బండి మీద పెంపుడు కుక్క కూర్చొని తన నీడను చూసి తన వల్లే బండి పోతుందనే భ్రమ పడినట్లుగా ఉంది ఈవేళ పరిస్థితి చూస్తుంటే. సంవత్సరం గడిచిన తరువాత రైతుకు మిగిలేది చేతికి చిప్ప, మన ముఖ్యమంత్రిగారికి ఆ తలపాగ, గోసి మిగులుతుంది. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

రా.7.40

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, ఆంధ్రరాష్ట్రం ఎక్కువ శాతం వ్యవసాయం మీద ఆధారపడి ఉంది. భారతదేశంలో వ్యవసాయం యొక్క ప్రాధాన్యతను 1904వ సంవత్సరంలోనే గుర్తించింది. గుర్తించి భారత సహకార చట్టాన్ని తెచ్చారు. సహకార చట్టాన్ని రాష్ట్రాలకు అప్పగించేక 1964లో మన రాష్ట్రంలో సహకార చట్టాన్ని చేసుకున్నాం. ఆ తర్వాత సహకార వ్యవస్థలో రాజకీయ జోక్యాన్ని తగ్గించుకునే దిశలో బ్రహ్మ ప్రకాశ్ కమిటీ ఆధారం చేసుకుని, నేను గత ప్రభుత్వంలో సహకార శాఖా మంత్రిగా ఉన్నపుడు 3 రోజులు భారత దేశంలో ఉన్న సహకార వ్యవస్థలోని నిపుణులతో ఒక వర్కుషాపు పెట్టి, జూబ్లీహాల్‌లో 1995 మేక్స్ యాక్టుకి రూప కల్పన చేసిన విషయం గౌరవ సభ్యులకు తెలుసు. మాక్సు యాక్టును ఆ రోజున రాజకీయంగా పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్సును తగ్గించాలనుకుంటే, బ్యూరోక్రసీకి పొలిటికల్‌గా మాక్స్ యాక్టు తీసుకురావాలని చాలా రెసిస్టెన్సు ఉంది. దానికి వ్యతిరేకంగా ఆ చట్టం రూపకల్పన చేశాము. కాని 12 సంవత్సరాల తర్వాత చూస్తే ఈ మేక్స్ యాక్టు ముసుగులో, దాని గొడుగు కింద దాని కిందకు వెళ్లిపోయిన సంఘాలు చాలా వరకు అవినీతిలో కూరుకుపోతున్నాయని మేము ఏమి చేసినా అడిగేవాళ్లు లేరనే ఉద్దేశంతో, ఒకసారి ఎలెక్టు అయ్యాక శాశ్వతంగా అదే బాడీ కంటిన్యూ అయ్యేలాగా జరుగుతున్నాయి. అనేక రకాల కంప్లయింట్సు 12 సంవత్సరాల తర్వాత వింటున్నాము. దాని మీద కొంతమంది సభ్యులు కొన్ని మార్పులు చట్టంలో తేవాలని ఆలోచన చెబుతున్నారు. ఆ ఆలోచన ప్రభుత్వం చేస్తుందని సభకు తెలియజేస్తున్నాను. అట్లాగే వ్యవసాయంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన పెట్టుబడులు సహకార వ్యవస్థ ద్వారా జరుగుతున్న విషయం మీకు తెలియజేస్తున్నాను. రైతులకు వ్యవసాయ ఋణాలు గత 10 సంవత్సరాలతో పోలిస్తే, 44 శాతం నుంచి34.5 శాతం వరకూ తగ్గించారు. ఆ విషయాన్ని సభకు తెలియజేస్తున్నాను.

1994-95 సంవత్సరంలో మేక్స్ కి, ఆప్కాబ్‌కి రూ.57 కోట్ల ఇంబేలన్స్ ఉంది. 2004-05 సంవత్సరం వచ్చేనాటికి ...

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి ఇది ఫస్టు ప్రయారిటీ ఉన్న సబ్జెక్టు. అగ్రికల్చర్ గాని, అగ్రికల్చర్ రిలేటెడ్ సబ్జెక్ట్సు గాని. ఆంధ్రప్రదేశ్‌ను హరితాంధ్రప్రదేశ్‌గా చేస్తామనే డైరెక్షనులో ప్రచారం చేసింది గవర్నమెంటు. బడ్జెటు మీద డీటెయిల్డు డిస్కషను కోసం ఈరోజు సాయంత్రం సెషన్ పెట్టారు. మెంబర్సు చాలా మందికి చాలా అనుమానాలున్నాయి. 5 మంది మినిస్టర్లు చెప్పేక రిప్లయి, క్లారిఫికేషన్సుకు అవకాశం ఇవ్వాలి. ఈ రోజు 7 గంటలకు క్లోజ్ చేస్తామన్నారు. ఇప్పుడు 8 అయింది. ఇంపార్టెంట్ ఇష్యూ కాబట్టి దీనిని రేపటికి కూడా తీసుకునే అవకాశం పరిశీలించాలని కోరుతున్నాను. కట్ మోషన్సు 64 ఉన్నాయి. వాటి మీద ఒక్కొక్క నిమిషం మినిస్టరు గారు తమ అభిప్రాయం చెప్పినప్పటికీ గంట పడుతుంది. కాబట్టి దయచేసి ఈ సత్యాన్ని పరిశీలించండి. చాలా ఇంపార్టెంటు. ఫార్మర్సు ప్రయారిటీ కాబట్టి, చాలా మంచి సలహాలు వస్తున్నాయి. సభ్యుల అటెండెన్సు బాగా ఉన్నపుడు తీసుకోండి. గవర్నమెంటును ఇంకా ఎఫెక్టివ్‌గా తీసుకుపోడానికి రేపు తీసుకోమని చెబుతున్నాము.

ఛైర్మన్ : ఇంత మంచి వాతావరణం రేపు మళ్లీ ఉండదండీ. ఇప్పుడే చర్చిస్తే బాగుంటుంది.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : 1994-95లో మాక్సుకి, ఆప్కాబ్‌కి రూ.57 కోట్లు ఇంబేలన్సు ఉండేది. తర్వాత ఇది రూ.598 కోట్లకు చేరింది. దీనిని బట్టి ఈ సహకార వ్యవస్థను గడచిన 9 సంవత్సరాలలో ఎంత నిర్లక్ష్యం చేశారో దీనిని బట్టి ఈ సభ దృష్టికి తెస్తున్నాను. ఈ సంవత్సరం 2004-05కి ఖరీఫ్ సీజన్ కి రూ.2,200 కోట్లు టార్గెట్‌గా పెట్టుకున్నాము. ఇది గత సంవత్సరం కన్నా 41 శాతం ఎక్కువ . ముఖ్యమంత్రి గారు సహకార ఋణాలను ఎక్కువ చేస్తామని అన్నారు. అందువల్ల ఆ టార్గెట్‌ను పూర్తి చేస్తాము. లాంగ్‌టెర్మ్ కింద తీసుకుంటే, రూ.300 కోట్లు టార్గెట్ పెట్టుకున్నాము. గత సంవత్సరంతో పోలిస్తే ఇది 134 శాతం ఎక్కువ. 1994-95లో 3 బ్యాంకులు సెక్షను 11 కింద ఉంటే, 2004-05కి 9 బ్యాంకులు సెక్షను 11 కిందకు వచ్చాయి. వాటిని రివైవ్ చేయడానికి ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి, ఉదయం క్వశ్చన్ అవర్లో చెప్పాను, మళ్లీ చెబితే గౌరవ సభ్యులు టైము అయిపోతోందంటున్నారు. గత 9 సంవత్సరాలలో 4,664 సొసైటీలు ఉన్నా ఈ వ్యవస్థ గత ప్రభుత్వం వీటిలో చాలా వరకు వయబిలిటీ లేదని, ఫీజిబిలిటీ లేదని, నష్టాలలో కూరుకుపోయాయని, రీస్ట్రక్చర్ చేయాలనే ప్రాసెస్ గత ప్రభుత్వం

చేపట్టింది. దానిలో భాగం గానే రామారావు కమిటీ వేయడం, ఆ కమిటీ రీస్ట్రక్చర్ మీద రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఈ రోజు ఉదయం చెప్పాను. దాని తర్వాత క్యాబినెట్ సబ్ కమిటీ చాలా వరకూ ఎక్సర్‌సైజ్ చేసింది. వీటిని దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రీస్ట్రక్చరింగ్ పూర్తి చేసుకుని, త్వరలోనే ఎన్నికలకు వెళ్లే ఆలోచన. చాడ వెంకటరెడ్డి గారు, 3 సంవత్సరాల టెర్మా 5 సంవత్సరాల టెర్మా అని అడిగేరు. ఎన్నికలకు వెడతామని చెబితే, ఎన్నికలకు సంబంధించి గౌరవ సభ్యుల నుంచి సలహాలు వస్తాయని చూశాను. ఎన్నికలకు సంబంధించి సలహాలు రాలేదు. గౌరవ సభ్యుల నుంచి గాని, పార్టీల నుంచి గాని ఈ 15 రోజులలో ఎవరి తరపున వచ్చినా వారి సలహాలను తీసుకునే పరిస్థితిలోనే ఉన్నాను.

రా.7.50

పార్థసారధి రెడ్డిగారు చెప్పినట్లుగా కాని, లేకపోతే వారి పార్టీ నుంచి కోపరేటివ్ డిమాండ్ మీద మాట్లాడిన విషయాలను గాని చూస్తే, అది ఎవరి నిర్వాకం అనే విషయం గురించి నేను మాట్లాడదలచుకోలేదు కాని, సహకార వ్యవస్థ మీద ఏ నిర్ణయమూ చెప్పలేని పరిస్థితులలో వున్నాము. అయినా కాని, మొత్తానికి సలహాలను తీసుకునే పరిస్థితులలోనే వున్నాము. ఎన్నికల లోపు ఇవన్నీ రీస్ట్రక్చరింగ్ చేయడం గురించి కాని, ఎలక్షన్స్ గురించి కాని త్వరలోనే నిర్ణయం తీసుకుంటాము.

గతంలో మనం చూసాము. గత 4 సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో వున్న అర్బన్ బ్యాంకుల వ్యవస్థ గురించి మనకు తెలుసు. మనకు తెలిసీ చాలా వరకూ అర్బన్ బ్యాంకులు అవినీతివల్ల, వాటి యాజమాన్యాల అవినీతి వల్ల ఎంతో ఎక్కువ మంది డిపాజిటర్లు ఎక్కువ ఇంటరెస్ట్ వస్తుందని, వారు సంపదించుకున్న సంపాదనంతా అర్బన్ బ్యాంకులలో డిపాజిట్ చేసుకున్న పరిస్థితి వుంది. యాజమాన్యాల లోపభూయిష్టమైన విధానలవల్ల చాలా వరకూ నష్టాల పాలై మూసివేసిన పరిస్థితిని చూసాము. చార్మినార్ బ్యాంక్ కాని, వాసవి బ్యాంక్ కాని, ప్రూడెన్షియల్ కోపరేటివ్ బ్యాంక్ కాని, ఇవన్నీ ఆ కోవలోకే వస్తాయి. ఆల్‌రెడీ ఛార్మినార్ బ్యాంక్‌కు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ప్రూడెన్షియల్, వాసవి కోపరేటివ్ బ్యాంకుల విషయంలో ముఖ్యమంత్రిగారు సీరియస్‌గానే ప్రయత్నం చేస్తున్నారు, వాటికి కూడా పర్మిషన్స్ రాగానే మీకు చెబుతాను.

అట్లాగే రాష్ట్రంలో ఐ.సి.డి.పి. ప్రాజక్ట్ నడుస్తోంది. గుంటూరు, నిజామాబాదు జిల్లాలు, కొత్తగా మరొక రెండు జిల్లాలు మెదక్, నెల్లూరులలో త్వరలోనే ఐ.సి.డి.పి. ప్రాజక్ట్ క్రింద ప్రోగ్రామ్స్ ఈ రాష్ట్రంలో స్టార్ట్ అవుతాయని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ క్రింద మార్క్‌ఫెడ్, నాఫెడ్, ఈ రెండు సంస్థల కాంబినేషన్‌తో మిర్చి కొనుగోలు జరుగుతున్న విషయం తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. మొట్టమొదటిసారిగా భారతదేశంలో మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్‌లో మన రాష్ట్రంలో మార్క్‌ఫెడ్, నాఫెడ్, 50 : 50 షేర్‌లో కొనే సిస్టమ్‌ను పెద్దలు కోట్ల విజయభాస్కర రెడ్డిగారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్నపుడు ప్రవేశపెట్టారు. అప్పుడు కూడా నేను సహకార శాఖా మంత్రిగా వున్నాను. అప్పుడు కూడా మిర్చికి మద్దతు ధర బాగా తగ్గిపోయి, రు.700 మార్కెట్‌లో అమ్ముతూ వుంటే, కోట్ల విజయభాస్కర రెడ్డిగారు అప్పుడు కేంద్రంలో వున్న బలరాం జక్కర్ గారి దగ్గరకు పంపిస్తే, బలరాం జక్కర్ గారు చెప్పిన మాటలు మీకు చెబుతాను.

అయ్యా, మీ కోట్ల విజయభాస్కర రెడ్డిగారు నన్ను నిద్ర పోనివ్వడం లేదు, ఖచ్చితంగా ఈ స్కీమ్‌ను మీకు ప్రవేశపెడతామని చెప్పారు. మొట్టమొదటిసారిగా భారతదేశంలో మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్‌ను రాష్ట్రాలకు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. దగ్గర దగ్గరగా 27,372 మెట్రిక్ టన్నుల, రు.96 కోట్ల విలువైన మిర్చిని పర్చేజ్ చేసాము. ఇంత వరకూ నాఫెడ్ నుంచి ఒక్క రూపాయి వచ్చినట్లుగా లేదని మీరు డబ్బులు ఇవ్వడం లేదని నరేంద్ర కుమార్ గారు చెప్పారు. రైతులకు వుండే బకాయిలను ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. నాఫెడ్ నుంచి డబ్బులు వచ్చినా, రాకపోయినా, రైతులకు వుండే బకాయిలను తీర్చడానికి ప్రయత్నం చేస్తున్నానని మీకు ఈ సభా ముఖంగా తెలియజేసుకుంటున్నాను.

అమరనాథ రెడ్డిగారు మాట్లాడుతూ ఈ బడ్జెట్ లోపభూయిష్టమైన బడ్జెట్ అని అన్నారు. మీరు ఆ రకంగా అంటే, మిమ్మల్ని మీరు తిట్టుకున్నట్లే కాని, మమ్మల్ని తిట్టినట్లు కాదు, ఆ విషయం మీ దృష్టిలో వుందో లేదో నాకు తెలియదు. మీరు ఆర్డినెన్స్ ద్వారా కొన్ని చిన్న చిన్న మార్పులతో మా ప్రయారిటీస్‌తో ముందుకు పోయిన పరిస్థితి వుంది. అంతే కాని మీరు మమ్మల్ని తిట్టడం కాదు. మీ అందరి సహకారంతో సహకార వ్యవస్థను మరింత పటిష్ట పరచి ముందుకు తీసుకుపోదామని తెలియజేసుకుంటున్నాను. గౌరవ సభ్యులు చాలా మంది కట్ మోషన్స్ ఇచ్చారు. ఇప్పుడు వున్న పరిస్థితులలో ఈ కట్ మోషన్స్‌ను అన్నిటినీ విత్‌డ్రా చేసుకోవాలని తమరి ద్వారా సభ్యులందరికీ అపీల్ చేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను తమరిని కోరేది ఏమిటంటే, పెద్దగా క్లారిఫికేషన్స్‌కు పోయేది లేదు, ఎందుకంటే సహకార రంగం అవసాన దశలో వుంది. దానిని ఏ రకంగా నిలబెడతారు ? ఎందుకంటే, ఇప్పుడు మొత్తం వెంటిలేటర్స్ మీదనే వుంది. ఆ వెంటిలేటర్స్ తీసేస్తే, దాని పని అయిపోతుంది.

ఇప్పటికి సహకార రంగానికి సంబంధించి ఎన్ని సొసైటీలు దివాళా తీసాయి, దానికి కారణం తప్పుడు లోనింగ్ ద్వారా చేయడం వల్ల దుర్వినియోగం జరిగిందా ? ఇప్పటి దాకా దానిని సరిచేయడానికి ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారో చెప్పలేదు మంత్రిగారు. ఒక మండలానికి ఒకటి ఇస్తాము, లేకపోతే మండలానికి 2, 3 సొసైటీలను ఇస్తామని చెబుతున్నారు. అదే చేయబోతున్నారా ? మాకు స్పష్టత కావాలి, బడ్జెట్ ఎవరిదైతేనేమి.

తమరు కూడా రైతు కుటుంబం నుంచే వచ్చారు కాబట్టి తమకూ బాగా తెలుసు, ఇప్పుడు వున్న పరిస్థితులలో అపరాధ వడ్డీ రైతును మేసేస్తోంది. పశువులు మేతను మేయడం లేదు కాని, మీ అపరాధ వడ్డీ రైతును మేసేస్తోంది. నేను మీ సహకార రంగానికి రుణగ్రస్థుడిని. నేను రు.70000 రుణం తీసుకుంటే రు.80000 కట్టాను, ఇంకా రు.70000 కట్టాలి. ఇప్పటికి 3 సార్లు రీషెడ్యూల్ చేసారు. అపరాధ వడ్డీ ఎందుకు వేసారో నాకైతే అర్థం కాలేదు. అసలు ఆ లెక్కలు ఎవరు చూస్తారు, ఏ ప్రాతిపదికన చూస్తారో తల పగలగొట్టుకున్నా తెలియని పరిస్థితి వుంది. ఈ బ్రహ్మ పద్దులను, చిత్రగుప్తుని చిట్టాను సరి చేస్తారా లేదా.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, నేను మాట్లాడేటపుడు చెప్పాను, రెండు మూడు క్లారిఫికేషన్స్ కావాలి. కేంద్రం నుంచి 60 శాతం, మన రాష్ట్రం నుంచి 40 శాతం డెట్ రిలీఫ్ క్రింద మనకు రావలసిన అవసరం వుంది. కపూర్ కమిటీ నివేదికను అందజేసారు, దాని పరిస్థితి ఏమిటి ? సహకార వ్యవస్థను ఏమి చేయదలచుకున్నారు ? సహకార రంగమంతా సంక్షోభంలోకి నెట్టబడింది. నేను రెండు మూడు సూచనలు చేసాను. ఆప్కాబ్‌ను వుంచాలి, జిల్లా సహకార బ్యాంకులను వుంచాలి. క్రింది స్థాయిలో మండలానికి ఒక బ్రాంచ్‌లాగ ఏర్పాటు చేసి, సింగిల్ సిస్టమ్‌లాగ పెట్టి డైరక్ట్‌గా నాబార్డ్ నుంచి కమర్షియల్ బ్యాంకులకు ఎట్లాగ వస్తాయో ఈ సహకార రంగానికి కూడా అట్లాగ వస్తే, ఇంటరెస్ట్ రేటు తగ్గే అవకాశం వుంటుందని చెప్పాను. మంత్రిగారు దాని మీద సమాధానం ఇవ్వలేదు. ఇంకా రెండు మూడు విషయాలు ఎలక్షన్స్ గురించి చెప్పారు. దానికి కాల వ్యవధి 3 సంవత్సరాలు వుంటేనే బాగుంటుందని నా అభిప్రాయం. 5 సంవత్సరాలంటే చాలా లాంగ్ అయిపోతుంది.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : సర్, నేను మంత్రిగారిని నేను స్పెసిఫిక్‌గా అడిగేది ఏమిటంటే, ఇంబాలెన్సెస్ మీద చెప్పారు. కోపరేటివ్ వ్యవస్థలో, గతంలో కూడా యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్ వున్నపుడు వి.పి.సింగ్ గారు ప్రైమ్ మినిస్టర్‌గా వున్నపుడు రు.10,000 కోట్లు లోన్స్ రద్దు చేసినపుడు ఆ డబ్బు అంతా ప్రభుత్వం ఇచ్చింది. కోపరేటివ్ వ్యవస్థ ఈ మాత్రమైనా వుంది అంటే అదే ప్రధానమైన కారణం. ఇంబాలెన్సెస్ అనే దానికి చాలా రీజన్స్ వున్నాయి. చాలా మంది ఎంప్లాయీస్ ఎవరైతే వున్నారో, వారు రైతుల దగ్గర నుంచి వసూలు చేసిన డబ్బులు అకౌంట్‌లో జమ చేయకుండా వారి జీతాల కోసం వాడుకొంటున్న పరిస్థితులను మనం చూస్తున్నాము.

దానివల్ల అక్కడ పి.ఎ.సి.ఎస్. స్థాయిలో వారికి వచ్చే ఆదాయం కంటే ఖర్చు ఎక్కువ అవుతోంది. దానివల్ల చాలా పి.ఎ.సి.ఎస్.లు క్రింది స్థాయిలో నష్టాలలో వున్న మాట వాస్తవమేనా అని అడుగుతున్నాను. గతంలో ప్రభుత్వం 15 శాతంగా వున్న రుణాలపై వడ్డీ రేటును 12 శాతానికి తగ్గించింది. పి.ఎ.సి.ఎస్. స్థాయిలో ఒకటిన్నర శాతం తగ్గించగా, డి.సి.సి.బి. 1 శాతం తగ్గించడం జరిగింది. ఆప్కాబ్ స్థాయిలో 1/2 శాతం తగ్గించాం . ఆ విధంగా గత ప్రభుత్వం 15 శాతం వున్న వడ్డీ రేటును 15 నుంచి 12 శాతానికి తగ్గించడం జరిగింది.

ఈ 12 శాతాన్ని మీరు ఇంకా తగ్గించే ప్రయత్నం చేస్తున్నారా, దానిని గురించి ఆలోచిస్తున్నారా ? ఒకవేళ ఆలోచిస్తే, ఏ విధంగా చేస్తున్నారని మంత్రిగారిని తమరి ద్వారా అడుగుతున్నాను. ఈ నెల జూన్ 30వ తారీఖు వరకు మీరు ఇస్తున్న 5శాతం వడ్డీ రాయితీ టైమ్ కూడా అయిపోయింది. ఇందాక మా గౌరవ సభ్యులు అడిగినట్లుగా వడ్డీ రాయితీ గడువును ఇంకా పొడిగించే ఆలోచన ప్రభుత్వానికి వుందా అని అడుగుతున్నాను.

రా.8.00

ఈ విధంగా వాణిజ్య బ్యాంకుల్లో వన్ టైమ్ సెటిల్‌మెంట్ ప్రవేశపెట్టారు. ఇందాక నోముల నర్సింహయ్యగారు వారికి ఉన్న అనుభవం చెప్పారు. అసలుతోబాటు డబుల్ కట్టినా ఇంకా రు.80,000 ఉందన్నారు. ఆ విధంగా అసలుకన్నా వడ్డీ రూపేణా అపరాధవడ్డీ అనేది రకరకాలుగా ఉంది. సహకార వ్యవస్థలో ఉన్న రుణాలను వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌లో తెచ్చే ఆలోచన ఉందాఅని అడుగుతున్నాను. అదే విధంగా రిబేట్ గురించి తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యం. సత్యనారాయణరెడ్డిః తమ ద్వారా అడిగేదేమంటే, కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్‌లో సబ్ రిజిస్ట్రార్ పోస్టులకు ఇంతవరకూ ఈ సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారంగా 5,6వ జోన్‌లలో ప్రమోషన్స్ ఇవ్వకుండా మిగతా అన్ని జోన్‌లకు ప్రమోషన్స్ ఇస్తున్నారు. ఇక్కడ మాత్రం ఇవ్వలేదు. ఇప్పుడు వారి సీనియారిటి లిస్ట్ ప్రకారంగా ప్రమోషన్స్ అడుగుతూ ఉంటే వీరేమో ఫ్రెష్‌గా ఇంటర్వ్యూకి పిలుస్తామంటున్నారు. మంత్రిగారిని కలవడానికి వారంతా బజార్లో ఉన్నారు. ఈ 5,6 జోన్లవారు చేసుకున్న పాపం ఏమిటి? ఎందుకు వారికి ఇవ్వరు, ఉన్న కారణం ఏమిటి, ఇది తెలంగాణా ప్రాంతమనా?

శ్రీ జె. రత్నాకరరావు(బుగ్గారం)ః ఈనాడు కోఆపరేటివ్ సొసైటీలలో ప్రతీ సొసైటీలో ఒక సి.సి.బి.సి ఉన్నారు. వారు డబ్బులు కలెక్ట్ చేయడం లేదు. జీతాలు ఇష్టం వచ్చినట్లు రిజిస్టర్లలో వారు స్వయంగా వ్రాసుకొని తీసుకుంటున్నారు. అక్కడున్న సొసైటీలన్నీ దివాలా తీస్తున్నాయి. దాని మీద ఏమయినా నిబంధన ఉందా, నిర్బంధం చేస్తారా, ఏ విధంగా చేస్తారు? ఎన్నికలు పెడితే 9,10 సంవత్సరాలకు పెడతారు. 3,5 సంవత్సరాలకు ఒకసారి పెడతారాఅని మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను. కానీ మూడు సంవత్సరాలకు ఒకసారి పెడితే సరిపోతుంది. అంతకన్నా ఎక్కువ అవసరం లేదు. 5 సంవత్సరాలకు ఒకసారి పెడతామంటే అలా పెట్టినా అభ్యంతరం లేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః నర్సింహయ్యగారు రీస్ట్రక్చర్ గురించి చెప్పారు. దానిని ఇందాకే చెప్పాను. సలహాలు తీసుకుంటున్నాను. సలహాలు తీసుకునే పరిస్థితిలో ఉన్నాను. ఐదుగురు సభ్యులతో రీ స్ట్రక్చర్ కమిటి వేయడం జరిగింది. రు.15 లక్షలతో దానిని ఫైనలైజ్ చేస్తామన్నారు. అపరాధ వడ్డీ గురించి చాలా మంది సభ్యులు చెప్పారు. దాని గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఆలోచిస్తాను. వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ, 60 శాతం, 40 శాతం గురించి అన్నారు. దాని గైడ్‌లైన్స్ కాలేదు. కపూర్ కమిటి దాని మీద ఫైనలైజ్ కాలేదు. రెండవది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా టాస్క్ ఫోర్స్‌ని అపాయింట్ చేసింది. సెప్టెంబరు, అక్టోబరులోపు టాస్క్ ఫోర్స్ రాగానే గౌరవసభ్యులకు తెలియచేస్తాను. సత్యనారాయణ

రెడ్డిగారు సిక్స్ పాయింట్ ఫార్ములా గురించి అడిగారు. ప్రస్తుతం నాకు ఉన్న సమాచారం ప్రకారంగా పోస్టులు లేవు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ వచ్చాయి. నరేంద్ర గారు మాట్లాడుతూ, ఇంబ్యాలెన్సెస్ ఎక్స్‌టెండ్ చేస్తారాఅని అడిగారు. ఇంతవరకూ బుక్స్ క్లోజ్ చేసింది లేదు. ఇప్పటివరకూ వడ్డీ రాయితీ స్కీమ్ జరుగుతూ ఉంది. 30వ తేదీ వరకూ అఫీషియల్‌గా పెట్టారు. ఇప్పటివరకూ ఇచ్చినా తీసుకుంటున్నారు. దానిని ఎక్స్‌టెండ్ చేస్తారాఅని అడిగారు. ఎందుకంటే, ఖరీఫ్ సీజన్ మొదలయింది. ఎక్స్‌టెండ్ చేయడానికిగాను ఆలోచన లేదన తెలియచేస్తున్నాను. రత్నాకర్‌రావుగారు సిసిబిసిలు ఎక్కువ జీతాలు తీసుకుంటున్నారని అన్నారు. వారందరి మీద తగు చర్యలు తీసుకోమన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇంతకుముందు ఉండింది. ఎవరు ఎంత పడితే అంత వసూలు చేసుకొని తీసుకునే సిస్టం. ప్రస్తుతం ఇది రెక్టిఫైఅయి ఎక్సెస్ ఎవరు తీసుకున్నా వారి మీద డిపార్ట్‌మెంట్ పరంగా చర్య తీసుకోవడం జరుగుతుంది. ఇప్పుడు ఆ పరిస్థితి రాష్ట్రంలో లేదు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: గౌరవసభ్యులు నరేంద్రకుమార్, చిన్నారెడ్డి, రాజేందర్, వెంకటేశ్వర్లు, వెంకటనర్సయ్య, శ్రీనివాసరెడ్డి, కృష్ణార్జున చౌదరి, వెంకట రెడ్డి, కొమిరెడ్డి రాములు, అమర్‌నాథ్ రెడ్డిగార్లు వీరంతా వ్యవసాయ పద్దుల మీద జరిగిన చర్చలో పాల్గొన్నందుకు అనేక రకాల సూచనలు ప్రభుత్వం ద్వారా రైతులకు అందవలసిన సౌకర్యాలు, వాటి గురించి పాజిటివ్‌గా ఇచ్చిన విమర్శలు స్వీకరిస్తున్నాము. మేము ప్రభుత్వం ఏర్పాటు చేసేనాటికి ఈ రాష్ట్రంలో ఉన్న రైతులు చాలా ఇబ్బందులు, కష్టాలు పడుతుండేవారు. ఆత్మహత్యలు చేసుకున్నారు. అటువంటి పరంపర ఉన్నప్పుడు ప్రభుత్వాన్ని మేము ఏర్పాటు చేయడం జరిగింది. వ్యవసాయం క్రింద అగ్రికల్చర్ క్రింద హార్టీ కల్చర్, సెరీ కల్చర్, మార్కెటింగ్ వీటన్నింటికీ కలిపి రు.781,94,36,000 కేటాయించాము. దానికి అందరి ఆమోదం కావాలని అడగడం జరిగింది. ఈ సంవత్సరం రు.172,68,00,000 టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేయాలనేది మా లక్ష్యంగా ఉంచుకోవడం జరిగింది. ఇదివరకు ప్రభుత్వం తీసుకొన్న చర్యల్లో ఇక్కడ మారిటోరియం గురించి మా సహచర మంత్రివర్యులు చెప్పారు. అంతేకాకుండా, ముఖ్యమంత్రి చొరవ, కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రాధాన్యత ఉండడంతో బాటు దాదాపు 5 లక్షల మంది కొత్త రైతులకు పంట రుణాలను ప్రతి రూరల్ బ్రాంచ్ నుండి 100 మందికి తక్కువ లేకుండా అప్పులు ఇచ్చే విధంగా ఈ సంధర్భంగా సభ్యుల దృష్టికి
రా. 8.10

తమ ద్వారా తీసుకువస్తున్నాను. ఈ సీజన్‌లో 17.95 లక్షల టన్నుల విత్తనాలు అన్ని రకాల విత్తనాలను ఈనాడు రైతుల కోసం తయారుగా ఉంచడం జరిగింది. అందులో సబ్సిడి విత్తనాలు ఇస్తున్నాము. రైతుల కోసం హెల్త్ ఇన్సూరెన్స్ అనేది తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. ట్రయల్ బోర్‌వెల్ ఇన్సూరెన్స్ స్కీమ్ ఉంది, మరొకసారి దానిని పునరుద్ధరించడానికి ప్రయత్నం చేస్తున్నాము. వర్షాభావ ప్రాంతాలలో మేఘ మధన కార్యక్రమం మూడు, నాలుగు రోజులలో ప్రారంభమవుతుంది. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు ఒకటిన్నర లక్షల రూపాయల ప్యాకేజ్‌ని ఇవ్వడమే కాకుండా ప్రధానమంత్రి ఆ ప్రతీ కుటుంబానికి మరొక రు.50,000 ప్రకటించిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. దాదాపు 8,9 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు ఉండి, అక్కడ వ్యవసాయమే ఒక జూదంగా మారిన పరిస్థితిలో బయో డీజిల్ ప్లాంటేషన్ ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. మొన్న నాలుగు రోజుల క్రితం చెప్పడం జరిగింది. పోయిన ఖరీఫ్‌లో ఏ రైతు పంట నష్టపోయారో ఆ రైతులకు రు.185 కోట్లు ఇన్సూరెన్స్ ఢిల్లీ నుండి రావడం, రాష్ట్ర ప్రభుత్వం దానికి మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడం, ఆ డబ్బు రైతులందరికి నిన్నా, ఈ రోజు చేరడం జరిగింది. దేశంలో ఈ విధమైన ఇన్సూరెన్స్‌ని క్లెయిమ్ చేసిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. సీడ్ యాక్ట్ క్రింద చాలా మంది ఆవేదన వ్యక్తపరచారు. వాస్తవం. బాధ్యులు, కారణాలు ఈ విషయాల లోతుకు పోదలచుకోలేదు. ఇదివరకు కేంద్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది. మళ్లీ ఒత్తిడి తీసుకువస్తాము. ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. చట్టంలో మార్పులు తీసుకురావడానికి ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. ఇంతవరకూ ఆలస్యం అయితే, ఇక్కడి నుండి జరుగుతోందనే ఉద్దేశ్యంతో మన రాష్ట్రంలో ఉన్నది . ఈనాడే మధ్యాహ్నం ముఖ్యమంత్రిగారు ఫైల్ క్లియర్ చేశారు.లా డిపార్ట్‌మెంట్‌కి పంపించడం జరిగింది. మన రాష్ట్రం నుండి పకడ్బందీగా సీడ్ యాక్ట్ తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము.

ఇదివరకే కలెక్టర్లను, అధికారులను ఈ విషయమై అలర్ట్ చేశాము. స్పూరియస్ సీడ్ ఎక్కడ దొరికినా, అవసరమయితే ఈ రోజు పి.డి.యాక్ట్ పెట్టి గట్టి చర్యలు తీసుకోవాలనే ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఎవరిని ఉపేక్షించే సమస్య లేదు. సమగ్రమైన ఇన్సూరెన్స్ విధానం రావాలి. కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి శరద్ పవార్ ఇది రైతు వ్యతిరేక విధానమని అన్నారు. ప్రధాని కూడ ఒప్పుకున్నారు. త్వరలో కేంద్రంలో ఒక సమగ్రమైన రైతుకు ఉపయోగమైన ఈ బీమా చట్టాన్ని, సదరు పథకాన్ని తీసుకురావడానికిగాను మా ప్రయత్నం జరుగుతోంది. గతంలో ఆగ్రో ఇండస్ట్రీస్‌ని చిన్నాభిన్నం చేశారు. మళ్లీ తన పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. సీడ్ కార్పొరేషన్ ఈ రోజు రైతుకు వెన్నెముక లాంటిది. దానిని ఒక పరిస్థితిలో లిక్విడేట్ చేయడానికి ప్రయత్నించారు. దానిని స్ట్రెంగ్తెన్ చేయడానికి ప్రయత్నాలు పూర్తి చేశాము. ఈ రాష్ట్రంలో ఉన్న 41 సీడ్ ఫార్మ్స్ డీఫంక్ట్‌గా ఉన్నాయి. యూనివర్సిటి నుండి కొన్ని, డిపార్ట్‌మెంట్స్ నుండి కొన్ని, సీడ్ కార్పొరేషన్ నుండి కొన్నింటిని రివైవ్ చేయడానికి ప్రయత్నం జరుగుతోంది. ఆయిల్ ఫెడరేషన్, పామ్ ఆయిల్ కోసం, దాని అభివృద్ధికిగాను ఆయిల్ ఫెడరేషన్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రారంభిస్తే, దానిని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నాలు జరిగాయి. దానిని రివైవ్ చేయడానికి ఇప్పుడు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈనాడు రాష్ట్రంలో ఉత్పాదకత పెంచడానికి, రైతులకు ఒక డైరెక్షన్ ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్‌ని తీసుకురావాలనే నిర్ణయం ముఖ్యమంత్రిగారు తీసుకున్నారు. అలా నిర్ణయం తీసుకున్నారని మరొక్కసారి గుర్తు చేస్తున్నాను. రైతు ఆత్మహత్యలకు సంబంధించి ఒక సబ్ కమిటీని ముఖ్యమంత్రిగారు వేశారు. మేము సబ్ కమిటి రిపోర్ట్ ఇంటరిమ్ రిపోర్ట్‌ను అప్పుడే మంత్రివర్గ సభ్యులకు అందించడం జరిగింది. ఆల్‌మోస్ట్ ఒక రెకమెండేషన్ కూడా చేస్తున్నాము. ఒక అగ్రికల్చరల్ కమీషన్‌ని పెట్టి ఇవి ఎందుకు జరుగుతున్నాయి, దీనికిగల కారణాలేమిటి, సొల్యూషన్ ఏమిటి అనేది కనుక్కోవడానికి ఒకటి, రెండు నెలల సమయం ఇచ్చాము. నిష్ణాతులైన వ్యక్తులను నియమించి చేయాలనే ప్రయత్నం చేస్తున్నాము. మేము చేసే సబ్ కమిటి ప్రతిపాదనను అందరికీ పంపించడం జరిగింది. ఈనాడు ల్యాబ్ టు ల్యాండ్ ఏదైతే అంటున్నామో, ఆ లింక్ తప్పిపోయింది. దానిని తీసుకురావడం కోసం యూనివర్సిటీలో ఉన్న వారిని డిపార్ట్‌మెంట్‌కి తీసుకువచ్చి డిపార్ట్‌మెంట్‌వారిని యూనివర్సిటీకి పంపించి పరిశోధనా కేంద్రాలకు పంపించి, ఈనాడు యూనివర్సిటి నేరుగా రైతులకు అన్సరబుల్‌గా ఉండే విధంగా చేయాలనే ప్రయత్నం జరుగుతోంది. ఈ రోజు వ్యవసాయ అధికారులు వీడియో కాన్ఫరెన్సులకు, టెలీ కాన్ఫరెన్సులకు లేక రిపోర్ట్ తయారుచేయడానికి నాలుగు గోడలకే పరిమితమయ్యారు. గత 20 సంవత్సరాల కిందట ఉన్న సాంప్రదాయం అంటే రైతుల మధ్యలో పొలాల్లో పోయి ఒక ప్రోగ్రామ్, మళ్లీ వారిలో ఓరియెంటేషన్ తీసుకురావడానికి ట్రైనింగ్ క్లాసెస్, ఓరియెంటేషన్ క్లాసెస్ ప్రారంభిస్తున్నాము. వ్యవసాయ శాఖకి సంబంధించిన ఉన్నతాధికారి కనీసం వారంలో 5 రోజులయినా ఆ రైతు దగ్గర మధ్యాహ్నం భోజనం చేయాలి. జొన్నరొట్టె, సజ్జ రొట్టె, రాగి సంగటి ఏదయినా సంబంధం లేదు. ఆ విధమయిన కల్చర్ ఈరోజు డెవలప్ చేయవలసిన అవసరం ఉంది. వారిలో బాధ్యత పెంచే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నాము. డా. వై..ఎస్. రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో రాబోయే 5 సంవత్సరాల్లో 'హరితాంధ్రప్రదేశ్ 'గా చేయాలనేది మా సంకల్పం. అది ఖచ్చితంగా సాధిద్దాము. అందరూ ఆహ్వానించండి. అందరూ కలిసి ఆహ్వానించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. దీనికి భారత ప్రభుత్వ సహకారం పరిపూర్ణంగా ఉంది. నిన్ననే రాష్ట్రపతి స్పీచ్‌లో చాలా స్పష్టంగా అర్థమయింది. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఈరోజు కష్టాల్లో ఉన్న రైతును కాపాడుకోవడానికి అందరూ సహకరించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. ఇక హార్టీ కల్చర్‌కి సంబంధించి రు.112.84 కోట్ల మెట్రిక్ టన్ను ప్రొడక్షన్ ఉంది. దానిని పెంచుకోవాలి. కొబ్బరికాయలకు సంబంధించి ఒక ప్రత్యేకమైన వ్యాధి సోకడం జరిగింది. ఎరియోఫిక్‌మైట్ అనేది గత 5 సంవత్సరాలుగా ఉంది. దానికి సరయిన నివారణ ఇంతవరకూ కనపడలేదు. నిన్న కర్ణాటక అగ్రికల్చర్ మినిస్టర్‌తో మాట్లాడాను. అక్కడ కొకనట్ బోర్డ్ రు.10 కోట్ల గ్రాంటు తెచ్చుకొని దీనికి సంబంధంచి వేపతో కూడిన పెస్టిసైడ్‌ని తయారుచేయడం జరిగింది. దాని వల్ల కొద్దిగా దీనికి ట్రీట్‌మెంట్ ఇవ్వడం జరిగిందన్నారు. మేము కూడా అటువైపుగా ఆలోచన చేస్తున్నాము. సుగంధ ఔషధాలు, కూరగాయలను పెంచడానికి కూడా డ్రిప్ ఇరిగేషన్ ఫెసిలిటీని ఎక్స్‌టెండ్ చేసి చేయడానికి సంపూర్ణంగా మేము ప్రయత్నం చేస్తున్నాము. సెరీ కల్చర్‌కి సంబంధించి బాగా తగ్గిపోయింది. దానిని పెంచడానికిగాను మళ్లీ

అక్కడ ఒక డ్రిప్ ఇరిగేషన్ ఇవ్వడం, వి-1 మల్బరీ హై ఈల్డ్ వెరైటీని ప్రోత్సహించాము. ఇంప్రూవ్డ్ రియరింగ్ ఎక్విప్‌మెంట్ ద్వారా కానీ, రియరింగ్ షెడ్స్ ద్వారా కానీ ఈ డిస్‌ఇన్ఫెక్షన్ స్మగ్లింగ్ అవుతున్నాయి.
రా.8.20

ఈ సెంటర్ నుండి అది కూడా అరికట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ విధంగా వ్యవసాయానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము. రైతాంగం, వ్యవసాయమే ఈ ప్రభుత్వ ప్రాధాన్యత. మీరంతా సహకరించండి. ఈ కష్టాల నుండి రైతులను ఆదుకొందాం. ఈ విధంగా మనం ముందుకు వెళదామని కోరుతున్నాను. చాలా మంది గౌరవ సభ్యులు కట్ మోషన్స్ ఇచ్చారు. వారందరూ ఈ కట్ మోషన్స్‌ని ఉపసంహరించుకొని ఈ ప్రభుత్వానికి సహకరించమని కోరుతున్నాను.

ఛైర్మన్ :- మంత్రి గారు చాలా క్లియర్‌గా అన్ని విషయాలు చెప్పారు. ఇప్పటికే కాలాతీతం అయింది.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, నా విజ్ఞప్తి ఏ మంటే, మనం ఈనాటి వరకు డిమాండ్స్ టేకప్ చేయలేదు. రోజులు జరిగిపోతున్నాయి. సజావుగా డిమాండ్స్‌ని పూర్తి చేసుకొంటున్నందుకు సహకరిస్తున్న ప్రధాన ప్రతిపక్షాన్ని అభినందిస్తున్నాను. ఈ వినింగ్ డిమాండ్స్ పెట్టుకొని, చర్చించే నిమిత్తం నిర్ణయం తీసుకొన్నాం. రోజూ సాయంత్రం 4.00 గం.ల నుండి 6.30 గం.ల వరకు కూర్చొందామని నిర్ణయించుకొన్నాము. ఒక గంట ఆలస్యమైనా ఈ డిమాండ్స్‌పై చర్చని పూర్తి చేసి, రేపటి నుండి ఒక్కొక్కటి చొప్పున తీసుకొందాము. చెప్పే సలహాలు వారు చెప్పారు. త్వరగా సభా కార్యక్రమాలు ముగించుకొని వెళ్లే, ప్రయత్నం చేద్దాము.

శ్రీ జి.సూర్యారావు :-అధ్యక్షా, ఈ డిమాండ్ క్రింద వస్తున్న ప్రతి విషయాన్ని సభ్యులకు ముందుగానే అందించడం జరిగింది. సర్వశ్రీ వెంకట నర్సయ్య, సిహెచ్. వెంకటరెడ్డి, అమర్‌నాథరెడ్డి, రామయ్య, చిన్నారెడ్డి గార్లు మాట్లాడారు. వారు పశుసంవర్ధక శాఖను మెరుగుపరచేందుకు అనేక సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం వారు ఇచ్చిన సలహాలను దృష్టిలో పెట్టుకొని, బాధ్యతాయుతంగా రైతులకు, గ్రామాల్లోని పేద ప్రజానికానికి, ఆర్థికపరమైన పురోభివృద్ధికి ఈ శాఖ ఉపయోగ పడుతుందనే ఆలోచనతో, అనేక కార్యక్రమాలు ఈ సంవత్సరం చేపట్టడం జరిగింది. అందులో ముఖ్యంగా, 26 మొబయిల్ వెటర్నరీ క్లీనిక్స్ పెట్టడం జరిగింది. 26 ప్రాంతాల్లో అది కూడా వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టడం జరిగింది. దీనికి సుమారు రూ.87లక్షలు ఈ బడ్జెటులో కేటాయించడం జరిగింది. పాల ఉత్పత్తి పెంచడానికి కావాల్సినటువంటి పశు సంపదను ఏ విధంగా పెంచాలో సభ్యులు నా దృష్టికి తెచ్చారు. కరువు సంభవిస్తున్న సందర్భంలో, ప్రకృతి వైపరీత్యాలు వచ్చిన సందర్భంలో , పశువులకు సంబంధించిన మేత, కావాల్సిన ఆహార పదార్థాలు సరఫరా చేసే విషయంలో ఈ బడ్జెటులో రూ.80 లక్షలు కేటాయించడం జరిగింది. పశువుల మేతకు సంబంధించి, తెగుళ్లను నివారించే విషయంలో అప్రమత్తంగా ఉంటున్నాము. ప్రభుత్వం పశుగణాభివృ ద్ధిని ప్రధానమైన ఒక వ్యవస్థగా తీర్చిదిద్దుతోంది. ఈనాడు రైతాంగానికి మధ్యతరగతి కుటుంబాలకు, ప్రభుత్వ పరంగా పేద వర్గాలకు ఇచ్చిన వ్యవసాయ భూములు ఉన్నాయి. వాటిపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకురావాలని, పశు సంవర్ధక శాఖ ద్వారా అతి ప్రధానమైన ఒక వ్యవస్థను రూపొందించడం జరిగింది. ఆ రకంగా ప్రణాళికల ద్వారా రైతాంగానికి దగ్గరై, ప్రజలకు దగ్గరకు వెళుతున్నాము. సభ్యులు కట్‌మోషన్స్ ఇవ్వడం జరిగింది. ఫిషరీస్‌కి సంబంధించిన డిమాండ్స్‌ని మీ అనుమతితో నేనే మూవ్ చేయడం జరిగింది. పశుసంవర్ధక శాఖకు ఈనాడు ప్రభుత్వం అధిక కేటాయింపులు చేసింది. సభ్యులు ఇచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకొని ఈ శాఖను మెరుగుపరచడానికి కృషి చేస్తాను. కట్‌మోషన్స్‌ని విత్‌డ్రా చేయాలని, ఈ డిమాండ్స్‌ని ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

డా. జి.విజయరామారావు :- అధ్యక్షా, ఈనాడు చర్చలో గౌరవ సభ్యులు చాలా మంది విలువైన సూచనలను ఇచ్చారు. పౌర సరఫరాల శాఖ పైన వారి అభిప్రాయాలను, అనుమానాలను వ్యక్తం చేశారు. ముఖ్యంగా రేషన్ కార్డులు కొత్తవి ఇచ్చి, పాతవాటిని తీసివేస్తారా? ఏం చేస్తారో చెప్పాలని అడిగారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.39 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చారు. అంటే, ఒక్కో కుటుంబంలోని సభ్యుల సంఖ్య 5 అనుకొంటే, 7కోట్ల జనాభాకు మించి రేషన్ సరఫరా చేస్తున్నాము. అంటే, ఇంకా మిగిలిపోయిన వారెవరు ? అర్హులైన పేదవారు, దారిద్ర్యరేఖకు క్రింద బ్రతుకుతున్న కుటుంబాల వారికి సక్రమంగా గతంలో కార్డుల పంపిణీ జరిగిందా? లేదా? అనే అనుమానం అందరికీ వస్తోంది. ఏ గ్రామానికి వెళ్లినా, ఏ మండలానికి వెళ్లినా, ప్రతి నియోజకవర్గంలోని పేద కుటుంబాల వారు, గతంలో కార్డులు పంపిణీ చేసిన సందర్భంలో కార్డులు అందలేదని, మమ్మల్ని నిర్లక్ష్యం చేశారని, వైట్ కార్డుల పంపిణీ కొన్ని వర్గాలకే పరిమితం చేశారని, అర్హులైన వారిని నిర్లక్ష్యం చేశారని, నిరుపేద కుటుంబాలను నిర్లక్ష్యం చేశారనే ఆరోపణ ప్రతి గ్రామం నుండి వినిపిస్తున్నది.

రా.8.30

అయితే సభ్యుల ఆవేదన, కమిట్‌మెంట్‌ను నిజంగా మనం చాలా అప్రిషియేట్ చేయాలి. రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన బ్రతుకుతున్న వారికి, పేద వారికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలన్నది ప్రభుత్వ విధానం . ప్రభుత్వ లక్ష్యం . ఈ ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకుని ఒక క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

(అంతరాయం)

మీరు తొందర పడకండి నేను అంతా చెబుతాను. ముఖ్యమంత్రి గారు ఒక క్యాబినెట్ సబ్ కమిటీని వేశారు. అయితే పేద వారికి ఆ కార్డులను ఏ విధంగా అందించాలనే విషయం క్యాబినెట్ సబ్ కమిటీ సమీక్షించాలని సభ్యులు అన్నారు. 11 వేల రూపాయల సంవత్సరాదాయం కలిగిన కుటుంబాలకు మాత్రమే ఈ తెల్ల రేషన్ కార్డులను ఇవ్వాలన్న నిర్ణయం చాలా సంవత్సరాల క్రితం జరిగింది. ప్రస్తుత జీవన విధానానికి అనుగుణంగా దానిని సమీక్షించ వలసిన అవసరం ఉంది. సవరించవలసిన అవసరం ఉంది. ఇది క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చకు వచ్చింది. దీని మీద సమగ్ర నిర్ణయం తీసుకుని ప్రభుత్వం అర్హులైన వారికి కార్డులను ఇచ్చే ఆలోచనలో ఉంది.

సభ్యులు అమర్‌నాథ్ రెడ్డి గారు చెబుతూ, రేషన్ షాప్ డీలర్స్ యొక్క డీలర్‌షిప్ తీసి వేశారా అని అడిగారు. తీసివేస్తారా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం వచ్చి రెండు మాసాలు గడిచింది. రాష్ట్రంలో ఏ నియోజక వర్గంలోనూ ఏ ఒక్క రేషన్ షాప్ డీలర్ యొక్క డీలర్‌షిప్‌నూ తొలగించడం జరగలేదు. బ్లాక్ మార్కెట్ చేస్తున్న వారెవరెవరున్నారో, పేద వారికి రేషన్ ఇవ్వకుండా ఎవరైతే ఉన్నారో వారు వారి పక్షమైతే చెప్పమనండి. అలాంటి వారి గురించి అయితే ఆలోచించి చెప్పవలసి ఉంటుంది. ఎవరైతే సక్రమంగా, సమగ్రంగా పౌర సరఫరాలు చేస్తున్నారో ఆ డీలర్స్‌కు ఎటువంటి హాని ఉండదు. ప్రభుత్వ పక్షాన వారికి రక్షణ దొరుకుతుంది. అంతేగానీ రేషన్‌షాప్స్ వారి డీలర్ షిప్స్ తీసి వేయడం జరగదని మనవి చేస్తున్నాను.

ఈ శాఖ తరఫున కట్ మోషన్స్ 56 నుంచి 64 వరకు ప్రతిపాదించడం జరిగింది. సభ్యులందరూ వీటిని గురించి ఉపన్యసించారు. మా శాఖ పద్దులను ఆమోదించాలని సభ వారితో మనవి చేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు( నర్సాపూర్): అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రి గారిని మెయిన్‌గా అడిగేది విత్తనాలకు గాను మీరు 33 శాతం సబ్సిడీ ఇస్తున్న విషయం వాస్తవమా? అయితే మేమడిగేది ఈ నాడు తీవ్రమైన కరువు పరిస్థితులలో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని గురించి ప్రభుత్వం పదే పదే చెప్పిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుంటూ రైతులకు

ఇచ్చేటువంటి ఈ విత్తన సబ్సిడీని 33 శాతం మాత్రమే కాకుండా 100 శాతం ఇవ్వాలని కోరుతున్నాం . ప్రస్తుతం వర్షాలు సరిగా పడటం లేదు. ఏదో ఒకటి రెండు వర్షాలు పడటం వల్ల రైతులు విత్తనాలు వేసుకున్నారు. అయితే వర్షాలు సరిగా కురవక పోవడం మూలంగా అవి ఎండిపోయే పక్షంలో..... ఇన్ కేస్ అలా జరిగితే రైతులు నష్టపోతారు కాబట్టి వారిని నష్టాల నుండి రక్షించాలంటే, ఈ విధంగా మీరు ఇస్తున్న 33 శాతం సబ్సిడీ కాకుండా 100 శాతం సబ్సిడీ ఇచ్చే విధంగా ఏమైనా చర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నాను. గతంలో గౌరవ అగ్రికల్చర్ మినిస్టర్ గారు వారి జిల్లాలో రైతులకు మేము విత్తనాలు ఇచ్చిన తర్వాత అవి సరిగా లేక పోవడం మూలంగా, విత్తనాలు మొలకలెత్తక పోవడం వల్ల మళ్లీ వాటిని ఇచ్చి వారిని ఆదుకోవడం జరిగింది.

ముఖ్యంగా పంటల బీమా విషయాన్ని గురించి కూడా మనం ఆలోచించాలి. రైతులు అప్పులు తీసుకున్న వారికి మాత్రమే పంటల బీమా సౌకర్యం వర్తిస్తుందని అంటున్నారు. మేము అనేది ఆ విధంగా కాకుండా రైతులందరికీ పంటల బీమా వర్తించే విధంగా చర్యలు తీసుకోమని. ఎందుకంటే రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ మీ ప్రభుత్వమే ఉంది. కనుక మీరు ప్రయత్నం చేస్తే మండల, జిల్లా స్థాయిగానూ, పంటల బీమా చేసిన వారికే కాకుండా రైతులందరికీ బీమా పథకం అమలు జరిపే విధంగా , ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. అలాంటి చర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నాను.

ఇక, అక్వా కల్చర్‌కు సంబంధించి గడచిన కాలంలో గత సంవత్సరం ' ప్రాన్ ' కె.జి. 450 రూపాయల నుంచి 500 ఉండేది. రైతులందరూ అక్వా కల్చరే చేసేవారు. అందువల్ల పంట కూడా బాగా ఉండేది. ఈ రోజు కొందరు మాత్రమే దీనిని వేస్తున్నారు. అందువల్ల పంట సంగతి ఎలా ఉన్నప్పటికీ , ఈ రోజు ' ప్రాన్ ' కె. జి . ధర 200 నుంచి 250 వరకు ఉంటోంది. అందువల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కోల్డ్ స్టోరేజెస్ కూడా లేవు. కాబట్టి ఈ రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటోందో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

ఛైర్మన్ : సుబ్బారాయుడు గారూ మీరు నేను చెప్పేది వినండి. మీరు క్లారిఫికేషన్స్ అడగాలి. ఉపన్యాసం చేయడం కాదు. మనం పద్ధతి ప్రకారం పోవాలి. మీరు ఈ విధంగా చేయడం పద్ధతా?

శ్రీ కె. సుబ్బారాయుడు : అధ్యక్షా, కోస్తా సముద్ర తీర ప్రాంతంలో ఉన్న రైతులు ఉప్పు మళ్లు కడుతున్నారు. కానీ ఉప్పు పండటం లేదు. సముద్ర నీటిని కయ్యలుగా కట్టినా ఆ మళ్లలో ఉప్పు నిలవడం లేదు. కయ్య ఒక దానికీ ఒక కె.జి. ఉప్పు రావడం చాలా కష్టం అవుతున్నది. వర్షాలు ఎక్కువగా లేకపోయినా, ఈ మళ్లు పూర్తిగా నీటితో నిండిపోయి రైతులకు ఉప్పు రావడం లేదు. వేలాది మంది రైతులు ఆ మళ్ల ద్వారా ఉప్పును పొందలేకపోతున్నారు. నష్టాలతో చాలా ఇబ్బందులు పడవలసి వస్తున్నది. ప్రభుత్వ పరంగా ఇటువంటి వారిని ఆదుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

రా. 8.40

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, పెద్దలు రఘువీరారెడ్డిగారు 5 లక్షల రూపాయల రుణం ఇస్తారని చెప్పారు. శాంక్షన్ అవుతున్నాయా? దయచేసిచెప్పండి, ఇప్పటికే ప్రయివేటు వాళ్లు ఇవ్వడం లేదు. బ్యాంకర్సు వారు ఎక్కడో ఉన్నారు. కర్షకపరిషత్తు ఏర్పడినప్పుడు వ్యవసాయశాఖను మండల పరిషత్తునుంచి తీసివేసి బయటవేసినారు. ఆరోజు నుంచి ఈ రోజు దాకా అది గాలిలో వేలాడబడివుంది, రైతులకు సలహాలు ఇవ్వడంలేదు. పలుమార్లు ఈ విషయాన్ని ఈ సభలో ప్రస్తావించాము, గతంలో ఆ ప్రభుత్వం పెట్టించుకోలేదు, మీరు అన్నా పట్టించుకొని ఎన్ని రోజుల్లో దీనిని మండల పరిషత్తుకు రావడానికి ప్రయత్నం చేస్తారు. దీనికి డబ్బు ఖర్చు అయ్యేది ఏమి లేదు, వాళ్ల మీద అజమాయిషి లేకుండా తాడు ఊడతీసినటువంటి జంతువులు లాగా తిరుగుతున్నటువంటి పరిస్థితి వున్నది. ఏ ఒక్క రైతుకు దొరికే పరిస్థితి లేదు. బోల్‌గార్డు పెద్దలు లాంటి వాళ్లు ఎంఐయులలో

చిక్కలేదు. వాళ్లు చిన్న చిన్న ఎంఒయులలో ఉన్నట్టి మీరు నష్టపరిహారం ఇప్పించివలసిన ఎంఒయులతోటి , ఇప్పుడు వచ్చిన మీరు ఎంఒయులకు సంబంధించి రాబట్టడానికి ఏమి చేస్తారు? అట్లాగే ఇప్పుడు గుంటూరు జిల్లాకు సంబంధించిన వినుకొండ నియోజకవర్గంలో కల్తీ విత్తనాలవల్ల వేలాది ఎకరాలలో పంటపోయింది చివరకు దర్నాలు, రాస్తారోకులు జరుగుతున్నాయి. వరంగల్ జిల్లాలో సుమారుగా 5 నుంచి 7 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి. వీటికి మీరు ఏమన్నా పరిష్కారం చూపుతారా ? లేదా? నిమ్మకాయలు లారీల కొద్ది రోడ్ల ప్రక్కన పోసుకొనే పరిస్థితి వుంది. దానికి ఇప్పటి దాకా రాష్ట్రంలో మార్కెట్ లేదు. వారి ఇష్టం వచ్చినట్లు నిమ్మకాయలకు దోపిడి జరుగుతుంది. అది మిగిలిన పంటలకు సంబంధించి కూరగాయలు మార్కెట్ కాని పండ్ల మార్కెట్ కాని ఘధ్యదళారీల దోపిడి విపరీతంగా వున్నది. దానిని అరికట్టడానికి మీరు ఆలోచిస్తున్నారా? మీ దృష్టికి కూడా వచ్చిందా ? గొర్రెలకు వైద్యం చేసే 600 సెంటర్సును మూసివేశారు. గొర్రెలకు వైద్యం లేకుండా పోయింది ఆ సెంటర్సును మళ్లీ తెరుస్తారా? మీరు తిరిగి తీయడంవలన గొర్రెలకు వైద్యం దొరకడానికి వీలువుంది. గ్రామీణ ప్రాంతాలలో వైద్యం లేక ఇబ్బందులకు గురౌతున్నారు. గోపాల మిత్ర అన్నారు, గోపాలమిత్ర అవపడడం లేదు.గోపాలమిత్ర మంత్రి పోయినారు, గోపాలమిత్ర పోయింది మీరు ఏమి చేస్తారు? రేషన్‌కార్డ్సుకు సంబంధించి ఇళ్లకు తాళం వేసినారని కూపన్ల పేరుతోటి కొత్త రేషన్ కార్డు రాలేదు. మనం ఇచ్చినా దాంట్లో జమకాలేదు. పేదలకు, తొలగించినవాళ్లకు కొత్త రేషన్ కార్డ్సు ఇస్తారా? లేదా? చెప్పండి. మత్స్యకార్లులో బోగస్ సభ్యులు తొలగించారని చెప్పి అప్పటి మంత్రిగారు స్టే చేసి పోయినారు. అవి ఇంకా బోగస్‌గానే నడుస్తున్నాయి, అసలు వాళ్లు ఇబ్బందులకు గురౌతున్నారు. మీరు ఇప్పుడు బోగస్ సభ్యులకు సంబంధించి వేరివేసి తగిన విధంగా అసలు లబ్దిదారులకు మేలు చేస్తారా? లేదా? మధ్య దళారీల దోపిడిని అరికడతారా లేదా? ఇంత కంటే ఏమి మానవసాధ్యము ఇవి క్లారిఫై చేయమని చెప్పండి.

శ్రీ ఎ. గోవిందనాయక్: అధ్యక్షా, వరి, సోయాబీన్, గోధుమ కోత మిషన్సుకు ట్రాక్టర్లకు వీటికి అన్ని నేషనలైజ్ బ్యాంక్స్ వారు 25 శాతం సబ్సిడీ ఇస్తున్నారు. కోపరేటివ్ బ్యాంక్స్‌లో లోను తీసుకున్నవారికి సబ్సిడీ ఇవ్వడం లేదు. ఇది చాలా అన్యాయం, ఈ బ్యాంక్స్‌లో కూడా అవకాశాన్నికల్పించాలని మీ ద్వారా కోరుతున్నాను. డ్రిప్ ఇరిగేషన్‌కు కేంద్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ఇస్తున్నది, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడితో మహారాష్ట్ర గవర్నమెంటు 40 శాతం కలిపి మొత్తం 90 శాతం సబ్సిడి ఇస్తున్నది. మహారాష్ట్ర ప్రభుత్వం లాగా మన ప్రభుత్వం రైతులకు డ్రిప్ ఇరిగేషన్‌కు 90 శాతం సబ్సిడి ఇస్తే రైతులు ముందుకు వచ్చి బాగా బాగుపడే అవకాశాలు ఉన్నాయి. అదిలాబాదు జిల్లాలో దట్టమైన అడవులువున్నాయి. పశువులు లేని రైతులు లేరు, పశువైద్యులు లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. డాక్టర్సు పోస్టులు ఎప్పటివరకు భర్తీ చేస్తారు? ఎన్నికల ముందు తెలుగుదేశం ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డులు ఇస్యూ చేశారు. ఓట్ల కొరకు చేశారు, అవి అన్ని బోగస్‌గాచేశారు కాబట్టి ఆ రేషన్ కార్డ్సు మొత్తం రద్దు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి.దేముడు:అధ్యక్షా, సహకార బ్యాంకులు సంస్కరణ పేరుతోటి కుదుపు చేస్తామని అంటున్నారు. కుదుపు చేసినట్లయితే చాలామంది ఉద్యోగులు ఇప్పుడు రోడ్డు మీద పడి ఉన్నారు. ఇవాళ అందరికి ఏ విధంగా ఉద్యోగ అవకాశలు మీరు కల్పిస్తారు? రేషన్ కార్డ్సు మామూలుగా గ్రామ సభలలో అందరిని పిలిపించి ఇస్తారా? చివరిలో కొన్ని ఎంఎల్ఎలకు ఇస్తే వాళ్లు ఆ పేర్లను సీక్రెట్‌గా ఎంఆర్ఒలు ఇచ్చారు. పెద్ద వాళ్లకి ఇచ్చిన ఈ కార్డులు రద్దు చేస్తారా? లేదా? ఈ కార్డ్సు పేదలకు ఇస్తారా? లేదా? వ్యవసాయానికి సంబంధించి పంట నష్టాలకు సంబంధించి వరిపోతేనే ఇస్తున్నారు. మిగతా పంటలు ఉన్నాయి సోయాబీన్, కందులు, చోళ్లు ఇవి అన్ని పోతున్నాయి. వాటికి కూడా నష్టపరిహారం ఇస్తారా? లేదా? గత ప్రభుత్వంలో నీటి సంఘాలు పెట్టారు. చెరువులు ఉన్నాయి, నీటి సంఘాలు దగ్గర మత్స్యకారుల సంఘాలు ఉన్నాయి. ఇప్పుడు నీటి సంఘాలు పెట్టిన వారు మాకు వస్తాయని వాళ్లు అంటున్నారు. మేము చేపలు వేసుకున్నాము అని మత్స్యకారుల సంఘాల వాళ్లు అంటున్నారు. ఇందులో ఎవరికి హక్కు వుంటుందో చెప్పాలని తమరి ద్వారా మనవిచేస్తు సెలవు తీసుకుంటున్నాను.

రా.8.50

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, హైదరాబాద్ సిటి ఎమ్.ఎల్.ఎ.ల మీటింగ్ ఉన్నది. అందువలన ఈ ప్రోగ్రామ్‌లో పాల్గొనలేదు. రైతుల ఆత్మహత్యలను అరికట్టటం కోసం మండలాలవారీగా మరల అఖిలపక్ష సమావేశాలను ఏర్పాటుచేయబోతున్నారా? ఈనాడు మార్కెట్ యార్డ్‌లను, రెవెన్యూ, వ్యవసాయశాఖలు మూడింటినీ కోఆర్డినేట్ చేయవలసిన అవసరం ఉన్నది. దాని కోసం ప్రభుత్వం భవిష్యత్తులో ఏ రకమైన ప్లానింగ్ చేయబోతోంది? ఈ మూడింటి మధ్య కోఆర్డినేషన్ లేకపోతే రైతులు ఇబ్బందులుపడతారు. మూడు డిపార్ట్‌మెంట్స్‌ను కోఆర్డినేట్ చేయటానికి వ్యవసాయశాఖ ఏవిధమైన చర్యలు తీసుకుంటోంది?

పంటల మార్పిడి ఒక్క వ్యవసాయాధికారులవల్ల కాదు. మీతోపాటు ఎన్.జి.ఓ.లను, రాజకీయ పార్టీలను, ఎన్నికైన ప్రజాప్రతినిధుల సహాయసహకారాలు తీసుకుని పంటల మార్పిడిని ఏవిధంగ ప్రోత్సహిస్తారో మంత్రిగారు తెలియచేయాలి. సివిల్ సప్లైస్ మినిస్టర్‌గారికి సంబంధించిన విషయం ఒకటి ప్రస్తావించదలచాను. రేషన్ షాప్స్ డీలర్స్ గతంలో చెక్కర, బియ్యం, కిరోసిన్, గోధుమలు మొదలైనవి సరఫరా చేసేవారు. ఇప్పుడు అన్నీ పోయాయి. బియ్యం, కిరోసిన్ మాత్రమే మిగిలాయి. రేషన్ షాప్ డీలర్స్‌కు గిట్టుబాటు కావటంలేదు. గతంలో అనేకం చేశాము కాబట్టి గిట్టుబాటు అయినది, ఇప్పుడు గిట్టుబాటు కావటం లేదని చాలామంది డీలర్స్ చెబుతున్నారు. ప్రభుత్వం వీరి విషయంలో ఏరకంగా ఆలోచిస్తోంది? వీరికి ఇంకా ఏవైనా ఉత్పత్తులను అందిస్తుందా? వీరి కమిషన్ పెంచుతుందా? నిజమైన రేషన్ షాప్స్ డీలర్స్ కోసం ఆలోచన చేయమని కోరుతున్నాను. అదేవిధంగా కేబినెట్ సబ్‌కమిటి రిపోర్ట్ ఎప్పుడు వస్తుంది? అర్హులైనవారికి ఎప్పటిలోగా కార్డ్స్ ఇస్తారు?

ఎన్ని పశువులకు ఒక వైద్యశాల ఉండాలి? ఎన్ని కిలోమీటర్ల పరిధిలో ఒకటి ఉండాలి? లేనిచోట్ల క్రొత్త పశు వైద్యశాలలు ఎప్పటిలోగా ప్రారంభిస్తారు? పశుసంపదను అభివృద్ధి చేయటానికి ఎటువంటి ప్రోత్సాహకాలు ఇస్తారు? సహకార బ్యాంక్‌లలో, అర్బన్ బ్యాంక్‌లలో అనేక రకాలుగా నష్టపోయాము. ప్రభుత్వం ఏదైనా ఒక ప్యాకేజ్ ఇచ్చి కోఆపరేటివ్ మరియు అర్బన్ బ్యాంక్‌లను ఆదుకోబోతున్నదా? మూతపడిన బ్యాంక్‌లను ఎప్పటిలోగా తెరుస్తారు?

SRI K. RAMULU: I am happy and convinced with all these demands. I really congratulate Mr. Kanna Lakshminarayana, Mr. Raghuveera Reddy, Mr. Fareeduddin, Mr. Surya Rao and Dr. Vijaya Ramarao. వారందరినుండి ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను. ఇంతకుముందు నేను ఏ ఇష్యూస్ అయితే రెయిజ్ చేశానో వాటి పరిష్కారానికి డిపార్ట్‌మెంటల్ హెడ్స్‌ను, డిపార్ట్‌మెంట ల్ అఫిషియల్స్‌ను నా మెట్‌పల్లి కాన్స్‌ట్టిట్యుయెన్సీకి 15 రోజులపాటు పంపి ప్రజలకు ఏయే అవసరాలు ఉన్నాయో అవి తీర్చటానికి ప్రయత్నించాలని కోరుతున్నాను. మా ప్రాంతంలో 10 సంవత్సరాలనుండి అభివృద్ధి జరగలేదు. కనుక ఈ ప్రాంతాన్ని అభివృద్ధిచేయటానికి ప్రయత్నించాలి. నెగ్లెక్టెడ్ కాన్స్‌ట్టిట్యుయెన్సీల మీదనే నేను కట్ మోషన్స్ ఇచ్చాను. వారు చేస్తారనే ఆశతోనే నా కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేస్తున్నాను. దయచేసి కట్ మోషన్స్ అన్నీ విత్‌డ్రా చేసి బడ్జెట్‌ను పాస్ చేయాలని మీ అందరినీ కోరుతున్నాను.

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్(అమరచింత): అధ్యక్షా, గత ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ షాప్ డీలర్స్ విషయంలో గత ప్రభుత్వం వారి వారికి ఇచ్చుకున్నది, ఇప్పుడు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి, మేము అధికారంలో ఉన్నాము కాబట్టి రేషన్ షాప్ డీలర్స్ అందరూ మావారు ఉండాలని వారి వారికి ఇచ్చుకున్నారు. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. మేము ఎక్కడకు వెళ్లినా మాకు ఇదొక పెద్ద సమస్య అయినది. మా పార్టీ ఈ రోజు అధికారంలోకి వచ్చింది కాబట్టి మాకు ఇస్తారా, లేదా అని అడుగుతున్నారు. దీనిపై మేము సమాధానం చెప్పలేకపోతున్నాము. కాబట్టి గౌరవనీయులైన మంత్రిగారు ఈ విషయంలో సమాధానం చెప్పాలి.

శ్రీ పి. కేశవ్: చాలా చక్కటి ప్రశ్న అడిగారు. దానికి సమాధానం చెబితే బాగుంటుందని కోరుతున్నాను. ఈ మైక్ ఎట్లా ఉందంటే ఇది కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్ప్‌లైన్ మాదిరిగా అయిపోయింది. దొరకదు, దొరికితే ఎప్పుడు కట్ అవుతుందోనని భయం.

ఛైర్మన్: మీరు అనేది మైకును కాదు, నన్ను అంటున్నారు.

శ్రీ పి. కేశవ్: ప్రభుత్వాన్ని.

ఛైర్మన్: మీరు మైక్ విషయం మాట్లాడుతున్నారు. మైక్ ఇచ్చింది నేను, ప్రభుత్వం కాదు.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, ఈ కుర్చీ అంటే మాకు అపారమైన గౌరవం ఉంది. అందులో మీరు ఉంటే చాలా గౌరవం. అడగటం వేస్ట్, అడిగినా ఫలితం లేదని చెప్పారు. నిజంగా వాస్తవాన్ని గుర్తించారు. మంత్రివర్గం ఏమిచేయబోతోందో చెప్పినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. పెద్దలు రోశయ్యగారు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆశ చావని రైతులాగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పెద్దలు రోశయ్యగారు ప్రవేశపెట్టిన వేల, కోట్ల బడ్జెట్‌లో నా పావలా ఎక్కడైనా కన్పిస్తుందా అని చూశాను. ఎక్కడా పావలా ప్రస్తావన రాలేదు. కనీసం వ్యవసాయశాఖామంత్రిగారైనా ఆ పావలాని గుర్తిస్తారనుకుంటే దానిగురించి మాట్లాడలేదు. మూడు శాతం సబ్సిడిగురించి ఒక్కసారి మాట్లాడమని, స్పష్టంగా విధానాన్ని వ్యక్తపరచాలని కోరుతున్నాము. మేఘమథనంగురించి మంత్రిగారు మాట్లాడారు. చాలా మంచిది. ఏ సంస్థను అయితే వారు ఇక్కడ కూర్చుని విమర్శించారో మరలా అదే సంస్థవద్దకు ఏ కారణంచేత పోయారో కొద్దిగా సభకు తెలియచేయాలి. మేఘమథనం అక్కడ జరిగిందో, లేదో తెలియదుగాని కేబినెట్‌లో మేఘమథనం జరిగిపోయింది. దానిని ఒక్కసారి గుర్తుచేసుకోవాలి. దివాకరరెడ్డిగారు ఒత్తిడి చేస్తున్నారు, ముగించండని టైమ్ చూపిస్తున్నారు. బహుశా జిల్లా మంత్రి రఘువీరారెడ్డిగారి డిమాండ్స్ తొందరగా కంప్లీట్ కావటం వారికి ఇష్టం లేదని నేను అనుకోవలసి వస్తుంది. రేపటికి డిమాండ్స్ పోస్ట్‌పోన్ అయితే బాగుంటుందని కోరుకుంటున్నారేమో. క్రెడిట్ ప్లాన్‌లో ఎంత పెంచారనేది స్పష్టంగా చెప్పలేదు. అనంతపురం జిల్లా రైతులు కరువుబారినపడి సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇన్సూరెన్స్ ఎప్పుడు ఇస్తారు? ఇన్‌పుట్ సబ్సిడి ఎప్పుడు ఇస్తారు? డేట్ ఏదైనా మంత్రిగారు చెబుతారా అని అడుగుతున్నాను.

ఇంకా ఎక్కువ మాట్లాడితే మీ అందరికంటే ముందు సభ్యులు నన్నేదో చేసేట్లుగా ఉన్నారు. అందుకే కన్‌క్లూడ్ చేయబోతున్నాను. డ్రిప్‌కు 90% సబ్సిడి ఇస్తామని చాలా ఉదారంగా వాగ్దానం ఇచ్చారు. అంతే ఉదారంగా ఈ 90% ఇస్తారా, లేదా? రఘువీరారెడ్డిగారు ఇక్కడ కూర్చుని అందరి రికార్డ్స్ తిరగేశారు. కరువు మీద 45 నిమషాలు, గంటన్నర మాట్లాడారు. అగ్రికల్చర్‌గురించిగాని, ఇరిగేషన్‌గురించిగాని మాట్లాడితే 2 గంటలు మాట్లాడేవారు. వ్యవసాయశాఖామంత్రి హోదాలో మాత్రం 5 నిమిషాల్లో సమాధానం చెబుతున్నారు. 40, 50 కట్‌మోషన్స్ ఉన్నాయి. మాటలతోటే మేఘమథనం చేసి నీరు ఇక్కడదాకా తెప్పించి హరితాంధ్రప్రదేశ్ కళ్లముందు చూపించే ప్రయత్నం చేస్తున్నారు. మరలా బడ్జెట్‌లో అయితే మాత్రం తప్పకుండా 2 గంటలసేపు సమాధానం చెప్పించుకుంటామని తెలియచేస్తూ, నేను ప్రస్తావించినవాటికి స్పష్టమైన సమాధానంచెప్పాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

రా.9.00

శ్రీమతి డి. కె.అరుణ(గద్వాల్):అధ్యక్షా, రేషన్ కార్డ్స్ గురించి నేను పౌర సరఫరాల శాఖ మంత్రి గారికి ఒక విషయం విన్నవిస్తున్నాను. ఇదివిలేజెస్‌లో చాలా బర్నింగ్ ఇస్యూగా వుంది. ఎందుకంటే ఎంతోమంది అర్హులైన పేద వారికి రేషన్ కార్డ్స్ లేవు.

గత ప్రభుత్వ హయాములో నిజంగా అర్హులైన వారికి అవి దక్కలేదు. డబ్బున్న వారికి, ముఖ్యంగా కొంతమంది ఎమ్మెల్యేలకు, ఎంపీలకు మరియు సినిమా యాక్టర్లకుకూడా వాళ్ల ప్రభుత్వంలో ఇచ్చారు. డబ్బున్న వారికే ఇవి ఎక్కువగా ఇచ్చారు కాని పేద వారికి ఇవ్వలేదు. కాబట్టి ఈ ప్రభుత్వమైనా అర్హులైన పేద వారందరికీ రేషన్ కార్డ్స్ ఇస్తుందా అని అడుగుతున్నాను. ఉదాహరణకు నా నియోజకవర్గంలోని గట్టు మండలంలోసినిమా యాక్టర్ చిరంజీవి పేరు మీద కూడా రేషన్ కార్డ్ ఇవ్వడం జరిగింది. దీన్ని బట్టి చూస్తే గత ప్రభుత్వం రేషన్ కార్డుల పంపకంలో ఎంతటి దుర్వినియోగం చేసిందో అర్థమౌతున్నది.

డా.ఎన్.జనార్ధన రెడ్డిః అధ్యక్షా, మా ప్రభుత్వ హయాంలో గ్రామసభల ద్వారా అర్హులైన పేద వారికే రేషన్ కార్డ్స్ ఇవ్వడం జరిగింది. బహుశా ఎవరైనా తప్పుడు పేరుతో ఆ విధంగా తీసుకొని వుండవచ్చు.

డా. జి విజయరామారావుః అధ్యక్షా, గతంలో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ విషయంలో జరిగిన తప్పుల విషయంలో గౌరవసభ్యుల బాధను, ఆవేదనను అర్థం చేసుకున్నాను. ఇందులో ముఖ్యంగా గతంలో ఇచ్చిన రేషన్ కార్డ్ కూపన్స్ సక్రమంగా ఇచ్చిన వారికి బియ్యాన్ని సరఫరా చేయాలని గౌ.సభ్యులు నోముల నర్సింహయ్య గారు చెప్పారు. అదేవిధంగా తెల్ల రేషన్ కార్డ్స్ వున్న వారికి, గతంలో కార్డ్స్ వున్న వారికి కూడా బియ్యం కూపన్స్ ఇవ్వబడతాయి. ఈ రేషన్ కార్డ్స్‌ను అర్హులైన వారందరికీ సక్రమంగా పంపిణీ అయ్యేలా చూస్తాము. ఇకగౌ.సభ్యులు కిషన్ రెడ్డి గారు రేషన్ డీలర్స్‌కు సరియైన కమీషన్ రావడం లేదనిఅందువల్లషాపులు నడిపే వారికి లాభాలు రావడం లేదని అన్నారు. ఆ విషయం పరిశీలించి వారికి కమీషన్ గిట్టుబాటయ్యేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ సంఖ్యలో అనర్హులకే రేషన్ కార్డులున్నాయని వినిపిస్తున్న మాటలు కాని, ఆరోపణలు కాని వాస్తవమే. ఎక్కడెక్కడ అనర్హులైన వారికి రేషన్ కార్డ్స్ వున్నాయో వాటన్నింటినీ పరిశీలించడం జరుగుతుంది. ఈ ప్రభుత్వం మళ్లీ అర్హులైన పేదలందరికీ కొత్త కార్డులివ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఈరాష్ట్రంలో రేషన్ కార్డ్స్‌ను 19986లో ఇచ్చినవి, 1993లో ఇచ్చినవి, 1996లో ఇచ్చినవి అదేవిధంగా గత ప్రభుత్వం ఎన్నికల ముందు 2003-04లో ఇచ్చినవి సర్క్యులేషన్‌లో వున్నాయి. దాదాపు 20 ఏళ్ల క్రితం ఇచ్చిన రేషన్ కార్డ్స్ ఇంకా సర్క్యులేషన్‌లో వుండడంలో నిబద్ధత లేదు.వాటి వాలిడిటీ విషయంలో కాని, అర్హులైన పేద కుటుంబాల వారందరికీ రేషన్ కార్డ్స్ ఇవ్వాలనే విషయానికి సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన పేద కుటుంబాల వారందరికీ రేషన్ కార్డ్స్ అందేవిధంగా ప్రభుత్వంఒక నిర్ణయం తీసుకుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా క్లారిఫికేషన్స్ అడగడం జరిగింది. నేను చాలా వాటికి ఇంతకుముందే సమాధానం చెప్పడం జరిగింది. యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌ను వేయమని కోరడం జరిగింది. దాని గురించి అప్పుడే చర్యలు ప్రారంభించాము. వేరుసెనగ, సోయాబీన్స్, మొయిజ్‌కు సబ్సిడీ ఇస్తున్నాము. విత్తనం ఎండిపోతే, లేక వర్షాలు రానందువల్ల వేసిన పంట నష్టపోతే ఏం చర్యలు తీసుకుంటారని అడిగారు. ఇప్పుడు వర్షాలు వస్తున్నాయి. కాబట్టి ఈ వర్షాలు అలాగే కొనసాగాలని ఆశిద్దాం . ఒక వేళ దురదృష్టవశాత్తూ వర్షాలు సరిగా రాకపోతే గతంలో ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుందో పరిశీలించి అదే పద్ధతిలో చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాము.పంటల భీమా పథకాన్ని గ్రామస్థాయి నుండి అమలు చేయాలని కోరారు. ఆవిధంగా కేంద్రప్రభుత్వంతో కోరతాము. ఐదు లక్షల మంది రైతులున్నారు కాబట్టి ఒక్కొక్క బ్యాంకు కనీసం వంద మందిరైతులకు రుణాలిచ్చేలా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చింది కాబట్టి దానిని ఈ ఖరీఫ్ పంటనుండే అమలు చేయడానికి చర్యలు తీసుకుంటాము.వ్యవసాయాధికారులు ఎక్కడా కనపడడం లేదని చెప్పారు. వారిని మండల పరిషత్‌కు అటాచ్ చెయ్యాలని కోరారు. అది ఒక పాలసీ డెసిషన్ కాబట్టి దానిని పరిశీలించడానికిపాజిటివ్‌గానే ఆలోచిస్తాము.విత్తన సంస్థల ఎమ్.ఓ.యు.ల గురించి అడిగారు. కల్తీ విత్తనాల వల్ల నష్టపోతున్న విషయం గురించి చెప్పారు. కేవలం ఈ రెండు నెలలలో దాదాపురు. 5.5 కోట్ల విలువైన 30 వేల క్వింటాళ్ల కల్తీ విత్తనాలను సీజ్ చేయడం జరిగింది. డ్రిప్ ఇరిగేషన్ కోసం ఢిల్లీ నుండి 50 శాతం వస్తుందనుకున్నాము. కాని 20 శాతం మాత్రమే వస్తున్నది. ఈ డ్రిప్ ఇరిగేషన్ కింద 90 శాతం జట్రోపా, అడవి ఆముదం

వంటి వాటిని వేయడం జరుగుతుంది. మిగిలిన ప్రాంతాల్లో 50, 60 శాతం ఇవ్వడానికి చర్యలు తీసుకుంటాము. ఇక వ్యవసాయ శాఖలో వున్న వేకన్సీస్ భర్తీ చేయాలని చెప్పడం జరిగింది. రాష్ట్రంలో ఖాళీగా వున్న వేకన్సీలను భర్తీ చేసే ప్రక్రియ ముందుగా వ్యవసాయ శాఖ నుంచే ప్రారంభమౌతుందని తెలియజేస్తున్నాను. డిస్ట్రిక్స్‌లో వున్న రైతాంగం కోసం అప్పుడప్పుడు ఆల్ పార్టీ మీటింగ్స్ జరిపి వారికిధైర్యం కలిగించాలని కోరడం జరిగింది.ఇందుకోసం తప్పకుండా అన్ని పార్టీల సహకారం తీసుకోవడం జరిగింది. మా శాఖతో వివిధ శాఖల మధ్య సమన్వయం లోపించిందని చాల మంది సభ్యులు చెప్పడం జరిగింది. ఈ విషయాన్ని గుర్తించడం జరిగింది. అందుకే హైదరాబాదు నుండి గ్రామస్థాయి వరకు మా శాఖను వివిధ శాఖలతో సమన్వయం చేసి వ్యవహారం నడిపించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. పావలా వడ్డీకి రుణాలు ఇచ్చే విషయం గురించి అడిగారు. ఈ ప్రభుత్వం ఖచ్చితంగా ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేర్చడానికి ప్రయత్నాలు కొనసాగిస్తుందని తెలియజేస్తున్నాను. గతంలో నేను మేఘమథనాన్ని విమర్శించలేదు. అది బాగా చేయలేదని మాత్రమే చెప్పాను. మీరు కనీసం అందుకోసం రాడార్ స్టేషన్ కూడా ఏర్పాటు చేయలేపోయారు. ఇప్పుడు మేము రెండు రాడార్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగింది. మేఘమథనం కార్యక్రమం కోసం టెండర్లు కూడా పిలవడం జరిగింది. ఆ టెండర్లలో కేవలం ఒక్క కంపెనీ మాత్రమే పార్టిసిపేట్ చేసింది. మీరు ఇంకొక కంపెనీని తీసుకువస్తే ఆ కంపెనీకి కూడా ఇవ్వడానికి మేము తయారుగా వున్నాము.గౌ.సభ్యులు కొమిరెడ్డి రాములు గారు తమ నియోజకవర్గంలో జట్రోపా, అడవి ఆముదం పెంపకానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరారు. ఆ విషయాన్ని తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది.అధ్యక్షా, అతి ప్రధానమైన వ్యవసాయ శాఖ పద్దులు చర్చ జరగకుండానే గిలటిన్ అవుతాయేమోనన్న ఆందోళన నాకు వుండేది. కాని చర్చ జరిగిఆమోదం పొందుతున్నందుకు నేను మీకు, గౌరవ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుకుంటూ ఈ పద్దులను ఆమోదించవలసిందిగా కోరుతూ మీరిచ్చిన కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకోవాలని మరొకసారి కోరుతున్నాను.

## 2004-2005 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**అభ్యర్థన నెం . XXX(30) – సహకారం**
**అభ్యర్థన నెం . XXVII (27) – వ్యవసాయం**
**అభ్యర్థన నెం . XXXVIII(38) – పౌరసరఫరాల నిర్వహణ**
**అభ్యర్థన నెం . XXVIII(28) –పశుసంవర్థన మరియు మత్స్యాగారములు**

( ఆమోదించబడినవి)

CHAIRMAN: The question is :

" That the Government be granted a sum not exceeding Rs.156,37,05,000/- under Demand No. XXX (30) - Cooperation. "

" That the Government be granted a sum not exceeding Rs.781,94,36,000/- under Demand No. XXVII (27) - Agriculture. "

" That the Government be granted a sum not exceeding Rs.579,57,64,000/- under Demand No. XXXVIII (38) - Civil Supplies Administration. "

" That the Government be granted a sum not exceeding Rs.220,38,14,000/- under Demand No. XXVIII (28) - Animal Husbandry and Fisheries. "

(PAUSE)

The motion was carried and the Demands were granted.

CHAIRMAN: The House is adjourned to meet at 8.30 a.m., tomorrow.

(Then the House adjourned at 9.11 p.m., to meet again at 8.30 a.m., on Friday, the 16th July, 2004.)